ఎల్లప్పుడూ ఆంప్రోనే!



ఆంప్రో గ్లూకోజ్ బిస్కట్లు
ఆంప్రో తో మీకు నాణ్యత ఖాయం.

Sista's/AIL/232/85 Tel. c

ముఖచిత్రం

22-28 మే 87 ఆంధ్ర సచిత్ర వారపత్రిక నటి మాధవి ముఖచిత్రం అత్యంత ఆకర్షణీయంగా వుంది

యార్లగడ్డ సత్యవతి మండపేట

వేయిపడగలు

వేయిపడగలు మొదటినుండి యిప్పటివరకు జరిగిన సంచికలను గమనించినట్లయితే శైలీ విధానం గ్రాంథికం అయినప్పటికీ వ్యక్తీకరించే తీరు పామరులకు సైతం అర్థమయ్యే రీతిలో వుంది నేటి ఆధునిక రచయితల శైలీ విధానంకు ఈ నవల ప్రేరణ అనుకొంటున్నాను కథ గమనాన్ని అనుసరించి

నాగరికత ముసుగులో-సంస్కృతిని మర్చిపోతున్న ఈతరుణంలో తెలుగులో జ్ఞాన్ పీఠ్ అవార్డును పొంది ఆంధ్రఖ్యాతిని జాతి వ్యాప్తం చేసిన ఏకైక వ్యక్తి శ్రీ విశ్వనాథ సత్యనారాయణగారి వేయిపడగలు పునః ప్రచురిస్తున్నందుకు హృదయపూర్వక శుభాకాంక్షలు

-ఆర్ కృష్ణ పొందుగల

సీరియల్స్

ప్రత్యూషపవనాలు సీరియల్ ప్రారంభం నుండి చాలా ఆసక్తిదాయకముగా వున్నది ఇందులో ప్రత్యూష ప్రఫుల్ల పేర్లు పాత్రకు తగ్గట్టు చక్కగావున్నాయి యిలాంటి మంచి సీరియల్ అందిస్తున్న మీకు రచయిత్రి భవానీ కృష్ణమూర్తి గారికి అభినందనలు

- దామోదరపాత్రుని రమేష్ ఉద్దమోలు

* * *

భవాని కృష్ణమూర్తిగారి సీరియల్ ప్రత్యూషపవనాలు చాలా బాగుంది వారం వారం ఎదురు చూస్తున్నాము

- డి హేమసుందర్‌రావ్, ఖరగ్‌పూర్

* * *

మాధవి ముఖచిత్రంలో ప్రతిస్పందన సీరియల్ ముగింపు చాలా బాగుంది సాకేత రవికిరణ్‌ను పెళ్ళి చేసుకోవటంతో సీరియల్ సూపర్ అయింది రచయిత్రికి కృతజ్ఞతలు

- ఉపద్రష్ట జగన్నాథరావు, ఐతరులు అయినాపురం

కథలు

మాధవి ముఖచిత్రంతో వెలువడిన వారపత్రిక ఆకర్షణీయంగా వుంది ఉత్తరం వచ్చింది, మార్పు కథలు ఈ కాలపు పిల్లల గుణ, గణాలకు అద్దం పట్టినట్లుగా వున్నాయ్యి మిగతా కథలు కూడా బాగున్నవి

- గంగరాజు సుబ్బులక్ష్మి, ఒంగోలు

* * *

మాధవి ముఖచిత్రంతో వెలువడిన సంచికలో స్ట్రైక్ కథ పసందుగా వుంది పనిమనిషి సుబ్బులు స్ట్రైక్ చేయటం ఇంటావిడ పేరిందేవి చేతులు పుళ్ళు పడినా పాదాలు బీటలువారినా మెట్టు దిగిరాకపోవటం, చివరకు పేరిందేవి షరతులకు అంగీకరించి సుబ్బులు స్ట్రైక్ కాలాఫ్ చేయటం అంతా తమాషాగా వుంది మన ముఖ్యమంత్రి గారికి



ఎన్‌జీవోలు ఎలాగ కుటుంబసభ్యులో, అలాగే పేరిందేవికి సుబ్బులు చెల్లిలాటిది! ఎంత చక్కటి రిలేషను!' వామ్మో!!!

వక్కలంక రామారావు మానేపల్లి

* * *

మీరు ప్రచురించిన మాధవి ముఖ చిత్రముగల 22 28 మే 87న పత్రికలో ఉత్తరం వచ్చింది కథ చాలా బాగుంది

- కె శశిభూషణరావు విజయనగరం

* * *

దూరి వెంకటరావుగారి సుందరి సుబ్బారావు కథ చాలా బాగుంది

దండెం రాజయ్య డోర్నకల్

* * *

ఉత్తరం వచ్చింది కథ అతి రమణీయంగా ఉంది ఒకరి పట్ల వేరొకరికి గల అవ్యాజ ప్రేమను హృద్యంగా చిత్రించారు రచయిత్రి ఈ మధ్య కాలంలో ఇంత మంచి కథ ఎక్కడా చదివిన గుర్తులేదు

సుందరీ - సుబ్బారావు కథ చదువుతూ వుంటే డి బాలగంగాధర్ తిలక్‌గారి సుందరీ సుబ్బారావు కథ గుర్తుకొచ్చింది రెండు కథల శీర్షికలూ ముగింపూ సమానం కావడమే కారణం

-గుమ్మా ప్రసాదరావు, జబల్‌పూర్ (మ ప్ర)

* * *

'ఉత్తరం వచ్చింది' కథదే ఈ వారం అగ్రస్థానం మల్లాంగి గోపీకృష్ణగారు అభినందనీయులు ఈ కథ చదివి తలిదండ్రుల ఆరాటం తెలుసుకొని కొద్దిమంది కొడుకులైనా మారుతారని ఆశిద్దాం ఎం వి ఎస్ ఎస్ ప్రసాద్‌గారి 'మార్పు లో వైవిధ్యంలేదు సుందరి సుబ్బారావు కూడా అదే కోవలోకి వస్తుంది 'స్ట్రైక్'కథలో అమృతవాణిగారు సక్సెస్ అయ్యారు

- శంకర్, బి దొడ్డవరం

శీర్షికలు

శ్రీమతి లతగారి దూరదర్శనం కూడా బాగానే వుంటున్నది ఇన్నాళ్ళకు ఆమె చెప్పినట్లు శ్రీ మంగళంపల్లి వారి స్వర రాగ సుధ టి. వి లో చూడదగ్గ మిస్సు కాకూడని ప్రోగ్రాం మే 26 కార్యక్రమంలో జమున, భానుమతిగార్ల పాటలు, (చిత్రీకరణ) చాలా బాగున్నది ఇట్లాగే కొన్నాళ్ళపాటు మంచి సంగీతం గల పాత పాటలు టీ వి లో విన్పిస్తారని ఆశిస్తున్నాము శ్రీమతి రామలక్ష్మిగారి జవాబులు పత్రికకు అందం

- కె కాంత, హైదరాబాదు

(74 వ పేజీ చూడండి)

ఆంధ్రసచిత్రవారపత్రిక

వ్యవస్థాపకులు :
దేశోద్ధారక కాశీనాథుని
నాగేశ్వరరావు పంతులుగారు

స్థాపితం : 1908

శివలెంక శంభుప్రసాద్
సంపాదకుడు : (1938-1972)

19-25 జూన్, '87

శ్రీ ప్రభవ నామ సం జ్యేష్ఠ బ అష్టమి

సంపుటము 79 : సంచిక 42

ముఖ్య సంపాదకుడు :
శివలెంక రాధాకృష్ణ

కార్యనిర్వాహక (యాక్టింగ్) సంపాదకుడు :
మతుకుమల్లి మాధవరావు

విడి ప్రతి వెల	రు	2 75
పోస్టులో 6నెలల చందా	రు	80 60
పోస్టులో 12నెలల చందా	రు	161 20

ఆంధ్రపత్రిక కార్యాలయము,
గాంధీనగరం, విజయవాడ-520 003

విషయానుక్రమణిక

ముఖచిత్రం


ముద్దాయి"లో విజయశాంతి

కథలు :

సీరియల్ నవలలు:

వ్యాసాలు, శీర్షికలు :

న్యూఢిల్లీ లేఖ



డా. జయదుబాషి


ప్రస్తుత పరిస్థితికి బాధ్యత ఎవరిది?

రాజీవ్‌గాంధీ భారతదేశంలోని అందరికంటే ఒంటరివారయి ఉండాలి, ఆలోచించి చూడండి. ఆయనకు ఎదురుపడిన ప్రతి ఒక్కరితోనూ ఆయన గొడవపడ్డారు. రాష్ట్రపతితో, మాజీ ఆర్థిక, రక్షణ మంత్రితో, దేశంలోని సగం రాష్ట్రప్రభుత్వాలతో ఆయన గొడవ పడ్డారు. ఆయన ఇరుగు పొరుగు వాళ్ళతో కూడా ఘర్షణపడ్డారు. ఇరుగు పొరు వాళ్ళంటే నా ఉద్దేశం వాళ్ళ ఇంట్లోనే ఉన్న అరుణ్‌సింగ్, ఆయన భార్య అని కాదు. శ్రీలంక అధ్యక్షుడు పత్రికా సమావేశాలలో రాజీవ్‌గాంధీని నిందిస్తున్నారు. మన పాత మిత్రుడు జియా ఉల్ హక్ రాజీవ్ గురించి ఆయన వెనక మాట్లాడుతున్న మాటలు అచ్చు వెయ్యడానికి వీల్లేనివి. రాజీవ్ మనుషులు వాషింగ్‌టన్‌లో అడుగు పెట్టలేక పోతున్నారు. అందువల్లనే నారాయణదత్ తివారీ చివరి నిమిషంలో అమెరికా ప్రయాణాన్ని రద్దు చేసుకుని, మాస్కో వెళ్ళడానికి సిద్ధపడ్డారు. తమ నాయకుడు ఇబ్బందిలో పడినప్పుడల్లా రాజీవ్‌గాంధీ మనుషులు మాస్కో వెళుతుంటారు. ఇక బెయిజింగ్‌కు మన పట్ల ఏమాత్రం ప్రేమ మిగిలిలేదు. వాళ్ళు ఆ విషయాన్ని తాము విడుదల చేస్తున్నటు వంటి ప్రతి ప్రకటన లోనూ తెలియజేస్తున్నారు. ఇతర విధాల కూడా, అంటే తూర్పు ప్రాంతంలో మనకు అతి సమీపంలో చైనా సైనిక విన్యాసాల ద్వారా కూడా వాళ్ళు ఆ విషయాన్ని స్పష్టం చేస్తున్నారు.

కేవలం మూన్నెలలలోగానే అంటే, వెయ్యి రోజులలోపే రాజీవ్‌గాంధీ వీటన్నింటినీ సాధించగలిగారు. ఒక వ్యక్తి అంత సులభంగా శత్రువుల్ని తయారు చేసుకోగలడంటే, ఇంత తక్కువ సమయంలో దేశంలోనూ, విదేశాలలోనూ ఇంత మందితో వ్యతిరేకత కొని తెచ్చుకోగలడంటే, తన మిత్ర బృందాన్ని బొంబాయికి చెందిన కొందరు నట గాయకులకు, ఇటలీకి, స్విట్జర్లాండ్‌కు చెందిన ఇంకా తక్కువమంది వ్యాపారస్తులకు కుదించుకోగలడంటే ఆ మనిషిలో మౌలికంగా ఏదో లోపం ఉండి ఉండాలి.

రాజీవ్‌గాంధీ ఎప్పుడూ చెప్పుకోదగిన నాయకుడు కాదు. కాని ఆయన నాయకుడుగా ఉంటూ వస్తున్నారు కనుక, దేశానికి ప్రధాన మంత్రిగా కొనసాగుతున్నారు కనుక మీరు ఆయనను నాయకుడనవచ్చు. రెండు రకాల నాయకులుంటారు. వ్యవస్థకు తాము ఇచ్చిన దానికన్నా ఎక్కువ తీసుకొనే నాయకులు కొందరు, అందుకు భిన్నంగా ప్రవర్తించే వాళ్ళు కొందరు. రాజీవ్‌గాంధీ, ఆయన తల్లితో సహా మొదటి తరహాకు చెందుతారనే తెలుస్తున్నది. అందువల్లనే నెహ్రూ వంశంలోని రెండో తరం అధికార పీఠం ఎక్కినటువంటి ఆ దురదృష్టకరమయిన 1966 జనవరి నుంచి దేశం ఒక దాని తర్వాత ఒకటిగా ఇబ్బందులని ఎదుర్కొంటూనే ఉన్నది.


జాతీయ వార్తాపత్రికలనబడే వాటికి చెందినటువంటి కొందరు భజనపరులను మినహాయిస్తే ఏ ఒక్కరూ మన వ్యవస్థ ఇరవై ఒక్క సంవత్సరాల కింది కంటే ఇప్పుడే దృఢంగా ఉన్నదని అనరు. మొట్టమొదట రాజకీయ వ్యవస్థను తీసుకోండి. అది దాదాపు అన్ని వైపుల నుంచీ దాడికి గురయి ఉన్నది. ఒక రకమయిన ముట్టడిలో ఉన్నది. తాము ఇక్కడికి చెందిన వాళ్ళం కామని, ప్రధాన ప్రవాహానికి బైట తమ భవిష్యత్తును తామే రూపొందించుకోవలసి ఉన్నదని నమ్మేలా చేయబడినటువంటి అల్పసంఖ్యాక వర్గాలనబడే వాళ్ళ నుంచి, ఈ పనిలో వాళ్ళను ప్రోత్సహిస్తున్న విదేశాలలోని వాళ్ళ మిత్రుల వరకు అందరూ ఈ దాడి చేస్తున్నారు. దక్షిణాది మొత్తం నుంచి, ఉత్తరాదిలో చెప్పుకో దగిన భాగం నుంచీ కాంగ్రెసు అధికారంలో నుంచి తోసివేయబడిందంటే అది అంత చెడు విషయమేమీ కాదు. ఎందుకంటే కాంగ్రెస్ ప్రధానంగా రాజకీయ దురాక్రమణదారు. దాన్ని ఎంతో కాలం కిందనే తోసివేయ వలసింది. విచారించవలసిన విషయమేమంటే, దాని స్థానాన్ని ఆక్రమించ గలిగినటువంటి జాతీయ ప్రతిపక్షమేదీ లేదు. ఇతర ప్రజాస్వామిక దేశాలలో అయితే అలా ఉంటుంది. ప్రాంతీయ పార్టీల, వర్గాల సమ్మేళనం అనే అతుకుల బొంత జాతీయ ప్రత్యామ్నాయం కాగల స్థానాన్ని ఆక్రమించజాలదు. జాతీయ ప్రత్యామ్నాయాన్ని నెహ్రూలు, ముఖ్యంగా శ్రీమతి ఇందిరాగాంధీ మొగ్గలోనే తుంచి వేయడానికి ప్రయత్నించారు. అందువల్లనే ప్రతిసారీ "రాజీవ్ తర్వాత ఎవరు?" అనేప్రశ్న వచ్చినప్పుడల్లా తెల్ల ముఖం వేయటం కనిపిస్తుంది. ఇంగ్లండ్‌లో "థాచర్ తర్వాత ఎవరు?" అని గానీ, అమెరికాలో "రీగన్ తర్వాత ఎవరు?" అనిగానీ ఎవరూ అడగరు. అధికారంలో ఉన్న ప్రతి ఒక్క వ్యక్తికీ ఆ స్థానానికి తగినటువంటి డజను మంది వేచి చూస్తూ ఉంటారు. నిజానికి ఉండవలసినటువంటి స్థితి అదే. ఒక్క భారతదేశంలో మాత్రమే, ఎంత అవినీతిపరుడూ, అసమర్థుడూ అయినా నెహ్రూ కుటుంబానికి చెందిన వ్యక్తి అధికారంలో లేకపోతే దేశానికి ఏం జరిగిపోతుందో అని పత్రికా సంపాదకులు భయోత్పాతాన్ని ప్రకటిస్తారు. సంక్షోభం కన్న అవినీతి ఎంత మంచిదో చెపుతూ వివరంగా వ్యాసాలు రాస్తారు. సరైన ప్రత్యామ్నాయ నాయకత్వం లేనటువంటి దేశం



బనానా రిపబ్లిక్‌ల దిశలో సగం దూరం ప్రయాణం చేసినట్టే

రాజకీయ వ్యవస్థలలో కొట్ట వచ్చినట్టు కనబడే లోటుపాట్ల గురించి అది చాలు ఆర్థిక వ్యవస్థను తీసుకోండి బారతదేశం ఇరవై సంవత్సరాల క్రింద కన్నా ఇప్పుడు దృఢంగా ఉన్నదని చివరికి ప్రపంచ బ్యాంకు కూడా అనదు నెహ్రూ కుటుంబం పట్ల ప్రపంచ బ్యాంకుకున్నంత సానుభూతి ఇంకెవ్వరికీ లేదు ఎన్నో రంగాలలో మనం అభివృద్ధి సాదించామనడంలో సందేహం లేదు ఉదాహరణకు వ్యవసాయం కాని ఇతర రంగాలలో మన బలహీనత పెరిగిపోయింది ఒకవేళ రేపు ప్రపంచబ్యాంకు మనకు అప్పు అనబడే వార్షిక మామూలు ఇవ్వడానికి నిరాకరిస్తే కనీవినీ ఎరగని ఒక సంక్షోబంలో కూరుకుపోతాం


శ్రీమతి ఇందిరాగాంధీ 1980లో రెండోసారి అధికారానికి వచ్చిన తర్వాత ప్రపంచవ్యాప్తంగా పెద్ద ఎత్తున అప్పులు తెచ్చిన ఫలితంగా అంతర్జాతీయ ఆర్థిక సంస్థల ఒత్తిడిపైకాకపోయినా సలహాపై ఎల్ కె ఝూలు ప్రణబ్‌ముఖర్జీలు దేశంపై రుద్దిన నూతన ఆర్థిక విధానం అనే దాని ఫలితంగా ఇప్పుడు మనకు సౌభాగ్యంగా కనబడుతున్న దానిలో చాలా బాగం సాధ్యమైంది చివరికి తేలిన ఫలితమేమంటే రూపాయి విలువ లేనిదనిదయి పోయింది ముఖర్జీలకు గాంధీలకు స్నేహితుల వంటి వాళ్ళు గంపల కొద్దీ డబ్బు తీసుకు పోగలంత



న్యూఢిల్లీ లేఖ

విలువ లేనిదయింది మన రూపాయి 1969 వరకు మనకు ఇటువంటి ఆర్థిక ఉత్పాతం లేదు ఆ సంవత్సరం శ్రీమతి ఇందిరాగాంధీని ఆమె పార్టీ మనుషులే బెదరగొట్టారు ఆమె వారిని తోసివేసారు ఈ మొత్తం వ్యవహారంతో తనకు భద్రత మారిషస్‌లోనూ, జూరిచ్‌లోనూ అంకెలతో ఖాతాలు ఉండడంలోనే ఉన్నదని ఆమె నమ్మడం ప్రారంభించారు అప్పటి నుంచి ఆర్థిక వ్యవస్థను, రూపాయిని బలహీనపరుస్తూ ఆమె ఆమె స్నేహితులు కోట్లాది రూపాయల విలువ గల సంపదను లూటీ చేసి తరలించారు ఇవాళ మన రూపాయి ఎంత బలహీనపడిందంటే ఇప్పుడు దాని విలువ ఏడు సెంట్లు తద్వారా భారత రాజకీయ వ్యవస్థ కూడా బలహీనమైంది

రాజీవ్‌గాంధీ నేపథ్యం ఆయన తల్లి కన్న భిన్నమైనది కాని వారిద్దరిలోనూ ఒకే వంశం లక్షణాలు పని చేస్తుంటాయి గనుక వాళ్ల మధ్య తేడా ఉంటుందని మనం ఊహించక పోవలసింది నావరకు నేను అలా ఆశించలేదు కాని చాలామంది ఈ కొత్త వ్యక్తి నియమాల ప్రకారం పనిచేస్తారని నమ్మారు ఆయన అలా పనిచేయలేదు గత రెండు సంవత్సరాలలో బారత రాజకీయ వ్యవస్థ ఎంత బలహీనమై పోయిందంటే ఇది ఎప్పుడు కూలిపోతుందో ననేటటువంటి బయం కలుగుతున్నది రాజ్యాంగం స్వయంగా ఒత్తిడికి గురవుతున్నది స్థిరమైన ప్రజాస్వామ్య వ్యవస్థలలో ఇటువంటిది జరగదు నిజానికి మనది ప్రజాస్వామ్య వ్యవస్థేనా అని సందేహించే వాళ్ళు చాలామంది ఉన్నారు మార్కోస్ అదీనంలోని ఫిలిపైన్స్ లాగా సాలజార్ అదీనంలోని పోర్చుగల్ లాగా మనది ఏక కుటుంబ పాలనలో కఠినమయిన ఆంక్షలతో పాలించబడుతున్న దేశం కాదా అని వాళ్ళు అడుగుతున్నారు మనకు ఉన్నాయనుకుంటున్న స్వేచ్ఛలు చాలా అదృశ్యమై పోతున్నాయి అదంతా గత కొద్ది నెలల్లోనే జరిగింది దీనికంతటికీ పూర్తిగా అత్యున్నత స్థానంలో ఉన్న వ్యక్తీ ఆయనచుట్టూ విచిత్ర వేషధారణలో ఉన్న నటగాయక బృందం బాధ్యత వహించాల్సి ఉంటుంది □




మాజీ ప్రధాని శ్రీ చరణ్‌సింగ్ కాలధర్మం

భారత రాజకీయ రంగంలో ఒక విశిష్ట స్థానాన్ని ఆక్రమించుకున్న నాయకుడు శ్రీ చరణ్‌సింగ్ మే 29 తొలి గడియలలో మరణించారు. ప్రత్యేకించి రైతు బాంధవుడుగా ఆయన ప్రముఖుడయినప్పటికీ ఆయన ప్రాతినిధ్యం వహించినటువంటి రాజకీయాలు, విలువలు భారతీయులందరికీ చెందినవి. 1929 లో రాజకీయ జీవితం ప్రారంభించి ఆరు దశాబ్దాలపాటు కనీసం మూడు తరాల భారత రాజకీయ నాయకులతో అనన్య సాధ్యమైన సాహచర్యం నెరపిన నేత శ్రీ చరణ్‌సింగ్.

శ్రీ చరణ్‌సింగ్ 1902 డిసెంబర్ 23 న ఉత్తరప్రదేశ్‌లోని మీరట్ జిల్లా నూర్‌పూర్ గ్రామంలో ఒక రైతు కుటుంబంలో జన్మించారు. మీరట్‌లో ఉన్నత పాఠశాల విద్య ముగిసిన తర్వాత ఆయన విజ్ఞాన శాస్త్రంలో డిగ్రీ పొందారు. ఆ తర్వాత ఆగ్రా విశ్వ విద్యాలయంనుంచి చరిత్రలో ఎం. ఎ. పట్టా, న్యాయశాస్త్రంలో పట్టా పొందారు. ఆయన మీరట్‌లోనే న్యాయవాద వృత్తిని ప్రారంభించారు. అప్పటికి జాతీయోద్యమ కేంద్రాలలో ఒకటిగా ఉన్నటువంటి మీరట్ పట్టణ వాతావరణం శ్రీ చరణ్‌సింగ్‌పై కూడ పడింది. తిలక్, గాంధీల ప్రభావంతో ఆయన 1929 లో భారత జాతీయ కాంగ్రెస్‌లో చేరారు. 1932 నుంచి 1936 వరకు మీరట్ జిల్లా బోర్డు ఉపాధ్యక్షులుగా పని చేసిన శ్రీ చరణ్‌సింగ్ 1937 లో జరిగిన రాష్ట్ర శాసనసభ ఎన్నికలలో కాంగ్రెస్ అభ్యర్థిగా సంయుక్త రాష్ట్రాల శాసనసభకు ఎన్నికయ్యారు.

రాష్ట్ర రాజకీయాలలో ప్రతిభావంతుడుగా ఉన్న శ్రీ చరణ్‌సింగ్‌ను అప్పటి ముఖ్యమంత్రి శ్రీ గోవింద వల్లభ పంత్ తన పార్లమెంటరీ కార్యదర్శిగా నియమించుకున్నారు. 1946 నుంచి 1951 వరకు ఆయన ఈ పదవిలో కొనసాగారు. 1946 నుంచి 1967 వరకు ఆయన ఉత్తరప్రదేశ్ మంత్రివర్గంలో హోం శాఖతో సహా అనేక ముఖ్యమైన పదవులను చేపట్టారు. 1967 లో శ్రీ సి. బి. గుప్తా ముఖ్యమంత్రిగా ఉన్నటువంటి మంత్రివర్గం ప్రమాణ స్వీకారం చేసిన పద్దెనిమిదవ రోజున శ్రీ చరణ్‌సింగ్ తన 16 మంది సహచరులతో కలిసి ప్రతిపక్షంలో చేరిపోయారు. ఆయన తన కొత్త పార్టీని జన కాంగ్రెస్ అని పిలుచుకున్నారు. అప్పుడు సంయుక్త విధాయకదళ్ పేరుమీద ఏర్పడినటువంటి ప్రతిపక్ష కూటమి తరఫున ముఖ్యమంత్రిగా ఆయన పదవిని స్వీకరించారు. కాని అంతర్గత కలహాల ఫలితంగా ఏడాది తిరగకుండానే ఆ మంత్రివర్గం కూలిపోయి రాష్ట్రంలో రాష్ట్రపతి పాలన ఏర్పడింది.

ఆ తర్వాత 1968 డిసెంబర్‌లో భారతీయ క్రాంతిదళ్ అనే కొత్త పార్టీని ఆయన స్థాపించారు. 1969 ఫిబ్రవరిలో జరిగిన ఎన్నికలలో ఈ పార్టీ కాంగ్రెస్ తర్వాత ద్వితీయ స్థానంలో గెలిచింది. మళ్ళీ 1970 ఫిబ్రవరి నుంచి సెప్టెంబర్ వరకు శ్రీ చరణ్‌సింగ్ ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి అయ్యారు. కాంగ్రెస్‌కు ప్రత్యామ్నాయ పార్టీని నిర్మించాలనే లక్ష్యంలో భాగంగా 1974 లో ఏర్పడిన భారతీయ లోక్‌దళ్‌కు ఆయన అధ్యక్షుడయ్యారు. 1977 లో జనతాపార్టీ ఏర్పడినప్పుడు ఈ పార్టీ కూడా



అందులో భాగమైంది. శ్రీ చరణ్‌సింగ్ జనతా ప్రభుత్వంలో హోం మంత్రిగా పని చేశారు. తీవ్రమైన అభిప్రాయభేదాల ఫలితంగా ఆయన 1979 ఏప్రిల్‌లో జనతా పార్టీ నుంచి వైదొలగి లోక్‌దళ్‌ను స్థాపించారు. తర్వాత కాంగ్రెస్‌పార్టీ మద్దతుతో ఆయన ప్రధానమంత్రి అయ్యారు. తమ జీవితలక్ష్యం, చిరకాలవాంఛ ప్రధాని కావడం అని ఆయనే ప్రకటించుకున్నారు.

1980 ఎన్నికలలో శ్రీమతి ఇందిరా గాంధీ అత్యధిక మెజారిటీతో తిరిగి అధికారానికి వచ్చినప్పుడు శ్రీ చరణ్‌సింగ్ కూడా పార్లమెంటుకు ఎన్నికయ్యారు గాని ఆయన రాజకీయ జీవితం అంతానికి ఆరంభం అప్పటికే జరిగిపోయింది. తర్వాత రెండు మూడుసార్లు లోక్‌దళ్ చీలిపోయింది. ఉత్తరాదిన బలమైన పక్షంగా ఉన్నటువంటి స్థానాన్ని లోక్‌దళ్ పోగొట్టుకుంది.

శ్రీ చరణ్‌సింగ్‌కు రాజకీయాలతో పాటు ఆర్థిక శాస్త్ర విషయాలలో కూడా చాల ఆసక్తి ఉండేది. భారత రైతాంగాన్ని, వ్యవసాయాభివృద్ధిని దృష్టిలో ఉంచుకుని ఆయన తన ఆర్థిక విధానాలను రూపొందించారు. దేశంలో హరిత విప్లవం తర్వాత తలెత్తిన ధనిక రైతాంగ వర్గానికి ప్రాతినిధ్యం వహిస్తున్నారని అనిపించేంతగా ఆయన వారికి ప్రయోజనాలను ప్రకటించారు. కిసాన్ లాబీకి, కులక్ లాబీకి ప్రయోజనకరమైన ఆర్థిక విధానాలను ప్రతిపాదిస్తూ, పారిశ్రామిక వర్గాల ప్రయోజనాలను చిన్నచూపు చూస్తున్నారని ఆయనమీద విమర్శ ఉండేది.

పదవీకాంక్ష, అసహనం, పార్టీల మార్పిడి శ్రీ చరణ్‌సింగ్ స్వభావాలని ఆయన విమర్శకులంటారు. పదవుల కోసం వెంపరలాడినట్టు కనబడడం, ఒకదాని తర్వాత ఒకటిగా అనేక పార్టీలను ఏర్పాటు చేయటం ఆయన రాజకీయ జీవితంలో కనబడుతుంది. కాని, ప్రధానమంత్రి అయిన సందర్భంలో తప్ప మరెప్పుడూ ఆయన తన మౌలిక విశ్వాసాలను వదులుకొని పదవులను ఆశించలేదు.

వ్యక్తిగా ఆయన నిరాడంబరుడు. మామూలు రైతులాగే ఉండేవారు. ఆయన భార్య శ్రీమతి గాయత్రీదేవి, కొడుకు శ్రీ అజిత్‌సింగ్ కూడా రాజకీయాలలో ఉన్నారు.

(ఏ. వి.)

నిత్య నూతన సీరియల్

కవిసమ్రాట్

విశ్వనాథ సత్యనారాయణ



వేయిపడగలు

అరుంధతికి ధర్మారావులో ఒక క్రొత్త ఛాయ గోచరించినది. అతనిలో ఏదో అగ్ని ఉన్నది. అతడు మాటాడుచుండగా ఆమె అతని వంక చూడలేక పోయెను. ఇంతకు ముందే ఆమె అతని కెంతో సన్నిహితురాలై యింతలో అతనికి తనకు ఎంతో దూరమున్నట్లు తలంచెను. తన చేయి మాటాడుచున్న అతని భుజముల మీద వేయవలయునను కొన్నది కాని, అట్లు చేయుట కామెకు గుండె ఆనలేదు.

అరుం : ఆమె పేరేమి?

ధర్మా : అందఱును "దేవదాసి" అందురు. నేను మాత్రము "గిరిక" అని పిలుతును.

అరుం : ఆమె మన యింటికి వచ్చునా?

ధర్మా : సామాన్యముగా ప్రతి దినమును వచ్చు చుండును. ఈనాడేల రాలేదో తెలియదు. ఆమెకు నీ మీద చాల అభిమానము.

అరుం : ఆమె మఱి వృత్తి చేయునా? పెండ్లి చేసికొనునా?

ధర్మా : ఆమెను గూర్చి అట్లనరాదు, పాపము!


(గత సంచిక తరువాయి)

ఆమె వేణు గోపాలస్వామి వారి యందు తన సర్వస్వ మర్పింపబోవుచున్నది. భగవంతు డామెను స్వీకరించినాడు. పడిపోయిన వారి కులము ఉద్ధరించుట కామె అవతార మెత్తిన మూర్తి.

అప్పటికి కోడి కూసినది. వారా ప్రసంగమును మానిరి. మఱునాడు రంగాజమ్మగారు పది రూపాయలు పెట్టి చీర ఒకటి కొని పసుపు కుంకుమలు, పటిక బెల్లము, కొబ్బరి చిప్పలు తెచ్చి అరుంధతికి కానుక యిచ్చెను. సావిత్రమ్మ గారు వలదనెను. ఆమె కోపపడి "అట్లనరాదు. నా ముచ్చట కొలది నేను పిల్లకేదో తెచ్చి యిచ్చినపుడు మీరు వలదనరాదు." అని అరుంధతికా చీర చదివించి "అమ్మా! కట్టుకొనుము. చూచిపోయెదను" అని ఆమె చేత కట్టించెను. అది నల్లని ఉప్పాడ జరీ చీర, ఎఱ్ఱని అరుంధతి బక్క పలుచని దగుట చేత ఆ సొగసైన చీరలో మివుల ప్రకాశించెను. "నేడు తెల్లవాఱు వఱకు ఈ చీర విప్పరాదు సుమా! ఈ చీరతో నీవు చాల అందముగా ఉన్నావు. నలిగిపోవునని చూడకుము" అన్నదామె.

ఆ నాడంతయు ఎండ ఫెళ్ళున కాచెను. చీర ఫెళ ఫెళమనెను. రంగాజమ్మగారికి వయసుడిగినను ఆమెసుగంధ ద్రవ్యము లుపయోగించును. ఆ ఉపయోగించుట ఆమెకు ప్రకృతి సహజమైన గుణమే గాని వేరు కాదు. ఆమె తన వద్ద ఉన్న ఉత్తమ జాతి మృగ మదమును చిన్న డబ్బీలలో పెట్టి పంపించెను. అరుంధతి దానిని చేతికి రాచుకొని . చీరకు పులిమెను. చీర గుప్పుమని సువాసనలు చిమ్మెను. ఆ వాసనలు అరుంధతి పోయినంత మేఱ ప్రవహించుట చేత ఆమెయే కస్తూరి లేడి కాబోలు అనిపించినది. సాయం వేళ చూడవచ్చిన ఒక కమ్మ వారి ముసలమ్మ "తల్లీ! చీర బాగున్నది. చిన్నపుడు రంగాజమ్మ యిట్లే ఉండెడిది" అనెను. అంతలో ఎఱ్ఱ ఎండలు వచ్చెను. కాల పురుషుడన్న భార్గవ రాముడు సూర్యబింబమన్న పరశువుతో శత్రు సంహారము చేసి, పశ్చిమ దిశయను తటాకము నిర్మించి, అందు తన పరశువును పరిత్యజించి పోగా ఆ తటాకము

కాంతులు దేశమంతయు క్రమ్ముకొన్నట్లుండెను పొలమున మేయబోయిన పశువుల తోలుకొని, కాపు కుఱ్ఱ వాండ్రు తిరిగి వచ్చు చుండగా, పది రోజు లెండలు కాచి ఎండిన సుబ్బన్న పేట వీధులలో నలిగిన దుమ్ము, పశువుల కాలి గిట్టల చీలికల నడుమ నుండి, అవి నడుచుచుండగా పొగ వలె వచ్చుచుండెను పశువులుతల లాడించుకొనుచు ఒక విధమైన వేగముతో అదొక శోభగా నడుచు చుండెను యింటి వద్ద లేగలున్న ఆవులు గృహము దగ్గరకు వచ్చిన కొలది తొందరగా నడుచుచు అంబా అని అఱచుచుండెను పోరంబోకులలో గుండేరు గట్టున–చినికినది మొదలు దట్టముగా మొలిచి, మోకాటి ఎత్తున ఉన్న గడ్డి సమృద్ధిగా మేసి కడుపులుబ్బి, ప్రొద్దు జాఱిన వేళ చెట్ల క్రింద నిలబడి నెమరు వేసిన తరువాత, నవ క్షీరములు పొదగులకెక్కి చన్నులు బిగిసి పొదుగులు గర్భ గత క్షీరధారా స్వచ్ఛతచేత గోధుమ వన్నెలు ఎక్కగా కుండోధ్నులయిన ఆ తల్లులు వెనుక కాళ్లు ముందు కాళ్లతో సమాన వేగమున తీయలేక, కన్నుల యందు లేగల చూడవలెనన్న కోరికయే తక్క వేరొకటి లేకుండగా చిఱు పరువులెత్తును నూత్నాంకురిత యౌవనులకు- పసి కాముకులకు లోనున్న ప్రేమ అను మహా జలపాతములో ఉన్న నీరు, లోకానుభవమను చెఱువు కట్టుకొని అందు నుండి బోదెలు త్రవ్వుకొని, సావకాశముగా అనుభవించలేక ఒడలి నిండ పట్టుకొని ఉక్కిరి బిక్కిరిగా క్రమ్ముకొని ఉన్నట్లు, ఎఱ్ఱ ఎండలు క్రమ క్రమముగా నల్లవడి లేత చీకటులు కాజొచ్చెను అంతలో ఒక్క కళ మిగులుచున్న చంద్రుడు చీకటుల ఉఫ్ అని ఊదినట్లు పురిటిలోననే సందు కొట్టిన పసిపిల్ల వలె అంధకారము పుట్టుచునే



చచ్చిపోయెను వచ్చిన వెన్నెలలు వర్షానదుల ఎండు నీటి చేత పొలాల పచ్చదనము చేత వాన కురిసిన త్రొక్కిడుల చేత పశువుల కాళ్ల గిట్టల గుర్తులు చెడనంత మాత్రమే కాసిన ఎండ వలన నల్లనైన డొంకల చేత / పూవులన్నియు అపహరించుకొని పొబడినాలుకలు చాచినట్లున్న మొగలి పొదలచేత, అరుంధతి ధరించిన నీలమసృణచ్ఛాయా రమ్యమైన చీర చేతను చీకటులకు లొంగిపోయినట్లే అయ్యెను

రాత్రికై మరల భార్యాభర్తలకు కలసికొను వేళ అయ్యెయింటిలో చివరకు సర్దుచున్న పాత్ర సామగ్రి మ్రోతలే మన్మథుని జ్యాటంకారమువలె ధ్వనించెను

అనాడు పవలిల్లు అరుంధతి కనపడలేదు రాతిరి కీనల్లని చీరతో శాంబరీ విద్యవలె తోచినంతనే ముగ్ధుడైన దర్మారావు కనులతో ఊరకే చూచుచు పండుకొనెను అరుంధతి చిలుకలు చుట్టుచుండెను క్రొత్త కస్తూరి వాసన తరగలు తరగలుగా గదియెల్ల తారాడి వెలుగుచున్న అగురువత్తులను పట్టి నిర్గంధ ధూమముగా చేసి కడచిన రాత్రియైన తమ శయ్యాగతమైన పరిబోగ సూచకమైన స్వకీయ ప్రేమబావ నిర్గతమో అన్నట్టిదైన పరిమళమును కూడ జయించి ధర్మారావు నాసా రంధ్రమును అంటపొడిచెను ఉన్మాదినియైన ఆ చిక్కని తావికి ధర్మారావు దక్షిణానిల ప్రచారము వలన సన్న సన్న పొరలుగా వచ్చిన పటీ రతరు వాసనలు తగిలి నిద్రామాంద్యము నుండి చుట్టలు చుట్టుకొన్న ఒడలు దీర్ఘీకరించి తత్పటీర వృక్షాభిముఖముగా త్రాచులు మందమందముగ చనుచున్నట్లుగా అరుంధతి వంకకు నడచెను దగ్గరకు వచ్చిన పతికి అరుందతి పోకచెక్క నోటి కందిచ్చెను అతడు వ్రేలు కూడ కొఱికెను

అరుం వ్రేలు కొఱికిన నొప్పి పెట్టదా?

దర్మా నేనా కొఱికినది? ఆ చిలకలు కొఱికెను కాబోలు!

అరుంధతి మరల చిలకలు చుట్టి తన వ్రేళ్లతని నోటి కందకుండ అందిచ్చుచుండెను అతడును బల్లు అనుకొని నమలుచుండెను

ధర్మా ఈ చీర ఎచ్చటిది? ఈ కస్తూరి ఎచ్చటిది?

అరుం రంగాజమ్మగారట ఆమె యిచ్చినది వారెవరు?

దర్మా క్షత్రియులు

అరుం ఆమెకు మీరన్నచో ఎంత అపేక్ష అనుకొన్నారు? మీరట ధర్మమూర్తులట! దేవతా స్వరూపులట!

ధర్మా తల్లికి బిడ్డల మీద ప్రేమ ఉండదా మఱి!

అరుం ఆమె మీకు తల్లియా? ఆమె యీ ఊరి రాణియా ఏమి?

ధర్మా కాదు కాదు ఆమెను కూడ మా నాయనగారు వివాహమాడిరి

అరుందతి పకాలున నవ్వెను ఎందుకు నవ్వెదవు అని ధర్మారావు అడిగెను మా మామగారు అని తరువాత చెప్పుట ఆపెను దర్మారావు ఆమె ఊహ గ్రహించి తన తండ్రి ఎడల ఆమెకు కలిగిన తేలిక

వేయిపడగలు

భావమునకు కోపించి మా తండ్రి ఏమనుకొంటివి? ఆయన లోక సామాన్యుడు కాడు ఆయన గొప్పతనము దౌర్భాగ్యులకెట్లు తెలియును! అని నమలుచున్న తాంబూలముమిసి పోయి పరుండెను. పసి పిల్లయైన అరుందతికి గోల తెలిసినది కాదు ఈయనకు ప్రతి చిన్న విషయమునకు కోపము వచ్చును నిన్న దేవదాసిని ఏమో అన్నందుకు నేడు తండ్రిని ఏమియు అనలేదు అందుకు - ఇంత కోపమైనచో బ్రతుకుట ఎట్లు? ఆమె అచటనే నిలుచుండి ఆలోచించనారంబించెను తన భర్త ఒక చిత్రమైన మనిసి అతడు చాల ప్రేమకలవాడే కాని ప్రేమను అంతలో చంపును కూడ చాల మృదువయిన వాడు మఱల అంత కఠినుడు ఆయనతో ప్రతి విషయమున పరిహాసములు పనికిరావు తండ్రి దైవము వారి సంబంధము ఇవన్నియు అతనికి పవిత్రము వానిని గూర్చి పెదవి కదల్చరాదు ప్రతిమాటలోనను ప్రతి పనిలోనను హృదయ గాఢత ఉండవలయును కాని తేలికతనము కూడదు ఆయనకు తానే స్వర్గము అంత స్వర్గమును కాలి బొటన వ్రేలితో విదలించగలడు అతనికి తాను లొంగవలయునే కాని అతడు తన్ను ప్రసన్నను చేసికొనుటకు వ్రేలయిన కదల్చడు ఈ మహా వియములలో తప్ప శృంగార విషయమున తానే అధికారిణి అచట తన అధికారము సాగుటకు ఎన్నెన్ని రాజ్యములయిన జయించుచున్నట్లున్నది ఇంక చిలుకలు చుట్టుటకు ఆకులు లేవు చుట్టిన చిలుకలు ఏమియు తోచక గంధములో ముంచెను మఱల కొంగుతో అవి అద్ది బల్ల మీద ఉంచెను తరువాత వక్కలు తీసి గంధములో ముంచుట పైటతో అద్దుట బల్లపయి ఉంచుటయు చేయుచుండెను

అరుంధతి యాదాలాపముగ తలఎత్తెను తలుపు దగ్గర ఒక పాము తిరుగుచుండెను ఆమెకు గుండె చెదరిపోయెను ఒక్క గంతులో భర్త వద్దకు పోయి అతనితో నెమ్మదిగా పాము పాము అని చెప్పెను అతడు లేచి కూర్చుండి చూచెను సహస్ర ఫణామండితుడు సుబ్రహ్మణ్యేశ్వరస్వామి గోచరించెను ధర్మారావు దిగి నమస్కరించెను అరుంధతిని నమస్కరింపుమనెను ఆమెయు బయపడుచు నమస్కరించెను ధర్మారావు స్వామిని మనసా ధ్యానించెను వేయి పడగలతో నేల దాల్చినవాడు నాల్గు పడగలతో పురుషార్థములు సాగించినవాడు రెండు పడగలతో దంపతుల పాలించువాడు ఒక్క పడగ విప్పి పైరు పచ్చకు గొడుగు పట్టినవాడు త్రిమూర్త్యాకృతి శూలము నాలుకయందు శంఖ చక్రములు ఫణాగ్రముల యందు తాల్చిన దేవుడు ధర్మమయ తనువు కరుణా తరంగితాంతరంగుడై తన్ను కూడ నా పితరుల వలెనే సంప్రదాయమునకు దూరము కాకుండ కాపాడు వాడు నాకు ప్రసన్నుడగు గాక! నన్ను సర్వదా రక్షించు గాక! స్వామి అదృశ్యుడయ్యెను అరుందతి పతిని రెండు చేతులతో అదిమి కౌగలించుకొనెను ధర్మారావు భయమెందుకు! అది పాముకాదు పామైనచో వేయితలలుండునా! అనెను

అరుం వేయితల లెక్కడ? రెండు తలలే కదా!

ధర్మా అవునవును పామునకు రెండు తలలుండునా? ఉన్నను అవి మన యింట్లకు వచ్చునా? మనకు కనపడునా?

అరుం మఱి యీ వచ్చినదెవరు?

దర్మా మా యిలవేల్పు ఈ గ్రామమునకు ప్రభువు మా కులమున కాశ్రయము సుబ్రహ్మణ్యేశ్వరస్వామి

అరుం అందుకనియే మనము నమస్కరించుట తోడనే మఱల కనిపించకుండ దయతలచి వెళ్లినాడు

ధర్మా : ఆ ప్రభువు దీనదయాపరుడు ఒక కాలు విరిగి కూడ ఇంకను నన్నే పట్టుక వ్రేలాడుచున్నాడు

అరుంధతి భర్త వంక చూచెను అతనికి కన్నులలో నీళ్లు నిలిచెను స్వామి కనపడిన స్థలమునందే బద్ధలక్ష్యుడై ఆవేశించిన వానివలె చూచుచుండెను ఆమెకు భీతి కలిగెను పసిపిల్ల అగుటచేత ఆవురుమనెను ధర్మారావేకాగ్రత నుండి వెలికి వచ్చి బార్య నోదార్చుకొనెను ధైర్యము చెప్పెను బుజ్జగించెను

అరుం : మీకు స్వామి ఎప్పుడును కనిపించుచుండునా?

ధర్మా ఎప్పుడును నాకు ఇదివరకు కనిపించలేదు ఇదే మొదటిసారి కనపడుట ఆయన నా మనసులో నే ఉండెను వేరే కనిపించుట ఎందులకు? నాకు కనిపించవలసిన అవసర మిదివరకు రాలేదు

అరుం ఇప్పుడా అవసరమేమి వచ్చినది?

ధర్మా నీవు మా నాయనగారిని గూర్చి అట్లనుకొనుట వలన మా నాయనగారు స్వామికి అపరాంశము నీవు భార్యవై ఆయన యింటి కోడలవై అట్లనరాదు తండ్రి మనసులో చాల నొచ్చుకొన్నారు కాబోలు నీకు తన తత్త్వము చెప్పుటకు వచ్చినాడు ఇప్పుడయిన తెలిసినదా? మా నాయనగారిని ఏమియు అనరాదు ఆయన ఒక మహా పురుషుడు ఆయన గర్భమున నేనుదయించుటయే నా అదృష్టము నీ అదృష్టము వలననే నీవు ఆ స్వామి పాల్య వర్ణములో పడినావు

అరుం మా నాన్నయు అమ్మయు మామగారిని

జరిగిన కథ 10 – సుబ్బన్నపేట జమీందారు కృష్ణమనాయని మరణానంతరం రంగారావు గారికి పట్టాభిషేకం జరుగుతుంది రత్నగిరిని సభలో రామేశ్వరముగారు అవమానిస్తారు దేవదాసి గిరికను బలవంతముగా తీసుకురమ్మని కాసా వానిని పంపుతాడు ఆమె రాదని కాసా వానిని పంపి వేస్తాడు ధర్మారావు దర్మారావు గురించి సభలో చర్చ జరుగుతుంది రంగారావు గారు రామేశ్వరమును మందలిస్తారు పట్టాభిషేకానికి పది లక్షలు ఖర్చు తేలుతుంది దర్మారావు పైన రత్నగిరి పైన ప్రతీకారము తీర్చుకోవాలని అనుకుంటాడు రామేశ్వరము రుక్మిణమ్మా రావుగారు కబురు పంపగా కోటలో నికి వెడతాడు దర్మారావు ధర్మారావు భార్య అరుంధతికి భర్త మీద మంచి అభిప్రాయములేదు మొదటి రాత్రి మొండికెత్తిన అరుంధతిని ఆమె తాత తండ్రులను దర్మారావు నిందిస్తాడు సుబ్బన్నపేట వచ్చిన తరువాత అరుందతికి భర్త మీద ఉన్న అపోహలు తొలగిపోతాయి

అప్పుడప్పుడేమైన అనుచుందురు వారి కెప్పుడును కనపడలేదేమి?

ధర్మా : మన పిల్లవాండ్రు తప్పు చేసిననే మనము కోపపడెదము కొట్టి బుద్ధి చెప్పెదము ఎదుటివారి పిల్లలు తప్పు చేసినచో మనము కొట్టుదుమా? కొట్టినచో వారి తల్లిదండ్రులతో తగాదా కాదా? మన పిల్లల బుద్ధి మనము చూచుకొందుము

అరుం నన్ను కూడ స్వామి తన పిల్లలలో చేర్చుకొన్నారా?

ధర్మా : అవును నీవు నా భార్యవైనప్పుడే అట్లు జరిగినది

అరుం : ఇందాక ఎవరో ముసలమ్మ నేసీ చీర కట్టుకున్నచో చిన్నప్పటి రంగాజమ్మగారి వలె ఉన్నాననన్నది

ధర్మా : అట్లనా? అయినచో నాయనగారు, మా తల్లిని తన ప్రేయోమూర్తిని జ్ఞాపకము చేసికొనుటకు వచ్చెను కాబోలు మణుల కనులారా ఆ ఆకృతి తిలకించ ఏతెంచెను కాబోలు

అరుంధతి పసి యెద యీ సంవిధాన భార మోర్వలేక పతి పరిష్వంగముననే నిద్రించెను అతడామెను నెమ్మదిగా శయ్యపై చేర్చి పవిత్రము స్పృహణీయము హస్తగతమునైన ఆమె సౌందర్యమును కనులతో చూరాడి అది అట్లే తానును నిద్రించెను మరునాడు పూర్ణిమ పట్టపగలే వెన్నెలలు కాసినట్లు తెల్ల మబ్బులు క్రమ్మి సూర్యమండలము పిహితమై తపింప చేయనివి, ప్రసన్నతా నిధానములైనవి ఎండలు కాచెను శ్రావణ శుద్ధ పూర్ణిమ అగుటచేత పవిత్ర దినమని రుక్మిణమ్మారావుగారు స్నానము చేసి జాము జామున్నర అయిన తరువాత వేణుగోపాల స్వామి వారి దర్శనమునకు బయలుదేరెను అదివఱకే అర్చకులకు కబురంపబడుటచేత వారును స్వామి అలంకారములు చేసి కనిపెట్టుకొని ఉండిరి రాణిగారాలయమునకు ప్రదక్షిణము చేయుచుండెను దేవదాసి తనకన్న ముందు తిరుగుచుండెను రాణిగారు తన్నామె చూడవలెనని ప్రక్కనున్న దాసీలతో ఏదో మాట్లాడెను దేవదాసి తిరిగి చూడలేదు అదివఱకే దేవదాసి ఒక ప్రదక్షిణము పూర్తి చేయుటచేత ఆమె వెనుతిరిగి అయిన చూడకుండుటచేత తానే ముందు ముఖమంటపమునందు నిలిచి ఎగిరి గంట మ్రోయించి లోనికి పోబోయెను అర్చకుడు రాణిగారు వచ్చుచున్నారు ఆగవే అనెను లోన ఏదో పడిన చప్పుడైె, పోయి చూడగా స్వామి శిరస్సున నెమలి పింఛములో పొదివిన మాణిక్యము క్రిందపడి ఉండెను అర్చకుడు అటు ఇటు దానిని పరీక్షించెను దాని అబ్బ పుణ్యమా అని పగులలేదు దాని అబ్బ అయిన సముద్రుని పుణ్యము బాగున్నది లేకున్న అతనికింకొక మాణిక్యము నష్టము అర్చకుడు తనలో తాను సంతోషించెను దేవదాసి ఏమిటి స్వామీ! అని అడిగెను అర్చకుడు మణి బాగుగా ఉన్నదన్న సంతోషముతో ఏమియు లేదమ్మా! స్వామి చూడామణి క్రింద పడెను పగిలినను కొన్నాను పగులలేదు ఇట్లు రా, చూతువు గాని, చూడామణి బలిపీఠమును దాటించరాదు అనెను దేవదాసి పోయెను చూచెను ఆ మాణిక్యము సముద్రుడు స్వామికి కూతునిచ్చుచు ఆమె గుండెలోని ప్రేమ అంతయు కూడ పిండి ఆకారముగా అయనకు కానుకగా ఇచ్చినట్లున్నది అహా! మాణిక్యము చేతులతో గ్రహించి తన ఎదకు హత్తుకొన్న ఎంత బాగుండును అర్చకుడు తాను అడిగిన ఇచ్చునా? ఈయడు తనకా భాగ్య మెక్కడిది? ఇంతలో రాణిగా రాలయములోనికి వచ్చెను దేవదాసి ఆమెను చూడలేదు ఏమో ఊహించుచుండెను స్వామినే చూచుచుండెను స్వామికిని తనకును మధ్య ఇంకేమియు ఆమెకు గోచరించుటలేదు అహా! ఆ మణిదెంత భాగ్యము! దానిని భగవంతుడు శిరస్సున ధరించెనే! అది ఎన్ని నోములు నోచినదో? దేవదాసి బలిపీఠము వద్ద ఉన్నది రాణి వెనుక ఉన్నది అర్చకుడు మాణిక్యమును మణుల ! అమర్చి నెమ్మదిగా రాణిగారు వచ్చిరి వెనుకకు పద అనెను దేవదాసి రాణిగారిని చూచి ఏలనో సిగ్గుపడెను రాణిగారామెను చూచి మందహాసము చేసెను కాని ఆమె సిగ్గుపడుట ఎందులకో తెలియలేదు రాణిగారామె దగ్గఱగా నిలుచుండెను చెంగు తాకుచుండెను

రాణి మఱచిపోతిని నీ పేరేమిటి?

దేవ దేవదాసి కాని అన్న గిరిక అనును

రాణి : నేనును గిరికయే అందును


దేవదాసికి చిత్తము అనవలయునని తెలియదు

దర్శనమైన తరువాత ఇర్వురును బయటికి వచ్చిరి రాణి ఎఱ్ఱని జరీ చీర తాల్చి తల ముడి వేసుకొని ఉండెను మొగమున బొట్టు లేదు మెడలో రత్నహారములు రెండుండెను దేవదాసి తెల్లని చీర కట్టుకొన్నది చీర తన యీడునకు పెద్దదగుట చేత ఆమె అందులో మునిగిపోయినది తడి తల ఆరబెట్టుటకు జడ చివర కొనలు ముడిచెను మెడలో నాను కాసుల పేరు కలవు మొగమున ఎఱ్ఱని కుంకుమ బొట్టుండెను ముఖమంటపము నందు తనకెదురుగా గంట వాయించుటకు నిలుచున్న వారిద్దఱి వంక స్వామి చూచెను దేవదాసి సిగ్గుపడెను రాణిగారికన్న తానే అందముగా ఉండెను కాబోలు! తెల్ల చీర కట్టుకొనిన బాగుండువని దర్మారావు చాలా సారు లనెను స్వామికి కూడ అదియే యిష్టమా? స్వామికి పాలసముద్రము జ్ఞాపకము వచ్చును

మానవ జీవితం...

అస్తవ్యస్తమైన
వ్యవస్థ లాంటిది కాదు
జీవితం!
అది–
భూ గర్భ జలప్రాణకోటిలో
మహోన్నతమైన
మానవత్వాన్ని
మధురంగా నింపుతున్న
మమతల గది!
తుచ్ఛమైన భ్రమలకు –
శుష్కమైన అభిరుచులకు
అల్పంగా
అంతం చేసుకునే
దీపపు పురుగు కాదు
జీవితం!
అది –
నిప్పులాంటి
నిజాయితీకి –
నీరులాంటి
నిష్కల్మషానికి ప్రతీక!
వాయువు లాంటి
సమత్వానికి
వర్షం లాంటి
మమత్వానికి పతాక!

–రాపోలు పరమేశ్వరరావు



వేయిపడగలు

కాబోలు పాల సముద్రము ఎంత యుండునో తన చీర అంతయేనా! ఈ పోలిక ఏమిటి? స్వామికి కోపమువచ్చునో? రాణిగారు గిరికా అన్నది గిరిక ఉలికిపడ్డది రాణి ఏమిటి అట్లు ఉలికిపడ్డావు? ఊరకే యిందాకటి నుండి సిగ్గుపడుచున్నావు అనెను దేవదాసి తనలో ఏదో చదువుకొనుచున్నది రాణి పైకి జదువుము అనెను గిరిక పైకి అనెను నీ చరణ పద్మము చన్నుల మీద మోపి మరల సిగ్గు పడెను గిరిక కన్నులలో నీళ్ళు నిలిచెను బాద హరింపు వరింపు మాధవా

రాణి తన జన్మతాను నిందించుకొనెను దేవదాసిని కౌగిలించుకొని ముద్దు పెట్టుకొనెను దూరము నుండిచూచుచున్న దాసీలకు అర్చకులకు విద్యూరమయిపోయెను ఇద్దరును కలసి కూర్చుండిరి

రాణి నీకు బాగవతము ఎవరు చెప్పిరి?

దేవ మా అన్న చెప్పినాడు ఆయన సెలవుల కిక్కడికి వచ్చినప్పుడెల్ల రోజాను రాత్రులందుపోయి నేను చదువుకొనెడిదానను ఆ పద్యములన్నియు కంఠతః రాకపోయినచో కొట్టిడివాడు మా బాబు గారు నన్ను మా అన్న కొట్టినపుడెల్ల కోపపడుచుండెడివారు బాబుగారు పోయిన తరువాత నా పద్యములన్నింటికి అర్థము చెప్పినాడు మా అన్న మా అన్న అర్థము చెప్పుట అనగా ఏమని! ఆలాగున బగవంతుని ఎదుట కూర్చున్నట్లే మా అన్న బగవంతుని మీద కొన్ని పద్యములు వ్రాసెను అవి ఎంత బాగున్నవి

రాణి ఆయన కవీశ్వరులా? ఎవరికి తెలియదే?

దేవ ఆయన ఎవరికిని చూపించడు చూపించదగిన వేళ ఎప్పుడో వచ్చునట అప్పుడు గాని బయటపెట్టడట

రాణి ఆయన నేడు దేవాలయమునకు రాలే దేమి?

దేవ మా వదినగారు వచ్చినారు ఆయనను చూచి నేను ఇంతవరకు ఆరు రోజాలు అయినది ఆరునాళ్ళయినది కార్యమై

రాణి నీ వెందుకు పోయి చూడలేదు?

దేవ మా అమ్మపోయి చూచినది నేను పోయి ఆయనకు కనపడినచో నా వెంట దేవాలయమునకు వచ్చును మా అమ్మ అన్నది నీవు పోయి వదినగారు పుట్టినింటికి పోవుదాక అన్న గారిని చూడకుము ఆయన నీతో సోదె పెట్టుకొని కూర్చుండును ఆ వచ్చిన క్రొత్త కోడలుగారు ఏమనుకొందురో అని

రాణి మరి ఆయనయే నిన్ను చూచుటకు రాడా?

దేవ రాడు నేనే ఆయనను చూడపోవలయును తరువాత నన్ను వదలి నిముషము ఉండడు చివరకు రాత్రియైన తరువాత నన్ను మా యింటి దాక పంపించి తిరిగిపోవును ఇంటిలోనికి రాడు

రాణి మీ అమ్మ లో పలకు రమ్మని పిలువదా?

దేవ మా అమ్మ అన్నతో మాటాడదు!గా అసలు దానికి అన్న అన్నచో ఒకవిదమయిన బయము, గౌరవము ప్రేమ ఏమిటో చెప్పలేము ఆయనతో మాటాడదు ఆయన కన్నెత్తి మా అమ్మవంక చూడడు ఎవరి వంకను చూడడు

రాణి శాస్త్రిగారాస్తి అంతయు పాడు చేసిరి కదా ఇప్పుడు వారికి జీవనాదార మేమున్నది? కష్టములు పడుచున్నారా?

దేవదాసి ఊరకుండెను అప్పటికి రెండు జాము లయ్యెను కమ్మిన మబ్బులు కొంచెము తొలగి ఎండ జలపాతము వలె చనుదెంచెను గరుడపక్షి వ్రాలుట చేత నాగేశ్వరస్వామి ఆలయుద్వజాగ్ర బాగమున గంటలు మ్రోగెను రాణి తల ఎత్తి చూచెను దూరమున ఆ బంగరు గంటలు ఎండలో దగదగ మెరసెను సూదుల వలె కన్నులలో బొడిచెను


రాణి గిరికా నీ కా కర్ణామృతము వచ్చునా? కింకిణి కిణికిణి రబస్సై అని మొదలు పెట్టునే అది

దేవ నాకు మా అన్న కర్ణామృతము చెప్పలేదు నేను చెప్పుమని అడుగగా అది నీకక్కరలేదులే అన్నాడు

అప్పటికి బోజనమునకు వేళ తప్పి గిరిక మొగము నకనకలాడుచున్నది అప్పుడామె మరీ అందగత్తెగా కనుపించెను

రాణి నీ కాకలి అగుచున్నట్లున్నది పోదమా? అని లేచెను ఇద్దరును విడివడిపోయిరి

(ఇంకా ఉంది)



మీరు ఉద్యోగస్థులా?

అయితే **పేరోల్ పొదుపు పథకం**లో చేరండి!

ప్రభుత్వ ప్రైవేట్ రంగ సంస్థలు, ఫ్యాక్టరీల్లోని ఉద్యోగస్థులు పొదుపు చేసుకోడానికి అనువైన పథకం

మీరు జమ చేయదలుచుకున్న మొత్తాన్ని మీ అధికారికి లిఖితపూర్వకంగా సూచిస్తే చాలు - మీకు శ్రమ లేకుండా జీతంలోనే పొదుపు చేయబడుతుంది


పథకం వివరాలు

- పెట్టుబడిపై సాలుకు 11% చక్రవడ్డీ
- నెలకు రు50 ల వరకు జమచేయువారికి రక్షిత భీమాసౌకర్యం
- జమచేయించే మొత్తంలో గ్రూపు లీడరుకు 25% కమీషను

ఏ కార్యాలయంలోనైనా పదిమంది కలిసి ఈ పథకం ప్రారంభించవచ్చు!

పరిపక్వత విలువల పట్టిక

డినామినేషన్ల విలువ	పరిపక్వత విలువ
10 రూపాయలు	797-10 రూపాయలు
50 రూపాయలు	3985-50 రూపాయలు
100 రూపాయలు	7971-00 రూపాయలు



భవన నిర్మాతల సంజీవని హనుమాన్ బ్రాండ్ సిమెంట్


సాంకేతిక నిపుణుల పరిజ్ఞానముతో అడుగడుగునా పరీక్షించి ఆధునిక కట్టడములకు మేటిగా తయారు చేయబడిన సాటిలేని సిమెంట్ హనుమాన్ బ్రాండ్ సిమెంట్ కట్టడములు కలకాలము దిట్టముగా, పటిష్ఠంగా నిలవాలంటే ఉపయోగించండి హనుమాన్ బ్రాండ్ సిమెంట్

సాంకేతిక నిపుణులచే మీ కట్టడములకు అనుకూలముగా తయారు చేయబడిన సిమెంట్ హనుమాన్ బ్రాండ్ సిమెంట్

ISI

సోమేశ్వర సిమెంట్స్ అండ్ కెమికల్స్ లిమిటెడ్

రిజిష్టర్డ్ ఆఫీసు నెం 6-3-609/15
ఆనంద్‌నగర్ కాలనీ
ఖైరతాబాద్
హైదరాబాద్ 500 004 (ఆం ప్ర)
ఫోన్ 36347



MAYURA



వివరాలకు
మీ దగ్గరలోని పోస్టాఫీసులో,
కలెక్టర్ కార్యాలయంలోని తాసిల్దార్ని గాని,
సంప్రదించండి

కమీషనర్,

చిన్న మొత్తాల పొదుపు సంస్థ
తిలక్ రోడ్, ఆబిడ్స్, హైదరాబాద్
ఫోన్ 232939, 231468

తెలుగు సమాచారం

విలువలు

జయంతి వెంకటరమణ

జి. టి. రోడ్డు మీద

తురాయి చెట్టు క్రింద

సూరప్పడి టీ దుకాణం ఆ వేళప్పుడు ఎప్పటిలాగే ఉంది రద్దీ లేక

మద్యాహ్నం ఒంటి గంట దాటిన వేళ అవటం చేత సూరప్పడు గల్లా పెట్టిని మనవరాలు వరహాలుకి అందించి నాలుగు మెతుకులు కతకడానికి సత్తు గిన్నె ముందు చతికిల పడ్డాడు పడమటికి ఉత్తరానికి ఉన్న రెండు పొడుగాటి బల్లల మీద కళ్ళు టేబిళ్ళకు అనుకుని కూర్చున గట్టియ్య తల దించుకుని నిద్రపోని సూర్రాజు వరహాలు చెప్పే మాటలు వింటున్నారు

కరువు రోజులొచ్చి పడినయ్ అన్నయ్యా! రూపాయి నోటుకి ఇలవ నేకపాయె ఇక ఈ బతుకేల? అంది వరహాలు టీ బల్ల దగ్గర సామాను సర్దుతూ

రూపాయి నోటు రూపాయి నోటు అంతన్నావు మరి రూపాయి నోటు ఏదన్నా కన్పడతందా అంట అన్నాడు గట్టియ్య

ఎందికి లెవ్వా' సిరిగినయో మాసినయో బొక్కలు పడ్డయ్యో కన్పడతన్నయి గదా' అన్నాడు ఉల్లిపాయ కొరుకుతూ సూరప్పడు

మా బాగ జెప్పినవ్' పది రూపాయల నోటుకే దిక్కునేదు రూపాయి కోసరం బాధ పడ్తన్నావు రూపాయో పది రూపాయలో ఇలవ ఉంటే గదా' అన్నాడు సూర్రాజు తల కొద్దిగా పైకెత్తి

ఎందికి నేదురా సన్నాసీ' రూపాయికి ఇలవ నేకపోతే మడిసి కెక్కడిదిరా ఇలవ రూక ఉన్నాడికే ఇలవ,, రూక తోటే ఇలవ మీరంతా సిన్నోళ్ళు పెపంచకం తెలియనోళ్ళు పైసతోటేరా నాయినా పెపంచకం పైసాయే పరమాత్మ అన్నాడు సూరప్పడు తల వంచుకునే

అద్గదీ మాట ముప్పయి పైసలు జేబిలో నేందే దుకానంలోకి రానిత్తాడా సూరప్పడు మావ అన్నాడు గట్టియ్య సూర్రాజుతో తన పొడుగాటి తలపాగా సర్దుకుంటూ

ఎందికి రానివ్వడ్రా గడ్డే! మావ మావ అని జెప్పి అందరూ అరువులెట్టేసి నందికేగదరా ఊర్లో ఉండనేక ఉన్న ఇల్లు తణకాకే భమ కట్టేసి నాలుగు నారీలో బస్సులో ఆగే ఈ ఊరి చివర రోడ్డు మీన దుకాణ మెట్టుకుంది అడ బతుకునేక గదా ఈడ బతుకతంది మీలాంటోళ్ళు గాదురా తాతయ్యని దివాళా దీయించింది అంది వరహాలు కోపంగా పైట జాడించి మళ్లా వేసికుని ఇప్పుడా ముసలోడికి తెలసన్నది రూపాయి ఇలవ అంది నడుము చుట్టూ పైట బిగిసూ

కాని మడిసికి ఇలవ ఉంది కనకనే ఈ కుసింత సోటైనా నాయుడిప్పించినదు అన్నాడు సూర్రాజు ఎగసెక్కెంగా మనిషి తెల్లగ సన్నగ పొడవుగా ఉంటాడేమో మాట డుతూంటే కాస్త అటు ఇటు ఊగుతాడు ముక్కు పుటాలు ఎగురుతాయి అతడు మాటాడుతూంటే

అవున్రా' నీకంతా ఇగటాలే అయినా నిజం నిజమే తాటికాయ నాక్కుని ఈత కాయ యిచ్చినదు కాదా నాయుడు రోడ్డు పక్క జాగా అది స్వంతమేటి కాదు కాని అతగాడెవురికీ పిటేసను ఎట్టకుండా కాపాడతన్నదని అతగాడు దేవుడని మామను క్కోవాలే అన్నాడు సూరప్పడు

నాయాలా' ఈ నాటికైన తెల్సుకున్నవ్‌గదా ఊర్లో ఉన్న ఇల్లు తణకాలో సెల్లు కట్టుకుని దారి పక్కన గవర్నమెంటోరి జాగా ఇచ్చినదు ఎంత పేమ కాని ఓ మాట నిజం ఎ రికైనది గదా' సూడు మడిసికి ఇలవ ఉంది కనికనే ఈదిన పడే సంసారం గుట్టుగ సాగతంది ఎవురి వల్ల నంతావు అన్నాడు సూర్రాజు రెండు కాళ్ళు బల్ల మీద పెట్టుకుని

ఎవురి వల్లనంతావు? నాయుడనుకుంతావా? కాదు భైరాగే సెప్పాల్సిన వారికి సెప్పి అళ్ళకి ఈళ్ళకి జెప్పి ఈడ పాక ఏయించినదు భైరాగి తాటి కమ్మ నాదు కాదా ,కొట్టించి కొచ్చి బండి మీన తోలుకొచ్చింది అంది వరహాలు వరహాలు నిజాన్నేది దాచదు నిజం కాని దాన్ని అంగీకరించదు

ఏట్రా' నా మాటే అనుకుంటన్నారు అంటూ చూరు దాటి లోపలికి వచ్చాడు భైరాగి తన పొడవైన శరీరాన్ని వంచుతూ

నీ మాట అనుక్కోని దినమున్నదా దద్దా' నివ్వు నేకపోతే మామేటైపోదుము నాయుడికి నీకు సాటా' అనుకుంతన్నాము అంది వరహాలు

మంచితనమైన చెడ్డ తనమైనా అయిటయికి (మాటి మాటికి) అనుక్కోగూడదే వరాలూ అయిటయిటికి అనుకుంటే మంచితనం విలువ పోద్ది అంటూ బల్ల మీద కూర్చుంటూ ఎట్రా' ముసలోడా' తిండి అయిపోయిందేటి? మీసాలు తుడుచ కుంటన్నావు అన్నాడు బీడీ తీసి ముట్టిసూ భైరాగి

నివ్వు దుకానానికి వొచ్చే వేళ నాను సేతులు కడుక్కునె వేళ ఇందల ఇసిత్రం ఏటున్నాది అన్నాడు సూరప్పడు

విచిత్ర మేటీ లేదు గాని పంతులు గారికే బాగులేదంట అన్నాడు భైరాగి ముట్టించిన బీడిని పెదవుల మధ్య నుంచి ఒక్క పీల్పు పీల్చి అవతలికి పారేసూ జబ్బు బాగ ముదిరినాదంటున్నారు అన్నాడు అక్కడక్కడ తెల్లబడ్డ మీసాల ప్రక్కలకు సర్దుతూ ఏభై ఏళ్ళు దాటినా అంత వయసున్న వాడిలా కనపడడు భైరాగి మిలటరీలో పది సంవత్సరాలు పని చేసి వచ్చినవాడు చైనాతో యుద్ధం జరిగే రోజుల్లో యుద్ధంలో చేరిన వాడు పాకిస్తాన్‌తో ఇండియాకు వచ్చిన రెండు యుద్ధాలలో నెగ్గు కొచ్చి బయట పడ్డాడు ఉన్న ఒక్క కూతురికి పెళ్ళి చేసి పంపించేశాడు బార్యాతనే ఏ బాదర బందీ లేదు ఊరి బాదలన్నీ అతనివే ముతక చొక్కా కాకీ పాంటూ వేసూంటాడు చొక్కాకి ఎప్పుడూ బొత్తాలు పెట్టడు గుండె మీద అంజనేయ స్వామి బిళ్ళ ఎప్పుడూ ఇవతలికి కనపడుతూ ఉంటుంది

మరి వైజ్యగం సేయించనేదా? అంది వరహాలు వేడి టీ గ్లాసు అతని ముందుంచుతూ

కరణంగారబ్బాయి మందిస్తన్నాడు గాని గుణం కన్పడతాలేదు కే జీ ఆస్పిటల్‌కి తీసికెల్లండి అని చెప్పా మొన్నే ఇయ్యాళ బాగా లేదని తెల్సింది ఓ మారెల్లి చూసొద్దామని బయలుదేరా టీ తాగి పోదామని అంటూ అంత వేడి గ్లాసును అందుకుని అంత వేడి టీని గడగడతాగేశాడు భైరాగి

అన్నా' నీ వీడున్నావా? నీతో ఓ పని పడిందే బేగిరా' అంటూ సుడిగాలిలా దూసుకుంటూ వచ్చాడు చిన్నాములు

'ఏట్రా' అన్నాడు భైరాగి ముప్పయి పైసలు గల్లా పెట్టె మీద ఉంచుతూ

సెపాను రావే' అన్నాడు చిన్నాములు

సెప్పరా' ఏటా అరిజెంటు? అందుకుంది వరహాలు

అరిజంటే' ఆ బాబెవలో ఇశాపట్నం ఎల్తన్నాడంట మన దుకానం కాడి కొచ్చేతలికి అగంగరాయి సెట్టు కింద కొచ్చి కారు కదల్నని అగిపోందట డైవరు కొత్తోడు అదికేటి తెల్దు ఇంజను సెడిపోనాదంటా గాబరా పడి పోతన్నాడు బాబు ఇశాపట్నంలో అరిజెంటు పని ఎనాగైనా గని మహా యిదయి పోతున్నాడు ఈడ నారీలు దప్ప బస్సు లాగవుగదా నాను చిన్నాములు నీకేటి బయము నేదు మా భైరాగి మావున్నడు అదు బస్సులు జీపులు కార్లు నడుపతడు అదికీ సెప్పినామంటే అదు బాగు సేత్తాడని చెప్పినము నీవు కసింత సూడాల మిలట్రీ బాబుల కాడ జీపు నడిపేటోడినని సెపావుగదా రా ఓసారి అంది చిన్నాములు వెనక వచ్చిన సీతాలు ఎడమ చెయ్యి నడుము మీద పెట్టుకుని కుడి చెయ్యి గాలిలో తిప్పుతూ

భైరాగి వాళ్ళిద్దరి ముఖాలు మార్చి మార్చి చూసి ఆ బాబు గాబరా పడ్తన్నాడో లేదో గాని మీ రిద్దరూ గాబరా పడిపోతన్నారేటే' అన్నాడు

అళ్ళకే గాబరా' నీకు లేనట్టు కారున్న బాబు నీకోసరం ఎదురు సూత్తన్నాడు కారు బాగు చేసే' నీకు మెదలిచ్చిత్తాడు అని అందుకున్నాడు సూర్రాజు బుజాలెగరేసూ

డబ్బున్న బాబు లంటే నీ కెందుకురా అంత ఇది అందుకున్నాడు భైరాగి

నాకే ఇదీ లేదు ఎల్లిల్లు బాగ సుబ్బరంగా మెకానిజం చేసే అంటూ రెండు చేతులు ముణుకుల దగ్గరికేసి రెండు కాళ్ళన గుండెకి దగ్గరగా లాక్కున్నాడు సూర్రాజు

అది మాటకేట్రా దద్దా రా! ఎల్లాము అంది వరహాలు ఆకారుని దబ్బున్న బాబుని చూడాలని దానికి మహా ఇదిగా ఉంది

చిన్నాములు సీతాలు ముందు నడుస్తూంటే భైరాగి బయలు దేరాడు గద్దెయ్య వరహాలు భైరాగి వెనుక కదులుతూంటే ఓరమావా! దీన్ని ఓకారు న్నాడి కిచ్చి పెళ్ళి చేసిరా! అన్నాడు సూర్రాజు

రోడ్డు మీద కొస్తూ గంగరావి చెట్టు వేపు చూశాడు భైరాగి ఓ తెల్లకారు నోరు తెరుచుకుని చెట్టు కిందఉంది గ్రేకలర్ సూట్‌లో ఓ బాబు అతని పక్క కాకీ డ్రస్‌లో ఓ నల్లటి మనిషి కనపడ్డారు భైరాగికి కారుచుట్టూ చిన్నా పెద్ద ఓ పది మంది మూగి, కారుని కారున్న భాబుని చాల కుతూహలంగా చూస్తున్నారు

ముందుగా చిన్నామ్ములు పరుగెత్తు కెళ్ళి మా భైరాగి వత్తన్నాడు అని చెప్పాడు

చిన్నాములు వెనక పరుగేత్తే నడకతో వెళ్ళి

ఆదేనండి మా భైరాగి మావ అంది సీతాలు గుండె మీద నుండి పైట కొంగు జారిపోవడం కూద గమనించకుండ

కారున్న ఆ బాబు భైరాగిని చూచి పరిచయమున్న వ్యక్తిని పలకరించినట్టు నవ్వాడు సీతాల్ని చూచి అతని రిమ్‌లెస్ కళ్ళద్దాలు నవ్వాయి

అయ్‌గారు వైజాగ్‌లో మినిష్టర్ గార్ని ఎయిర్ పోర్టులో కలియాలని బయలు దేరారు చాల అర్జెంటు పనిమీద నాలుగ్గంటల కల్లా ఎయిర్ పోర్టులో ఉండాలి దారిలో ఇది ఆగిపోయింది అన్నాడు భైరాగిని చూచి అడగకండానే డ్రైవర్

మణికట్టు మీదకు జారి పోయే ఖరీదైన వాచీని పైకి లాక్కుని టైము చూచుకుంటూ కంగారుగా ముఖం పెట్టాడు కారున్నబాబు

ఏటిట్రబులు? అన్నాడు భైరాగి ఇంజనులోకి తొంగి చూస్తూ డ్రైవరు కాసేపాగి అదేదో నాకు తెలిస్తే మీదాక ఎందుకొస్తాను బాబూ! అంతదూరం నుండి వస్తూ ఇక్కడి కొచ్చి బుర్ బుర్‌మంటూ ఆగిపోయింది అన్నాడు భైరాగికీ వినిపించేంత నెమ్మదిగా

భైరాగి మాటాడక పోవటం చూచి అతనే మళ్ళీ అన్నాడు

మీరు మిలటరీలో పని చేశారని మీకు ఈ మెకానిజం తెలుసని వీళ్ళంతా అంటున్నారు ఇక్కడ కారు ఆగిపోవడం కొంతలో కొంత మెరుగే మీరు తొందరగా బాగు చేస్తే మీ మేలు మరచిపోం అన్నాడు చేతులు పట్టుకునేందు కన్నట్టు రెండు చేతులు ముందుకి చాపుతూ

అయ్‌గారు మినిష్టర్ గారితో ముఖ్యమైన పని మీద బయలు దేరారు టయిముకి వెళ్ళకపోతే చాల చికాకు లొస్తాయి నాకు రాబోయే డ్రవర్ ఉద్యోగం పోతుంది గవర్నమెంటు ఉద్యోగం అన్నాడు నెమ్మదిగా ఎవరి అవసరాలు వారివని అర్ధం చేసికున్నాడు భైరాగి

సెల్ఫుందా? అడిగాడు తల ఎత్తకండానే భైరాగి

పని చెయ్యదు అన్నాడు డ్రైవర్


మంత్రిగార్ని కలియ టానికి ఇట్టాంటి కారులో బయలు దేరారేమయ్యా! అన్నాడు సూర్రాజు అడెవ్వడొ చ్చాడో రెండు కాళ్ళూ జాడించుకుంటూ

సూర్రాజా మాటలు కాస్త గట్టిగానే అన్నాడు

సూట్ వాలా విన్నాడు అతని ముఖం కందగడ్డలా అయింది కాలుస్తున్న సిగరెట్‌ను క్రింద పడేసి బూటు కాలితో రాస్తూ

మీరు తొందరగా పని చేసి పెట్టండి మేము ఊరికే చేయించుకోం మీరు ఆలస్యం చేస్తే చాల పనులు ఆగి పోతాయి అన్నాడు తెలుగు నేర్చుకున్న ఇంగ్లీషు వాడు మాటాడుతున్నట్టు అప్పులవాడు మా బాకీ మాకు తీర్చండి అనేమాదిరిగా అతను మాటాడు తూంటే ఎడమ వేపు పై రెండు బంగారు పళ్ళు మెరిశాయి

తవరు కసంత ఆ చెట్టు కింద కూర్చోండి ఒక్క



సిటంలో మరామత్తు చేస్తా నని అతనికి చెప్పి ఓరి దేవుడూ! బాబు గారికి కుర్చీ అట్రా! బేగిపార్రా! అని బోనెట్ కింద తలపెట్టాడు

సూటు బాబు సీతాలు గుండెల వేపే చూస్తూండగా దేవుడు కుర్చీకోసం పరుగెత్తాడు

రేడియేటర్ నొకసారి ముట్టుకు చూశాడు భైరాగి

అయిల్ టాంకు నోసారి పరిశీలించి చూశాడు

బండి నో సారి స్టార్టు చెయ్యండి డ్రైవర్ బాబూ! అన్నాడు భైరాగి

డ్రైవర్ లో పలికెళ్ళి కూర్చుని ఇగ్నిషన్ కీ తిప్పాడు స్టీరింగ్ అందుకున్నాడు ఫలితం లేదు

దేవుడు గాద్రెజి కుర్చీ తెచ్చి చెట్టు మొదల్లో వేశాడు

సీతాలు వేపే ఓరకంటితో చూస్తూ దేవుడు తెచ్చిన కుర్చీలో కూర్చున్నాడు సూటు బాబు ఇబ్బందిగా

ఆ బాబు సూత్తన్నాడు సరిగేసుకో అంది వరహాలు సీతాలు పక్కకి తిరిగింది

ఎక్కడో ఎవరో కిసుక్కున నవ్వినట్టుంటే ఏమితో చక ట్రిబుల్‌ఫైవ్ సిగరెట్ నందుకుని పాకెట్‌ను పాంట్ జేబులో పెట్టుకోబోతూ బాలయ్యా! వారు స్మోక్ చేస్తారేమో ఇచ్చిరా! అంటూ డ్రైవర్‌ని పిలచి పాకెట్ నందించాడు సూట్ బాబు వరహాలు పక్కనే కనీ కనపడకండ ఉన్న సీతాలునే చూస్తూ లైటర్‌తో సిగరెట్ వెలిగించాడు

భైరాగి తల ఎత్తి చూచి బాలయ్య చేతిలోని సిగరెట్ పాకెట్‌ను చూచి నాకాడ బీడిఉందిలే ఇచ్చిరా అంటూ పక్కజేబు లోంచి బీడీ అందుకుని బీడీ వెలిగించి ఒక్కదమ్ము గట్టిగ లాగి బీడి అవతల పారేసి మళ్ళీ తల దూర్చాడు

సీతాకాలం అవటం చేత ఎండ వెన్నెల్లాఉంది కోతలు అక్కడక్కడ మొదలవటం చేత రోడ్డు ప్రక్కగా ఉన్న చేలలో అక్కడక్కడ కూలిజనం కవలటం తప్ప రోడ్డు మీద నరసంచారం అంతగా ఎం లేను రెండు మూడు లారీలు వచ్చాయి గాని

విలువలు

ఆగకండ వెళ్ళి పోయాయి ఒక నాన్‌స్టాప్ బస్సు ఒక పాసింజరు బస్సు ఒకదాని వెంట ఒకటి వెళ్ళి పోయాయి లారీలు మాత్రం ఉదయం పూట సాయంత్రాలలో సూరప్పడు దుకాణం దగ్గర ఆగి టీ తాగి పోవటం రివాజు

భైరాగి దగ్గరగా బాలయ్య నిలబడి చూస్తున్నాడు

ఓ పాలి రెంచి అందుకోండి బాలయ్యగారూ! అన్నాడు భైరాగి బాలయ్య పరుగున వెళ్ళి టూల్సు కిట్ తెచ్చి పక్కన పెట్టాడు

ఎన్నేళ్ళ యింది డ్రైవింగ్ చేస్తూ! అడిగాడు భైరాగి టూల్సుకిట్‌లో తనకు కావలసి వాటిని వెతుక్కుంటూ

ఎళ్ళు కాదు నెలలు నెమ్మదిగా గొణిగాడు బాలయ్య

మెకానిజం నేర్చుకోలే

బాగరాదు అయినా ఈ బండి పాతది

ఈయన దగ్గరేనా ఉద్యోగం!

ఉద్యోగం కాదు ఉద్యోగం వేయిస్తానని చెప్పారు లైసన్సు వారే ఇప్పించారు


సూట్ బాబు నెమ్మదిగా కారు దగ్గరికి వచ్చి

కారు బాగవుతుందా? ఎంత టయిము అవుతుంది? అన్నాడు నట్టుతూమాటాడుతూ

అయిల్ అందటం లేదుసార్! తవరు కాసింత కూచోండి అయిపోద్ది అన్నాడు భైరాగి తల ఎత్తకండానే

డిలే అవుతుందంటే బస్సులో వెళ్తాను అన్నాడు వాచీ చూసుకుంటూ

ఈడ బస్సు తెవ్వి అగవ్వ ఓ మైలు దూరం పోతే అదోరం సంతకాడ పాసింజరు బస్సాగుద్ది కాని పాసింజరు బస్సుల్నమ్మలేం ఏడ కాళ్ళు బార జాపుతయో ఆటికే తెల్డు సరిగా ఎల్తే రెండు గంటలు దాటుద్ది వొయిజాగ్ చేరే తలికి అన్నాడు



గడ్డెయ్య

నో! నో!! హో! హో!! కంగారు పడుతు అన్నాడు సూటు బాబు మినిష్టరు గారితో ఎంగేజ్ మెంటు హో! హో! అని గొణుగుకుంటూ

తవరు కసింత ఓర్చుండి సార్! బాగవుద్ది అసలే పాతకారు తీగకదిలితే డొంక కదులుద్ది అన్నట్టుంది అన్నాడు భైరాగి తల వంచుతూ

సూట్ బాబు మరో సిగరెట్ వెలిగించుకుని నెమ్మదిగా కుర్చీ దగ్గరికి నడచి వెళ్ళాడు కారుచుట్టూ మూగి ఉన్న పిల్లలు దారిస్తూండగా! అతడి చూపులు గమనించింది వరహాలు ఎల్దాము రాయే మా తాత ఒక్కడే ఉన్నడు దుకానంలో అంటూ సీతాల్ని వేసికొని బయలు దేరింది వరహాలు

ఈ పాలి స్టార్టు చెయ్యండి బాలయ్యగారూ! అన్నాడు భైరాగి పక్కకు తప్పుకుని బాలయ్య లోపలికెళ్ళి స్టీరింగ్ అందుకున్నాడు

భైరాగి ఒన్నగ నవ్వుకుంటూ గడ్డెయ్యా! చిన్నాములూ తవుడూ ఓరి సన్నిగా తలో చెయ్యి వెయ్యండ్రా! అన్నాడు

ఎనక్కా! ముందికా! అడిగాడు తవుడు

ముందికో! అన్నాడు భైరాగి

అదంతా అప్పే రా అన్నా! తుమ్మసెట్టుకాడి కెల్లేంత వరకు అప్పే అంత దవ్వు బండి తోయాల్నా

ఈ మద్దినే స్టార్టవుద్దిలేరా! అన్నాడు భైరాగి బరోసా ఇస్తూ

నలుగురు కారు వెనక్కి వెళ్ళారు

పట్టహే! పట్టు తొయ్యి ముందుకి అనాగ తోసేనావంటే నాయాలా! పట్టు అదీ అద్గదీ అంటూ ఒకరి నొకరు హెచ్చరించుకుంటూ తోశారు అయిదారు బారలు తోసినా స్టార్టుకాలే

ఊ అన్నాడు భైరాగి

ఆగిన ఆ నలుగురు మళ్ళా ముందుకి అడుగేశారు మరో నాలుగు బారలు ముందుకెళ్ళినా లాభం లేక పోయింది

భైరాగి దారి పక్కనున్న ఒక పెద్ద రాయిని ఎంచి ఫ్రంటు వీల్ కింద పెట్టి మళ్ళా బోనెట్ కింద తల పెట్టాడు దద్దా! దద్దా!! నీ వీడున్నావా? పంతులు గార్ని ఇశాపట్నం తీసికెల్లాలంట నిన్నో పాలి రమ్మంతన్నారు రా రా! అంటూ వచ్చాడు సుడిగాలిలా నూకరాజు

వస్తన్న వస్తన్న అయి పోయిందిలే బాబు గారి కారుకి కసింత జొరం వస్తే అన్నాడు తల ఎత్తకండానే చేతులు లోపల తిప్పుతూ

అదికాదురా దద్దా! అదోరం సంత కాడికెల్తేనే గాని బస్సు దొరకదు నాయుడి గారి జీపు అడుగుదువు రా రా! ఎల్దాం అన్నాడు నూకరాజు భైరాగి భుజం పట్టుకుని

ఎప్పుడు వచ్చాడో సూటు బాబు వస్తాడు లేవయ్యా! ఈ పని అవనీ అన్నాడు భైరాగి వెళ్ళిపోతాడేమో ననే కంగారుతో

NOW READY
FOR SALE
A MAIDEN OFFER

ANDHRA PATRIKA
YEAR BOOK

OF FACTS & FIGURES 1987



An invaluable addition to the range of Reference Books for students Journalists and Persons appearing for all examinations and any one who wishes to be well Informed

Politics Geography Physics Chemistry Genetics Sports Pollution-these are some of the subjects found in the Patrika year Book of Facts and Figures 1987


Price per Copy – Rs 25 –
Rs 6/– Extra for Postal despatch

For Copies Contact in your Town;
Andhra Patrika Agent or Andhra Patrika Gandhinagar Vijayawad 3 or Andhra Patrika Basheer Bagh Hyderabad 29


EQUITY PAN-KOO

Available in two sizes with G R S system

suitable for lids of all leading brands



FRY | SAUTE | DEEP FRY | PRESSURE COOK



A versatile pan fo
varied purpose ca
fry deep fry saut
and pressure cool
saves time and fu
while being hand
and convenient

Distributors for A P
Mahavir Combines Kanchenjunga Compl
King Kothi Road Hyderabad 500 001
Phones 231198 2358

✲ లిటిల్ ఫ్లవర్ ✲
స్కూల్ అండ్ రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి
(తెలుగు, ఇంగ్లీషు మీడియం)
ఫోన్: 278 & 358.
ముదినేపల్లి-521325, కృష్ణాజిల్లా (ఆం.ప్ర)

* ప్రఖ్యాతి గాంచిన లిటిల్‌ఫ్లవర్‌స్కూల్ మేనేజ్‌మెంట్ 1968లో లిటిల్ ఫ్లవర్ స్కూలు ను ప్రారంభించి విద్యకు క్రమశిక్షణకు పేరొందినది గ్రామీణ వాతావరణంలో 1985లో లేబరేటరీ వసతులతో రెసిడెన్షియల్ జూనియర్ కాలేజి స్థాపించి బయటి స్కూల్సులో Xth స్టాండర్డ్ కంపార్ట్‌మెంటల్‌గాను IIIrd క్లాసులోను ప్యాసైనవారినికూడా చేర్చుకొని క్రమశిక్షణతో కూడిన ఉత్తమమైన శిక్షణ ఇచ్చి ఈ సంవత్సరము అట్టి వారితో 70 శాతము ఫస్టుక్లాసులు సాధించ గల్గినది ఇంజనీరింగ్ ఎంట్రన్స్ శిక్షణలో కూడా 50 శాతము సీట్లు తెచ్చుకొనగలమనే ధైర్యంతో ఉన్నాము!

* జూనియర్ ఇంటర్మీడియేట్‌లో అడ్మిషన్స్‌కు ఎంట్రన్స్ ఎగ్జామినేషన్ 14 6 87 ఆదివారం ఉదయం గం.9 నుండి గం 12 15 మధ్య జరుపబడును చేరగోరువారు డైరెక్టుగా ఆరోజువచ్చి రు 15/- చెల్లించి పరీక్ష వ్రాయవచ్చును!

* ఈ క్రింది గ్రూపులు తెలుగు ఇంగ్లీషు మీడియంలలో నిర్వహింపబడును MPC BiPC MEC మరియు CEC ఎంట్రన్స్ రిజల్ట్స్ అదేరోజు తెలుపబడును సెలక్టు అయినవారు వేయిరూపాయలు చెల్లించి సీటు రిజర్వ్ చేసుకొనవచ్చును జూనియర్ ఇంటర్ క్లాసులు 22 6 87 మొదలు ఇంతవరకు తెలుగు మీడియం లో చదివి ఇంటర్మీడియేట్‌లో ఇంగ్లీషు మీడియం కావాలని అనుకునేవారికి బ్రిడ్జి కోర్సు ద్వారా ఇంగ్లీషు మీడియంలోనికి మార్చబడుదురు MP మరియు BiP గ్రూపులవారికి చదువుతో బాటు ఎంట్రన్స్ శిక్షణ కూడా ఇవ్వబడును

ఇట్లు:
B.Raghuramaiah M.Sc.
ప్రిన్సిపాల్.

"అధికాదండి బాబయ్యా! మా పంతులు గారు మాకందరికీ పంతులుగారే. ఆరికి పానం మీనకొచ్చినాదండీ.... దద్దా! రా రా! ఓపాలి" అన్నాడు సూటు బాబుకి సమాధానం చెపుతూ.

"ఇదిగో..... అయిపాయె.... వస్తన్న..... ఇంతకీ పంతులు గారి కెట్టుందిరా?"

"మన లోకంలో లేడే దద్దా! నాయుడుగారి జీపు నేకపోతే సావుకారు బస్సు నాపించాల. నివ్వు రా రా!" అన్నాడు నూకరాజు.

"మరట్టయితే బస్సులో ఎట్టవుద్దిరా! అవదే.... బాలయ్యగారూ! ..... ఇగ స్టార్టు చెయ్యండి.... ఓ రె ఈపాలి హుషారుగా తొయండ్రా!" అంటూ బోనెట్ మూసి పక్కకు తప్పుకున్నాడు భైరాగి.

బాలయ్య స్టీరింగ్ అందుకున్నాడు.

ఎనిమిది చేతులు కారును ముందుకు నెట్టాయి.

సూట్‌బాబు ఆత్రంగా కారును వెంబడించాడు.

తుమ్మ చెట్టు వరకు నలుగురు ఒకరి నొకరు హెచ్చరించుకుంటు తోశారు చెమటను తుడుచు కుంటూ తుమ్మ చెట్టు నుండి నాలుగు బారలు తోసే సరికి కారు స్టార్టు అయింది.

భైరాగి ప్రక్కనే ఉన్న నేల మీది గడ్డితో చేతులు తుడుచుకుంటూ "రైట్! బాలయ్యగారూ" అన్నాడు.

"థాంక్యూ! థాంక్యూ!!" అంటూ సూటు బాబు ముందు కొచ్చాడు.

"దారిలో మరేట్రబులు రాదుకదా!" అన్నాడు భీతిని వ్యక్తం చేస్తూ సూటు బాబు.

"మరేట్రబులు రాదు. ఇంజను పార్టులు కొన్ని మార్చాల. వైజాగ్‌లో ఓపాలి కారును బ్రేక్‌లో ఉంచండి" అన్నాడు భైరాగి.

"థాంక్యూ!" అన్నాడు సూటుబాబు.

"అయిలు ఖర్చవుద్దని ఇంజను ఆపేశండి బాలయ్యగారు. ఖర్మగాలి దార్లో ఇంజను ఆగిపోయిందనుకోండి....."

"దద్దా! పంతులుగార్ని డోలీ కట్టివేస్తున్నారు. నీవో సారి నాయుడిగారికి సెప్పరా! జీపిత్తారేమోనని" అంటూ మళ్లా వచ్చాడు నూకరాజు.

విలువలు

"ఎందికిరా– అది జరగని మాట అతగాడ్నడిగి లేదనిపించుకునేకంటే ఏరే చిన్నతనమేదీలేదు అన్నాడు సూర్రాజు.

"మనం బయలు దేరుదామా!" అన్నాడు సూటుబాబు.

"అలాగేకాని... ,, భైరాగిగారూ... కారుదారో ఆగితే...." సందేహం వెలిబుచ్చాడు బాలయ్య.

"ఆగదు లేవయ్యా!" అంటూ భరోసా యిచ్చాడు భైరాగి.

సూటుబాబు వాచీ చూచుకుని జేబులోంచి పర్సు బయటికి లాగి అందులోనుండి 20 రూపాయల కొత్తనోటు తీసి "తీసికో" అన్నాడు.

"వద్దండిబాబు. అలా ఇవ్వకూడదండి.... చాల తప్పండి... నాకు చేతనైంది నేను చేశానండ అన్నాడు భైరాగి వెనక్కి రెండడుగులువేస్తూ.

"ఫరవాలేదు. తీసికో" అన్నాడు.

"వద్దండి బాబూ... మీ దయుంటే అంతేశాను" అం "బాలయ్యగారూ!.... నేను సెప్పింది గురుతుంది గదా రైట్" అన్నాడు భైరాగి.

సూట్‌బాబు కారులో బ్యాక్ సీటులో కూర్చోగా బాలయ్య స్టీరింగ్ అందుకున్నాడు.

సూరప్పడు 'డవున్' నుండి పరుగు పరుగున వచ్చాడు

"ఓర్నీ మతిమండిపోనూ! సేతిలో ఉన్నదాన్ని వదిలేస్తావేరా! పంతులుగార్ని కే. జి. ఆస్పిటలికి తీసికెల్లమని సెప్పరా ఆ బాబుకి అదిగో పంతులుగోరి డోలీ వచ్చేసినాది" అన్నాడు సూరప్పడు.

భైరాగి మెదడులో ఓ వెలుగు వెలిగింది.

రెండడుగులు ముందుకు కదిలిన కారు ముందుకి పరుగెత్తి "బాలయ్యగారూ! కసింత ఆగండి... ఆగండి" అని చెప్పి బాలయ్యను చేరాడు.

బాలయ్య కారాపాడు.

ప్రకృతి - వికృతి

ఎండాకాలంలో
కృష్టం చేయకున్నా
చెమట ఎట్టుంది
అది చూసి వారి కష్టాల్ని
అంచనా వేయుకు
అది ప్రకృతి
అసలు కష్టపడేవారి
స్వేద బిందువులు
శ్రమ శక్తికి చిహ్నాలు
కత్తీ లేని వారి చెమటకు
విలువ కట్టకపోవటం
వికృతి

చివుకుల రామేశ్వర్

భైరాగి వెనకడోరు దగరికి చేరి

బాబుగారూ! తమరు నాకో సాయం సెయ్యాల. మా పంతులుగారికి ప్రాణం మీదికొచ్చింది. అర్జంటుగా కే జి ఆస్పటల్‌కి దీసకెల్లాలున్నారు మా కరణంగారబ్బాయి తమరెలాగు వైజాగ్ ఎల్తున్నారు పంతులుగార్ని ఆ రబ్బాయిగార్ని మీ కార వైజాగి దాపురికు సేర్చితేచాలు అట్నుంచి ఎదోలా ఎల్పోతారు తమరు ఈ చిన్నసాయం సెయ్యాల అన్నాడు

సూటుబాబు ఇబ్బందిగా కారులో కదిలి

"చూడవయ్యా! నేను అర్జెంటుగా మినిష్టర్‌గార్ని కలియాలి ఎయిర్‌పోర్టు దగ్గర కలియకపోతే మర్యాదగ ఉండదు. వారితో నాకు చాల పనులున్నాయి. నీవు చాలా సాయం చేశావు నేను కాదనలేను. ఈ సారికి ఏమీ చేయలేను. మరోసారి తప్పక చేస్తాను... బాలయ్యా! కారు పోనియ్యి..." అన్నాడు.

భైరాగి చేతులు జోడించి–

"బాబూ! ఉపకారానికి ఉపకారం బదులు కానక్కరలేదు కాని ఆ బాబు చావు బతుకుల్లో ఉన్నాడు. మాదో దిక్కుమాలిన ఊరు. ఇక్కడి పెద్దలు శవాన్ని పీక్కుతినే మదుసులు. ఇక్కడ ఎవరికీ జబ్బులు రాకూడదు. వస్తే కాష్టాలే దిక్కు..బాబూ... నా మాట కాదనకండి" అన్నాడు కదులుతున్న కారు వెంట నడుస్తూ భైరాగి.

"చావు బతుకుల్లో ఉన్న మనిషిని నేనెలా తీసికెళ్ళగలనయ్యా!.... దారిలో ఏమైనా అయితే... సారీ! నేనేమి చెయ్యలేను.... బాలయ్యా పద" అన్నాడు చూపు మళ్ళించుకుని సూటుబాబు.

"అంతేనా బాబూ!" అన్నాడు భైరాగి.

"అంతే!" అన్నాడు కారున్నబాబు తలతిప్పకుండ.

వెనక ఎవరో నవ్వుతున్నట్టుంటే వెనుతిరిగాడు భైరాగి.

సూర్రాజు పెళ్ళున నవ్వుతు దగ్గరే ఉన్న పెద్దరాతిని రెండు చేతులతో ఎత్తాడు.

చటుక్కున భైరాగి ఆ చేతుల్ని పట్టుకున్నాడు.

కారు ముందుకి పోయింది. □







సమర్పిస్తున్నాం
ఇమామి
కేర్ టాల్క్
emami*
Care Talc
Cool as Spring
*Contains real french perfume
emami*
Care Talc
Wild as Forest
*Contains real french perfume
emami*
Care Talc
Fresh as Flowers
*Contains real french perfume
మూడు క్రొత్త ఫ్రెంచ్ సువాసనలలో

సీరియల్

ప్రేమసాగరమథనం

డాక్టర్ కొత్త రవీంద్రబాబు



(గత సంచిక తరువాయి)

"డాడీ అప్పు కొన్ని తీర్చాను" సంతృప్తిగా ఊపిరి పీల్చుతూ బయటకు వచ్చాడు దీప్

దీప్ వివరాలు తెలుసుకోవటానికి అతని చేత డబ్బు బాంకులో డిపాజిట్ చేయించటానికి విఫల యత్నం చేసాడు బాంక్ మేనేజర్ అంతకుముందు

డాడీ కొన్ని తీర్చాను! కాని అవదలో చిక్కుకున్న అమ్మాయిని వదలి వెళ్ళలేకపోతున్నాను!

నిజానికి విలాసిని ఘూ రోజు యిలా అవదల పాలవటానికి కారణం డాడీ! కేవలం ఆమె పేరుతో బాంక్ ఎకౌంటులో డబ్బు జమ చేసినంత మాత్రాన ఆమెకు జరిగిన అన్యాయం తీరదు! ఇక్కడే వుండి తీన్‌తారయిన ఆమె జీవితం ఒక దారికి వచ్చేలా చూసి మరీ వెళ్తాను" అని మనసులో అనుకున్నాడు దీప్.

కాని అంతకన్నా బలమైన కారణమే దీప్‌ను విజయవాడలో వుండేట్టు చేసింది

విలాసినిని చూసిన క్షణం నుండి అతని మనసు మదనుని వాడి తూపుల గాయాలతో తల్లడిల్లిపోతున్నది!

విజయవాడ వచ్చే ముందు దీప్ మనసులో ముక్కూ మొహం తెలియని కజిన్ అంటే జాలి, ఆర్ద్రత, దయ నిండి వున్నాయి

కాని విలాసిని ముఖారవిందం వీక్షించిన క్షణం నుండి అతని మనసులో అది వరకు వున్న భావాలు పోయి వాటి బదులుగా ప్రేమోత్కంఠిత మధుర భావనలు నిండిపోయాయి.

తండ్రి అప్పు కొన్ని తీర్చాలనే బాధ్యత నెరవేరింది! కాని తుళ్ళింతలు పడే మనసులో ఏ ఆవేదన దీప్‌ను తల్లడిల్లపరచేస్తున్నది.

పగ బట్టిన నాగుపాము లాంటి నాగరాజు దుష్టచింతన విన్న దగ్గర్నుండి అతనికి విజయవాడలోనే వుండి విలాసినిని ఆ దుర్మార్గుని బారి నుండి రక్షించాలనే కోర్కె ప్రబలతరమవసాగింది

* * * *

ఎనిమిదిన్నరకు కాంతి ఎంపోరియం మూసి వేసారు. పగలంతా షాపులో నిలబడి పని చేసి చల్లటి గాలికి ముఖం వాచిన విలాసిని ముఖం వాడిన మల్లి మొగ్గలా వుంది.

బజారులో నడుస్తూ చల్లగాలికి వూపిరి పీల్చుకుంటూ ఎందుకో వెనక్కు తిరిగి చూసింది విలాసిని

విలూ!" వికిలిగా నవ్వుతూ పిలిచాడు నాగరాజు

ముఖం తిప్పుకుని చకచకా నడువసాగింది విలాసిని. నాగరాజు వెంట పడటం అది మొదటిసారి కాకపోవటంతో ఆమె పెద్దగా పట్టించుకోలేదతన్ని

సూర్యారావుపేటలో ఒక సందు చివర వున్నది విలాసిని అద్దెకు తీసుకున్న గది.

దాదాపు ఫర్లాంగు పొడవున్న ఆ సందులో అడుగెట్టిన తర్వాత విలాసినికి మనసులో మరింత ధైర్యం వచ్చింది. నాలుగడుగులు వేస్తే రూంకు వెళ్తాను అనుకుంటూ ధైర్యంగా ముందుకు అడుగు వెయ్యసాగింది.

పరిగెత్తుకుని వచ్చి ఎదురుగా నిలబడ్డాడు నాగరాజు

"క్రీక్" మని శబ్దం చేస్తూ సందు మొగదలన ఆగింది అంబాసిడర్ కారు

అతన్ని తప్పించుకుని ముందుకు వెళ్ళబోయింది విలాసిని.

"విలూ!" అంటూ ఆమె కుడి చేయిని పట్టుకున్నాడు నాగరాజు

సన్నగా వున్న అతని చేతి వేళ్ళు వుక్కు తీగల్లా విలాసిని చేతి చుట్టూ బిగుసుకు పోసాగాయి.

"అబ్బా! ఛీ! వదులు

' ఇన్నాళ్ళు నీ కోసం వేచి వుంది వదల్తాననా?

విలూ! నేనడుగుతున్నదేమిటి?

"పెళ్ళి చేసుకుందాం రావే చిలకా అంటున్నా దానికి నీలుగులు దేనికి?"

"ఛీ! నీతో నా అంత కర్మ పూరి చేసుకుని పావరం మేలు!"

"అబ్బో! ఎంత మాటలంటున్నావే! నాకు తక్కువని అలా తిరస్కరించి మాట్లాడుతున్నావు?

నిన్ను మహారాణిలా చూసుకుంటాను విలూ! రా! అంటూ ముఖం ఆమె ముఖం దగ్గరకు తీసుకు వెళ్ళి ముద్దు పెట్టబోయాడు. అతని చేతులు విలాసిని చీర చెంగును బలవంతంగా లాగి వేసాయి. పెనుగులాటలో చీర చిరిగి పీలికలయింది! విస్కీ వాసన సిగరెట్ పొగ గుప్పుమని ముఖానికి కొట్టి క్షణం విచలిత అయింది విలాసిని.

ఆ క్షణంలోనే నాగరాజు పెదవులు ఆమె పెదవులను తాకాయి. మాటుగా విస్కీ వాసన సిగరెట్ పొగ గుప్పుమంది. ఎడమ చేతిలోని టిఫిన్ బాక్స్‌తో బలం కొద్దీ అతని తల మీద బాదింది విలాసిని.

"అబ్బా! ఎంత దెబ్బ కొట్టావే! మర్యాదగా అడిగితే వొప్పుకోవు గదూ!

వుండు! నీ పంటికి పట్టిన పొగరు వదిలిస్తా!

రేయ్ జానీ, జాకబ్! జార్జీ రండి రా నాగరాజు కేకలకు ఎంబాసిడర్ కారు తలుపులు తెరుచుకుని బిలబిలమంటూ వచ్చారు అతని అనుచరులు

"మాట్లాడకుండా నా వెంట రా! అరచి గోలపెట్టినా నీ రక్షణకు రావటానికి నీ

జరిగిన కథ – 3 నారాయణరావు తన అక్కను తాను హత్య చేశానని ఆమె కూతురిని ఆదుకోమ్మని కొడుకు సందీప్‌కు చెప్పి కన్నుమూస్తాడు సందీప్ విజయవాడ చేరి కోటికి పడగెత్తిన రాఘవరావు గురించి పొట్ట కూటికి సేల్స్‌గరల్‌గా పని చేస్తున్న విలాసిని గురించి తెలుసుకుంటాడు విలాసినిని సవతి తల్లి తమ్ముడు నాగరాజు వేధిస్తున్నాడనే సంగతి తెలుసుకుంటాడు తాను తెచ్చిన ఎనిమిది లక్షల రూపాయలు విలాసిని ఖాతాలో జమ చేస్తాడు

మేనమామ కొడుకు లేడు" అంటూ వికటాట్టహాసం చేసాడు నాగరాజు

అతని కళ్ళల్లో కనపడే క్రూ రత్వాన్ని, -కాంక్షాలోలుపత్వాన్ని చూచి భయపడిపోయింది ఎలాసిని.

చుట్టూరా గుమిగూడబోతున్న నాగరాజు అనుచరులు క్షణంలో చెల్లా చెదరయ్యారు

మెడ వెనుక పడిన కరాటే చాప్‌తో మట్టి కరిచాడు నాగరాజు డొక్కలో తగలిన తాపుతో కూలబడ్డాడు జానీ.

జాకబ్ జారీలను ఎడాపెడా తన్నుతూ వీధి చివరకు తరిమి వేసాడు దీప్

కారు డ్రైవర్ హాండిల్ తీసుకుని పరుగెత్తుకు వచ్చాడు దీప్ వైపుగా గాలిలో కి ఎగిరి అతని ఛాతీపై బలంగా తన్నాడు దీప్

అబ్బా' అని అరుస్తూ కింద పడిపోయాడు డ్రైవర్ అతని చేతిలోంచి జారి పడిన హాండిల్ చేతిలోకి తీసుకుని దానితో తన చుట్టూ వలయాకారంగా విన్యాసాలు చేయసాగాడు దీప్.

జానీ జాకబ్ జారీ నాగరాజును ఎత్తుకుని ఎంబాసిడర్ కారులో పడుకోబెట్టారు కింద పడి మూలుగుతున్న డ్రైవర్ లేని వోపిక తెచ్చుకుని పరుగెత్తుకుని వెళ్ళి డ్రైవింగ్ వీల్ ముందు కూర్చుని కారు స్టార్టు చేసాడు జానీ జాకబ్ జారీలు కూర్చోగానే కారు బర్రుమని దూసుకు వెళ్ళిపోయింది!

★ ★ ★ ★

అఘమేఘాల మీద వెళ్ళిన అంబాసిడర్ కారు యంగ్‌మెన్స్ రిక్రియేషన్ క్లబ్ ఆవరణ లోపల త్రిశంకు స్వర్గం ముందు ఆగింది

"అబ్బా! అమ్మా!" అంటూ మూలుగుతున్న నాగరాజును లోపలకు తీసుకు వెళ్ళారు అతని అనుచరులు

వాడెవడో ఎంత దెబ్బ కొట్టాడు" అన్నాడు జాకబ్

కరాటే ఎక్స్‌పర్ట్‌లా వున్నాడు!' అన్నాడు జారీ

కరాటే ఎక్స్‌పర్ట్‌ను బాడీగార్డులా పెట్టుకుంది పెద్దమ్మాయి అన్నాడు, జానీ




ప్రేమ్
మీకోసమే
NEW
PREM
THE REFRESHING SOAP
ఇప్పుడు అనువైన ఆకారంలో క్రొత్త పరిమళంతో వస్తోంది
Imageads 2429 Tel

ప్రేమసాగర మథనం

నోర్మూయ్యండి రా వెధవ్లారా అంటూ వాళ్ళను బూతులు తిట్టి మనసులోని ఆవేదన కొంత తగ్గించుకున్నాడు నాగరాజు

'బాడీ గార్డును పెట్టుకోటానికి దాందగ్గర డబ్బు లేయి? ఎవడో వీధిలో కుర్రాడు వస్తే పారిపోయొచ్చారు అంటూ అనుచరులను బూతుల వర్షంతో తడిపేసాడు నాగరాజు

బాస్! ఇందాక ఆంధ్రా బాంకు గుమాస్తా కనపడి మీ బాస్ కాబోయే భార్య పేరుతో ఎనిమిది లక్షలు బాంకులో వేసాడు! అన్నాడు

బహుశ ఆ డబ్బు పెట్టి బాడీగార్డును పెట్టుకునుంటుంది పెద్దమ్మాయి అన్నాడు జాలీ.

ఏమిటి నువ్వనేది? అంటూ లేచి నుల్చున్నాడు నాగరాజు వళ్ళంతా నలగ్గొట్టినట్టు నొప్పిగా వుందతనికి నాలుక కరచుకొని ఎవరో పెద్దమ్మాయి పేరుతో బాంకులో ఎనిమిది లక్షలు డిపాజిట్ చేసారు సార్!

జాలీ మాటలు విని ఆలోచనలో పడిపోయాడు నాగరాజు నొప్పి పుడుతున్న మెడ సవరించుకుంటూ మళ్ళీ సోఫాలో కూర్చుని

'పొండి రా అవతలకు! మీ లాటి వాజమ్మలు పక్క నుంటే ఇలాగే జరుగుతుంటది అని కసురుకున్నాడు భాసీ, జాకబ్ జాలీ అవతలకు వెళ్ళిపోయారు

విలూకి బాంక్‌లో ఎనిమిది లక్షలు ఎక్కడ నుండి వచ్చాయి? రహస్యాలు చెప్పినందుకు స్మగ్లింగ్‌లో నాకు పోటీగా వున్న ఆ సన్నీగాడేమయినా యిచ్చాడా? దీర్ఘాలోచనలో పడిపోయాడు నాగరాజు

బేరర్ తెచ్చిన లికర్ గాని, గంజాయి గాని ముట్టలేదతను!

పెనుగాలికి కంపించే మాధవీ లత లావణికి పోతూ మీరు? అంది విలాసిని

కింద పడి వున్న ఆమె టిఫిన్ బాక్స్‌ను తీసి ఆమె చేతిలో పెడుతూ బజారున వెడుతుంటే గుండాలు మిమ్ములను చుట్టుముట్టడం కనపడ్డది అందుకని యీ సందులోకి అడుగెట్టాను

తీరా చూస్తే మీరు నిస్సహాయంగా దుర్మార్గుల మధ్య నిలబడి వున్నారు! అన్నాడు దీప్

'మీరు యిందాక షాప్‌లో శాలువా అంటూ వణికి పోసాగింది విలాసిని చల్లగాలి ఆమె శరీరంలోని వణకును ద్విగుణీకృతం చేయసాగింది చిరిగిన చీర చెరగుతో వక్షస్థలం కప్పుకోవాలని విఫల యత్నం చేయసాగిందామె

అవును! శాలువా కొన్నది నేనే! అంటూ పాంటు జేబులో వున్న శాలువా తీసి విలాసిని మీదుగా కప్పాడు

మీ వాళ్ళెవరి కోసమో మీరు శాలువా కొన్నారు' అన్నది విలాసిని

ఎవరి కోసం కొంటేనేం లెండి' ఇప్పుడు మీకు అవసరం అయింది! అన్నాడు దీప్

'వాడు' ఆ నాగరాజు నన్ను బలవంతంగా ఎత్తుకు వెళ్ళబోయాడు' దీనంగా అంది విలాసిని వర్షించబోయే మేఘాల్లా వున్నాయామె కళ్ళు'

మీరేం భయపడకండి' ఇక అతను మీ జోలికి రాడు

మీ కతని సంగతి తెలియదు' అతని చేతిలో పెద్ద గాంగు వుంది లెక్క లేనంత డబ్బుంది కావలసినంత ఫలుకుబడి పరపతీ వున్నది

డోంట్ వర్రీ విలూ' ఫర్‌గెట్ హిమ్ దీప్ పెదవుల నుండి తన పేరు మధురంగా విన వచ్చేసరికి విలాసిని మనసు తన్మయత్వంతో నిండిపోయింది

మధుర భావనా స్పందనలతో నిండిపోయిన ఆమె మనసు నుండి నాగరాజు గూర్చిన ఆలోచనలు తొలగిపోయాయి

ఈ సందు చివర్నే నా రూము' అంది విలాసిని

పదండి మీ రూమ్ దగ్గర దిగ బెడతాను అంటూ ఆమె వెనుకనే నడిచాడు దీప్

వీధి అఖర్న వున్న పెద్ద ఆవరణలో వొక మూలన వున్న చిన్న రేకుల గదిలో



రచయిత జవాబులు

ప్రఖ్యాత రచయిత, సుప్రసిద్ధ శస్త్రవైద్య నిపుణులు డాక్టర్ కొత్త రవీంద్రబాబు తమ సీరియల్ నవల "ప్రేమసాగర మథనం"పై పాఠకుల ప్రశ్నలకి సమాధానాలు యిస్తారు ఈ అవకాశాన్ని వినియోగించుకోదలచినవారు తమ ప్రశ్నలని "రచయిత జవాబులు" శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ–520003 అనే చిరునామాకి పంపవచ్చును వాటిలో రచయిత ఎంపికచేసిన ప్రశ్నలని, వాటికి ఆయన యిచ్చే సమాధానాలని వారంవారం ఈ సీరియల్ పేజీలలో ప్రచురిస్తాము ప్రతివారం రచయిత ఉత్తమంగా ఎంపికచేసిన ప్రశ్నని పంపినవారికి ఆయన రాసిన నవలలలో ఒకదానిని బహుమతిగా అందజేయటం జరుగుతుంది పాఠకులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోగలరని ఆశిస్తున్నాము –సం

వుంటున్నది విలాసిని వీధి గేటు తీసుకుని లోపలకు వస్తున్న విలాసిని వంక అదే పనిగా చూడసాగాడు మేడ ముందు వసారాలో కుర్చీలో కూర్చున్న నడి వయసతను

వస్తానండి' గుడ్ నైట్ అన్నాడు దీప్ విలాసినితో.

మర్చిపోయాను అడగడం' మీ పేరు?

సందీప్' అంతా దీప్ అంటారు'

గుడ్ నైట్ అంటూ తన గది వైపుగా నడిచింది విలాసిని

చూపులతోనే తినేస్తూ ఆమె వెళ్ళిన దిశగా తిరిగి కూర్చున్నాడు నడి వయసతను అతని పేరు చలమయ్య ఇంటి వోనరతను

ఏం పని చేసినా చేయకపోయినా విలాసిని వున్నంత సేపూ ఆమె వుండే రేకుల గది వంకే చూస్తూ వుంటాడతను మేలుకుని వున్నంత సేపూ' రూమ్‌లోకి వచ్చి చినిగి పీలికలైన చీరను మార్చుకుంటూ దీప్ గూర్చి ఆలోచించసాగింది విలాసిని

దీప్' ఎంత మదురమైన పేరు' పేరేనా మధురం' రూపం యింకా మనోజ్ఞంగా వుంది' మనోజ్ఞమైన రూపానికి తోడు ధైర్యం సాహసం అతని సొత్తు

విలాసినీ' కిటికీలోంచి తొంగి చూస్తూ పిలిచాడు చలమయ్య

దీప్ గురించిన మదుర బావనలతో నిండిన ఆమె మనసులో చలమయ్య మాటలు చొరబడలేదు

విలాసినీ' కిటికీ చువ్వల మీద తడుతూ పిలిచాడు చలమయ్య


ఉలిక్కిపడి చూసింది విలాసిని, చీరె కొంగు నిండా కప్పుకొని

ఇందాక నీ వెంట వొచ్చిన తనెవరూ? గార పట్టిన పళ్ళు బయట పెడుతూ ఇకిలిస్తూ అడిగాడు చలమయ్య

తను చీర మార్చుకోవడం అతను చూసి వుంటాడన్న ఆలోచన రాగానే సిగ్గుతో విలాసిని ముఖం కుదించుకుపోయింది

మరుక్షణం వయసులో వున్న ఆడపిల్ల గదిలోకి తొంగి చూచే చలమయ్య అంటే కోపంతో ఆమె ముఖం ఎరుపెక్కింది

ధర్మపథం



త్యాగ ప్రశస్తి

ప్రాణులలో మానవుడే ఉత్తము డగుటకు అతనికి గల జ్ఞానమే కారణం ఆ జ్ఞానం ఉన్నందుకువిచక్షణతో దాన్ని వినియోగించు కోవడం అవసరం జ్ఞానంలేని ఇతర ప్రాణులూ, వృక్షాదులు మానవునికి మహోపకారం చేస్తూ వున్నప్పుడు, జ్ఞాని అయిన అతడు త్యాగబుద్ధి కలిగి ఉండడం ధర్మం జీవితం శాశ్వతంకాదు చేసిన గొప్ప కార్యమే శాశ్వతంగా నిలుస్తుంది. తాను చనిపోయినా, తన పేరు స్థిరంగా నిలిచి ఉండడానికి త్యాగమే ప్రధానంగా తోడ్పడుతుంది మన పురాణాలను బట్టి చూస్తే దధీచి మహర్షి మున్నగు త్యాగమూర్తులు గొప్ప ఖ్యాతి గడించినట్లు తెలుస్తుంది తన యెముకలను ఇచ్చి ప్రాణం విడిచిన త్యాగమూర్తి దధీచి మహర్షి, తన శరీరాన్నే కోసి యిచ్చి, తుదకు ప్రాణాలనివ్వడానికే సిద్ధ పడిన శిబిచక్రవర్తిని గురించి తెలియనివారు ఉండరు రంతిదేవుని గురించి వేరుగా చెప్పనక్కరయే లేదు

అంగ రాజ్యాధిపతీ, దుర్యోధనునికి ప్రాణసమాన మిత్రుడు అయిన కర్ణునికి 'దానకర్ణుడు" అనే ఖ్యాతి వచ్చింది మరెవ్వరూ అతనివలె త్యాగం చేసినవారు ఆ కాలంలో లేరు తన సహజ సిద్ధాలయిన కవచకుండలాలను కపట వేషధారియైన ఇంద్రుడికి – తనకు ప్రాణాపాయం కలుగుతుందని తెలిసినా – సూర్యదేవుడు వద్దని చెప్తున్నా కూడా – శరీరం కంటే కీర్తియే గొప్పదని తలచి సమర్పించాడు

త్యాగానికి ధనంతో నిమిత్తంలేదు దరిద్రులకు కూడా త్యాగ గుణం ఉంటుంది ఉదారులైన శ్రీమంతులు, తమ ధనంలో కొంత దానధర్మాలకూ ప్రజా సంక్షేమ కార్యాలకూ ఉపయోగిస్తూ ఉన్నా, కొందరు చిల్లిగవ్వనయినా ఇతరుల కివ్వడానికి ఇష్టపడరు భిక్షాటనం వల్ల జీవం గడుపుకుంటున్న వారయినా, నలుగురినీ యాచించి, డబ్బునూ, పదార్థాలనూ సంపాదించి సమారాధనలు జరిపేవారూ ఉన్నారు

డబ్బు ఉన్నందుకు ప్రయోజనం దాన్ని సద్వినియోగం చెయ్యడమే! త్యాగం వల్లనే పేరు ప్రతిష్ఠలు శాశ్వతంగా నిలుస్తాయి వ్యాపారులు తమ లాభాలలో అతి స్వల్ప భాగం ప్రత్యేకంగా దానధర్మాలకు వెనుక వేస్తూ, నిధులను ఏర్పరచి ఎందరికో సహాయ పడుతున్నారు అట్టివారుమరణించినా, వారి కీర్తి ఆచంద్రతారకంగా స్థిరంగా ఉంటున్నది

– బులుసు వేంకటరమణయ్య

ప్రేమసాగర మథనం

అతను నా మేనమామ కొడుకు! అంది చలమయ్యను ఏడ్పించటానికి, కిటికీ తలుపు మూస్తూ

ఆశ్చర్యంతో నోరు తెరుచుకుని వెళ్ళిపోయాడు చలమయ్య విలాసిని యింట్లో అద్దెకు జేరి ఆరు నెలలయినా యింత వరకు ఆమెకు ఒక మేనమామ వున్నాడని అతనికో అందమైన కొడుకు వున్నాడని విని ఎరుగడ తను! ఇప్పుడు అకస్మికంగా నా మేనమామ కొడుకు అని విలాసిని అనేసరికి అతనికి వుత్కంఠతో నిద్ర దూరమయింది చాలా సేపు వాకిట్లో కుర్చీలో నే కూర్చుని వున్నాడతను – మరలా విలాసిని మేనమామ కొడుకు వస్తాడని – అతను విలాసిని గదిలోకి వెళ్తాడని – వాళ్ళిద్దరూ గదిలో శృంగార చేష్టలలో మునిగి వుండగా కిటికీ సందులోంచి చూడాలనే వుబలాట పడి నిద్ర దూరం చేసుకున్నాడతను!

ఎంత సేపున్నా విలాసిని మేనమామ కొడుకు తిరిగి రాకపోయే సరికి కుర్చీలోంచి లేచి లోపలకు వెళ్ళబోతూ ఎందుకో వీధి గేటు వద్దకు వెళ్ళాడు! సందు చివర నుండి ఎవరో తన యింటి వైపుగా వస్తున్నట్లు వుంటే చప్పున గేటు పక్కన వున్న పొగడ చెట్టు చాటున నిలబడిపోయాడు

సందు చివర నుండి నెమ్మదిగా నడుచుకుంటూ వస్తున్న దీప్ వంక చూస్తూ నిలబడి పోయాడు చలమయ్య చలమయ్య మేడ గేటు వరకు వచ్చి ఆగి కాసేపు విలాసిని రూము వంక చూసి మరలా వెనుతిరిగి వెళ్ళాడు దీప్

తెల్లవారే వరకు దీప్ సందులో పహరా తిరగడం, అతన్ని చూస్తూ చలమయ్య నిలువు కాళ్ళ జాగరణ చేయడం జరిగింది

తొలిసంజ రేకలు కనపడ్డాక సందులో జన సంచారం మొదలయింది దీప్ జ్యోతి హోటల్‌కు వెళ్ళిపోయాడు

అతను గేటు తీసికుని లోపలకు వస్తాడని ఆశిస్తూ పొగడ చెట్టు కింద చతికిలబడి కూర్చున్న చలమయ్య నిద్ర ఆపుకోలేక లోపలకు వెళ్ళి పడుకున్నాడు

★ ★ ★ ★

గురూ! జానీ కేకలకు నాగరాజు వులికి పడిపోయి లేచి నిలబడి

ఏమిట్రా ఆ అరుపులు? తోక తెగిన కోతి లాగా? అన్నాడు

దుర్గగుడి కింద మన గోడౌన్ను పోలీసులు రెయిడ్ చేసారు!

ఆ! ఎప్పుడు?

గంట క్రితం! గోడౌను కాపలాగా వున్న చంటి పరిగెత్తుకుని వచ్చి చెప్పాడు హైద్రాబాద్ నుండి రెయిడ్ పార్టీ వచ్చిందని కానిస్టేబుల్ కుమారస్వామి చెప్పాడు

ఏడవలేక పోయావు! చంటిగాణ్ణి వాళ్ళెవరూ చూడలేదు గదా?

లేదు బాస్! పోలీసుల్ని చూడగానే గోడౌన్ వెనుక గోడ దూకి పారిపోయి వచ్చాడు!

ఇందుకు పని కొస్తార్రా మీరు? జాలీగాడిని వెళ్ళి గోడౌన్‌లో జరుగుతున్న సోదా మీద నిఘావేసి వుండమను వెనుక బజారులో మేడ మీద గది మన కింద వున్నది అందులోంచి చూస్తే గోడౌనులో జరిగే విషయాలు కనపడుతాయి

జాగ్రత్తగా వాచ్ చేయమను!

మన వాళ్ళందర్నీ ఎలర్ట్ చెయ్యి! నాగరాజు మాటలు వినగానే తుపాకీ గుండులా దూసుకు వెళ్ళాడు జానీ!

జానీ మాటలు విన్న తర్వాత నాగరాజు మనసులో అందోళన ఎక్కువైంది

విలాసిని పేరుతో బాంక్‌లో ఎనిమిది లక్షలు జమ పడ్డ రాత్రే తన గోడౌన్ మీద రెయిడ్ జరగటం కేవలం కాకతాళీయం అని నమ్మబుద్ధి కాలేదతనికి

వంటింట్లో కుందేలు లాటివిలూ ఎంత పని చేసింది! అనుకుంటూ పళ్ళు నూరసాగాడు నాగరాజు

(ఇంకా ఉంది)


పాఠకుల శీర్షిక

చిన్నారి బాలల దీనగాథలు

ప్రభుత్వమే బాధ్యత వహించాలి

"కాపోరింటి కెళ్ళి పనిజేసిరావే అంటే, యిస్కూలుకు తగలబడ్డావంటే అంటూ క్లాస్ రూంలోకి వచ్చి, కూతురి జుట్టుబట్టి లాక్కెళ్తున్న పోలమ్మను వారించబోయి, గత అనుభవం గుర్తు వచ్చి, మౌనంగా అలానే చూస్తుండి పోయింది మూడవతరగతి టీచరు సుమతి బాధతో మూల్గిందామె మనసు

సువిశాలమైన ఆంధ్రప్రదేశ్‌లో, బస్తీకి పదికిలో మీటర్ల దూరంలో వున్న ఓ చిన్న పల్లె అది ఆ పల్లెలో గల ప్రాథమికోన్నత పాఠశాలలో గత మూడేళ్ళుగా ఉపాధ్యాయినిగా పనిచేస్తోంది సుమతి టౌనుకు దగ్గరలో వున్నా, విద్యవిలువను, అవశ్యకతను తెలుసుకోలేని వారి సంఖ్య ఎక్కువ ఆ గ్రామంలో వర్ణ భేదాలు కొంత వరకు తగ్గినా, వర్గ విబేదాలు మెండు బాగా వున్నవాళ్ళు, విద్యవిలువ తెలిసినవాళ్ళు బస్తీలో కాపురం పెట్టి, మంచి స్కూల్లో చేర్చి, తమ పిల్లలను చదివిస్తున్నారు మధ్యతరగతి వాళ్ళు కొందరు తమ పిల్లల ఉన్నత విద్యకు తంటాలు పడుతుంటే, మరికొందరు ఏడవ తరగతితోనే చదువుకు ఫుల్‌స్టాప్ పెట్టించి, పొలం పనులకు, వ్యాపారాలకు పరిమితం చేస్తున్నారు నిరుపేద, అట్టడుగు వర్గాల వారికి పిల్లలను స్కూల్లో చేర్పించాలనే ధ్యాస తక్కువ కండక్టెన్ 'శాంతమ్మ' వాళ్ళ యిండ్లచుట్టు తిరిగి – తిరిగి పిల్లలను బడికి లాక్కొచ్చి, తల్లిదండ్రులను పిలుచుకుని వచ్చి, పేర్లు వ్రాయిస్తుంది పిల్లలను బళ్ళో వేయడంతోనే తమ బాధ్యత తీరిందనుకుంటారు మరికొందరు పిల్లల



చదువు సంధ్యల పట్ల వాళ్ళకేమాత్రం శ్రద్ధ, ఆసక్తి లేదు వాళ్ళను గూర్చి పట్టించుకునే తీరిక వుండదు కారణం పొట్ట కూటికోసం నిరంతరం శ్రమించడమే 'చదువు కూడు పెడుతుందా?' అనే వాళ్ళ సంఖ్య ఎక్కువ తప్పక పెడుతుంది బ్రతుకు దెరువుకు మార్గం చూపుతుంది కాస్తున్నా, విద్య ఆస్తిపాస్తులకన్నా ధనదాన్యాల కన్నా గొప్పది విద్యలేని వాడు వింత పశువు అని నచ్చ జెప్పను గత మూడేళ్ళగా ప్రయత్నం చేస్తునే వుంది సుమతి ఎంత చెప్పినా వినిపించుకోని వారి అజ్ఞానానికి బాధపడటం తప్ప మరేమీ చేయలేక బాధపడుతోంది ఆమె

పోలమ్మ గిరిజన కుటుంబానికి చెందింది ఆమె భర్త యాదగిరి ఆవూరి పెద్దకాపు యింట్లో పాలేరుగా స్థిరపడ్డాడు ఆమె కూడ వాళ్ళ యింట్లో పనిపాటలు చేస్తుంది పదిమంది సంతానం ఆమెకు పదిహేనేండ్ల శ్రీనివాసులు మొదలు తొమ్మిదేండ్ల రోశయ్య వరకు కూలినాలి కెళ్తారు వాళ్ళను స్కూలు ఛాయలకు కూడ పంపి ఎరుగరు ఆతల్లిదండ్రులు వాళ్ళ ఏడో సంతానమైన 'రాములమ్మ'కు చదువుకోవాలని యిష్టం తల్లిదండ్రుల కళ్ళుగప్పి ఏకాస్త తీరిక దొరికినా స్కూలుకు వస్తుంది సుమతికి ఆ అమ్మాయి అంటే అబిమానం, యిష్టం చదువుపట్ల ఆ అమ్మాయికి వున్న శ్రద్ధ, ఆసక్తిని గమనించింది అందువలననే, ఆ అమ్మాయి ఏ సమయంలో వచ్చినా ఏమనదు చిరునవ్వుతో అమ్మాయి సందేహాలను తీరుస్తుంది వారంలో రెండు, మూడు రోజులే స్కూలుకు వచ్చినా, ఆ అమ్మాయి తెలివితేటలకు జ్ఞాపకశక్తికి మురిసి పోతుంది అక్షరాలు మొదలు బెట్టి, పాఠాలు చదివించింది నోటి లెక్కలతో ప్రారంబించి, కూడికలు, తీసివేతలు, హెచ్చువేతలు, బాగహారాలు నేర్పింది ప్రదానోపాధ్యాయుణ్ణి ఒప్పించి, ఆ అమ్మాయి తెలివి తేటలతో ఆయనను మెప్పించి, మూడవ తరగతిలో అడ్మిట్ చేయించింది ఆ అమ్మాయిని విద్యావంతురాలిని చేయాలనే తపనతో కాని నెల రోజల క్రితం ఆ అమ్మాయి తల్లివచ్చి, నానాదుర్భాష లాడి, కూతురిని లాక్కెళ్ళింది అవమాన బారంతో ఆ పిల్లపట్ల జాలితో బాధపడటం మినహా మరేం చేయలేక పోయింది ఆమె సీజన్‌లో నారు ఏతలకు, కోతలకు తల్లిదండ్రులు అన్నలు వెళ్తే తమ్ముణ్ణి, చెల్లెళ్ళను చూచుకుంటూ, కాపు గారింట్లో పనిపాటలు చేయడంతో పాటు యింటిల్లిపాదికి వండి వార్చాల్సిన ఆ పిల్ల దౌర్భాగ్యానికి చింతించేది

ఒక్క రాములమ్మేకాదు అలాంటి వారు మనదేశంలో కోకొల్లలు తల్లిదండ్రుల ప్రేమానురాగాలతో ముద్దు మురిపంగా పెరగవలసిన బాలబాలిక లెందరో వాళ్ళ ఆగ్రహానికి గురౌతున్నారు చదువుసంధ్యలతో ఆటపాటలతో గడపవలసిన బాల్యాన్ని బంగారు ప్రాయాన్ని వెట్టిచాకిరికి దారపోస్తున్నారు దీనికి కారణం మనదేశ పేదరికం, అజ్ఞానం కుటుంబంలో చిన్నా పెద్ద శ్రమపడితే కాని, నాల్గువేళ్ళు నోట్లోకి పోవు అలాంటప్పుడు విద్యనుగూర్చి, దాని విలువను గూర్చి ఆలోచించే తీర్థిక యెక్కడ? పిల్లల బావినిగూర్చి ఆలోచించే సమయమేది?

చిన్నారి బాలల దైన్య స్థితి తొలగాలంటే, మనదేశంలో పేదరికాన్ని నివారించాలి అందుకు తగిన పతకాలను రూపొందించి, అమలు పరచడం ప్రభుత్వం బాధ్యత ఆ పథకాలకు గ్రామీణ ప్రాంతాలు మూలకేంద్రాలు కావాలి

–యం జి ప్రసూన, నెల్లూరు □

కూపన్

ఆంధ్ర సచిత్ర వారపత్రిక

చిన్నారి బాలల దీన గాథలు

రచన పంపిన వారి పేరు

పూర్తి చిరునామా

ఎన్‌కోడ్:

అత్యంత అవసరమైన అందరికీ అందుబాటులో ఉన్న ప్లాస్టిక్ సర్జరీ

— డాక్టర్ టి. ఎస్. కృష్ణమూర్తి



వ్యాస రచయిత డాక్టర్ టి ఎస్ కృష్ణమూర్తి ఇంగ్లండ్‌లో 15 సంవత్సరాల పాటు ప్లాస్టిక్ సర్జరీ కాస్మెటిక్ సర్జరీ ముఖం మీద వచ్చే కేన్సర్ చికిత్స శరీరం కాలినపుడు కొత్త చర్మం అతికించడం చేతులకు తగిలిన గాయాలకు చికిత్స చేయడం వంటి అనేక వైద్య శస్త్ర చికిత్సా రంగాలలో విశేష అనుభవాన్ని నైపుణ్యాన్ని గడించారు 1985లో స్వదేశానికి తిరిగి వచ్చి హైదరాబాదులో తన స్వంత వైద్యశాలను ప్రారంభించారు

ప్లాస్టిక్ సర్జరీ విషయమై పాఠకు లెవరికైనా సందేహాలు ఉంటే వాటికి డాక్టర్ కృష్ణమూర్తి గారు సమాధానాలు ఇస్తారు పాఠకులు తమ ప్రశ్నలను డాక్టర్ టి ఎస్ కృష్ణమూర్తి ఎం ఎ బి ఎస్ ఎఫ్ ఆర్ ఎస్ హెచ్ (ఇంగ్లండ్)
ప్లాస్టిక్ సర్జన్
తిరుమల క్లినిక్,
నెం 9, ఫస్ట్‌ఫ్లోర్
తిరుమల అపార్ట్‌మెంట్స్
3-6-20 హిమాయత్ నగర్
హైదరాబాద్ - 500 029 అనే చిరునామాకు పంపవచ్చు

ఈ మధ్య కాలంలో ప్లాస్టిక్ సర్జరీ అనే మాట బాగా వాడుకలోకి వచ్చింది కాని ఇది చాలా ఖర్చుతో కూడుకున్నటువంటి వ్యవహారమని చాలా మంది అనుకుంటున్నారు ప్లాస్టిక్ సర్జరీ అంటే కాస్మెటిక్ సర్జరీ (అందంగా కనిపించేలా చేసే శస్త్ర చికిత్స) అనే ఉద్దేశ్యం వల్ల, అది ఖరీదయినదని అనుకోవడం వల్ల సినిమా నటుల వంటి వారికే అది అందుబాటులో ఉంటుందని చాలా మంది అపోహ పడుతున్నారు

ప్లాస్టిక్ సర్జరీలో కాస్మెటిక్ సర్జరీతో పాటు ఆరోగ్యానికి, శరీర స్థితికి అవసరమైన శస్త్ర చికిత్సలు కూడా ఉన్నాయి పుట్టుకతో వచ్చే గ్రహణం మొర్రిలు అంగిటిలో చీలికలు సరిచేయడం శరీరం కాలితే మరొక చోట నుంచి చర్మం తీసి కాలిన చోట వేసి త్వరగా మానేటట్లు చేయడం ప్రమాదాల వల్ల ముఖం మీద, శరీరం మీద ఏర్పడిన గాయాలను జాగ్రత్తగా కుట్టి సరిచేయడం ముఖం మీద ఏ అవయవానికైనా కేన్సరు వస్తే శస్త్ర చికిత్స ద్వారా ఆ అవయవాన్ని తొలగించి సరి చేయడం ముక్కు ఎముక బుగ్గ కింది ఎముక విరిగిపోతే సరిచేయడం వంటి ఎన్నో అవసరమైన శస్త్ర చికిత్సల్ని కూడా ప్లాస్టిక్ సర్జరీ ద్వారానే చేయవచ్చును తద్వారా ఆయా వ్యక్తులను ఆకర్షణీయంగా ఆరోగ్యంగా కనబడేటట్లు చేయవచ్చును ఇతర సాధారణ శస్త్ర చికిత్సలకు గానీ ప్రసూతి సంబంధమైన శస్త్ర చికిత్సలకు గానీ ఎంత ఖర్చవుతుందో ప్లాస్టిక్ సర్జరీకి కూడా అంతే ఖర్చవుతుంది ప్లాస్టిక్ సర్జరీ అవసరమయ్యేటటువంటి కొన్ని సందర్భాలను శస్త్ర చికిత్సా వివరాలను వివరంగా పరిశీలిద్దాం



1, 2 గ్రహణం మొర్రి
శస్త్ర చికిత్సకు ముందు – తర్వాత

1 గ్రహణం మొర్రిలు మూడు నెలల వయసు పూర్తయిన తర్వాత ఎప్పుడైనా శస్త్ర చికిత్స ద్వారా వీటిని సరిచేయ వచ్చును పిల్లలకు బుద్ధి తెలిసే వయసు దాటిన తర్వాత ఇరుగు పొరుగుల నుంచి అవహేళనలను ఎదుర్కొనే అవకాశం ఉంది గనుక చిన్న వయసులోనే సరి చేయడం మంచిది ఐతే ఈ శస్త్ర చికిత్సకు వయోపరిమితి ఏమీ లేదు ఏ వయసులోనైనా చేయవచ్చును

2 అంగిటిలో విడిపోవుట పుట్టుకతోనే అంగిలిలో చీలిక ఏర్పడి ఉంటే పాలు తాగేటప్పుడు పిల్లలకు ముక్కులో నుంచి బైటికి వస్తాయి సంవత్సరం న్నర రెండు సంవత్సరముల మధ్య శిశువులకు శస్త్ర చికిత్స చేసి ఈ లోపాన్ని సరిచేయవచ్చు మాటలు రాకముందే ఈ శస్త్ర చికిత్స చేయడం మంచిది లేనట్లయితే ఆ శిశువుల ఉచ్చారణ సక్రమంగా ఉండదు చిన్న వయసులో శస్త్ర చికిత్స చేయించకపోతే ఎదిగిన తర్వాతనైనా చేయించ వచ్చును


3 ఆరవ వేలు పుట్టుకతో అదికంగా వచ్చే ఆరవ వేలు నిరుపయోగకరమైనది శస్త్ర చికిత్స ద్వారా దీన్ని తొలగించక పోయినట్లయితే ఒక్కొక్కప్పుడు పక్కనున్న వేలు ఎదుగుదలకు అడ్డంకిగా మారుతుంది

4 కలిసిపోయిన వేళ్ళు పుట్టుకతో కలిసిపోయిన రెండు వేళ్ళను శస్త్ర చికిత్స ద్వారా విడదీయ వచ్చును ఐదు సంవత్సరాల వయసు తర్వాత ఈ శస్త్ర చికిత్స చేయడం మంచిది విడదీయక పోతే వేళ్ళు తప్పుగా ఎదుగుతాయి

5 పుట్టు మచ్చలు ఇవి ఎక్కువ నల్లగా మారినా ఎక్కువ దళసరిగా మారినా, విస్తరించినా పుట్టు మచ్చమీద వెంట్రుకలు మొలిచినా శస్త్ర చికిత్స ద్వారా తొలగించడం మంచిది లేకపోతే ఆ తర్వాతి కాలంలో కేన్సర్ రావడానికి అవకాశా లున్నాయి అట్లాగే ముఖం మీద అంద వికారంగా ఉన్న నల్లమచ్చలను కూడా శస్త్ర చికిత్స ద్వారా తొలగించవచ్చు

6 దొప్ప చెవులు అంద వికారంగా ఉండే దొప్ప చెవులను ఐదు సంవత్సరాల వయసు తర్వాత శస్త్ర చికిత్స ద్వారా సరి చేయవచ్చు

7 కాలిపోయిన చర్మం శరీరం మీద తక్కువ ప్రాంతం కాలితే ప్రథమ చికిత్సగా చల్లని నీళ్ళ కింద పెడితే ప్రమాదం చాలా వరకూ తగ్గిపోతుంది శరీరం ఎక్కువగా కాలితే కాలిన భాగం నుంచి చాలా నీళ్ళు బైటికి వస్తాయి కనుక రక్తనాళం ద్వారా నీళ్ళు తిరిగి ఇవ్వకపోతే షాక్ వచ్చి చనిపోవడానికి అవకాశం ఉంది కాలిపోయిన కొన్ని ప్రాంతాలు డ్రెస్సింగుల వల్ల వాటంతటవే మానిపోతాయి కొన్ని ప్రాంతాలు ఎక్కువ లోతుగా కాలిపోవడం వల్ల డ్రెస్సింగుల వల్ల మానవు కాలిన భాగాన్ని శస్త్ర చికిత్స ద్వారా తొలగించి అదే వ్యక్తి చర్మాన్ని మరొక చోట నుంచి తీసి అక్కడ అతికించవలసి



3, 4 చివర గుండ్రముగా ఉన్న ముక్కు శస్త్ర చికిత్సకు ముందు– తర్వాత

వస్తుంది. ఇలా చేయక పోయినట్లయితే మానడానికి ఎక్కువ సమయం తీసుకుని, ఆ సమయంలో గాయంలో సూక్ష్మక్రిములు ప్రవేశించ డానికి అవకాశం కలుగు తుంది. అట్లాగే కీళ్ళ దగ్గర లోతుగా కాలినప్పుడు శస్త్ర చికిత్స ద్వారా కొత్త చర్మం అతికించక పోయినట్టయితే కీళ్ళు తోడుకు పోతాయి. ముఖం కాలినప్పుడు కనురెప్పలు కూడా కాలిపోతాయి. వీలైనంత త్వరగా కనురెప్పల పైన కొత్త చర్మం వేయకపోతే, కళ్ళు మూతలు పడక దృష్టికి ప్రమాదం రావచ్చును. ఈ అన్ని రకాల శస్త్ర చికిత్సలను ప్లాస్టిక్ సర్జన్లు కాలిన వెంటనే గాని, చాలా కాలం గడిచిన తర్వాత కానీ చేయగలరు.

8. కేన్సరు: ముఖం మీద, శరీరం మీద గల అవయవాలకు గాని, చర్మ భాగానికి గాని కేన్సరు వస్తే ప్లాస్టిక్ సర్జరీ ద్వారా ఆయా భాగాల్ని తొలగించి, కొత్త చర్మాన్ని అతికించి కేన్సరును నిరోధించ వచ్చును.

9. ప్రమాదాలు: ప్రమాదవశాత్తూ కాలి ఎముకలు, చేతి ఎముకలు విరిగి పోయినప్పుడు ఆ ప్రాంతంలో చర్మం కూడా పోతుంది. ఇటువంటి గాయాలు మానాలంటే చాలా కాలం పడుతుంది. ఈ లోపుగా సూక్ష్మక్రిములు ప్రవేశించే అవకాశం ఉంటుంది. అటువంటి సమయంలో ప్లాస్టిక్ సర్జన్‌లు ఆ చర్మాన్ని, కండరాలను కలిపి కుట్టి త్వరగా మానేటట్లు చేయగలరు. ప్రమాదవశాత్తు వేళ్ళ నరాలు, కండరాలు తెగి పోయినప్పుడు అవి కదల్చడానికి వీలు పడదు. ప్లాస్టిక్ సర్జరీ ద్వారా వాటికి చికిత్స చేసి వేళ్ళు కదిలేలా చేయవచ్చు.

10. కాస్మెటిక్ సర్జరీ: ప్లాస్టిక్ సర్జరీలో భాగంగానే అందంగా, ఆకర్షణీయంగా కనిపించే టందుకు అవసరమైనటువంటి శస్త్ర చికిత్స కూడా ఉంటుంది.

ముక్కు గద్ద ముక్కులా ఉన్నా, చప్పిడి ముక్కులా ఉన్నా, చివరిలో ఎక్కువ గుండ్రంగా ఉన్నా, వంకరగా ఉన్నా, శస్త్ర చికిత్స ద్వారా సరి చేయవచ్చు. ఈ శస్త్ర చికిత్సను 17 సంవత్సరాల వయసు దాటిన తర్వాత చేయాలి.

స్ఫోటకం వల్ల ముఖం మీద ఏర్పడే గుంటలు, మొటిమల వల్ల ఏర్పడే ఎగుడు దిగుళ్ళను శస్త్ర చికిత్స ద్వారా సమానం చేయవచ్చును.

స్త్రీలకు పైపెదిమల మీద వెంట్రుకలు ఎక్కువగా వచ్చినా, గెడ్డం మీద వెంట్రుకలు వచ్చినా ఎలక్ట్రాలిసిస్ పద్ధతి ద్వారా శాశ్వతంగా రాకుండా చేయవచ్చును.

బట్ట తలకు శస్త్ర చికిత్స చేసి సరి చేయవచ్చును.

కనురెప్పల మీద అవసరమైన దానికంటే ఎక్కువ చర్మం ఉన్నప్పుడు అందవికారంగా కనబడుతుంది. ప్లాస్టిక్ సర్జరీ ద్వారా దాన్ని సరిచేయ వచ్చును. కింది రెప్పల కింద కొవ్వు చేరి ఉబ్బెత్తుగా వికారంగా కనబడుతుంది. దీన్ని కూడా ప్లాస్టిక్ సర్జరీ ద్వారా సరిచేయవచ్చు. పై పెదవి మీద, ముఖం మీద ఎక్కువ ముడతలు ఏర్పడి, ఎక్కువ వయసుగల వాళ్ళలా కనబడుతున్నామని బాధపడే వాళ్ళు "ఫేస్ లిఫ్ట్" శస్త్ర చికిత్స ద్వారా ఈ లోపాన్ని సరిచేసుకోవచ్చు.

వక్షోజాలు చిన్నవిగా ఉంటే "సిలికొన్‌జెల్" అనే పదార్థంతో తయారు చేసిన మెత్తని ప్లాస్టిక్‌తో వక్షోజాల ఆకారంలో ఉండే ప్రోస్తసిస్‌ను శస్త్ర చికిత్స ద్వారా వక్షోజాల క్రింద పెట్టి పెద్దవిగా చేయవచ్చును. సహజంగానే వక్షోజాలు పెద్దవిగా ఉన్నట్టయితే తగిన పరిమాణానికి తగ్గించ వచ్చును.

పురుషులలో పెద్దవిగా ఉన్న వక్షోజాలను చిన్నవిగా చేయవచ్చును.


చాలాసార్లు ప్రసవించిన కారణంగా, స్త్రీలలో పొత్తి కడుపు వేలాడుతున్నట్టుగాగాని, ముడుతలతో గాని ఉంటుంది. ఈ లోపాలను "లైపెక్టమీ" శస్త్ర చికిత్స ద్వారా తొలగించ వచ్చును.

కొన్ని రకాల బోదకాళ్ళకు శస్త్ర చికిత్స చేసి సరైన ఆకారంలోకి తేవచ్చును.

పచ్చబొట్లను తొలగించి చర్మం మామూలుగా ఉండేటట్లు చేయవచ్చును.

ఈ శస్త్ర చికిత్సలు అన్నీ ప్లాస్టిక్ సర్జరీ కిందికే వస్తాయి. ఖర్చు రీత్యా చూసినా, అవసరం రీత్యా చూసినా ప్లాస్టిక్ సర్జరీ సామాన్యులకు కూడా అందుబాటులో ఉండేటటువంటిది. అత్యంత అవసరమైనటువంటిది. □

5, 6, 7 శస్త్ర చికిత్సకి ముందు చిన్నవిగా ఉన్న వక్షోజాలు. శస్త్ర చికిత్స అనంతరం పరిమాణంలో మార్పు.



అభినేత్రి

కె. తాయారమ్మ

మధ్యాహ్నం పన్నెండు గంటలు దాటింది ప్రచండబానుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు భూదేవి ఓర్పుకి ఇదో పరీక్షలా అనిపిస్తోంది

ఆ ఎండలో భుజంమీద నిచ్చెన ఇంకో చంకలో వాల్ పోస్టర్ల చుట్టలు పెట్టుకుని నడుస్తున్నాడు శివుడు

వాడికి పదహారేళ్ళుంటాయి లావుగా పొట్టిగా దుంబులా వుంటాడు

వాడి వెనకే పేస్టు డబ్బా, చింకి గుడ్డపీలికలు పట్టుకుని నడుస్తోంది సాదు అమ్మ

ఆమెకి అరవై ఏళ్ళుంటాయి లావుగా, పొడవుగా వుంటుంది ముఖం అంతా గుంటలుపడి వికృతంగా వుంటుంది

ఆ ముఖంలో ఏ బావాలు ద్యోతకం కావు నడుస్తూ ఆయాసపడుతోంది ఆమె

ఒరే శివా! ఏ బొమ్మరా యిది? ప్రశ్నించింది ఆమె ఎప్పుడూ ఇలాగే ప్రశ్నిస్తూ వుంటుంది

వాడు సమాదానాలు చెప్తూ వుంటాడు

కాని ఈరోజు వాడు మౌనం వహించాడు

ఏరా శివా మాట్లాడవు? అంది సాదు అమ్మ తిరిగి

ఏంలేదే నీరసం ముంచుకొస్తోంది! ఇంత కష్టపడినా కూలి డబ్బులు కడుపు నింపవు! అయినా నీ కెందుకు? ఏ బొమ్మయినా నువ్వు చూడాలా పెట్టాలా? చిన్న విసుగు ధ్వనించింది శివుడి గొంతులో

కాదురా శివా ఇలా తెలుసుకోవడంలోనే నాకు ఆనందం వుంది!" అంది బరువుగా అడుగులు వేస్తూ

పాత బొమ్మేలేవే! ఈ డొక్కు సినిమా ఎవరు చూస్తారిప్పుడు?

ఏ బొమ్మరా అది? ఆసక్తిగా ప్రశ్నించింది సాదు అమ్మ

అభినేత్రి! చాలా పాత బొమ్మ! ఆ డబ్బా ఇలాతే! అంటూ పెద్ద గోడకి నిచ్చెన చేరబెట్టాడు శివుడు

అబినేత్రా? కాంచనశిల్ప నటించిన బొమ్మేనా? ఎన్నాళ్ళకొచ్చింది? ముప్ఫై ఏళ్ళక్రితం ఎలా విజయదంకా మ్రోగించిందిఈ సిన్మా! ఈ సినిమాతో టేకదూ కాంచనశిల్ప ఎవరెస్టు శిఖరాన్ని అదిరోహించింది! ఎక్కడచూసినా సన్మానాలూ, సబలూ ఆ వైబోగం, ఆ గొప్పతనం తలుచుకుంటూ వుంటే ఒళ్ళు గగుర్పొడుస్తుంది

కాంచనశిల్ప ఒకనాటి అజంతాశిల్పం!

సాదుఅమ్మ నేత్రాలలో ఆనందబాష్పాలు తొణికిసలాడాయి

ఒరే శివా! నెమ్మదిగా పిల్చింది

ఏమిటన్నట్టు చూశాడు శివుడు

అభినేత్రి సిన్మా నాకు చూపించవూ? చిన్న అబ్యర్థన తొంగిచూసింది సాదు అమ్మ గొంతులో

వింతగా చూశాడు శివుడు

ఇంతవరకూ ఎన్నో సినిమాలు వచ్చాయి ఈ హాలుకి కాని ఎప్పుడూ ఇలా అర్థించలేదు సాదుఅమ్మ

చిన్నగా నవ్వుతూ చూశాడు శివుడు

సాదమ్మా నువ్వు సిన్మా చూస్తావా? ఏమిటి ఇట్లాంటి కోరిక కోరుతున్నావు? సిన్మాకి రమ్మంటే రావుకదే నువ్వు? ఓ పాత అరుగుమీద కూర్చుని వాల్‌పోస్టర్ బోర్లించి పేస్టు పూస్తూ అన్నాడు

అబినేత్రి సినిమా చూసితీరాలి శివా! అంది వాడిచేతికి పాత గుడ్డపీలిక అందిస్తూ

అలాగేలేవే! అన్నాడు వాడు దాన్ని గోడమీద అంటిస్తూ

చంకలో బిందెపెట్టుకుని వున్న ఓ పల్లెటూరి పిల్ల, ఆ పక్కనే అత్యంతాధునికంగా వున్న ఓ యువతి వేషాలలో కాంచనశిల్ప వెలిగిపోతోంది

మొదట పల్లెటూరిపిల్లగా వున్న ఓ స్త్రీ, తరువాత ప్రఖ్యాత సినీ నటిగా మారుతుంది

ప్రజావాహిని ప్రేమాభిమానాలలో ఓలలాడుతున్నా నిజ జీవితంలో మాత్రం ఏ సుఖ శాంతులకు నోచుకోని సినీనటి కథనే చిత్రంగా తీశారు ఒకనాటి ప్రముఖ సినీసంస్థవారు తరువాత వాళ్ళ ప్రతీ చిత్రంలోను కాంచనశిల్పే హీరోయిన్

ఓసారి వాల్‌పోష్టరు చేతితో తడిమిచూసింది కాంచనశిల్ప ముఖాన్ని చేతితో తాకి తనివితీరా ముద్దు పెట్టుకుంది

ఎంత అదృష్టవంతురాలివి తల్లీ! ఈనాటికీ ప్రజలచేత కొనియాడబడుతున్నావు! నిజజీవితంలో నీకు సుఖశాంతులు లేకపోయినా సినీప్రపంచంలో మాత్రం ఓ ధృవతారలా వెలిగిపోతున్నావు!

సాదుఅమ్మ కన్నుల నుండి నీళ్ళు జలజలరాలాయి

ఏమిటే పిచ్చి ముఖమా! ముందు నడు అన్నాడు శివుడు కొంచెం విసుగ్గా

సాదుఅమ్మ ప్రవర్తన వాడికి కొత్తగావుంది

ఉదయం ఆరు గంటలనించీ పదకొండు గంటల వరకు పక్క ఊరు టూరింగ్ టాకీస్‌వాళ్ళు అప్ప చెప్పిన బందరాముతు వాల్‌పోస్టర్లు అంటించాడు

అబినేత్రి వాల్‌పోస్టర్లు చాలా లేటుగా వచ్చాయి వాటిని అంటించడం ఇప్పుడే మొదలుపెట్టాడు సాయంత్రం వరకూ కాకుండా తెల్లార్లూ అంటించినా టైము చాలలేదు

తన ఉద్యోగంమీద తనకే విసుగు వచ్చింది శివుడికి

ఇద్దరూ ఓ చెట్టుకిందకి చేరి తమతో తెచ్చుకున్న చారు అన్నం తిన్నారు

ఒరే శివా! ఏ తల్లి కన్నబిడ్డవో? నీ మంచిచెడ్డలు చూడాల్సిన బాధ్యత నాకు అప్పగించాడు ఆ దేవుడు అంది సాదుఅమ్మ తిన్న గిన్నెలు కడుగుతూ

పదే! ఇంకా బోల్డు పనుంది అన్నాడు శివుడు లేచినించుంటూ

వాణ్ణి అనుసరించింది సాదుఅమ్మ

సాదమ్మా నేనేకద నీ కింత కూడుపెడుతుంటిని! అన్నాడు శివుడు వెనుదిరిగి చూడకుండానే

నిన్నింతవాణ్ణి చేసిందెవర్రా శివా? అంటూ నవ్వింది సాదుఅమ్మ

ఇద్దరూ నవ్వుకున్నారు

అలా సాయంత్రం వరకూ వాల్‌పోస్టర్లు అంటించి ఇంటికి చేరుకునేసరికి రాత్రి ఎనిమిది గంటలు దాటింది

ఒరే మరి నేను నీతో పాటు తిరగలేను తొలికోడి కూసినప్పుడు లేచి అంటిద్దాం! అంతవరకూ నేను నిద్రపోతాను నువ్వు అన్నంతిని నిద్రపో అంటూ కటికనేలమీద కాషాయగుడ్డ పరుచుకు పడుకుంది సాదుఅమ్మ

ఏమిటో ఈమనిషి? అనుకుంటూ చెరువు స్నానానికెళ్ళాడు శివుడు

* * *

సాదుఅమ్మ ఆ ఊరు ఎప్పుడు వచ్చిందో ఎలా వచ్చిందో అందరూ మరచేపోయేరు సుమారు పాతికేళ్ళయ్యుంటుంది వచ్చి ఊరు 'మొదటవున్న పాడుపడిన శివాలయంలో వుంటుంది ఎప్పుడూ కాషాయ బట్టలే కట్టుకుంటుంది ఊరందరికీ తలలో నాలుకలా వుంటుంది ఎవరికే కష్టం వచ్చినా

ఆమెతో వచ్చి చెప్పుకుంటారు ఆ సమయంలో అందరికీ మంచిని బోధిస్తూవుంటుంది

సాదమ్మా! ఇంద ఈ డబ్బులుంచు' అని ఎవరైనా అంటే

ఉచితంగా నేను ఏమీతీసుకోను బిడ్డా! అయినా సన్యాసిని నాకు డబ్బులెందుకూ? అంటుంది

రోజూ శివాలయం తుడుస్తుంది కళ్ళాపి జల్లుతుంది ముగ్గులు పెడుతుంది ఉదయం సాయంకాలాలు శివపురాణం చదువుతుంది

రాబడిలేని దేవుడిమీద సాదమ్మా నీ కెందు కింతభక్తి?"అంటారు కొందరు

నవ్వుతూ ఊరుకుంటుంది సాదుఅమ్మ

ఆ ఊరు పేరు శివాపురం

వెయ్యి గడపలుంటాయి అక్కడ

నిన్న మొన్నటి వరకూ టూరింగ్‌టాకీసుగా వున్న సిన్మాహాలు దనవంతుడైన వరహాలశెట్టి దర్మమా అని ఇప్పుడు రంగుల హరివిల్లులా తయారయ్యింది

ఇప్పుడా హాలుకి పాత కొత్త సినిమా లన్నీ వస్తున్నాయి

చుట్టుపక్కల అన్ని ఊళ్ళకీ అదే హాలు కావడం చేత హౌస్‌ఫుల్ కలక్షన్లు వస్తూవుంటాయి

ఆ సినిమాహాలు పెట్టి పదిహేనేళ్ళయ్యింది హాలు పెట్టిన దగ్గరనించీ సాదమ్మే వాల్‌పోస్టర్లు అంటిస్తూంది రోజూ వచ్చే కూలి డబ్బులతో పొట్టనింపుకుంటోంది

ఆ వృత్తిలో నే ఆమెకు ఆనందం వుంది

ఎందుకు సాదమ్మా ఇట్టా కష్టపడతావు? హాయిగా నీడపట్టున వుండి రెండు గింజలు ఉడక పెట్టుకు తినరాదూ? నీ మంచితనానికి ఊళ్ళోవాళ్ళు ఆమాత్రం సాయం చెయ్యకపోతారా? అని ఎవరైనా అంటే వేదాంతిలా నవ్వుతుంది సాదు అమ్మ

హాల్లోకి ఎన్ని బొమ్మలొచ్చినా చూడదు చీ చీ వెదవ సిన్మాలు' గుడ్డలిప్పి గెంతుతున్నారు' ఒకనాటి సినిమాలు ఎంత బాగుండేవి? అనుకుంటుంది కొత్త పోస్టర్లు అంటిస్తున్నప్పుడు

సాదుఅమ్మకి అరవైఏళ్ళు దాటాయి ఇప్పుడు ఆమె డ్యూటీ శివుడు చేస్తున్నాడు అయినా వాడి వెనకే వెళ్తూవుంటుంది

శివుడంటే ఆమెకి ప్రాణం

అసలు ఆ శివుడు ఎవరు?

సరిగ్గా పదహారేళ్ళక్రిందట శివాలయం పీడిలో ధ్వజస్థంబం దగ్గర ఓ పురిటికందుని పడేసి పోయిందో అబాగ్యురాలు

గుడ్డలలో చుట్టబెట్టివున్న ఆ నెత్తుటి కండను తీసి, శివుడు తనకిచ్చిన వరప్రసాదం' అనకుంటూ వాణ్ని పెంచి పెద్దచేసింది

నువ్వు సన్యాసినివి' నీకు బిడ్డ ఎందుకు సాదమ్మా? పారేయ్' అని కొందరంటే-

ఈశ్వర వరప్రసాదం' అంటూ వాణ్ని గుండెకు అదుముకుంది ఒకనాడు

రోజులు దొర్లిపోతున్నాయి

శివుడు పెరిగి పెద్దవాడయ్యాడు

ఇప్పుడు వాల్‌పోస్టర్లు శివుడు అంటిస్తున్నాడు

*　　*　　*

అభినేత్రి సినిమా రిలీజయ్యింది జనం తండోప తండాలుగా వస్తున్నారు హౌస్‌ఫుల్ కలక్షన్లతో టికెట్లు అమ్ముడుపోతున్నాయి

ఐదురూపాయల టిక్కెట్టు పదిహేనుంచి ఇరవై వరకూ అమ్ముతున్నారు బ్లాకులో

పాతబొమ్మకె ఇంత ఎగబడిపోతున్నారేంట్రా? అని ఒకరంటే చూడు నీకే తెలుస్తుంది అంటున్నారు యింకొకళ్ళు


అమృతం చెవులకు సోకినట్టుంది సాదుఅమ్మకి

కళ్ళతో పెదవులతో అతిసహజంగా నటించే కాంచనశిల్ప అంటే ప్రజాబాహుళ్యంలో గొప్ప క్రేజేవుంది

కాంచనశిల్ప సాదుఅమ్మ అబిమాన నటి

తాను ఏడుస్తూ ఎదుటివాళ్ళను ఏడిపిస్తూ తాను నవ్వుతూ ఎదుటివాళ్ళను నవ్విస్తూవుండే 'కాంచనశిల్ప అంటే ఒక అనిర్వచనీయమైన ఆరాదన నిబిడీకృతమైవుంది సాదుఅమ్మలో





శివాలయం అరుగుమీద కూర్చుని ఒకనాటి కాంచనశిల్ప వైభవాన్ని సాదుఅమ్మ కళ్ళకుకట్టినట్టు వర్ణించి చెప్తూ వుంటే-

నీకూ రుచులున్నాయా సాదమ్మా? అంటూ నవ్వుతారు కొందరు కొంటెకోణంగులు

ఆ యమ్మ గొప్పతనం మీకేం తెలుసురా? కుర్రకుంకల్లారా' అంటూ నవ్వుతుంది సాదమ్మ

ఆ విషయం చెప్తున్నంతసేపూ ఆమె కళ్ళు వెలిగిపోతూనే వుంటాయి

రాత్రి పదిగంటలయ్యింది

శివాలయం అరుగుమీద కూచుంది సాదుఅమ్మ శివుడు ఊరెళ్ళాడు రెండు మూడు రోజులవరకూ రానన్నాడు పక్క ఊళ్ళన్నిటిలో వాల్‌పోస్టర్లు అంటించాలి

అభినేత్రి సినిమా ఎలాగైనా చూడాలి' అనుకుంది దృఢంగా

ఇరవైరేళ్ళ బొమ్మ అది'

మొదటి ఆట సినిమా వదిలినట్టున్నారు ఇంకా అరగంట టైముంది పోనీ సిన్మాకెళ్తే?

శివుడుంటే సినిమాకి ఫ్రీగా తీసికెళ్తాడు తనకీ వాళ్ళందరినీ తెలిసినా బొమ్మ పాతపడితేకాని పాస్ ఇవ్వరు క్రితం రోజే వచ్చింది అభినేత్రి వారం రోజులవరకూ తనకి సినిమా చూసేయోగం లేనట్టుంది' అంతవరకూ తను ఆగలేదు

ఎలాగైనా బొమ్మ చూడాలి గుడిలో పలికిళ్ళి గూటిలో వెతికింది కొన్ని చిల్లరడబ్బులు దొరికాయి అప్పుడప్పుడు పదీ అయిదూ పైసలు అక్కడ దాస్తూ వుంటుంది

చిల్లర లెక్కపెట్టింది రెండురూపాయల పావలావుంది ఇంకో పావలా వుంటేకాని నేల టిక్కెట్టుకూడా రాదు

ఎవరో గుడిముందునించి వెళ్తూ వుంటే పావలా అడిగిపుచ్చుకుంది

ఎప్పుడూ అడగని సాదుఅమ్మ అడిగిందే తడవుగా డబ్బులిచ్చాడు అవతలవ్యక్తి

చీకటి రాత్రి దూరంగా నక్కలు రొద చేస్తున్నాయి

చేతికర్ర తీసుకుని బయలుదేరింది

సాదు అమ్మా ఎక్కడికెళ్తున్నావు? అడిగారు ఒకరిద్దరు

అభినేత్రి

అభినేత్రి సినిమాకి'

చిన్నగా నవ్వుకున్నారు వాళ్ళు

ఏం? తను సినిమా చూడడానికి అర్హురాలు కాదా? మనస్సు బాధతో మూలిగింది

హాలు సమీపించింది సాదుఅమ్మ

దేదీప్యమానంగా వెలిగిపోతోంది ఆ ప్రదేశమంతా టిక్కెట్లదగ్గర బోలెడంత జనం గుమిగూడి వున్నారు వాళ్ళంతా నానా హంగామా చేస్తున్నారు తిట్టుకుంటున్నారు అరుస్తున్నారు ఏడుస్తున్నారు పాత బొమ్మకే ఏమిటో ఈగిరాకీ? అంటున్నారెవరో'

పాతబొమ్మయితేనేం? ఇప్పుడిలాంటి సిన్మాలొస్తున్నాయేంటి? అదీగాక కాంచనశిల్ప' లాంటి నటి ఏదీ ఇప్పుడు? ఇంకెవరిదో సమాధానం

సాదుఅమ్మ కళ్ళు వెలిగాయి

నిజమే కాంచనశిల్ప లాంటి నటి ఏదీ ఇప్పుడు?

కాంచనశిల్ప నిలువెత్తు పెయింటింగ్ ముందు చాలామంది జనం మూగివున్నారు

అపురూపసౌందర్యవతియైన కాంచనశిల్పని రెప్పవాల్చకుండా చూస్తూ వుండిపోయింది సాదుఅమ్మ

ఎంతో బాగా అలంకరించారు ఆ పెయింటింగ్‌ని రంగు రంగుల లైట్లు వెలుగుతున్నాయి అక్కడ ఆ పెయింటింగునివరహాలశెట్టి ప్రత్యేకంగా మద్రాసు నించి తెప్పించాడు దాని ఖరీదు యాభైవేలు'

కాంచనశిల్ప విశాలనేత్రాలలో మధువులు కురుస్తూ వుంటాయి' అనుకునేవారు ఒకప్పుడు

ఆమె నవ్వులలో రతనాలు ఒలుకుతాయి అనుకునేవారు ఒకనాటి రసికశిఖామణులు అలాంటి కాం చ న శి ల్ప ఎంతో నిక్రుష్టంగా జీవితాన్ని ముగించింది

సన్నని తడి మెరిసింది సాదుఅమ్మ నేత్రాలలో దాన్ని సుతారంగా స్పృశించింది ఎంత అదృష్టవంతురాలివి తల్లీ' ఎన్నాళ్ళయినా ప్రజామన్ననలు పొందుతున్నావు' అంది

ఆమె ఆలోచనల నుంచి తేరుకునేసరికి జనం పలచబడ్డారు

కళ్ళు వెడల్పుచేసి చూసి, ఒక్కసారి ఉలిక్కిపడింది

హౌస్‌ఫుల్ బోర్డు ఆమెను వెక్కిరించింది

ఉస్సురని నిట్టూర్చింది సాదుఅమ్మ

మల్లిగాడు రెండున్నర టిక్కెట్టు పది రూపాయలకి అమ్ముతున్నాడు

ఒరే మల్లిగా' నాకో టిక్కెట్టివ్వరా' అంది వాణ్ణి సమీపించి

ఏంది సాదమ్మా నీకు సిన్మా టిక్కెట్టు కావాలా? పదిరూపాయ లున్నాయా? అయినా నువ్వు సిన్మాకొచ్చేవేంటి? అన్నాడు ఆశ్చర్యపోతూ

కాంచనశిల్ప నా అభిమాన నటి' అభినేత్రి నాకు నచ్చిన సిన్మా' నేమా పదిరూపాలే ఇవ్వాల్రా?

ఒక్క టిక్కెటే వుంది సాదమ్మా' నాలుగు రోజులు ఓపికపట్టు ఫ్రీగా సినిమా చూద్దువుగాని అంటూ వాడు మరోవైపుగా వెళ్ళిపోయాడు

నిరాశానిస్పృహలతో వెనుదిరిగింది సాదమ్మ

* * *

సాదుఅమ్మ ఆలోచిస్తూ పడుకుంది ఎప్పుడూ తను సిన్మా చూడాలని కోరలేదు ఈ రోజు వెర్రికోరిక కలిగింది అయినా తన ఆశ తీరలేదు

అభినేత్రి సినిమా ఆమె అంతరంగంలో మెదిలింది చంగుచంగున గంతులేస్తూ వుండే వయస్సు కాంచనశిల్పది' ఒకప్పుడు మహోజ్వలంగా వెలిగింది కాని కాని కాలం ఆమెని కబళించింది

వెలుగు వెల్లువలు నిండిన ఆమె జీవితంలో కటిక చీకటులు కమ్ముకున్నాయి

ఒకనాడు కాంచనశిల్ప గురించి పత్రికలు ఎంత ఘనంగా రాశాయి' పేరుకు తగిన అందాలరాశి కాంచనశిల్ప

ఎందరో నిర్మాతలు ఆమె చుట్టూ తిరిగారు ఎందరో దర్శకులు ఆమె నటించబోయే చిత్రానికి దర్శకత్వం వహిస్తామన్నారు ప్రముఖ హీరోలు ఆమె పక్కన నటించడమే గొప్పవిషయం అనుకున్నారు

కోటీశ్వరులు ప్రముఖులు ఆమెను పెళ్ళాడుతామన్నారు కాని కాని కాంచనశిల్ప మనస్సులో మాత్రం రవిరాజ్ నిలిచిపోయాడు అతను బహుభాషానటుడు

సకలకళాకోవిదుడు స్ఫురద్రూపి

రవిరాజ్ మీరు లేని నా జీవితం లేదు' అంది కాంచనశిల్ప నటనలో శిఖరాగ్రాలను స్పృశించిన కాంచనశిల్ప వాస్తవంలో బేలగా మారిపోయింది

రవిరాజ్ ఆమె చెయ్యి అందుకున్నాడు ఎందరో చెప్పారు కాంచనశిల్పా కోరి ముళ్ళ దారంట నడుస్తున్నావు రాజమార్గంలో నడవరాదూ? అని

ఆ మోజులో ఆ మైకంలో కాంచనశిల్పకి మరో ప్రపంచం కనుపించలేదు

రవిరాజ్‌కి ఇదివరకే నలుగురైదుగురు భార్యలున్నారు వాళ్ళందరికీ పిల్లలున్నారు కాంచనశిల్పకీ రవిరాజ్‌కీ వయస్సులో ఇరవై ఏళ్ళు తేడా వుంది అయినా ఏమయ్యింది?

ప్రేమ గుడ్డిది'

ఆమె వైవాహికవిషయాన్ని పేపర్లూ, సినీ పత్రికలూ ఘనంగా ప్రచురించాయి

స్వర్గం ఎక్కడో వుండదు' అనుకుంది రవిరాజ్ తోడి అనుబంధాన్ని తలుచుకుని

అబ్బ' అంత ముసలాణ్ణి పెళ్ళాడారేమిటి కాంచనశిల్పా? నా లాంటి యువకులుండగా? అని ఒకరు రాస్తే,

పెళ్ళితో మీ మార్కెట్ పడిపోతుందేమో మేడమ్? మీరు లేని సినీప్రపంచం వ్యర్ధం' అంటూ అబిమానుల ఉత్తరాల పరంపరలు

చిన్నగా నవ్వుకుని ఊరుకుంది కాంచనశిల్ప

పెళ్ళయిన తరువాత మరికొంచెం గ్లామరు పెరిగింది కాంచనశిల్పకి పుంఖానుపుంఖాలుగా సినిమాలు రిలీజయ్యాయి కాంచనశిల్పవి

రవిరాజ్ ఆకర్షణలో ఆమె జీవితం మధుర సంగీతాన్ని ఆలపించింది

కాంచనశిల్ప బిడ్డ తల్లి అయ్యింది

అబ్బ బిడ్డ తల్లి అయినా మీ అందం నశించి పోలేదు' నిజంగా మీరు కారణజన్ములు' అంటూ అభిమానులందరి దగ్గర నుండీ లేఖలు రాసాగాయి కాంచనశిల్పకి

కాంచనశిల్ప ఎడద ఏ మధుర లోకాలలోనో విహరించింది

రోజులు దొర్లిపోతున్నాయి

కాంచనశిల్ప కొన్ని కోట్లు ఆర్జించింది ఎన్నో బిల్డింగులు, మరెన్నో ఫ్యాక్టరీలు, నాలుగైదు కార్లు, ఇంకా వెండి, బంగారు నగలు, పూజా విగ్రహాలు చాలా ఎత్తుకి ఎదిగిపోయింది కాంచనశిల్ప

కాని కాలం ఎప్పుడూ ఒక్కలా వుండదు'

ప్రజల మనస్సు కొత్తరుచులవైపు మళ్ళింది ఈ సమయంలో దివ్య సినీరంగంలో ప్రవేశించింది సన్నగా మెరుపుతీగెలా వుండే దివ్య అంటే ప్రజలు వెర్రెత్తిపోయారు

కాంచనశిల్ప మార్కెట్ పడిపోయింది

కొత్త అందాల్ని ఆస్వాదించే రవిరాజ్‌కి ఫీల్డులో నిలదొక్కుకోవాలనుకునే దివ్యకి జత కుదిరింది

దివ్య అంటే పడిచచ్చే ప్రజలు మీరు ఆ వృద్ధ హీరోగారి ప్రేమవలలోనే చిక్కిపోయారా మేడమ్? అంటూ ప్రశ్న పరంపరలు కురిపించారు

ప్రేమ గుడ్డిది' అంటూ తప్పించుకుంది దివ్య కూడా

వృద్ధ నటుడు రవిరాజ్ మరో ప్రేమ పురాణం' ప్రముఖ సినీ పత్రికలన్నీ ప్రచురించాయి

దివ్యతో సరాగాలు జరుపుతున్న రవిరాజ్ చిన్నగా నవ్వుకున్నాడు

ఇది కర్ణాకర్ణిగా కాంచనశిల్పకి తెలిసింది

నన్నెందుకు మోసగించారు రవిరాజ్? అంది

నవ్వాడు రవిరాజ్

ఫలితం మత్తుపర్థాలకి అలవాటు చేశాడు అది లేకపోతే బ్రతకలేని స్థితికి వచ్చింది కాంచనశిల్ప

ఆమె ఆస్థి అంతా హస్తగతం చేసుకున్నాడు రవిరాజ్ ఆమె బిడ్డని ఏ దూరతీరాలకో పంపించేశాడు

తెలివిలో వున్నప్పుడు 'రవిరాజ్ నా ఆస్తి నా బిడ్డ అంటూ ఆక్రోశించసాగింది కాంచనశిల్ప

ఇప్పుడు పూర్తి మైకంలోనే వుండిపోతోంది కాంచనశిల్ప

పెద్ద బవనంలోంచి చిన్న ఇంట్లోకి మారింది ఆమె నివాసం

విదినిర్ణయాన్ని ఎవరూ తప్పించలేరు

అనతికాలంలోనే దివ్య బాగా లావెక్కింది ఆమె మార్కెట్ పడిపోయింది

అప్పుడు గుర్తొచ్చింది కాంచనశిల్ప ప్రజలకి కాంచనశిల్ప కావాలంటూ గగ్గోలు చేశారు

మేడమ్ మీరు మళ్ళీ నటించాలి' ఒక రిద్దరు నిర్మాతలు ఆమెను కోరారు ఉత్సాహం వెల్లివిరిసింది కాంచనశిల్పలో

నేను మళ్ళీ నటిస్తాను' రవిరాజ్‌తో అంది

ఆమె మళ్ళీ మామూలు మనిషి అయితే తన ఆస్తి అంతస్తూ అన్నీ కావాలంటుంది'

ఆమె మళ్ళీ నటి కాకూడదు రవిరాజ్‌లో క్రౌర్యం చోటుచేసుకుంది అంతే' ఆసిడ్ ముఖంమీద పోసి గోదారిలోకి నెట్టాడు

కాంచనశిల్ప చరిత్ర ముగిసిపోయింది


కాని నేటికీ తెరమీద కనిపించి అందరి మన్ననలు పొందుతూనేవుంది

బగవాన్' నీలీలలు చిత్రాతి చిత్రాలు సాదమ్మ కన్నుల నుండి నీరు అవిరామంగా వర్షించసాగింది

సాదమ్మా నిద్రరోతున్నావా? "శివుడు పిలిచాడు

ఎంతసేపైంది శివా నువ్వొచ్చి? అంటూ లేచి వాడికి అన్నం వడ్డించింది

శివా' రేపు నాకు అబినేత్రి సినిమా చూపించవూ? అంది చాపమీద ఒరిగిపోతూ



Adworld/1107/87

అలాగేలేవే! ముందు నిద్దరో! అంటూ పక్కకి ఒత్తిగిలి పడుకున్నాడు శివుడు ఆవలిస్తూ

*   *   *

మర్నాడు శివుడికి విపరీతమైన జ్వరం వచ్చింది సాదుఅమ్మ ఒకర్తే మెల్లగా వాల్‌పోస్టర్లు అంటించసాగింది

అభినేత్రి ఇంకో భంగిమలు అవి

బొమ్మ పాతదయినా డబ్బు బాగా ఆర్జించి పెట్టిందివరహాలశెట్టి సార్థక నాముడైనాడు

రాత్రి తొమ్మిదిన్నర వరకూ పోస్టర్లు అంటించి ఇంటిముఖం పట్టింది సాదుఅమ్మ

ఒంట్లో ఏదో నిస్సత్తువ ఆవరించింది

శివుడికి జ్వరం ఎప్పుడు తగ్గుతుందో? తనకి అభినేత్రి సినిమా చూసే యోగం వుందో లేదో?

నిజానికి తను టిక్కెట్టు కొనుక్కో అక్కరలేదు రష్ ఎక్కువగా వుండడంచేత ఫ్రీగా చూడడం కుదరదు పోనీ ఎవరినైనాటికెట్ తీసిపెట్టమంటే హేళనచేస్తారు"

"పేరుకి కాషాయగుడ్డలు, ఆలోచనలు, కోరికలు మాత్రం ఏ రశికశిఖామణులకు లేనన్ని!" ఒక రిద్దరు గేలిచేశారు

గాఢమైన నిట్టూర్పు వెలువడింది సాదమ్మనుండి

ఎలాగైనా సినిమా చూడాలి!

'శివా–నేను సినిమాకెళ్తున్నాను జావ కాచేను కావలసినప్పుడు తాగు' అంది సాదమ్మ గుడిదాటుతూ

ఒక్కదానివే పోగలవా? అన్నాడు శివుడు

అభినేత్రి

వణుకుతూ

ఫరవాలేదు! వీధిలోకి నడిచింది

చీకటి రాత్రి చేతికర్ర పొడుచుకుంటూ నడవసాగింది నాలుగు ఫర్లాంగులు నడిస్తేకాని హాలురాదు!

ఎక్కడో ఏదో సందడి వినిపిస్తోంది

ఇంకొక్క ఫర్లాంగు నడిస్తే హాలు సమీపించ వచ్చు మల్లిగాడు తనకు టిక్కెట్టు కొనివుంచు తానన్నాడు

ఆ కోలాహలం దగ్గరవుతోంది

సాదుఅమ్మ కళ్ళు రాత్రి అంతబాగా కనుపించవు

ఎదురుగా ఏదో ఊరేగింపు వస్తోంది

'ఏమైవుంటుంది?

మందు గుండు సామాన్లు ధనాధన మంటున్నాయి బ్యాండుమేళం చెవులు చిల్లులు పడేలామ్రోగుతోంది గ్యాసులైట్లు వెలుగు ముద్దల్లా తరలివస్తున్నాయి కర్రసాములవాళ్ళు వీరావేశంతో గంతులు వేస్తున్నారు. మధ్యమధ్యలో విజిల్స్, హాయ్, హాయ్ కేకలు, జనం తండోప తండాలుగా వస్తున్నారు

ఇసుకవేస్తే రాలనంత జనం

ఏమిటది?"

"అభినేత్రి! కాంచనశిల్ప కళాచిత్రాన్ని ఊరేగిస్తున్నారు

కళ్ళకి చేతులు అడ్డంపెట్టుకు చూసింది సాదుఅమ్మ కాంచనశిల్ప చిరునవ్వులు చిందిస్తోంది

సాదుఅమ్మ కళ్ళు గిర్రునతిరిగాయి

అడుగులు నేలమీదపడడంలేదు తనువు విచిత్రంగా ఊగిపోతోంది

ఊరేగింపు దగ్గరవుతోంది

తనింక సినిమా చూడలేదు!

పక్కకితప్పుకు నడవలేదు

ఒక్కసారి నేలమీదకి ఒరిగిపోయింది

ఎవరూ ఇది గమనించేస్థితిలో లేరు

జనం తొక్కిసలాటలో నేలకరుచుకుపోయింది సాదుఅమ్మ మనుష్యుల పాదాలక్రింద నలిగి పోయింది సాదుఅమ్మ దేహం

ఎవరో చెప్పారు శివుడికి

జ్వరంతోనే పరుగెత్తుకువచ్చాడు

కొనవూపిరితో కొట్టుమిట్టాడుతోంది సాదుఅమ్మ

"చెప్తే విన్నావుకాదు! ఇప్పుడేమయిందో చూడు" అంటూ బావురుమన్నాడు శివుడు

'శి వా. . !" స్పష్టంగా పిలిచింది సాదుఅమ్మ


శివుడు ఆమె దగ్గరగా వంగాడు

వాడి చెవిలో ఏదో చెప్పి, ప్రాణం విడిచిపెట్టింది సాదుఅమ్మ


క్షణకాలం వాడు ఆశ్చర్యంలో మునిగిపోయాడు ప్రజలకు తెలియని ఒక్క నిజం వాడికి తెలుసు!

ఆమె కాంచనశిల్ప! అని □





కళ్యాణ కట్ట



పులిచెర్ల సాంబశివరావు

"చూడండి వెంకట్రావు గారూ! నాకు సంబందాలు తీసుకు రావద్దు ఈ విషయం మీకు లోగడ లక్ష సార్లు చెప్పాను ఇప్పుడు చివరి సారిగా చెబుతున్నాను ఈ సారి మరో సంబంధం తెచ్చారంటే మీ మర్యాద దక్కదు!"

శ్రీనివాస్ ఇలా కఠినంగా అనేసరికి వెంకట్రావు తెల్లబోయాడు

వెంకట్రావు లెక్చరర్‌గా పరువు మర్యాదలతో బ్రతుకుతున్న పెద్దమనిషి శ్రీనివాస్ తండ్రి సుబ్బారాయుడికి బాల్యమిత్రుడు

శ్రీనివాస్‌కి ముప్ఫయి అయిదేళ్ళు దాటాయి తలిదండ్రులు ఎంత మొత్తుకున్నా పెళ్ళికి ఒప్పుకోవడం లేదు కారణం చెప్పడు

సుబ్బారాయుడు కోరికపై వెంకట్రావు అనేక సంబంధాలు తెచ్చాడు శ్రీనివాస్ అన్నిటినీ తిరస్కరించాడు మొదట్లో ఏవో వంకలు చెప్పి తప్పించుకునే వాడు ఇప్పుడు అసలు పెళ్ళే వద్దంటున్నాడు దీంతో శ్రీనివాస్ తలిదండ్రులు దిగులు పడ్డారు

శ్రీనివాస్‌కి అన్నీ మంచి అలవాట్లే! కాఫీ అలవాటు లేదు సిగరెట్ అంటే చిరాకు మద్యం అంటే మంట బ్యాంకులో తన పనేమో తనేమో!

సాయంత్రం సంగీత సాధన చేస్తూ ఉంటాడు రాత్రి రంగనాయక స్వామివారి కోవెలలో కోగంటి సీతారామాచార్యుల వారి పురాణాన్ని భక్తి శ్రద్ధలతో వింటాడు తెల్లవారు జామునే లేచి ఘంటసాల స్టైయిల్‌తో భగవద్గీత పఠిస్తాడు

రోజు రోజుకీ శ్రీనివాస్‌లో భక్తి ముదిరిపోయింది ఇందుకు ఆరంభంలో ఆనందించిన తలిదండ్రులు ఇప్పుడు అధికంగా ఆందోళన చెందుతున్నారు

సరేనండీ! దేవుడి మీద భక్తి ఉండాలిసిందే! కాదనము కానీ అది పిచ్చిగా మారగూడదు ఏ వయసులో జరగాలిసిన ముచ్చట ఆ వయసులో జరిగితేనే బాగుంటుంది ఇప్పుడు బజనలతో కాలం గడిపి, రిటైరయిన తరువాత పెళ్ళి చేసుకుని ఏం చేస్తాడు? "ఛీఛీ! వీడి వలన మా అందరికీ తలవంపులుగా ఉంది మా వాడు పెళ్ళి వద్దనడానికి కారణం ఏమిటోనని నలుగురూ నాలుగు విధాల గుసగుసలు పోతున్నారు అని సుబ్బారాయుడు అప్తుల దగ్గర వాపోతున్నాడు ఇక శ్రీనివాస్ తల్లి బాధ వర్ణనాతీతం ఆడపిల్లలిద్దరికీ పెళ్ళి చేసి పదేళ్ళు దాటింది ఒక్కగానొక్క కుమారుడు వాడు వంశోద్ధారకు డవ్వాలనీ, ఇల్లు మనవళ్ళతో, మనుమరాళ్ళతో కళకళ లాడుతూ ఉండాలనీ ఆమె కోరిక

శ్రీనివాస్ ఎవరి మాటా వినటం లేదు తల్లి కన్నీళ్ళు అతని మనసును కరిగించలేక పోతున్నాయి

ఏమండీ! మన వాడి పెళ్ళి మానవ మాత్రులు ఎవరూ చేయలేరేమోనండీ! శాంతమ్మ భర్తతో అన్నది

అవునే! నేనూ అదే నిర్ణయానికి వచ్చాను! సుబ్బారాయుడు శూన్యంలోకి చూస్తూ అన్నాడు

ఇక ఆ దేవుడే వాడి పెళ్ళి చేయాలి! శాంతమ్మ గోడకు తగిలించిన వెంకటేశ్వరస్వామి కేలండరు చూస్తూ అన్నది

'అవును! ఆ స్వామి దయ వలన జన్మించాడని మనం వాడికి శ్రీనివాసు అని పేరు పెట్టుకున్నాం ఇక ఆ ఏడుకొండల వాడే మన వాడికి కల్యాణం చేయాలి!

అంతా ఆ స్వామికే కల్యాణం చేయాలని కోరుకుంటుంటారు మనం మాత్రం ఆ స్వామే మన వాడి కల్యాణం చేయాలని కోరుకుంటున్నాం ఎంత విడ్డూరం!

తప్పదే! ఆ స్వామికి దయ రావాలే గాని సాధ్యం కానిదేముంది? ఇవాళే మనం అబ్బాయితో కలిసి పోయి ఏడుకొండల వాడిని దర్శిద్దాం ఇక ఆ తరువాత ఆ కలియుగేశునిదే బారం అంతా!

లేడికి లేచిందే పరుగన్నట్లు సుబ్బారాయుడు వెంటనే ప్రయాణం ఏర్పాట్లు ప్రారంభించాడు తిరుపతికి పోతున్న సంగతి తెలిసి శ్రీనివాస్ ఎగిరి గంతేశాడు

అహా! ఎంత అదృష్టం! తన కొండకు తనే రప్పించుకుంటున్నాడు నామాలస్వామి అంతా దైవ లీల! భక్తి పారవశ్యం వలన శ్రీనివాస్ శరీరం

గగుర్పొడిచింది

నాన్నా! నాదో చిన్న కోరిక!

ఎన్నడూ ఏ కోరికా కోరని వాడు ఇప్పుడిలా అనడంతో సుబ్బారాయుడు ఆశ్చర్యంతో చూశాడు

దారిలో శ్రీకాళహస్తి ఉంది ఆ స్వామిని సేవించుకొని తరువాత తిరుపతి పోదాం!

ఆఖరికి ఇదన్నమాట అబ్బాయి గారి కోరిక!

సుబ్బారాయుడు తల ఊపాడు

మరుసటి రోజు ఉదయమే శ్రీకాళహస్తి చేరుకున్నారు శ్రీనివాస్ శ్రీకాళహస్తి నాథుని లీలలు స్మరించి పులకిత గాత్రుడయ్యాడు

బస్సులో శ్రీకాళహస్తి నుంచి తిరుపతి చేరుకున్నారు కాలి నడకనే తిరుమల చేరాలని శ్రీనివాస్ పట్టుపట్టడంతో చేసేది లేక సుబ్బారాయుడు సరేనన్నాడు

పరమ పవిత్రమైన తిరుమల కాలి బాటలోని ప్రతి మెట్టునూ భక్తితో తాకి శ్రీనివాస్ కొండ మీదికి ఎక్కుతున్నాడు మధ్య మధ్యలో తలిదండ్రులకు చేయూత నిస్తున్నాడు

తల్లి నడవలేకపోతూంది

కాసేపు ఆగుదాం బాబూ! అన్నది శ్రీనివాస్ ఒక చెట్టు నీడన తల్లిని కూర్చోబెట్టాడు

సుబ్బారాయుడికి దప్పిక వేస్తోంది

ఇంతలో ఆ చెట్టు క్రిందకి వేరే కుటుంబం వచ్చి చేరింది

భార్యా భర్త కుమార్తె – ఆ కుటుంబ సభ్యులు

ఆ అమ్మాయికి ముప్పయ్యేళ్ళుంటాయి పసుపు పచ్చని చాయ తలపై జుత్తు నల్లగా ఒత్తుగా నిగనిగలాడుతూ వుంది ముఖంలో ఒక దివ్య సౌందర్యం ప్రస్ఫుటమవుతూంది ఆమె ఉనికి వలన ఆ ప్రదేశానికే నూతన శోభ వచ్చి పడింది

పద్మా! కొంచెం మంచినీళ్ళు ఇవ్వు తల్లీ! ఆమె తల్లి అడిగింది

ఆమె కోమల హస్తాలతో మర చెంబు మూత తీసి గ్లాసులో నీళ్ళు పోసి తల్లి కిచ్చింది

చాలా అమ్మా!

ఆమె కంఠం వేయి వీణలు మీటినట్లు మృదు మధురంగా వినబడింది

శ్రీనివాస్ ఆ తియ్యటి గొంతు విని, ఒక్క క్షణం ఆమె వైపు చూచి, మళ్ళా తిరుమలేశుని ధ్యానంలో లీనమై పోయాడు

అమ్మాయ్! నాక్కూడా కొంచెం మంచి నీళ్ళు ఇస్తావా తల్లీ! సుబ్బారాయుడు ఆమెను అడిగాడు

ఆమె ఒక్క క్షణం తటపటాయించి తలిదండ్రుల వైపు చూచింది వాళ్ళు కళ్ళతోనే అంగీకారాన్ని తెలిపారు ఆమె గ్లాసు నిండా నీళ్ళు వంచి సుబ్బారాయుడి కందించింది ఆయన తృప్తిగా వాటిని తాగి భార్య వైపు చూశాడు

శాంతమ్మ నాక్కూడా కొంచెం ఇవ్వు తల్లీ! అన్నది ఆమె ఇంకో గ్లాసు నీళ్ళు ఇచ్చింది

శాంతమ్మ గ్లాసు తిరిగి యిస్తూ పిల్లా పాపలతో

కళ్యాణ కట్ట

చల్లగా నూరేళ్ళు వర్థిల్లు తల్లీ అని దీవించింది ఈ దీవన వినగానే ఆ యువతి తల్లి 'మాకు అంత అదృష్టమా అన్నది బాధగా

ఏఁవమ్మా? అన్నది శాంతమ్మ ఆశ్చర్యంగా

మా అమ్మాయి పెండ్లి చేసుకోనని మంకు పట్టు పట్టింది అని ఆమె ఏమో చెప్పబోతూ ఉండగా ఆ యువతి అమ్మా! అని చిరుకోపంతో తల్లి వైపు చూచి వారించింది దాంతో ఆమె మాట మార్చి ఏ వూరు మీది? అని శాంతమ్మను ప్రశ్నించింది ఇద్దరూ ఊర్లూ పేర్లూ చెప్పుకొని మరి కాసేపట్లో ఆత్మీయంగా మాట్లాడుకోసాగారు

మళ్ళా ప్రయాణం సాగించారు మాటల్లో పెట్టి శాంతమ్మ అన్ని విషయాలూ కూపీ లాగింది

ఆ అమ్మాయి పేరు పద్మావతి యం ఏ చదివింది ఎన్నో సంబంధాలు వచ్చాయి అన్నిటినీ పద్మావతి తిరస్కరించింది ఎందుకో కారణం మాత్రం చెప్పదు వయసు పెరిగే కొద్దీ వచ్చే సంబంధాల సంఖ్య గూడా తగ్గిపోయింది

దిక్కు తోచక ఆ తలిదండ్రులు కూతురుతో కలిసి కలియుగ వైకుంఠానికి బయలుదేరారు

నడక సాగుతోంది

పద్మావతి అతిలోక సౌందర్యం శ్రీనివాస్‌ను ఆకర్షించలేదు

శ్రీనివాస్‌కి అక్కడ అంతటా తిరువేంకట నాథుడే కనబడుతున్నాడు అతడు అప్రయత్నంగా అన్నమయ్య కృతులనుపారవశ్యంతో మధురంగా గానం చేస్తున్నాడు

పద్మావతి ఆశ్చర్యంతో శ్రీనివాస్ వైపు చూచింది

అతడి భక్తి పారవశ్యం గాంచి చకితురాలైంది ఈ రోజుల్లో, అందులో విద్యావంతుల్లో ఇంతటి ఏకాగ్రతా, దీక్షా, భక్తీ ఎక్కడో గాని కనిపించవు

ఇప్పుడిక్కడున్న వ్యక్తి స్వామిని కీర్తిస్తూ పరవశత్వం చెందుతున్నాడు ప్రక్కనే తను ఉన్నా కన్నెత్తి కూడా చూడటం లేదు లోకంలో ఇంకా సచ్ఛీలం బ్రతికే వుంది

పద్మావతి అతణ్ణి లోలోన ప్రశంసిస్తూ నడక సాగించింది

రెండు కుటుంబాల వారూ ఒక కాటేజీలో నే ప్రక్క ప్రక్క భాగాలలో బస చేశారు

కాలకృత్యాలు తీర్చుకొని కల్యాణ కట్టకు బయలుదేరారు

శ్రీనివాస్ తల వంచుకొని పీట మీద కూర్చున్నాడు కత్తి తల మీద కదులుతోంది

మిగిలిన అహంకారం వెంట్రుకల రూపంలో వదిలిపోతోంది పరపరమనే శబ్దం సన్నగా వినబడుతోంది అక్కడక్కడా కత్తి తెగి రక్తం చిందుతోంది

శ్రీనివాస్‌కి ఏమీ బాధ అనిపించడం లేదు ఆతని మనసంతా వేంకటేశుని చరణారవిందాలే నిండి ఉన్నాయి

కొంచెం పెద్దగా మాటలు వినబడటంతో అతని ధ్యాన నిష్ఠ భగ్నమైంది కళ్ళు విప్పి చూశాడు

ప్రక్క పీట మీద ఇందాక తమ వెంట వచ్చిన యువతి కూర్చొని ఉంది ఆమెను వాళ్ళమ్మా నాన్నా వారిస్తున్నారు

నా మాట వినవే తల్లీ! ఇంకోసారి ఎప్పుడైనా తలనీలాలు ఇద్దువు గాని లేవే!

కాదమ్మా! ఇప్పుడే ఇవ్వాలి!

పద్మా! పెళ్ళి కావలసిన పిల్లవు! ఇలా మొండి కేస్తే ఎలాగమ్మా? తండ్రి బ్రతిమిలాడుతున్నాడు

తప్పేమిటి నాన్నా? తిరుపతి వచ్చాం! తలనీలాలిస్తున్నాం!

ఆడపిల్లవు గదే! తల్లి అన్నది

ఆడపిల్లయితే ఏమిటి? తల వెంట్రుకలు చూచి పెండ్లి చేసుకునే వాడు ఏం మనిషమ్మా?

శ్రీనివాస్ వదనంలో చిరుదరహాసం మెరిసింది మొదటిసారిగా అతడు ఆమెను పరిశీలనగా చూశాడు ఆమెలో దివ్య సౌందర్యాన్ని గాంచాడు

కూతురిని ఒప్పించలేక ఆమె తలిదండ్రులు మౌనం వహించారు

తెగబారెడు పొడవున్న పద్మావతి శిరోజాలు తెగి నేలబడుతున్నాయి ఆమె తల పైభాగం ఇప్పుడు ఎరుపు పసుపు ఆకుపచ్చ రంగులతో బొప్పాయి పండులా ఆకర్షణీయంగా వుంది

శ్రీనివాస్ రెప్పపాటు లేకుండా స్వామికి తలనీలాలు సమర్పించిన ఆ దివ్యసుందరి వైపే చూస్తున్నాడు

సుబ్బారాయుడు ఆశ్చర్యపడ్డాడు

శాంతమ్మ మనసులో ఆశలు మొసులెత్తాయి

మీ పని పూర్తయింది ఇక లేవండి క్షుర కర్మ పూర్తి చేసిన వ్యక్తి శ్రీనివాస్‌తో అన్నాడు శ్రీనివాస్ ఉలిక్కిపడి తలిదండ్రుల వైపు చూశాడు

వాళ్ళు నవ్వు ముఖాలతో కుమారుడి మనస్సును అర్థం చేసుకుంటూ తల ఊపారు

శ్రీనివాస్ పద్మావతి వైపు చూశాడు

పద్మావతి శ్రీనివాస్ తలను భక్తితో చూస్తోంది

శ్రీనివాస్ కళ్ళు సరే అంటున్నాయి పద్మావతి సిగ్గుతో తల దించుకుంది

పూర్తయిందని చెప్పినా పీటమీంచి అతడు ఎందుకు లేవడం లేదో తలవెంట్రుకలు తీసినతనికి ఇప్పుడు గాని అర్థం కాలేదు

పద్మావతి తలిదండ్రులకు ఆ కల్యాణ కట్ట పెళ్ళి పందిరిలాగా భాసించింది

శ్రీనివాస్ తలిదండ్రులకు తమ కుమారుడి తల వెంట్రుకలు తీసిన నాయీబ్రాహ్మణుడే పురోహితుడు లాగా కనబడ్డాడు

పద్మావతి పీట మీద నుంచి లేవబోతూ వుంటే శ్రీనివాస్ చేయి అందించాడు

ఆ కరగ్రహణ సమయాన శ్రీవేంకటేశుని లీలలను ధ్వనింప చేస్తూ ఆనంద నిలయంలో గంటలు అదే పనిగా మ్రోగాయి □

బైద్యనాథ్ ....

ఇద్దరికీ ఆరోగ్యము మరియు పెరుగుదల కొరకై

జీవితమంతా


మీరు భాగస్వాములు కనుక

మీరు శ్రద్ధవహిస్తారు కనుక

మీరు ఒకరికి మరియొకరు
ఆనందముగా ఉండుటకు
శ్రద్ధ తీసుదుంటారు.

మీకు శక్తిని, బలమును కలుగచేసి
రోజు రోజుకు సంవత్సరముల తరబడి
విటా-ఎక్స్ మిమ్ములను కాపాడును.

స్త్రీ పురుషులకు బలవర్థకమైన ఔషధము.



బైద్యనాథ్ విటా-ఎక్స్

మొటిమలా?

మొటిమలు, మచ్చలు, ఉడుకు పొక్కులు మరియు
చర్మరోగములకు ఆదర్శమైన నివారిణి
మంచి రక్తశుద్ధికరము, చర్మమును పరిశుద్ధముగా
ఉంచును,



బైద్యనాథ్ సురక్తాస్ట్రాంగ్

రక్తమును శుద్ధి చేయును. చర్మమును నిర్మలముగా ఉంచును.



మామూలు పండ్లపొడికాదు ఔషధముకూడా దంతక్షయము మరియు చిగుళ్ళ
వ్యాధులకు అత్యవసరమైన నివారిణి ఆరోగ్యకరమైన దంతములు బలమైన
చిగుళ్ళు ఆరోగ్యముగా చింతలు లేకుండా ఉంచును.

బైద్యనాథ్ ఎర్ర పండ్లపొడి మాత్రమే ఈ పనిచేయును

బైద్యనాథ్ ఆయుర్వేద పండ్లపొడి

83P 97T

ఒకే కాన్పులో నలుగురు శిశువులు!

కొచ్చిన్‌కు చెందిన కుట్టి అనే వో మలయాళ వనిత అక్కడి ప్రభుత్వ ఆసుపత్రిలో ఒకే కాన్పులో నలుగురు పిల్లల్ని కన్నదట ఈ నలుగురిలో ముగ్గురు మగ పిల్లలట తల్లీ పిల్లలూ క్షేమమట

లండన్‌లో పడక నృత్యం!


లండన్‌లోని ఓ బార్‌లో వింత నృత్యం ఆరంభించారట ఈ నృత్యం పేరు పడక నృత్యమట డ్యాన్సు హాలులో వో చక్కని ఫోమ్ పరుపున్న మంచం మీద అతి నగ్న సుందరాంగి పడక గదికి సంబంధించిన తాపాలను హావ భావాలను అంగ విన్యాసాలతో ప్రదర్శిస్తుందట ఇది చూడ వెర్రెత్తిన జనం హాలు బ్రద్దలయ్యేలా ఆ బార్‌కు బారులు తీరి పోతున్నారట

వరకట్న పిశాచానికి మరో పడతి బలి!

తెచ్చిన కట్నం ఛాల్లేదని సుజనకుమారి అనే గృహిణిని ఆమె మామగారు ఉమ్మిడి ఈశ్వరలింగంగారు, ఆమె బావ ఉమ్మిడి సుబ్బారాయుడు రోజూ నరక బాధలు పెట్టి చివరకు నిప్పంటించి, చంపేశారట ఈ దారుణం చల్లపల్లిలో జరిగింది

క్రిక్కిరిసిన బస్సులో ప్రయాణీకుని అల్లరి

మద్రాసు వడపళని నుంచి పారిషార్ ఎస్టేటుకు వెళ్లే 12బి బస్సు సామాన్యంగా రద్దీగా వుంటుంది ఆడా మగా పడుగూపేకగా క్రిక్కిరిసి వుంటారు బస్సు సంపాదన మీద ప్రభుత్వం కండక్టరుకూ, డ్రయి వరకూ కొంత శాతం పారితోషికం యిస్తుండడంతో ఎంతమందెక్కినా, మరింత ఎక్కించాలని చూసి కండక్టరు నగరు - మున్నాడి పో అంటూ రివాజుగా ప్రయాణీకులను ఏక వచనంలో సంబోధిస్తూ సతాయిస్తుంటాడు ఈ 12బి బస్సులో వో యువ రసిక కిశోరుడు తన ముందు నుంచున్న వో సుందరాంగిని హత్తుకుని అంతతో తృప్తి పడక, మెడ మీద వో ముద్దు ముద్ర వేశాడట ఇది గమనించిన వో అసూయపరుడైన ప్రేక్షకుని అల్లరితో ఆ బస్సు పోలీస్ స్టేషనుకు మళ్లిందట ఈ కథకు అవునని సాక్ష్యమివ్వక చిరునవ్వులు ఆ పిల్ల చిందించటంతో పోలీసులేం చేయలేక పోయారట -



నిరుద్యోగి ఆత్మహత్య!

బెల్జియంకు చెందిన 27 ఏళ్ల మిచెల్‌కన్విజ్ నెంజెలిగా నే వో నిరుద్యోగి తన నిరుద్యోగ నిస్పృహను తట్టుకోలేక పిచ్చి పట్టినట్టయి కంటికి కనుపించిన వో ఏడుగుర్ని కాల్చి చంపి పోలీసులు చుట్టుముట్టేసరికి తనను తానే కాల్చుకుని చనిపోయాడట

పోలీసుల పాలయిన ప్రేమ పిపాసి!

మైసూరు కొడగు జిల్లాకు చెందిన నాగరాజు తన మేనమామ కూతురు కుసుమావతిని ప్రేమించి, మేనరికమున్న ధైర్యంతో ఆమె వద్ద నుంచి కామ తృప్తి కూడా పొంది, అనక వివాహం చేసుకోడానికి ముందు మిలట్రీలో చేరి, ఆ సందర్భంగా ఉత్తర భారతదేశం వెళ్లాడట తన కూతుర్ని వో ఇంజనీరు వివాహం చేసుకోడానికి అంగీకరించడంతో కుసుమావతిని బయపెట్టి ఆ సంబంధం చేశాడట మిలట్రీ నుంచి తిరిగి వచ్చిన నాగరాజుకీ విషయం తెలిసి, పగతో బెంగుళూరు వెళ్లి ఆమె యింటికి వెళ్లి తలుపు తీసిన ఆమెను పిస్టలుతో ప్రేల్చాడట తాగిన మైకంలో అతనుండడం వల్ల గుండు గురి తప్పిందట ఇంతలో చుట్టుపక్కల వారొచ్చి అతన్ని బంధించి పోలీసులకు వప్పజెప్పారట

తల్లికి మొదటి స్థానం!

దక్షిణ కొరియాలోని స్కూలు పిల్లలను మీకు అందరికంటే ఎక్కువ ఇష్టమైనదెవరు అని ప్రశ్నిస్తే 'మా అమ్మ' అంటున్నారట ఆశ్చర్యకరంగా ఆ ఏటి పిల్లలు తమ తల్లిని అమితంగా ప్రేమిస్తున్నట్టు సర్వేలో తేలిందట పిల్లలు ఎంత నవనాగరికతతో పెర్గినా ప్రేమ అప్యాయతలలో వారు తల్లికి మొదటి స్థానం యివ్వడం సర్వే చేసిన యంత్రాంగాన్ని సంతోషపరచిందట పిల్లలు తండికి రెండో స్థానమిచ్చి, తండ్రికి మూడో స్థానమిచ్చారట -

బస్సు ఢీకొని బాలుని మృతి!


తిరువూరుకు చెందిన ఊటుకూరు ఊరు చివర రోడ్డు దాటుతున్న వో 12 ఏళ్ల బాలుడు తమ్మిశెట్టి తిరుపతయ్య అనే అతన్ని అప్పుడే వస్తున్న వో ఆర్టీసి బస్సు గుద్దిందట ఆ కుర్రాడు అక్కడికక్కడే చనిపోయాడట

భార్యతో పాటు భర్త అగ్నికి ఆహుతి!

తమిళనాడుకు చెందిన పల్లిపాలయంలో 30 సంవత్సరాల రామస్వామి తాను వేసే వో నాటకానికి వో రెండొందలు ఖర్చు పెట్టదలిస్తే అతని భార్య ఆ ఖర్చు తమ తాహతుకు మించినదనీ వద్దనీ వారించి, వాదించి, పోట్లాడిందట ఆవిడ స్థాయికి రెచ్చిపోయిన రామస్వామి కోపంతో ఆమె మీద కిరసనాయిలు పోసి, నిప్పంటించాడట దాంతో వొళ్లు కాలుతూన్న లతకు వొళ్లు మండి, గమ్మున వెళ్లి తన పతిదేవుణ్ని కౌగిలించుకొని, అతను తనతో పాటు పరమపదించేలా చేసిందట

ఆస్ట్రేలియాలో ఈగల బాధ!

ఆస్ట్రేలియాలో ఇటీవల ఈగల బాధ చాలా ఎక్కువై భరించలేనిదయ్యిందట దీనికి తరుణోపాయమెద్ది అని ప్రభుత్వం తల పట్టుక్కూర్చుంటే వో పత్రికవారు దీనికో ఉపాయం కనిపెట్టారట ఎవరైతే ఎక్కువ ఈగలను చంపిపట్టుకు రాగలరో వారికి ఈగారి అనే బిరుదు నివ్వడమే గాక అట్టి వానిని తమ స్వంత ఖర్చులతో ప్రపంచ యాత్రకు పంపుతామని కూడా ప్రకటించారట దీంతో ఈగల శవాలు కిలోల లెక్కల్లో ముసురుకున్నాయట □



అభిమాన తారలపై అభిప్రాయం

సుప్రీం ఫాస్ట్ డేరింగ్ అండ్ డాషింగ్ సూపర్ స్టార్ కృష్ణ నా అభిమాన నటుడు. నాటి "తేనెమనసులు" నుండి నేటి "ముద్దాయి"గా వెండి తెరపై ప్రేక్షకులతో అత్యంత గుర్తింపు పొందారు. ఈ సంవత్సరంలో విడుదలౌతున్న సర్దార్ కృష్ణమనాయుడు, తేనెమనసులు, జమదగ్ని, దొంగగారు స్వాగతం,






మావూరు మగాడు, అజాత శత్రువు, విశ్వనాథ నాయకుడు, సూపర్ దొంగ, దంపతులారా వర్ధిల్లండి, నెం 1 చిత్రాల ద్వారా (కృష్ణ) ఆయనకు ఆయనే సాటి అని మరీ మరీ నిరూపించుకుంటారు.

-సి. ఎ. రియాజ్, పామిడి.

★ ★ ★

"నవరస నటనాసుధ" జయసుధ అంటే నాకు ప్రత్యేకమైన అభిమానము. తెరపై సావిత్రి, వాణిశ్రీ వంటి మహానటీమణులు లేని కొరతను ఆమె తీరుస్తున్నారు. నేను ఆమె చిత్రాలు చాలా తక్కువ చూసాను. అయినా ఆమెను అభిమానించడానికి కారణం ఆమె ప్రస్తుత 'హీరోయిన్ల వలె అర్ధనగ్న దుస్తులు ధరించకపోవడమే! ఇహ ఆమె నటన విషయానికివస్తే ఆమె ధరించలేని పాత్ర లేదేమోననిపిస్తుంది నాకు. ఆమె నటించిన గృహప్రవేశం, ధర్మాత్ముడు, భారతంలో శంఖారావం, దాంపత్యం, జస్టిస్ చక్రవర్తి, శక్తి, తాంద్రపాపారాయుడు చిత్రాలు నేను మరచిపోలేనివి.

ఆమె డైలాగులలో కొన్నిచోట్ల వత్తులు సరిగ్గా పలకరు. ఇది ఆమె మార్చుకొనగలిగితే ఇక ఆమెకు తిరుగులేదు. కుటుంబకథాచిత్రాలలో






నటిస్తుండాలని అభిమానిగా నా సలహా. "కళాతపస్వి" విశ్వనాధ్ దర్శకత్వంలో "నటరాజు" కృష్ణంరాజు సరసన ఆమెను హీరోయిన్‌గా చూడాలని నా ఆశ. ఆకాంక్ష.

వేమూరి మాధవ,
నేరేడిమెట్ , సికిందిరాబాద్.

ఎల్లప్పుడు చిరు నవ్వుల ముఖం గల దరహాసిని, సుమధురహాసిని అయిన సుహాసిని నా అభిమాన నటి. ఎంతటి పాత్రను అయినా అవలీలగా నటించే అర్హత గలది. సావిత్రి తరువాత, అంతటి నటి ఎవరూ లేరని బాధ, భావన కలిగేది. ఆ లోటు సుహాసిని తీర్చింది. 'స్వాతి' ద్వారా ప్రజాదరణే కాక రాష్ట్ర అవార్డు అందుకున్నది. 'సిరి వెన్నెల'లో ఆమె నటించింది అనడం కన్న జీవించింది అనడంలో అతిశయోక్తి లేదు. 'సింధు భైరవి' ద్వారా జాతీయ అవార్డు పొందిన ఆమె తెలుగులో ఈ సంవత్సరము అవార్డు తెచ్చుకుంటుందని ఆశిస్తున్నాను. చివరగా నా కోరిక ఆమె ఇంకా ఎన్నెన్నో మంచి పాత్రలలో






నటించాలని, తారాపథంలో ధృవతారగా వెలగాలని ఆశిస్తున్నాను.

-ఎస్. సాయికుమార్, ఇచ్చాపురం

★ ★ ★

నా అభిమాన నటుడు రైజింగ్ స్టార్ వెంకటేష్. "కలియుగ పాండవులు" చిత్రంలో అపూర్వనటన, నట - చక్రవర్తిగా నాట్య విన్యాసాలు. నన్నెంతో





ఆకట్టుకున్నాయి. "బ్రహ్మరుద్రులు, అజేయుడు" విజయవంతంగా ప్రదర్శించ బడి రేపు "భారతంలో అర్జునుడు"గా రాబోతున్నారు. ఈ యంగ్ టైగర్ డేరింగ్ స్టార్ సినీరంగములో తిరుగులేని హీరోగా పేరు తెచ్చుకున్నారు. అనుభవ హీరోల ఆశీర్వాదముతో సినీరంగములో ప్రవేశించి ఫాస్ట్ హీరోగా సినీ సుప్రీమ్‌గా పేరు తెచ్చుకున్నారు. వైవిధ్యం గల పాత్రలు, వెరైటి కథలు గల చిత్రాలలో నటించాలని కోరుకుంటున్నాను.

ఎ. ప్రసూన, ఆత్మకూరు

★ ★ ★

"సూపర్ స్టార్" జయసుధ అంటే నాకెంతో, చెప్పలేని అభిమానం.

జయసుధగారు అన్యాయాలను పారద్రోలడాన్కి, "అగ్నిపూలు"ను ముడుచుకొని, నుదుట "కుంకుమ తిలకం"ను దిద్దుకొని, "శక్తి"లా మారి, "త్రిశూలం"ను చేతబట్టుకొని, "పల్నాటి సింహం"ను వధించి, "చట్టానికి వేయి కళ్ళు" వున్నాయి అని చాటింది.

ఈమె మొదట సినీరంగం అనే "పండంటి





కాపురంల"లో "గృహప్రవేశం" చేసి, ఆ కాపురం అభివృద్ధికి చాలా కృషి చేసింది. తర్వాత, "కల్యాణ తిలకం"ను పెట్టుకొని, ఒక వ్యక్తికి"సత్యభామ" లాంటి "భార్యామణి" అయి, అతన్కి"ప్రేమాభిషేకం" జరిపి, "ఇల్లాలి కోరికలు" కోరుతూ, "మధుర స్వప్నం"లను కంటూ, "శ్రీవారి ముచ్చట్లు"తో "దేవి - శ్రీదేవి"లా వుండి, "దాంపత్యం" సౌఖ్యాన్ని అనుభవిస్తూ, "ఆడపిల్లలే నయం" అనిపించు కుంది. "భార్యాభర్తల బంధం "విడదీయరానిది, "మాంగల్యబలం" చాలా గొప్పది, భార్యాభర్తలు "జీవిత నౌక"ను ఒడిదుడుకులు లేకుండా నడుపుతూ చిరకాలం "ఆదిదంపతులు"గా వుండాలి అని తన సినిమాల ద్వారా ప్రజలకు తెలియజేస్తూ అభిమానుల హృదయాలలో చిరస్థాయిగా నిలిచి పోవాలని, ఇక మీదట నటించే ప్రతి చిత్రము "హిట్" కావాలని ఆ దేవుని ఎల్లప్పుడు ప్రార్థిస్తుంటాను.

- గాలి సుభాషిణి, అదిలాబాదు

★ ★ ★

నా అభిమాన నటుడు, అఖిలాంధ్ర ప్రేక్షకులను తన నటనతో తన్మయత్వంలో ముంచేసే డేరింగ్, డేషింగ్ హీరో చిరంజీవి.

ఇతను నటించే ప్రతి సినిమా ఎంతో వెరైటీని





సంతరించుకొని ఉంటుంది. "ఖైదీ", "మగమహా రాజు", "విజేత", "వేట", మొదలగు చిత్రాలలో వైవిధ్యమున్న పాత్రలు పోషించి "చంటబ్బాయ్" ద్వారా సరిక్రొత్త పాత్రకు జీవం పోసి తాను పోషించలేని పాత్రంటూ లేదని నిరూపించాడు.

-రీటా, కాచిగూడ, హైదరాబాద్ □

సినిమా

"అలనాటి అందాలు"

వి ఎ కె రంగారావు కూర్పుతో చందమామా ప్రసాద్ బ్రదర్స్ స్పాన్సరింగ్‌తో హెచ్ ఎం వి వారు తయారు చేసిన అలనాటి అందాలు ఆడియో కేసెట్‌లో రావు బాలసరస్వతీదేవి మృదు మధురంగా గానం చేసిన 18 మనోహరమైన గీతాలున్నాయి పెళ్ళి సందడి దాంపత్యం, వీరకంకణం, తెనాలి రామకృష్ణ, జయసింహ రాజీ నా ప్రాణం, శాంతి ప్రియురాలు, మానవతి చిన్న కోడలు, స్వప్న సుందరి చెంచులక్ష్మి భాగ్యలక్ష్మి చిత్రాలలో మల్లాది రామకృష్ణ శాస్త్రి, సముద్రాల సీనియర్, దేవులపల్లి కృష్ణశాస్త్రి, సముద్రాల జూనియర్ ఆరుద్ర, బి రజనీకాంతరావు విరచిత సామాన్య శ్రోతపై సమ్మోహనాస్త్రం వేసే ఎందరికో గుర్తుండే పాటలు వాటికి ఘంటసాల ఎస్ రాజేశ్వరరావు ఎస్ హనుమంతరావు సి ఆర్ సుబ్బరామన్ అశ్వత్థామ ఎస్ దక్షిణామూర్తి, బి ఎన్ ఆర్, విశ్వనాదన్ – రామమూర్తి, టి వి రాజు బి రజనీకాంతరావు కూర్చిన ఎందరినో వెన్నాడే బాణీలు తన్మయానందం కల్గిస్తాయి ఎంతో శ్రమతో ఈ గీతికాగుచ్ఛాన్ని వెలువరించిన వారు ఎంతైనా అభినందనీయులు.



"మారణహోమం"లో కృష్ణంరాజు, రంగనాథ్



"స్వతంత్రానికి ఊపిరి పోయండి"లో స్మిత


శేషాలు

—జి.వి.జి.

జంధ్యాల దర్శకత్వంలో "హరికీర్తనా చార్య అన్నమయ్య"

జూన్ మొదటి వారంలో షూటింగ్ ప్రారంభ మవుతుంది అన్నారు జంధ్యాల ఈయన దర్శకత్వంలో శ్రీ చరణ చిత్రాలయం అధినేతలు సీతా పద్మరాజు, అన్నపూర్ణ జంధ్యాల కలిసి తెలుగులో తొలి వాగ్గేయకారుడు పదకవితా పితామహుడు, హరికీర్తనా చార్యుడుగా ప్రసిద్ధి కెక్కిన తాళ్ళపాక అన్నమాచార్య జీవిత గాథను తెరకెక్కిస్తున్న విషయం పాఠకులకు విదితమే ఈ సంగీత నృత్య ప్రదాన చిత్రంలో హిందీ నటుడు సచిన్ ప్రదాన పాత్రదారి బాల అన్నమయ్యగా షణ్ముఖ శ్రీనివాస్, తండ్రిగా గిరీష్ కర్నాడ్, గురువుగా జె వి సోమయాజులు తిరుపతి వెంకటేశ్వరుడుగా 'రామాయణ్' టి వి సీరియల్‌లో శ్రీరాముని పాత్రదా రి అరుణ్‌గోవిల్ ఎంపికయ్యారు. ఆత్రేయ రచన, రమేష్ నాయుడు సంగీతం ఎస్. గోపాలరెడ్డి ఛాయ శేషు నృత్యాలు గౌతంరాజు కూర్పుతో బి. ఎ. వి. శాండిల్య ఎగ్జిక్యూటివ్ ప్రొడ్యూసర్.





"సర్దార్ కృష్ణమనాయుడు"లో విజయశాంతి

ఆంధ్రసచిత్రవారపత్రిక



పాఠకులకు
శతచిత్ర నటి సుమలత
సమాధానాలు!

త్వరలో ప్రారంభం!

తెలుగు సినిమా ప్రేక్షకుల ఆదరాభిమానాలని విశేషంగా చూరగొన్న శత చిత్ర నటి సుమలత ఆంధ్ర సచిత్ర వారపత్రిక పాఠకుల ప్రశ్నలకు సమాధానాలు ఇస్తారని తెలియచేయటానికి సంతోషిస్తున్నాము త్వరలో ప్రారంభం కాబోయే ఈ శీర్షికకి పాఠకులు అర్థవంతమైన ప్రశ్నలని మాత్రమే పంప గోరుతున్నాము. వారం వారం ప్రచురింపబడే ఈ శీర్షికలో ప్రతివారం సుమలత ఎన్నిక చేసిన ఉత్తమ ప్రశ్నని పంపిన వారికి ఆటోగ్రాఫ్‌తో ఉన్న ఆమె అందమైన ఫోటో బహుమతిగా లభిస్తుంది ప్రశ్నలు పంపేవారు తమ ప్రశ్నని ఈ కింది కూపన్‌లో స్పష్టంగా సిరాతో లేదా బాల్ పాయింట్ పెన్‌తో రాసి తమపేరు, పూర్తి చిరునామాతో - సహా " సుమలత సమాధానాలు " శీర్షిక పేర సంపాదకుడు, ఆంధ్ర సచిత్ర వారపత్రిక, గాంధీనగరం, విజయవాడ –520003 అన్న చిరునామాకి పంపాలి. ఒక కూపన్‌లో ఒక ప్రశ్నని మాత్రమే రాయాలి. విడిగా రాసి పంపినవి పరిశీలింప బడవు

పాఠకులు ఈ అవకాశాన్ని ఉత్సాహంతో వినియోగించుకోగలరని ఆశిస్తున్నాము

--------------------------------కూపన్--------------------------------

ఆంధ్ర సచిత్ర వారపత్రిక
సుమలత సమాధానాలు

ప్రశ్న ....

....

....

పంపినవారి పేరు ....

పూర్తి చిరునామా...

సినిమా
"గాంధీనగర్ రెండవ వీధి"లో కానిస్టేబుల్ కష్టాలు

కానిస్టేబుల్ (మల్లికార్జునరావు) సైకిల్ మీద రయ్‌మని వస్తూ ' బ్రేకుల్లేవ్! ఆపండి! ఆపండి!' అంటూ అరిచాడు ఆ ఇంటి ముందున్న భారతి (రమాప్రభ), కల్పకం (కాకినాడ శ్యామల) హేండిల్ బార్ పట్టుకుని ఆపారు కానిస్టేబుల్ సైకిల్ మీంచి దిగుతూ, "స్టేషన్‌కెందుకు ఫోన్ చేశారో చెప్పండి అవతల నాకు పనుంది మా ఎస్ ఐ గారింట్లో దొంగలు పడి, ఇల్లంతా దోచుకుపోయారు పాపం ఆయన లుంగీ, బనీన్‌తో మిగిలారు," అన్నాడు రొప్పుతూ, రోజుతూ

"వీళ్ళ ఎస్ ఐ ఇంట్లోనే దొంగలు పడ్డారట! ఇంక వీళ్ళు మననేం రక్షిస్తారు? నా మొహం! పేరుకు మాత్రం రక్షక భటులు! ' అంది భారతి వెటకారంగా

' తిట్టకండమ్మా? ఇటు మీరూ మమ్మల్ని తిట్టి, అటు దొంగలూ మమ్మల్ని తిడితే ఎలా? ఏం జరిగిందో చెప్పండి." అన్నాడు కానిస్టేబుల్

"మా ఇంట్లో దొంగతనం జరిగిందయ్యా! నా గొలుసు పోయింది"

"ఎక్కడ పోయిందీ?"

"అది తెలీకోగా మిమ్మల్ని పిలిచింది ఎక్కడ పోయిందో, ఎవడెత్తుకుపోయాడో కూడా మీకు చెప్పాలా?"

"ఎక్కడ పోయిందంటే- పోయింది ఏ ఇంట్లో అని

నేను ప్రజల ఆనందం కోసం సినిమా తీసాను. కాబట్టి మీరు ఒక్క ముక్క కూడా కత్తిరించకూడదు!



నేనడిగేది ప్రశ్న సరిగ్గా వినిపించుకోకుండా ఇలా ఏడ్పించెయ్యకండమ్మా పొద్దున్న మా ఎస్ ఐ గారి బార్య కూడా ఇంతే ఆవిడ తిట్లన్నీ అయిపోతే పక్కింటి తెలుగు మాస్టారు దగ్గరికెళ్ళి కొన్ని కొత్తగా నేర్చుకొచ్చి మరీ తిట్టారు నన్ను నా ఖర్మ ఇంతకీ, ఏ ఇంట్లో పోయిందమ్మా గొలుసు? '


"అదిగో అదే పోలీస్ తెలివంటే నా గొలుసు నా ఇంట్లో పోక నీ ఇంట్లో పోయిందా? రాత్రి మెడకి పెట్టుకుని పడుకున్నాను పొద్దున్న చూస్తే లేదు "

' ఇంకా నయం మెడ మిగిలింది ఒక్కసారి ఈ ఇంట్లోకెళ్ళి మొగాడితో కాస్త నిదానంగా మాట్లాడొస్తానుండండి " అంటూ ఓ ఇంట్లోకెళ్ళిన, కానిస్టేబుల్ కాస్సేపటికి ముచ్చెమటలతో వగరుస్తూ బయటపడ్డాడు

' లోపల కల్పకంగారి బర్త శ్రీకలంగారేదో రాసుకుంటున్నట్టున్నారు 'ఆయనేమైనా చెప్పారా? అని బారతి కుతూహలంతో అడిగింది

చెప్పారమ్మా చాలా చెప్పారు ముందు అర్జంట్‌గా నేనింటికెళ్లాలి మా ఆవిడ్ని మా చెల్లెల్ని ఒసారి చూసుకోవాలి, అంటూ కానిస్టేబుల్ అమాంతంగా సైకిల్ ఎక్కి తుర్రుమన్నాడు

శరత్‌బాబు సమర్పణలో రెడ్డిశేఖర్ గోపాలరెడ్డి పార్థ సారది రెడ్డి నిర్మించిన సుశీల ఆర్ట్స్ గాంధీనగరం రెండవ వీది" చిత్రానికి పి ఎన్ రామచంద్రరావు దర్శకుడు జూన్ విడుదల □



బొంబాయి హాలిడే ఇన్ బాంబే" హోటల్లో ఏప్రిల్ 12న ఇన్ సాఫ్‌కి ఆవాజ్' (హిందీలో ప్రతిధ్వని) శత దినోత్సవంతో పాటు ప్లాటినమ్ డిస్క్ బహుకరణ జరిగినప్పుడు నాయిక రేఖ, నిర్మాత డి రామానాయుడు



పుంభావ దర్శక నిర్మాత

కీ. శే. పి. పుల్లయ్య



ఆ రోజుల్లో చిత్ర పరిశ్రమల్లోని వ్యక్తుల్లో ఒక ధర్మముండేది - వృత్తిని అమితంగా ప్రేమించడం .అది - ఆ వృత్తే తమ జీవనాదారమని బయభక్తులతో ఉండేవారు అందరిలోనూ శ్రద్ధ, కృషి, ఏకదీక్ష వెరసి ఆత్మవిశ్వాసం ఉండేది అంతేగాని - అహంబావం, అతిశయం అహంకారంతో కూడిన ఆత్మవిశ్వాసం ఉండేదికాదు 1956 నుంచి ఎందరో కొత్త నిర్మాతలు చిత్ర రంగంలో ప్రవేశించారు వాళ్ళలో చిత్ర నిర్మాణమంటే ఏమిటో తెలియనివాళ్ళు ఎక్కువవడంతో విపరీతంగా ఖర్చులు పెంచేసి సిసలైన నిర్మాతలను మరుగుపరిచేశారు అలాంటి అమాయకులైన నిర్మాతల అజ్ఞానాన్ని ఆసరాగా తీసుకొని ఆర్టిస్టుల కాల్‌షీట్లు ముందు తీసుకున్నాక కథ గురించి ఆలోచించే పద్ధతి మొదలైంది ఆర్టిస్టులు నిర్మాతలను మభ్యపెట్టి, పనికిరాని 'ఇమేజ్'లను పోషించుకోవడం మొదలెట్టారు నటించే సామర్థ్యం గలవారు కూడా కాలంతో పాటు దిగజారి పోతున్నారనిపిస్తోంది ఒక కథను ఆలోచించే వ్యవధి, ఓపిక లేక కొన్ని చిత్రాలలోని సన్నివేశాలతో హడావిడిగా ' ఏదో కథను రూపొందించడం చిత్తశుద్ధిలేని 'అప్రోచ్' అంతా కాంప్రమైజ్ సర్దుబాటు రాజీపడటం అందరూ ఆత్మవంచన చేసుకుంటూ మనుగడ సాగించవలసి వస్తోంది అదృష్టవశాత్తు ఒక చిత్రం హిట్ అయితే,ఇక కొమ్ములొచ్చేస్తాయి దాంతో నేనేది చేసినా అది ఘనకార్యమే అనే ధీమా ఇక కొమ్ములు విరుచుకోవడం. నేను ఇన్ని చిత్రాలకు దర్శకత్వం వహించాను; ఇన్ని జూబిలీలు చేసుకున్నాయని గొప్పలు చెప్పుకుంటారేగాని, వాటిల్లో ఎన్నిటికి ఏకాగ్రతతో శ్రద్ధగా పనిచేశాను, వాటిల్లో ఎన్నో వంతు ప్రజలకు నచ్చింది, ఎన్నో వంతు నిర్మాతలకు లాభాలు తెచ్చిపెట్టాయి అనే ధ్యాసే ఉండదు మొత్తంమీద 'వేగం' నెపంతో అయోమయంలో పడిపోతున్నారు ఏం చేస్తున్నారో తెలుసుకోడానికి వ్యవధిలేని అస్తవ్యస్త స్థితిలో కొట్టుమిట్టాడుతున్నారు ఫలితంగా చిత్ర నిర్మాణాన్ని ఏదో విధంగా కొనసాగించి తీరవలసిన అవసరం కొందరు నిర్మాతలకు ఏర్పడుతోంది విజయవంతమైన చిత్రం కూడా నిర్మాణ వ్యయాన్ని రాబట్టుకోలేని స్థాయికి పరిస్థితులు దిగజారాయి పెట్టుబడిని త్వరితంగా రాబట్టుకోవాలని జిల్లా హక్కుదారుల తహతహ 'పర్సంటేజ్' పద్ధతిలో సాఫీగా పంపిణీ వ్యవస్థకు బదులు శ్లాబ్ సిస్టమ్‌ప్రవేశపెట్టబడింది దీంతో ఆర్థిక సుస్థిరతకు అవకాశమే లేకపోయింది ఈ దుస్థితిని తొలగించడం ఎలా అన్న ఆలోచన, ఇందుకు తగిన కృషి చేయాలన్న తపన పలువురిలో ఉన్నా - ఇప్పట్లో పరిశ్రమ సువ్యవస్థితం అయ్యేలా కనిపించడంలేదు

ఈ విధంగా శ్రీ పి పుల్లయ్య కొంతకాలం క్రితం నేను కలుసుకున్నప్పుడు ఎంతో బాధపడ్డారు

మూకీల యుగంలో సినిమారంగంలో ప్రవేశించి తను పెరిగి చిత్ర పరిశ్రమను పెంచిన శ్రీ పుల్లయ్య పెద్దలకు ఆత్మీయులు, పిన్నలకు మార్గదర్శకులు ఈయన1911లో నెల్లూరులో జన్మించారు అయిదవ ఏటనే తల్లిదండ్రులు గతించడంతో మేనత్త వద్ద పెరిగారు పేదరికాన్ని అనుభవిస్తూనే నెల్లూరులో శ్రద్ధగా ఇంటర్మీడియెట్ వరకు చదివాక మద్రాసు లయోలా కాలేజిలో బి ఏ పట్టా పుచ్చుకున్నారు ఎం ఏ కూడా చదివారు గాని తనకు ఫస్టు క్లాసు రాదేమోనని పరీక్షలకు వెళ్ళడం మానేశారు

హైస్కూల్లోనూ, కాలేజీల్లోనూ నాటకాలలో పాత్రలు ధరిస్తూ, ఉత్తమ నటుడుగా అనేకసార్లు బహుమతులు పొందారు టి ఎ రామన్ అనే మిత్రుని మూలంగా బ్రాడ్‌కాస్ట్ రికార్డ్స్ అనే గ్రామఫోన్ రికార్డుల కంపెనీలో తెలుగుశాఖకు అధిపతి అయిన శ్రీ పుల్లయ్య స్వయంగా కొన్ని కామిక్ రికార్డులు కూడాఇచ్చారు రామన్, మరో మిత్రుడు రామయ్యతో కలిసి స్టార్ కంబైన్స్ సంస్థను నెలకొల్పి, కొల్హాపూర్‌లో 'హరిశ్చంద్ర తీశారు ఇది 1935లో విడుదలైంది తర్వాత బొంబాయిలో సారంగధర తీశారు ఈ చిత్ర నిర్మాణానికి ఆ రోజుల్లో ఇరవైవేల రూపాయలే వ్యయమైందట బొంబాయిలోని ప్రముఖ నిర్మాత సేట్ ఫిరోజ్‌తో కలిసి పుల్లయ్య 'ఫేమస్ ఫిలిమ్స్' స్థాపించి, స్వీయ దర్శకత్వంలో వేంకటేశ్వర మహాత్మ్యం, ధర్మపత్ని తీశారు 1937లో శాంతకుమారిని పరిణయమాడారు ఇద్దరు కుమార్తెలు కలిగాక వారి చదువు కోసం మద్రాసుకు మకాం మార్చారు పెద్దమ్మాయి శ్రీమతి పద్మావతి భర్త అబుదాబీలో ఉన్నతోద్యోగి చిన్నమ్మాయి శ్రీమతి రాధ భర్త మద్రాసులో గవర్నమెంటు ప్లీడరు ఈయన దర్శకత్వ ప్రతిభకు తార్కాణాలైన చిత్రాలు మాయా మచ్ఛీంద్ర, భాగ్యలక్ష్మి, నారద నారది, తిరుగుబాటు, ధర్మదేవత, అర్ధాంగి, రేచుక్క, జయభేరి, కన్యాశుల్కం, బందరాముడు, ఉమాసుందరి, శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం, సిరిసంపదలు, మురళీకృష్ణ, ప్రేమించి చూడు, ప్రాణ మిత్రులు, వింతకాపురం, అల్లుడే మేనల్లుడు, కొడుకు కోడలు, అందరూ బాగుండాలి తమిళంలో 14, కన్నడంలో 2, హిందీలో 2 చిత్రాలకు దర్శకత్వం నెఱపారు మార్పు; నగ్నసత్యం, హరిశ్చంద్రుడు చిత్రాలలో నటించారు శ్రీ వేంకటేశ్వర మహాత్మ్యం చిత్రాన్ని 1939 లోనూ, 1960 లోనూ రూపొందించారు మరోసారి నిర్మించాలనే తలంపు కూడా ఈయనకు ఉండేది

దక్షిణభారత సినిమారంగానికి నిరంతర ప్రతినిధిగాశ్రీ పుల్లయ్య అఖిల భారత చలనచిత్ర పరిశ్రమకు ఎనలేని సేవ చేశారు చెన్నపురి ఆంధ్ర మహాసభవారు దర్శకబ్రహ్మ బిరుదునిచ్చి, ఘనంగా సన్మానించారు తమిళనాడు సంగీత నాటక సంఘం కళా శిఖామణి బిరుదుతో గౌరవించింది పూనా, మద్రాస్ ఫిలిమ్ ఇన్‌స్టిట్యూట్‌లో ఎగ్జామినర్‌గా కొంత కాలం ఉన్నారు

నలుగురు బాగుండాలి నవ్వుతూ బతకాలి అనే ఆశయంగల శ్రీ పుల్లయ్య సరదాజీవి సాధారణంగానే కనిపించేవారు గర్వంలేదు కల్మషం తెలియదు కళలంటే అభిమానం అది నిజానికి తీరనితృష్ణ అందువల్లే నిండు వృద్ధాప్యంలో కూడా వెండి తెర పేరు చెబితే దిగ్గున లేచేవారు కుండబద్దలు కొట్టినట్లు నిజాన్ని మాట్లాడగల సాహసవంతుడు కష్టపడి పైకొచ్చిన కె విశ్వనాథ్ లాంటి ఒకరిద్దరు డైరెక్టర్ల చిత్రాలు చూస్తుంటే ఎంత ముచ్చటేస్తుందయ్యా! మంచి చిత్రం తీసే ప్రతివాడూ గొప్పవాడు ఏది మంచి చిత్రమంటే, ప్రజలు ఆదరించేదే మంచి చిత్రం , అనేవారాయన

పుల్లయ్య పుణ్య పురుషుడు జి వి జి.

భార్యా భర్తలు ఒకరి తప్పుల్నిమరొకరు ఎత్తిచూపించడంలో నరకాన్నిసృష్టించుకుంటారు.
పరస్పరం క్షమించుకోవడంలో స్వర్గానికి నిచ్చెనలువేసుకుంటారు.



పింజల నాగేశ్వరరావు ఎ.మోహనగాంధి



నవయుగ

నిర్మాత: పి.శశిభూషణ్ యం.కాం.,

లక్ష్మీలహరి • పరుచూరి బ్రదర్స్ • గోపాలరెడ్డి

దర్శకత్వం: కె.మురళీమోహనరావు

సీరియల్

(గత సంచిక తరువాయి)

పెంకుటింటి అరుగు మీద ఈజీ చైర్లో కూర్చుని బీడీ కాలుస్తున్నాడు రంగారావు

రంగారావు ఆ వూరి కరణం ఆ యిల్లు అతని స్వార్జితం

దండాలండీ కరణంగోరూ

కరణానికి ఎదురుగా నిల్చుని దండం పెట్టేడు దేవుడు-

దండాలందుకోకుండా కుర్చీలో కాస్త సుఖంగా సర్దుకుని,

ఏవింటోయ్ ఏంటి కత? అన్నాడు చివరి దమ్ము లాగి, బీడీ పీకని అవతల పారేస్తూ

మరేనండి మీతోనే పనిబడిందండీ - మొన్న తమరు సెప్పినారు గదండీ లోన్లొస్తాయని

కరణంగారు వెంటనే ఏం మాట్లాడలేదు ఆ తర్వాత నోరిప్పి వాళ్ళిద్దరూ ఎవరు? అనడిగారు దేవుడి వెనకాల నిలబడ్డ యిద్దరు మనుషుల్ని చూసి

'మరేండి ఈన సంగమయ్యండి పైడి రంగన్న లేడండీ - ఆడి కొడుకు- ఈ రెండోవోడు మా తోడల్లుడు నరసిమ్మ

సంగమయ్య, నరసిమ్మ కూడ చేతులెత్తి కరణంగార్కి దండాలు పెట్టేరు-

కూర్చోండి అన్నారు కరణంగారు

అక్కడ కుర్చీల్లేవు బల్లలూ చాపలూ అసలే లేవు నున్నటి గచ్చు మాత్రం వుంది

అరుగు మీద కూర్చున్నారు ముగ్గురూ

కొంచెం సేపటి వరకూ కరణంగారేం మాట్లాడలేదు ఆ తర్వాత కూతుర్ని కేకేసేరు-

జరిగిన కథ – 2 సంగమయ్య చెరుకు గడల్ని మిల్లుకు తోలుకు పోతాడు అక్కడ కలిసిన రైతుల ద్వారా చెరుకు ఆదివివరాలు దాని నుంచి వచ్చే అప్పులు అర్థమవుతాయి గ్రామంలో రైతులకు చెరుకు తోటలు వేయడానికి అప్పులిచ్చిన రామకోటి శెట్టి అప్పుల వసూళ్ళు ప్రారంభిస్తాడు సంతానం కలగబోతున్నదని తెలిసిన సంగమయ్య ఆర్థిక స్థితి మెరుగుదల కోసం దేవుడిని ఆశ్రయిస్తాడు దేవుడి సలహాతో చెరుకు తోటలు స్వయంగా వెయ్యడంతో బాటు బాగానికి కూడా చేస్తుంటాడు సంగమయ్యకు కొడుకు పుడతాడు

కరణంగారి యింటినీ పాకల్నీ ఎదురుగా సాలలో వున్న ఆవుల్నీ గెలేసిన అరటి చెట్లునీ చూస్తూ కూర్చున్నారు ముగ్గురూ

సంగన్నకి ఆ నిశ్శబ్దం విసుగేసింది 'మాట్లాడు అన్నట్లు దేవుడి వంక చూశాడు దేవుడు మరి కాస్సేపాగి తనొచ్చిన పని చెప్పేడు కరణం గారితో కరణంగారు మాత్రం అదేం పట్టించుకోలేదు

అంచేత మరి కాస్సేపాగేక దేవుడే నోరిప్పేడు

ఈళ్ళిద్దరికీ సంసారాలు నెత్తినబడ్డాయి 'మీరు దయిదల్సి లోనిప్పిస్తే గేదెని కొనుక్కోవాలనుకుంటున్నారు - తను చెప్పవలసింది మరి కాస్త వివరంగా చెప్పి ఆగేడు

నా దయేముందీ - లోను బేంకిస్తుంది ఆళ్లు కొనుక్కుంటారు అంటూ తేలిగ్గా కొట్టేసేరు కరణంగారు

అలాగనీకండి శంకంలో పోస్తేనేగాని తీర్థంగాదు - మీ సేతుల మీదుగా జరగాల్సిన యవ్వారమది - అచ్చరం ముక్క రానోళ్ళం అన్నాడు దేవుడు కాస్త తెలివిగా

అక్షరం ముక్క రాకపోయినా ఆస్తుల్లేని వాళ్ళు కారయ్యా మీరు గవర్నమెంటోళ్ళిచ్చే రుణాలు మీలాంటి వాళ్ళక్కాదు బతుకు గడవని పేదోళ్ల కోసం

మా(వూ పేదోళ్లమే బాబయా సంగమయ్య నోరిప్పేడు-

మీర్నాకు చెప్పొద్దయ్యా - రైతోళ్ల ఆస్తులు కరణాల దగ్గర దాయకండి అది కాకపోయినా మీలో చాలామందికి అంతో యింతో ముక్కలున్నాయి మిరపో చెరుకో వేసుకుని మీ బతుకులు మీరు వెళ్లబుచ్చుకుంటున్నారు - స్వంత యిళ్ళున్నాయి సంతోషమే-

అయినా గవర్నమెంటిచ్చే అప్పుల కెగబడి ఆస్తుల్లేవని అబద్ధాలాడి నలుగురి కాళ్ళూ పట్టుకొని నానా గడ్డి కరిచి చివరికెలాగో అప్పు సంపాదిస్తారు - గేదెలు కొంటారు పాలు పిండుతారు - వాటి నమ్ముతారు - మొదటి నాలుగు నెలలూ సొమ్ము కడతారు - ఆ తర్వాత ఆశ దురాశ అవుతుంది - వెనకేయడం వెండి బంగారాలు కొనడం మొదలుపెడతారు - అప్పిచ్చిన వాడినో పిచ్చివాడి కింద జమకట్టి మీ చుట్టూ తిప్పుకుంటారు ఆ తర్వాత మరి కొన్నాళ్ళకి గేదె ఒట్టిపోయిందంటారు ఈ తతంగాలూ తల మార్పిడులూ ఎవరికి తెలీనివయ్యా పోనీ గదాని జాలి దలిస్తే మధ్య మాలాంటి వాళ్ళిరుక్కుంటారు - అదేదో సామెత చెప్పినట్లు మీరూ మీరూ బాగానే బాగుపడతారు - మధ్యలో తలుపు తీసిన

వాడికొస్తుంది తంటా –"

కరణంగారు చెప్పిందంతా విని ఎవరూ ఏం మాట్లాడ లేదు– సంగమయ్య నరసిమ్మ దేవుడివంక చూశారు–

ఈ కబుర్లు మామూలే– మీరుండండి అన్నట్లు రెప్పలార్పి ఏదో సైగ చేసేడు దేవుడు–

జమాబందీ దగ్గర కొచ్చేస్తున్నా ఒక్కడు శిస్తు కట్టి చావడు గదా– అందరూ బీదరుపులే– అవతల తాశీల్దారు తాలూకా హెడ్క్వార్టర్స్‌లో కూర్చుని రోజుకో కబురూ– వారానికో వార్నింగూ– అటూ యిటూ తిరిగేసర్కి అదాయమూ అయుర్దాయమూ సగమై అప్పుల పాలౌతున్నాం– ఇవిగాక ఆ రెమ్మల్లాగ ఆ అరయ్యి లొ కళూ మా పీకల మీదికి– మేపలేక ఛస్తున్నాం '

అవకాశం దొరికింది గదాని కరణంగారు తన గోడు కొండంతలుగా చెప్పుకోడం దేవుడు గ్రహించేడు– ఆ మాటల వెనుకనున్న అంతరార్థాన్ని కూడ పసిగట్టేడు

కరణంగారు మరో బీడీ తాగి తెప్పరిల్లేక మళ్ళీ విషయం కదలేశాడు దేవుడు–

మరి మాం వొస్తాం బాబయ్యా ఈ మాటు కాస్త కనికరించి యీళ్ళ నాదుకునే పూచీ మీదే– మీరు సాయం జెయ్యకపోతే అళ్ళిద్దై పోతారు– మీ రుణం వుంచుకోర్లేంది" అంటూ అగేడు

కరణంగారు వాళ్ళిద్దరి వంకా చూశాడు– సంగమయ్య చేతులు జోడించేడు– నరశిమ్మ కూడా

"సర్లే– రాసింది. ఈలోగా మీ ప్రయత్నంలో మీరుండండి! అని హామీ యిచ్చేడు.

* * * *

అరుబయట ఉసిరి చెట్టు కింద కూర్చుని. రెండు కాళ్ళ మీదా కొడుకుని పడుకో బెట్టుకుని నలుగు పెట్టి వేన్నీళ్ళ స్నానం చేయిస్తోంది ఈశ్వరమ్మ

అమెకు కాస్త దూరంలో ఏటవాలుగా విప్పి పెట్టిన బండి మీద కూర్చుని అట్లు వైపే చూస్తున్నాడు సంగమయ్య

పెరుగ్గెడలా సాగుతున్నాడు గాని అర్భనాకారే అన్నాడు కొడుకు నుద్దేశించి

మీరేటి! వొంశంలో వున్న మంచి గుణాలన్నీ పుట్టినా అడికీ నీలాగే కండ తక్కువ– తల్లి సంరచ్చనా అంటే అదీ అయిపోతన్నాది పాలు తక్కువౌ తున్నాయి గేదె నెప్పుడు యింటికి తోలుకొస్తావో అంది ఈశ్వరమ్మ

తోలుకొస్తా తోలుకొస్తా– ఈ పాలి కరణం యిప్పిస్తానని మాటిచ్చేడు మరి కాలం కర్మం కల్సి రావాలి కదా మనకేను– ఈలోగా మన మునిలోడి తొందరడిపోయి పాత గేదె నమ్మేసినాడు!

అమ్మేకపోతే ఎన్నాళ్ళుంచుకుంటాం ఆ ఒట్టిపోయిన గేదన్ని– తిండి కర్చు దండగ్గదా– మునిలోడు తెలివైనోడు గాబట్టి అదును జూసి అయినకాటికి అమ్మి పారేశాడు– లేకపోతే కసాయోడికేగాని మరి పనికి రాదు

అదికాదు నేనంటన్నది– అమ్మేశాడు పోన్లె– పోనా నాల్గు రాళ్ళూ వొచ్చే పశువు కోసం వుపయోగ పడ్డాయా అంటే అదీలేదు– అంతా అంబల్లో కల్సిపోయింది

"మరేటి చెయ్యాల– మనలాటి జీవాలికి ఎంత కష్ట పడ్డా తిండిగ్గడవని పరిస్థితి వొస్తానే వుంటుంది గదా ఎప్పటికప్పుడు '

ఈశ్వరమ్మ పాయింటుకు సంగమయ్య జవాబు చెప్పలేక పోయాడు

'అవున్నిజమే– కండలు కరిగిస్తేనే గాని కుండలు పొయ్యల మీద కెక్కవ్. నాలుగు దబ్బులు కూడవ్ మళ్ళీ ఆ కరిగిన కండలు పూడుకోవాలంటే దబ్బులు కర్చవక తప్పదు– కుమ్మరి చక్రంలాంటి యీ బతుకు సెక్రపు యిరుసులో పడి ముఖ్యంగా తమలాంటి సన్నకారు జీవులే నలిగి పోతున్నారు అప్పుల్తో మిగిలి పోతున్నారు


లేచి. నెమ్మదిగా అక్కడ్నించి కదిలి పోయాడు సంగమయ్య

* * * *


గేదెను తోలుకొచ్చి సంగమయ్య యింటి ముంగిట్లో నిలిచేసరికి ఈశ్వరమ్మ ముఖం చంద్రబింబ మంతయింది సంతోషంతో లోపలికి పోయి యింత



For people who Demand Quality
Booty Mixie



JUICER



Stah Group

సిన్మి ఫ్యాను * తుళ్ళ పంప్
* పిరిదే మరో ప్రోడక్టు
బూటీ మిక్సి

ఆంధ్రప్రదేశ్‌కు డిస్ట్రిబ్యూటర్సు
మెస్సర్స్ అగర్వాల్ ఏజెన్సీస్
ఆర్ పి రోడ్డు, సికింద్రాబాద్ ఫోన్ 77518 .

జంట నగరాలు మరియు తెలంగాణాకు మెయిన్ డీలర్
మెస్సర్స్ హైదరాబాద్ రేడియో హౌస్
అబిడ్స్ రోడ్డు, హైదరాబాద్ ఫోన్ 232289

ఆథరైజ్‌డ్ డీలర్స్ : అనంతపూర్ * విజయ సూయింగ్ మిషిన్ అసెంబ్లింగు వర్క్సు, 16/50. సుభాష్‌రోడ్డు ఆదిలాబాద్ * శ్రీ కాశీ శతిటీ ట్రేడింగు కంపెనీ. ఎన్ జి రోడ్డు చిత్తూరు * జ్యోతి ఎలక్టర్ హైజిన్స్. చర్చి స్ట్రీట్ కడప * అనత ఏజన్సీస్, 21/156(2). యస్ ఎఫ్ సాహెబ్ స్ట్రీట్ గుడివాడ * అమర్ ఎలక్ట్రానిక్స్, మెయిన్ రోడ్డు కాకినాడ * వెంట రామచంద్రయ్య, రాన్ & సన్సు, మెయిన్ రోడ్డు * జెయిన్ ఎలెక్ట్రికల్స్ మరియు ఎలక్ట్రానిక్స్, కెనరా బ్యాంకు ఎదుట, మెయిన్ రోడ్డు మచిలీపట్నం * గుప్త కుమార్ ఎలక్ట్రికల్స్, రాబర్ట్సన్ పేట మహబూబ్‌నగర్ * శ్రీ బాలాజీ యునైటెడ్ ఏజన్సీస్, స్టేట్‌బ్యాంకురోడ్డు నిజామాబాద్ * అగరవాల్ ఏజన్సీస్. స్టేషన్ రోడ్డు ప్రొద్దుటూరు * మోహన్ ఏజన్సీస్, శివాలయం స్ట్రీట్ రాజమండ్రి * భాను ఎలెక్ట్రికల్స్& రేడియో స్టోర్సు, పోట్టగేట్ * శ్రీ లక్ష్మి ట్రేడర్సు, స్టేషన్ రోడ్డు శ్రీకాకుళం * ఎ కె ఏజన్సీస్, ట్రంకు రోడ్డు విజయవాడ * శ్రీ వెంకటేశ్వర ఎలెక్ట్రికల్స్. పాడ్కురోడ్డు. విశాఖపట్నం * భారత్ ఎలెక్ట్రికల్స్. జగదాంబ 70 ఎమ్ ఎమ్ దగ్గర సూర్యభాగ్ * కొల్లాడ రామయ్య, మెయిన్ రోడ్డు విజయనగరం. * ఎ కె ఏజన్సీస్, యం జి రోడ్డు * న్యూ మోడర్న్ స్టోర్సు, ఎం జి రోడ్డు ఏలూరు * శ్రీ రామ ఏజన్సీస్, జె పి యన్ రోడ్డు * లిడుమల ఏజన్సీస్, జె ఏ యన్ రోడ్డు B A.P. - 4

త్రిపిగుదుడు

పసుపు కుంకం తీసుకొచ్చి గేదె ముఖానికి పూసి చేయవలసినవి చేసింది

చుట్టుపక్కల ముసలీ ముతకా పోగయ్యారు

రంగన్న ముఖంలో కూడ ఆనందం కన్పించింది అయితే అదెంతో సేపు అతని ముఖం మీద లేదు–

పశువుల ఎంపిక సంగతి సంగమయ్యకు తెల్సుననే అనుకున్నా డిన్నాళ్ళూ– కానీ యింటి ముందు నిల్చిన గేదెను చూస్తుంటే తన నమ్మకం నిజం కాదని తెల్సి పోయింది–

నెల్లాళ్ళయి గడ్డి పరకలు కూడ చూడని పశువులా వుందది– ఏమైనా అంటే కొడుకు బాద పడొచ్చు– ఇందులో ఎక్కడో ఎవరికో మోసం జరిగిందనే తెలుస్తోంది తన కొడుకు అమాయకుడే గాని తెలివి తక్కువ వాడు మాత్రం కాదు–

అయినా తన కెందు కివన్నీ–? తన తరం దాటేస్తోంది– కందల్ని పెంచి కొండల్ని చేసాడు ఇక తన ఆలోచనకూ యిలువ లేదు– మాటకీ యిలువుండదు

రోజుల్ని చూస్తూ గడిపేయడమే'

గేదె నొక్కసారి చేతితో తడిమి మళ్ళీ అరుగెక్కి పోయాడు రంగన్న

బిడ్డొచ్చినేళా గొడ్డొచ్చినేళా అన్నారు– ఇదొచ్చిన యేలాయిసేసం ఎల గుంటుందో అంటోందో పండు ముసిల్ది–

సంగమయ్య ఎవరితోనూ ఏం మాట్లాడ లేదు గేదెను తెచ్చి పాకలో రాటకి కట్టి నెమ్మదిగా నడిచి బయట కెళ్ళి పోయాడు

అడుగు లెంత నెమ్మదిగా పడుతున్నాయో ఆలోచనలంత వేగంగా ముసురు కుంటున్నాయి–

నిజాని కెంతో సంతోషించాల్సిన రోజు–

ఈ రోజుకై ఎంత ఆశ పడ్డాడు? ఎందరి గడపల్లో దేవిళ్ళాడేడు? తీరా ఆశ పలించి అనుకున్నది దక్కినపుడు ఆనందం వుఫ్ న ఎగిరి పోయింది–

తను అల్ప సంతోషి– కానీ తన కోవిదంగానూ సంతోషాన్ని దక్కనివ్వలేదు అంతా కలిసి

బతుక్కోసం ఓ పాడి గేదె– అదే తన కోరిక దానికోసం అప్పు అప్పుకోసం కరణం చేత తిట్లు ఎన్ని అబద్ధాలు? ఎన్ని సాక్ష్యాలు ?

గేదె కొనుక్కోడానికి బేంకు యిచ్చే అప్పు వెయ్యి రూపాయిలే– అయితే చేతికొచ్చిం దెంత? కష్టపడి అప్పిప్పించానని కరణం యాభై తీస్కుంటే సూపర్‌వైజర్‌కి వంద– గేదెను తనికీ చేసిన డాక్టరుకి యాభై అయితే యింకేవేవో మరో వంద–

అన్నీ మినహాయించుకుని ఏడొందలూ చేతికిచ్చినట్టే యిచ్చి, వెయ్యికి నోటు రాయించుకుని వేలిముద్రలూ సాక్షి సంతకాలూ తీసుకుని బక్క గేదెను చూపించారు తీసుకెళ్ళమని

డబ్బు వ్యవహారాలు తనకు తెలీవు నిజమే–

తనక్కావల్సిన గేదెను తను ఎంచుకుని కొనుక్కునే స్వేచ్ఛ కూడ తనకు లేకపోయింది

ఇంకెంత?

ఆ గేదా దాని పాడీ ఎన్నాళ్ళో తనకు తెల్సు–

తను బేంకుకు తీర్చవలసిన సొమ్మెంతో తెల్సు– దాని వడ్డీ ఎంతో కూడ తెల్సు– అది తీర్చకపోతే ఏంచేస్తారో అంతకంటె బాగా తెల్సు–

వలలో చిక్కిన చేపపిల్లలా గిలగిల కొట్టుకుంది సంగమయ్య మనసు–

అన్నిటికీ బగవంతుళ్ళాంటి దేవుడే సాయం చేసి దైర్యం చెప్పేడు–

ఇంతకంటె మరో మార్గం లేదురారే– అసలీ గవర్నమెంటిచ్చే డబ్బంతా ఉద్యోగస్తులపాలే పడాలి– అలాక్కాకపోతే మనకా డబ్బులూ రావు– ఇందులోని యేసాలూ మోసాలూ అన్నీ నాకు తెల్సు– కానైతే ఏం చేస్తాం? తాపీగా గేదెను మార్చి మరో గేదెను కొనుక్కోడం బాకీ తీరుమానం దాటియ్యడం నేర్చుకోడం– అసలు మనకీ మోసపు తెలివి తేటలు నేర్పేంమకే

గవర్నమెంటు యీ అప్పు లివ్వడం మధ్యనున్న యీ దళారీల్ని పందుల్లా పెంచడం– నేనున్నానుగా నీ కెందుకు? అన్నాడు–

మనసులో ఏదో మూల మన కెందుకీ లంపటం మన మెందుకీ వుచ్చులో పడి యీ తిమింగలాల్ని పోషించాల అని అన్పించినా, దేవుడి సలహాను తీసిపారెయ్యలేక పోయాడు –

అయితే యిల్లలకగానే పండగయిపోదు–

అది తనకీ తెల్సు–

ఆలో చిస్తూనే వూరి మొదట్లో రామకోవిల దగ్గరున్న పంచాయితీ అరుగు దగ్గర కొచ్చేశాడు సంగమయ్య– అప్పటికి అక్కడ చేరవలసిన వాళ్ళు చేరారు– పంచాయితీ రేడియోలో ప్రభుత్వం రైతన్నలకేం సదుపాయాలు చేసిందో చెబుతున్నా రెవరో


ఓ నవ్వు నవ్వి నలుగురితో పాటు నారాయణా అంటూ చతికిల బడ్డాడు సంగమయ్య


★ ★ ★ ★

శ్రీరామనవమి సంబరాలు మొదలయ్యాయి–

రామకోవిల ముందు గతుకుల నేలమీద కంకర పోయించి తన పని అయిపోయిందని చేతులు దులుపుకు కూర్చుంది పంచాయితీ–

రైతులూ రైతు కూలీలే నడుం కట్టేరు– కోవిలకు వెల్ల వేయించారు–





పందిరి కట్టారు– రంగు కాగితా లంటించారు– తోరణాలు వేలాద దీశారు రోజూ పూజ చేయించడానికి తగిన యేర్పాట్లు చేశారు– ఆ పక్కనున్న బయలు స్థలంలో ఓ స్టేజి కట్టారు–

ఇదంతా రాముడు దేముడనే భక్తితో నే కాదు–

రామరాజ్యం మళ్ళీ రావాలనే కోరికతో –

రాక్షసత్వానికి అంత్య కాలం సమీపించాలనే ఆశతో – అంచేతే ఒక వంక పూజలు, మరో ప్రక్క రావణుని గడ్డి బొమ్మను తగలెయ్యటం–

ఆ రోజు నవరాత్రులలో ఆఖరి రోజు–

సాయంకాలం లంకాదహనం పురాణ కాలక్షేపమైంది రాత్రికి హరిశ్చంద్ర నాటకం–

సంగమయ్య ఆ రోజంతా చాలా హడావుడిగా వున్నాడు– ఉదయం నించీ ఏవేవో పన్లు– ఆ రాత్రి నాటకంలో హరిశ్చంద్రుడుగా అపర హరిశ్చంద్రు డనిపించుకునే దేవుడే వేషం కడుతున్నాడు– సంగమయ్యకు దేవుడు వేషం కట్టే ఆ నాటకమంటే ఎంతిష్టమో– మాట తప్పకుండా, అబద్ధం చెప్పకుండా ఆలిని సైతం అమ్ముకునే హరిశ్చంద్ర ప్రభువుగా దేవుడు స్టేజిమీద కన్పిస్తుంటే మైమరచి పోతాడు– ఎన్నిమార్లు చూసినా తనివి తీరనిదా నాటకం–

అదేకాకపోయినా దేవుడు వేషం కట్టే వేషమన్నా నాటకమన్నా సంగమయ్య కిష్టమే– బాలనాగమ్మలో పులిరాజుగా, ఉద్యోగ విజయాల్లో భీముడుగా, గయోపాఖ్యానంలో గయుడుగా దేవుడు వేషం కట్టి జనం యీలవేసి తప్పట్లు కొట్టి వన్సుమోర్ అనేట్లుగా నటిస్తుంటే ఎంతో సంతోషపడి పోతాడు అటువంటి గొప్పోడు తనకు హితుడూ స్నేహితుడూ అయినందుకు పొంగి పోతాడు–

రాత్రి తొమ్మిది గంటలకు ఎత్తాల్సిన తెర పదిన్నరకి ఎత్తేరు– స్టేజిమీదా, బయటా గేసు లైట్లు– జనం గుంపులు గుంపులుగా– స్టేజి ముందు బయలంతా పరుచుకున్న జనం– కోవిల అరుగుల మీదా పందిళ్ళ క్రిందా జనమే–

ఆ గ్రామం ప్రజలకి అదే గొప్ప వినోదం–

పక్క వూరెళ్ళి సినీమా చూసొచ్చే పడుచు వాళ్ళు ఎంతో మందున్నా, అసలు సినిమా అంటే ఏవిఁటో తెలియని జనమూ వున్నారు– రైలు బండి ఎక్కనివాళ్ళూ వున్నారా వూళ్ళో–

వాళ్ళందరికీ రాముడే దేముడు–

గంగమ్మ తల్లీ, సీతమ్మ వారే దేవతలు–

పురాణాలూ, స్టేజి నాటకాలే వినోదాలు!

అది నాటకమే అని తెలిసినా అందరూ ఆ నక్షత్రకుణ్ని తిట్టేవాళ్ళే– దేవుణ్ని పొగిడేవారే– దేవుడు చదివిన పద్యాలకి వొన్సుమోర్లు కొట్టేవారే–

కాటి కాపరి సీను రక్తి కట్టిస్తోంది–

కష్టాలన్నవి ఎవరికేనా సమానమే అని కొందరంటే, ఆ పరమాత్ముడి లీల– దర్మ ప్రెబులాంటి ఆ మారాజుకీ కష్టాలే' అని యింకొందరు–

అందులో లీనమై పోయిన సంగమయ్య ఎవరో భుజం తట్టి పిలిస్తే వెనక్కు చూశాడు

ఈశ్వరమ్మ!

ఆ ముఖంలో కంగారు–

ముసిలో డి కేదో లా వుంది– బేగిరమ్మీ

లేచి పరుగెత్తింది–

అవాక్కయి బార్య వెనకే లేచి పరుగెత్తాడు

అప్పటికే కుక్కి నులకమంచంలో ని ముసలాడు కింది కొచ్చేసేడు–

ఎగశ్వాస దిగశ్వాస సంగమయ్య వొచ్చేసరికి తగ్గుముఖం పట్టింది–

మాదవయ్య గారికి కబురెళ్ళింది–

నలుగు రైదుగురు పోగయ్యారు–

నీళ్ళన్నారు గంగన్నారు తులసి తీర్థ మన్నారు–

సంగమయ్య ఆలో చనలు పరిపరి విదాల పోయాయి–

మాదవయ్య గారొచ్చి చెయ్యి అందుకుని

అబ్బే– నా దండటం లేదురా సంగా– రంగడీ ముసలి కట్టె నొదిలేసేడు అన్నారు–

అంతే! ఈశ్వరమ్మ గొల్లుమంది–

సంగమయ్యకు కళ్ళంట నీళ్ళు రాలేదు–

గుండెల్లో దుఃఖం కడలి అలలా జివ్వున లేచింది– (ఇంకాఉంది)

వారఫలం

19–6–1987 శుక్రవారం మొదలు 25–6–1987 గురువారం వరకు-

★ **మేషం** గ్రహగతులందు అనేక మార్పులు వచ్చాయి అంటే అవి మీకు అనుకూలములని భావన ఉద్యోగ యత్నాలు ఫలదాయకాలు అన్ని విధాలా వారఫలం ఉత్తమం అని గ్రహింప గలుగుతారు వృత్తి రీత్యా మేలున్నది స్త్రీలకు కొందరు దూర ప్రాంతాలకు వెళ్లటం, వృత్తిలో రాణింపు వార విశేషం

★ **వృషభం** శని, గురు గ్రహాలు మీకు యోగదాయకులు, మాటకు పెంపు చేకూరుతుంది ఆదాయ మందు అభివృద్ధి అన్ని విధాలా అనుకూల వాతావరణం, వ్యవహార సంబంధంగా మేలున్నది మాటకు విలువ పెరుగుతుంది స్త్రీలకు వృత్తిరీత్యా వికాసం ప్రమోషన్ ఎదురు చూచ్చువారికి లభ్యం కావటం విశేషం

★ **మిధునం** ఆదాయ మున్నది అన్ని రంగాలలో అనుకూలత చేకూరుతుంది మాటకు విలువ పెరుగుతుంది ఇంటా బయటా గౌరవం అభివృద్ధి నందుతుంది పరిచితులతో తగాదాలు రావచ్చు, గ్రహించండి అధిక వ్యాపార లాభాలకై తహతహ లాడటం న్యాయంగాదు స్త్రీలకు కార్యానుకూలం వ్యవహారానుకూలం

★ **కర్కాటకం** చాలమంది దూర ప్రాంతాలకు వెళ్ళాలనే ఎన్నాళ్ల సంకల్పమో ఈ వారం నెరవేర నున్నది అందుకు కావలసిన అన్ని హంగులు ఏర్పడుతాయి వ్యవహారరీత్యా సర్వానుకూలం అనవసరంగా కొందరు ఇతరుల వ్యవహారాలలో జోక్యం కలిగించుకొని అనానుకూలతకు గురి కాగలరు స్త్రీలకు: సర్వత్రా మేలే

★ **సింహం** ఉత్సాహజనకమైన వారం ఒకానొక విషయంలో మీరు బావించిన రీతిగనే జరుగుతుంది మీ పట్టుదలయే నెగ్గటం గ్రహిస్తారు విలువగల నగలు కొనుగోలు చేయుట కొందరకువాహనం కొనుగోలు చేయుట కొందరకు సాధ్యం రాజకీయ ప్రమేయం మిఖ తగదు పైగా ఆరోగ్య భంగమున్నది స్త్రీలకు సాహితీరంగావకాశాలు వృత్తిరీత్యా మేలు చేకూరుట గమనిస్తారు

★ **కన్య** ఆదాయ మున్నది మీ రాశికి అనుకూల మార్పులు వచ్చాయి చేసిన అప్పులు తీర్చుకొనే ప్రయత్న మందుంటారు కొంతవరకు సాదిస్తారు గూడా గమనించండి ఉద్యోగరీత్యా కొందరకు చికాకు లేర్పడవచ్చు బదిలీలు ఉండవచ్చు స్త్రీలకు వాహన మార్పిడి వృత్తిలో ప్రగతి ఉద్యోగమందబివృద్ధి, ఆరోగ్యమందు కొంత మెరుగు చేకూరుట వార లక్షణం

★ **తుల** ఊరక రాజకీయాలతోనే సతమతం కారాదు అనుకొన్న వ్యవహారం అనుకొన్నట్లుగా జరుగక పోవటం బాధాకర మవుతుంది వృత్తియందు ప్రగతికై ప్రాకులాట తప్పదు స్త్రీలకు అన్ని రంగాలలో అనుకూల పరిస్థితులు, ఆదాయం

★ **వృశ్చికం** ఒకానొక వ్యవహారం సులభంగా నెరవేరటం, వస్తు వాహన సేకరణకు అవకాశం ఏర్పడటం, రాజకీయంగా కన్న కలలు ఫలించటం చెప్పదగిన అంశాలు స్త్రీలకు ఉద్యోగరీత్యా ప్రగతి, సుఖ సౌఖ్యాలు ఆరోగ్య సంపద అదికం కావటం వారఫల లక్షణం

★ **ధనుస్సు** నూతన వ్యక్తుల యొక్క పరిచయం ఏర్పడుతుంది అయినా విరోధి వర్గాన్ని ఒక కంట కనిపెట్టవలసిన సమయం ఇరుగు పొరుగు పోరాటాల జోలికి పోవటం ఈ వారం మరీ శ్రేయంగాదు ఆదాయంలో లోపం ఏర్పడినది కదా! స్త్రీలకు వాహనయోగం కొందరకు శుభప్రస్తావనలు కొందరకు

★ **మకరం** చుట్టపక్కాల యిండ్లకు పోవటం తటస్థిస్తుంది మంచి చెడ్డలు మాట్లాడటం జరుగుతుంది వస్తువాహన సేకరణకు అనుకూలత ఏర్పడుతుంది రాజకీయంగా చెప్పదగిన అవకాశాలు కొందరకు చెప్పవచ్చు స్త్రీలకు సాహితీరంగాన నూత్నావకాశాలు, ఆదాయ మందు అంతో యింతో అభివృద్ధి

★ **కుంభం** అనవసరంగా లేనిపోని గొడవలతో చిక్కు కొంటారు ఒకవేళ అవి స్త్రీపరమైనవి కావచ్చు కళారంగపు చిక్కులు కావచ్చు పంపిణీదారుల చిక్కులు కావచ్చు చిత్ర నిర్మాణం మందకొడిగా సాగటం కొందరు గమనిస్తారు స్త్రీలకు ఆదాయం, కార్యానుకూలం, వస్తు క్రయం విలాస కాలక్షేపం

★ **మీనం** ఇప్పటికే ఆలస్యమయింది ఎందుకో తెలియదు అని అనుకోవటం జరిగినా అంతకు కారణం గ్రహ గతి అనే భావిస్తారు మీకు ప్రగతిని సూచించే మార్పులు వస్తున్నాయి గ్రహబలం అధికం కావటం గమనించ గలుగుతారు ఆరోగ్యం క్రమంగా చాల మంది పుంజు కొంటారు అపరేషన్ జరుగవలసిన పరిస్థితి కొందరకు తప్పుతుంది స్త్రీలకు: సాహితీ కళారంగాలందు చెప్పదగిన మార్పు లున్నాయి వారాంతం స్త్రీలకు యోగదాయకం

–విద్వాన్ కోట సత్యరంగయ్యశాస్త్రి


వ్యక్తిగతం



విదేశాలలో విజయ పతాకం ఎగరేసిన బారతీయుల గురించి వార్తలు ఇతోదికంగా వస్తున్నాయి ఇరవై సంవత్సరాల కింద కేరళ నుంచి అమెరికా వెళ్లిన డా జార్జ్ చెరియన్ సాదించిన విజయం అటువంటి వాటి వరుసలో మరొకటి అప్పటికి యువజన కాంగ్రెస్‌లో క్రియాశీల కార్యకర్తగా ఉన్న జార్జి కొచ్చిన్‌లో న్యాయ శాస్త్రంలో పట్టా పుచ్చుకొని అమెరికా వెళ్లి వాషింగ్టన్‌లోని కాథలిక్ విశ్వవిద్యాలయం నుంచి అంతర్జాతీయ న్యాయ శాస్త్రంలో పి హెచ్ డి పుచ్చుకున్నారు ఆ తరువాత ఒక బీమా సంస్థలో ఉద్యోగంలో చేరినప్పటికీ, వెనుకటి క్రియాశీల రాజకీయ జీవితం అయనను ఆ ఉద్యోగంలో కొనసాగనివ్వలేదు అమెరికాలోని ఆసియన్ల హక్కుల గురించి పోరాడడం కోసం అయన ఆ ఉద్యోగం వదలిపెట్టారు ఈ కృషికి ఫలితంగా అయన ప్రస్తుతం అమెరికా అధ్యక్షుడు రొనాల్డ్ రీగన్ నుంచి అత్యున్నత గౌరవాన్ని అందుకున్నారు అయన ఐదుగురు సభ్యులుండే అమెరికా సమాన ఉద్యోగావకాశాల కమిషన్‌లో సభ్యుడుగా నియమితులయ్యారు దేశంలోని ఉద్యోగావకాశాలలో ఎటువంటి వివక్షత జరగకుండా చూడడం ఈ కమిషన్ పని దీని సభ్యులకు ప్రభుత్వ సహాయ కార్యదర్శి హోదా వేతనం ఉంటాయి ఈ పదవికి ఎంపికయిన మొట్టమొదటి ఆసియావాసి జార్జి చెరియన్ అయన భారతీయులు అమెరికా రాజకీయాలలో చురుకుగా పాల్గొనేలా శిక్షణ నిచ్చేందుకు ఫోరమ్ ఫర్ పొలిటికల్ ఎడ్యుకేషన్ అనే సంస్థను రూపొందించారు ఏషియన్ అమెరికన్ వోటర్స్ అసోసియేషన్‌కు కూడ అయన అధ్యక్షులుగా ఉన్నారు □



బ్రిటన్ రాజకీయ రంగంలో బారతీయుల, ఆసియన్ల హక్కుల కోసం పోరాడుతూ లిబరల్ పార్టీ నాయకురాలుగా ఎన్నికలలో పోటీ చేస్తున్నది జెర్బినూ గిఫోర్డ్ కలకత్తాలో జన్మించిన ఈ పార్సీ యువతి తన నాలుగో ఏట కుటుంబంతో సహా లండన్ చేరింది రోడీన్, బ్రైటన్ ఓపెన్ యూనివర్సిటీలలో చదువుకున్న జెర్బినూ షెల్టర్ అనే బ్రిటిష్ సేవా సంస్థలో పని చేయడంతో తన రాజకీయ జీవితాన్ని ప్రారంబించింది నిరాశ్రయులకు ఆశ్రయం కల్పించే ఈ సంస్థలో పనితోపాటే ఆమె స్థానిక ఆసియావాసుల ప్రతినిదిగా పనిచేస్తూ వెలుగులోకి వచ్చింది ఆమె ప్రస్తుతం లిబరల్ పార్టీ రూపొందించిన కమ్యూనిటీ రిలేషన్స్ కమిషన్ ఆన్ ఎథ్నిక్ మైనారిటీస్ అండ్ విమెన్‌కు అధ్యక్షురాలుగా కూడా ఉన్నారు ఈ కృషి ఫలితంగా ఆమెకు గత పార్లమెంటు ఎన్నికలలో హారో తూర్పు నియోజకవర్గం నుంచి లిబరల్ పార్టీ అభ్యర్థిగా టికెట్ దొరికింది కన్సర్వేటివ్ పార్టీకి చెందిన సిసిల్‌పార్కిన్ సన్ చేతిలో ఆమె అప్పుడు ఓడిపోయింది తర్వాత సెక్స్ వివాదంలో పార్కిన్‌సన్ తన పార్లమెంటరీ సభ్యత్వానికి రాజీనామా చేశారు ఈ ఎన్నికలలో మళ్ళీ లిబరల్‌పార్టీ అభ్యర్థిగా పోటీ చేస్తున్న జెర్బినూ ఈ పర్యాయం తప్పనిసరిగా గెలుస్తానని భావిస్తున్నది బ్రిటన్‌లో ఎన్నికలలో పోటీ చేస్తున్న ఏకైక ఆసియన్ అభ్యర్థి ఈమె □




ఇతర్లు గుర్తించేలాంటి మెరుగైన వంటి ఛాయను షీలాకి సహజంగా, మృదువుగా సమకూర్చింది ఫెయిర్ అండ్ లవ్‌లీ... అదెలాగో చదవండి.

పెళ్లి కూతురయ్యేది ఒక్క రోజే, కాని భార్యగా వుండేది జీవితాంతం! ఇది అర్థం చేసుకునే, షీలా, పెళ్లయ్యాక కూడా ఫెయిర్ అండ్ లవ్‌లీ ప్రతి ఉదయం, రాత్రీ ఉపయోగిస్తూనే వుంది. ఎందుకంటే, వికసించిన వంటి ఛాయ అనే ఓ అమూల్య కానుకని షీలాకి ఇచ్చింది ఫెయిర్ అండ్ లవ్‌లీ—దాన్ని జీవితాంతం నేస్తంగా ఉంచుకోవాలని ఆమె కోరిక. పెళ్లయి ఎన్నో పౌర్ణమి రోజులు గడిచినా, మీ ఆయన ఇప్పటికీ హనీమూన్ మోహంలోనే మునిగి వుంటే, మీరు మాత్రం ఆ సౌందర్య నిధిని వదులుకుంటారా?


షీలా లాగే మీరు కూడా 'తెల్లని వంటి ఛాయ' అనే కలని నిజం చేసుకోవచ్చు—ఫెయిర్ అండ్ లవ్‌లీతో.

ఓ ముఖ్యమైన వైజ్ఞానిక విజయం

ఫెయిర్ అండ్ లవ్‌లీ. మీ వంటికి సహజమైన రీతిలో మెరుగైన ఛాయ నివ్వడానికి దీనిలో వుంది ఓ సాటిలేన్ని ఫార్ములా—ఇది ముఖ్యంగా రెండు విధాల పనిచేస్తుంది. ఒకటి, ఇది చర్మం అడుగున పనిచేసి శరీరం స్వతహాగా లోలోనే నల్లబడటాన్ని




ఫెయిర్ అండ్ లవ్‌లీ వాడక ముందు



ఫెయిర్ అండ్ లవ్‌లీ వాడిన తర్వాత

అరికడుతుంది—ఇంకే క్రీమూ చెయ్యలేని తీరులో.



రెండు, దీని డబల్ సన్‌స్క్రీన్ చర్య, లోనికి చొచ్చుకుపోయి నల్లబరిచే సూర్య కిరణాల నుంచి చర్మాన్ని కాపాడుతుంది. అంచేత 6 నుంచి 8 వారాల్లో పైకొచ్చే కొత్తచర్మ పొరలు మరింత మెరుగైన ఛాయ కలిగి వుంటాయి. మీరు ఫెయిర్ అండ్ లవ్‌లీని నియమానుసారంగా రోజుకు రెండుసార్లు ఉపయోగిస్తూంటే, మీ వంటి ఛాయ ఎంతో అందంగా, మృదువుగా, తెల్లగా అలాగే నిలిచి వుండటం ఖాయం.

ఉపయోగించే పద్ధతి

ముఖం, మెడ, చేతులు కడుక్కున్నాక, వాటి మీద ఫెయిర్ అండ్ లవ్‌లీ క్రీము చుక్కచుక్కలుగా రాయండి. ఇప్పుడు వేళ్లను ఎగువకు రుద్దుతూ నెమ్మదిగా మాలిష్ చేయండి. ఫెయిర్ అండ్ లవ్‌లీ పనిచేయడం ప్రారంభించగానే మీకు కొద్దిగా జిమజిమలాడవచ్చు. భయపడకండి, అది తొందరగా తగ్గిపోతుంది.

సులభంగా లోనికి ఇంకుతుంది

ఫెయిర్ అండ్ లవ్‌లీ ఇంతకు ముందుకన్న ఇప్పుడు మృదువుగా, నేవళంగా ఉంటుంది; అది చర్మం అంతటా మరింత సమానంగా పరుచుకొని, మరింత సులభంగా లోనికి ఇంకుతుంది. త్వరలోనే ఆ తేడాని మీరు అనుభూతి చెందుతారు...కంటితో చూస్తారు కూడా! మీరు ఫెయిర్ అండ్ లవ్‌లీ గురించి ఇంకా ఏమైనా అడిగి తెలుసుకోవాలనుకుంటే, ఈ చిరునామాకు వ్రాయండి: శ్రీమతి కవితా కుమార్, ఫెయిర్ అండ్ లవ్‌లీ అడ్వయిజర్, పి. ఓ. బాక్స్ 758, బొంబాయి-400 021.

కొత్తది! మరింత మృదువైన

ఫెయిర్ అండ్ లవ్‌లీ

వంటి ఛాయ మెరుగుపరిచే క్రీమ్



వంటి ఛాయను మెరుగుపరుస్తుంది సహజంగా, మృదువుగా... ఇతర్లు గుర్తించేలాగ!

హిందూస్థాన్ లీవర్ వారి విశిష్ట ఉత్పత్తి

LINTAS FAL 50 2720 TL

ఆగని ఆనందం

డాక్టర్ బి.జి.వి. నరసింహారావు

పెళ్లయి పదేళ్లయినా శ్రీమతికి ప్రేమతో –

ఆమె మోజుపడి కోరిన కోరిక

వో వంటిపేట పలకల గొలుసు చేయించలేక పోయానే అన్న దిగులు –

తన తోటి ఉద్యోగి నూకబాబు పెళ్లానికి మూడు పేటల పలకల గొలుసు చేయించేసరికి తన అసమర్థత గుర్తుకు రాగా –

నీతి నిజాయితీ బంధంలో చిక్కుకున్న వారికి నీళ్లు కూడా పుట్టవన్న సంగతి జీవితం నేర్పినా –

ఏమిటో – అంతరాత్మ అంతరాత్మంటూ ఆత్మవంచన చేసుకోలేక పోతున్నాడు మధ్యతరగతి మనిషి కొండలరావు

ఎంత వద్దనుకున్నా పదే పదే యింట్లోని పాతపడి పాడయిన ప్రతీ వస్తువు తన అసమర్థతను ఎత్తి చూపుతున్నట్లు నవ్వుతున్నాయి

తన బలహీనతను పసిగట్టిన పేను కూడా ఎంత స్పీడు పెట్టినా లక్ష్యపెట్టక నెమ్మదిగానే తిరుగుతుంది తనని అలక్ష్యం చేస్తూ

నీక్కూడా అలుసైపోయానా తిరుగు తిరుగు నీ పోజు ఎంత వరకులే – మరో నాలుగు రోజుల్లో ప్రావిడెంట్ ఫండ్ లోను రాకపోతే – కరెంటు బిల్లు కట్టకపోతే – కరెంటు వాళ్లు ఫ్యూజు తీసికొని వెళ్లిపోతే – అప్పుడు తెలుస్తుంది నీ సంగతి – అప్పటికి గాని నీ పొగరు పోదు అనుకొని – ఏం చెయ్యలేక కసిగా నవ్వుకున్నాడు కొండలరావు పేను వైపు చూస్తూ

ఇంతలో –

కాఫీ కప్పందిస్తూ ఏమండీ!

ఆ!

నూకబాబు కలర్ టీవి కొన్నాడటండీ చుట్టుప్రక్కల వారితో ఆ ఇల్లంతా కళకళ లాడిపోతుందండీ

అప్పనంగా వస్తే సరి టీవీ ఏం ఖర్మ టీవీ స్టేషన్నే యింట్లో పెడతాడు – కోపంగానే అన్నాడు

డబ్బు ఎలా వస్తేనేం? టీ వీ మీద ఎలా వచ్చిందో వ్రాసుంటుందేమిటి నెలకో కొత్త వస్తువు కొంటున్నాడు చాలదూ అతన్ని చూచన్నా నేర్చుకోవాలి – చాత కాకపోతే సరి అంటూ మూతి విరుచుకొంటూ విసురుగా లోపలకు పోయింది

నిజమే! తన కొచ్చిన జీతం నిజానికి మనిషిలా బ్రతకటానికి చాలదు తనకంటే తక్కువ జీతమున్న వాళ్లు ఎంత మంది బ్రతకటం లేదు వారి కంటే మనం అదృష్టవంతులమేగా – ఇదే మాట శ్రీమతితో ప్రతీసారీను

ముందు అండి తర్వాతే షోకులు – విలాస వస్తువులు –

వచ్చే జీతంతో రెండు పూటలా తినటానికే యిబ్బందిగా వుంటె షోకుల సంగతెలా చాలీ చాలని జీతంతో రోజు రోజుకీ పెరిగిపోతున్న బ్రతుకు బారంతో సతమత మవుతూ బారాన్ని మోయలేక మోస్తూ నెమ్మదిగా జీవితాన్ని నెట్టుకు వస్తున్నాడు కొండలరావు

ఈ సారి ఎలాగైనా ప్రోవిడెంట్ ఫండ్ లోను రాగానే వంటి పేట పలకల గొలుసు చేయిస్తాను ఎన్ని యిబ్బందులు ఎదురైనా తప్పక చేయిస్తా జీవితంలో ఒక్కసారైనా బార్యను సంతోష పరచానన్న తృప్తి కలగాలి కనీసం ఈ తృప్తి అన్నా మిగిలిపోవాలి ఈ జీవితానికి

వంట్లో బాగో లేదా సార్! కుర్చీలో అలాగే నిద్ర పోతున్నారు యివిగో సార్ పి యఫ్ లోను పారాలు అనటంతో తను ఆఫీసులో ఉన్నా నన్న సంగతి అప్పటికి గుర్తుకు వచ్చి చుట్టూరా కలయజూ సాడు

ఆ! అహా! అంటూ పి యఫ్ పారాలను అందుకున్నాడు ఆ కాగితాలను అందుకొని పి యఫ్ లోను అందుకున్నంత సంతోషపడ్డాడు కొండలరావు ఎందుకంటే తను పని చేసే ఆ ఆఫీసులో ఎంత చిన్న పని ఎవరిదైనప్పటికి మామూలుగా జరగాలంటే నెలల పైబడే

ఇక లోను సేంక్షను అవాలంటే ఎన్ని రోజులు నెలలు పడుతుందో ఖచ్చితంగా చెప్పలేము ముడుపులతో కాగితాల వెనకాలే ఎగిరి పోకుండా 'బరువు తో నడుస్తూ నడిపిస్తుంటే చాలా తొందరగానే అవుతుంది పని

పని జరగాలంటె అంతరాత్మల ప్రబోధాలను విననట్లు నటించి లంచం అనే చెడ్డ మాటకు బరువు అనే ముద్దు పేరుతో పని చేయించుకోవాలి

మన సొమ్ము మనకే ఇవ్వడానికి యిన్ని నిబంధనలా? ఏమిటో ఈ రూల్స్ - ప్రభుత్వం ఉద్దేశం ఏమిటో గాని – ఈ విషయంలో అవినీతిని ప్రోత్సహించటమేలాగుంది ఎందుకంటే ఎ యఫ్ లోను కావాలంటే బార్య తొందరలో కోలుకోలేని వ్యాదితో బాద పడుతున్నట్లు మెడికల్ సర్టిఫికేటు లేకపోతే మరో చెప్పరాని కారణం లేకపోతే వో మంచి అబద్ధపు మాటల మూట డాక్టరు చేత కూడా అబద్ధపు సర్టిఫికేటు వ్రాయించటం పి యఫ్ లోన్ను తీసుకొనే వారిలో నూటికి 99 మంది యిలా దొంగ సర్టిఫికేట్లు జత చేసిన వారే అందరికీ తెలిసిన యీ రహస్యం – యింకా ఎందుకో యిటువంటి అర్థంలేని నిబంధనలు పరోక్షంగా ఉద్యోగులందరిలోను శీలతను పొగొట్టే యిటువంటి రూల్సుని సడలించవలసిన సమయమిది

మనం అబద్ధ మాడటం డాక్టరు చేత అబద్ధ మాడించటం యిదంతా – వో ఫార్స్

మనలను మనం మోసం చేసుకుంటున్నట్లే ఇలా వో చిన్న విషయంలో రాజీ పడిన తరువాత ఎటువంటి చెడు పనులను చెయ్యడానికి వెనుకాడం, బయపడం అనుబవం నేర్పిన పాఠమేగా చక్కగా అందంగా అబద్ధ మాడటం నేర్చుకుంటాం పి యఫ్ లోను పుణ్యామా అని

మనసు గొడవ పెడుతున్నా అయిష్టంగానే పి యఫ్ లోను విషయంలో లంచం యివ్వడానికి రాజీ పడక తప్పలేదు కొండలరావుకి – అవసరం అటువంటిది మరి

అన్ని అడ్డంకులను అదిగమించి తీరా డబ్బు చేతి కొచ్చే సమయంలో అర్జంటుగా డబ్బు అవసరమైంది సర్దమంటూ చెయ్యి చాపుతాడు పై ఆఫీసరు చెయ్యి చాపడమేమిటి అది అతని జన్మహక్కు – మనమేదో అతనికి బాకీ వున్నట్లు తనకు మామూల్లు ముట్ట చెప్పని ఉద్యోగుల నుంచి మరో రూపంలో లంచం లాగడానికి యిదో ఎత్తు

మధ్యకుటుంబీకులకు అందులోనూ కటిక మధ్య కుటుంబీకులకు పెళ్లిళ్ల సీజను వచ్చిందంటే ఆడపిల్ల పెళ్లి చేసి నంత హడావుడి పడవలసిందే పెళ్లికానుకలు కొనడానికి

తప్పని సరి పెళ్లిళ్లకు హాజరు కాక తప్పదు – అదే కొండలరావు సమస్య – అందులోనూ తన పైఆఫీసరు ఏకైక కూతురి పెళ్లి తప్పించుకోడానికి వీలులేనిది పది రోజుల జీతం తప్పని సరిగా యిష్టం లేకపోయినా కానుకగా సమర్పించుకోవలసినదీనూ కాళ్లీడ్చుకుంటూ యింటికి వచ్చాడు ఏమిటో దెబ్బ మీద దెబ్బలా డబ్బు లేని సమయంలో యీ నిర్బంధపు పెళ్లి అని విసుక్కుంటూ మంచంపై మేను వాల్చాడు

* * * *

టైము అవుతుందే అనుకుంటూ తొందరగా నడుస్తున్నాడు కొండలరావు బస్సుస్టాండు వైపు – వాచీ చూస్తూ –

బయలుదేరటానికి సిద్ధంగా వున్న బస్సు ఎక్కాడు ఆతృతతో పెళ్లిళ్ల సీజను కావటం వలన మరీ రద్దీగా వుంది బస్స్టాండు రాత్రి పెళ్లిల్లయితే పెళ్లి పందిరి నిండుగా కళకళ లాడుతూ రంగు రంగుల దీపాలతో అందంగా అలంకరించుకొన్న అతివల అందాలతో చూడ ముచ్చటగా వుంటుంది అదో వింత శోభతో కనుల పండుగగా కన్పిస్తుంది

బస్స్టాండు దగ్గరలోనే కళ్యాణ మండపం తను వెళ్లేసరికి ఆఫీసరు గారు చాలా హడావుడిగా

అప్పటికే అందరికి పనులను పురమాయిస్తున్నారు

ఆడపిల్ల తండ్రేమో ఎంత డబ్బున్నా ఎంత ఆడంబరంగా పెళ్ళిని జరిపించే స్తోమత వున్నా పులి లాంటి ఆఫీసరు కూడా ఆడపిల్ల పెళ్ళి అనేసరికి పిల్లిలా కనిపించాడు పెళ్ళి రోజున ప్రతీ ఆడపిల్ల తండ్రి యిలాగే వుంటారేమో అని తనలో తానే నవ్వుకున్నాడు కొండలరావు - తనకు ఆడపిల్లలు లేనందుకు

మిత్రుల పలకరింపులతో అది ఆఫీసు రిక్రియేషన్ హాలులా అనిపించిందా సమయంలో తన కప్పగించిన పని మాత్రం అంత కష్టమైనది కాకపోయినా చీవాట్లు తినటానికి మంచిది కాఫీ ఫలహారాలు, భోజనాలు - అన్నీ పెండ్లివారి విడిదికి అందేలా చూడటం -

అలా అటూ యిటూ తిరగటంతోనే అన్ని కార్యక్రమాలు రెప్పపాటులో సవ్యంగానే జరిగిపోయాయి కళ్యాణ వేదిక దేదీప్యమానంగా రంగు రంగుల కాంతులతో వెలిగి పోతుంది ఎంత డబ్బు ఖర్చయితే మాత్రమేం? పెళ్ళి పందిరి శోభ వర్ణనాతీతం ఒక వైపు సినిమా రికార్డులు మరో వైపు వీడియో సినిమా, ఇంకో వైపు లలిత సంగీతం ఎవరి అభిరుచుల కనుగుణంగా వారు ఆనందిస్తున్నారు

ఇవేవీ పట్టనట్లు దూరంగా చిన్న పిల్లలు దొంగాట ఆడుకొంటున్నారు నేరేడు చెట్టు క్రింద కూర్చొని ఎదురుగా ఆటలాడుకుంటున్న పిల్లలను తదేకంగా చూస్తూ కూర్చున్నాడు కొండలరావు

ఇంతలో చూస్తుండగానే పది సంవత్సరాల పాప గెంతుతూ పరిగెత్తటంతో మెడలోని గొలుసు జారి క్రింద పడింది ఆట సందడిలో ఆ ఆనందంలో, ఆ గెంతులాటలో ఆ పాప గొలుసు పడటం గమనించనే లేదు - పరుగెత్తుకుంటూ ముందుకుపోయింది

దూరం నుంచి చూస్తున్న కొండలరావు గొలుసు పడటం చూచి నెమ్మదిగా లేచి గొలుసు పడిన దగ్గరకు వచ్చి ఎవరైనా తనను గమనిస్తున్నారేమోనని అటూ యిటూ చూసి జేబు రుమాలును కావాలని గొలుసుపై జార విడిచాడు రుమాలు తీస్తున్నట్లు తీస్తూ దానితో పాటు గొలుసును కూడా తీసి జేబులో వేసుకున్నాడు

ప్రశాంతంగా నిర్మలంగా వున్న కొండలరావు మనసులో అకస్మాత్తుగా ఏదో కలవరం ప్రారంభమైంది

చేతులు వణుకుతున్నాయి

పెదాలు కొట్టుకొంటూ కదులుతున్నాయి

చెమటతో ముఖమంతా తడిచిపోయింది

జేబులో పాములూ, తేళ్ళూ కదులుతున్నట్లనిపించింది భయంతో కూడిన తొట్రుపాటు -

ఏమిటిది? తనెందు కిలా అయిపోతున్నాడు

ఏం జరగనున్నదో నన్న ఆతృతతో నరాలన్ని బిగుసుకు పోతున్నాయి

తనేం తప్పు చేయలేదే - తనకు దొరికింది - కావాలని దొంగతనం చేయలేదే - తనకు దొరికింది - తీసుకొన్నాడు - ఇలా విచిత్ర అనుభూతులకు లోనవుతున్నాడు

నడవడానికి శక్తి చాలనట్టు కాళ్ళీడ్చుకుంటూ చెట్టు దగ్గర కొచ్చాడు

గొలుసు పోగొట్టుకున్న అమ్మాయికి ఆట ధ్యాసే తప్ప జరిగిన సంగతి తెలియదు

పాపం - పసిపిల్ల అనుకొన్నాడు

ఇదుగో అమ్మాయి అని గట్టిగా పిలవబోయాడు - నోరు పెగలలేదు

తన లేమితనం - స్వార్థం ఒక్కసారి పైకుబికి అంతరాత్మ నోరు నొక్కేశాయి

ఎంత కష్టపడి ఈ గొలుసు చేయించుకున్నారో -

నిజమే - నాకు మాత్రం పెళ్ళయిన దగ్గర నుంచి వో పలకల గొలుసు చేయించాలనే ఉన్న తనేం చెయ్యగలిగాడు - ఇన్నాళ్ళకు ఆ కోరిక యీ విధంగా నెరవేరుతుంది

ఇదీ దైవసంకల్పమే కావచ్చు

ఏదో విధంగా తన చర్యను సమర్థించుకోవాలనుకుంటున్నాడు

గంట సేపు యిలా పిచ్చి పిచ్చి ఆలోచనలతో మనసు పూర్తిగా పాడయింది

కెవ్వుమన్న కేకకు అటు వైపు తిరిగి చూశాడు ఇందాక గొలుసు పోగొట్టుకున్న పాపను ఎవరో - తల్లి కావచ్చు వీపుపై వో దెబ్బ వేసింది మరో ఇద్దరు ఏదో పోయినట్లు అటూ యిటూ వెతుకుతున్నారు

ఎంత డబ్బుంటే మాత్రం చిన్న పిల్లకు అంత ఖరీదైన వస్తువులను వేయటమా - మంచి పనే జరిగింది - సంతోషించాడు కొండలరావు

అంతరాత్మ అంగీకరించలేదు అతని పనికి చేసిన తప్పుని ఎత్తి చూపుతుంది

అవసరం అతనిని ఆకర్షిస్తుంది

అవసరమే చివరకు నెగ్గిందీ ఘర్షణలో



అలా చెట్టుకి జారగిలే విశ్రాంతి తీసుకుంటున్న కొండలరావు ఏమిటోయ్ కొండలరావు అన్న పిలుపుతో లేచి నిలబడ్డాడు

ఎంతసేపు అలా కూర్చున్నాడో – టైము ఏం తెలియలేదు జేబుపై చెయ్యి వేసి చూచుకొన్నాడు వస్తువు అలాగే ఉంది

ఏమిటోయ్ యిప్పుడే బయలుదేరుతావా? ఇంకా ఉంటావా?

అబ్బే! ఆ! అదేం! అహ!

ఎమిటోయ్ యీ తొట్రుపాటు, నిద్ర యింకా వదలలేదా ఏంటి

అన్నట్టు పి యఫ్ లోను సేంక్షన్ అయింది యింటికి వెళ్ళేటప్పుడు ఆఫీసుకు వెళ్ళి తీసుకో, రేపయితే రెక్కలు రావచ్చు

నిజమే – ఎంత తొందరలో డబ్బు తీసుకుంటే అంత మంచిది లేకపోతే అసలే పెళ్ళి చేస్తున్నాడా అప్పడిగినా అడగవచ్చు అంటూ వెంటనే బయలుదేరాడు బస్‌స్టాండు వైపు

మనసులో ఏదో అనిర్వచనీయమయిన కల్లోలం ప్రారంభమై – ఫెనుతుఫానులా ఎప్పుడు గుండెను చీల్చి బయటపడుతుందో తెలియటంలేదు

తను నడుస్తున్నాడే గాని మెదడు మొద్దుబారిపోయి ఎక్కడకు వెళ్తున్నాడో తెలియని అస్తవ్యస్త స్థితిలో ఉన్నాడు కొండలరావు

చెయ్యి మాత్రం గొలుసు ఉన్న జేబుపైనే ఉంది ఎంత చేతిని పైకి తీసి మామూలుగా ధైర్యంగా నడుద్దామన్నా నడవలేకపోతున్నాడు

బస్ ప్రయాణం చేసినట్లే అనిపించటంలేదు అతని మనసు ఏవేవో ఆలోచనలతో ఊగిసలాడుతుంది మరో గంటలో పి యఫ్ లోను తీసుకోబోతున్నాడు అంత డబ్బును ఏం చెయ్యాలి?

గొలుసు కొనడానికే తన ప్లానంతా

ఇప్పుడా అవసరంలేదు

ఎందుకంటే గొలుసు కొనకుండానే దొరికింది

అదృష్టమే, నిజంగా తన అదృష్టమే మరి

పెళ్ళికి బయలుదేరుతున్నప్పుడే అనుకొన్నాడు

ఆగని ఆనందం

ఏమిటీ ఎడమ కన్ను కొట్టుకుంటోంది ఏం అపశకునం జరుగుతుందో నని

కాని శుభసూచకమిది –

ఏమిటో పెద్దలు లేనిపోని ఆచారాలను మనమీద రుద్ది అడుగడుగునా స్వతంత్రంగా ఆలోచించే జ్ఞానం లేకుండా మనలను నిర్వీర్యపరుస్తున్నారు అనుకుంటూనే ఆఫీసులో అడుగుపెట్టాడు

ఆఫీసు సెలవు రోజులా వెలవెలా పోతుంది కేషియర్ మరో యిద్దరు తప్ప అందరూ ఆఫీసరుగారి కుమార్తె పెళ్ళిలో నే వున్నారు

సంతకం పెట్టి డబ్బు తీసుకున్నాడు ఎంత డబ్బో అంత డబ్బుని యిటీవల కాలంలో తను చూడలేదు

ఆ బరువు' ఈ 'బరువంటూ' కొంత తగ్గించగా మిగిలిన డబ్బది

తన సంతోషానికి అవధులు లేవు

గొలుసు కొనడానికి ఖర్చు పెట్టవలసిన డబ్బు – ఇప్పుడు ఏం చెయ్యాలో అర్థంకాని పరిస్థితిని సృష్టించింది

డబ్బుంటే సరి అన్ని అవసరాలు వాటంతటవే పుడతాయి

సంతోషంతో అడుగులో అడుగు వేసుకొంటూ తనకు బాగా పరిచయమున్న షరాబు దగ్గరకు బయలుదేరాడు గొలుసు బరువు తనకు తెలియాలి ఎన్ని తులాల వస్తువు అని అడిగితే తను గాబరాపడకూడదు అందుకే ఎన్ని తులాల బరువుందో తెలియాలి తెలియటం మంచిది

షరాబు గొలుసుని అటూ యిటూ తిప్పి, తన ముఖం వైపు ఎగాదిగా చూచాడు

ఆ చూపుకి అర్థం తెలియలేదు తనకి – కొంపదీసి దొంగతనం చేశాననుకుంటున్నాడేమో–

లేక తనేమిటి యింత ఖరీదైన గొలుసును కొనడమేమిటనుకొంటున్నాడేమో –

తమాయించుకొని ఎన్ని తులాలుంటుందీ గొలుసు –

ఇది రోల్డుగోల్డు గొలుసయ్యా – వో ఏబయి రూపాయిలుంటుంది కొత్తదైతే

తన కళ్ళను తనే నమ్మలేకపోతున్నాడు

ఆ అమ్మాయి తల్లిదండ్రులు లక్షాధికారులు – యిది రోల్డుగోల్డు గొలుసెలా అవుతుందీ!

ఈసారి తన మనసును కూడా నమ్మలేకపోతున్నాడు

అన్యాయం – అన్యాయమని అరవాలనుకొన్నాడు

ఈ గొలుసు కొరకు తన్నుపడ్డ శ్రమ మానసిక ఘర్షణ ఎంతో –

బాగానే వుంది యిప్పుడీ గొలుసుని వదిలించుకోవటం ఎలా? లేకపోతే ఈ గొలుసు నా దగ్గరున్నదని ఎలాగైనా తెలిస్తే-ఆఫీసులో అందరికి తెలుసు – పెళ్ళిలో గొలుసు పోయిందని – నన్ను అనుమానించరూ – అమ్మో యింకేమైనా వుందా? ఎట్లాగైనా ఇంటికి వెళ్ళే లోపున దీని పీడ వదిలించుకోవాలి

అప్పటికే చీకటి పడుతుంది మున్సిపాలిటీ ట్యూబ్‌లైట్‌లు వెలిగాయి చీకటిని పారద్రోలుతూ, చీకటి బజారుకు స్వాగతం పలుకుతూ అప్పుడేం తొందరా అన్నట్టు కొన్ని లైట్లు శబ్దం చేస్తూ ఆరుతూ వెలుగుతూన్నాయి నడుస్తున్నాడు గాని ఎన్నో ఆలోచనలు నేటి సమాజంలో మనిషి వ్యక్తిత్వం కన్నా బాహ్యపు అలంకరణకే విలువెక్కువ ధనవంతుడు రోల్డుగోల్డు వస్తువులు వేసుకున్నా అది మెరిసిపోతూ బంగారాన్ని తలదన్నినట్లు కనిపిస్తుంది అదే తనలాంటి నిరుపేద బంగారపు వస్తువును వేసుకున్నా వంటిమీద కాంతిహీనమై రోల్డు గోల్డులా కనిపిస్తుంది

పెళ్ళయిన కొత్తలో మోజుపడి తను కూడబెట్టుకున్న. డబ్బుతో శ్రీమతికి దుద్దులు చేయిస్తే – బయటకురాగానే అడిగింది ప్రక్కింటి మీనాక్షి–

ఏం! పిల్లా రోల్డు గోల్డు దుద్దులా బాగున్నాయి సుమా! నీ ముఖానికి చక్కగా అమిరాయి

మనసు చివుక్కుమంది శ్రీమతికి ఆ! ఆ! అంటూ అదోలా నవ్వి మాట్లాడకుండా యింట్లోకి వెళ్ళిపోయింది


తన భర్త కష్టపడి బంగారం దుద్దులు చేయిస్తే అవి రోల్డు గోల్డులా కనిపించాయా – కోపం వచ్చినా తమాయించుకుంది శ్రీమతి అప్పుడు చిన్నపిల్ల కావటం చేత

ఆ రోజు సాయంత్రం ఎదురింటి అనంతమ్మగారు వచ్చి పలకరిస్తూ, కళ్ళద్దాలను సరిచేసుకుంటూ ఏమిటో నే తల్లీ ఈ రోజుల్లో బంగారాన్ని, రోల్డు గోల్డుని పోల్చుకోలేకపోతున్నాం –

ఇంతకీ యివి రోల్డ్ గోల్డా? బంగారమా?

'మీకెలా అనిపిస్తుంది' మూతి బిగించే అడిగింది శ్రీమతి కోపంతో

ఆ! ఆ! బంగారంలాగే ఉన్నాయి బంగారాన్ని ఆమాత్రం పోల్చుకోలేనా, మా పుట్టింటి వాళ్ళు



బంగారంలో మునిగితేలిన వాళ్ళగా–

నీకు చక్కగా అమిరాయి తల్లీ దుద్దులు – అన్నట్టు వో గ్లాసెడు పంచదార ఇవ్వమ్మా రేపు యిచ్చేస్తాను

నిజానికి నీ శరీరానికి బంగారమే ఉండక్కరలేదమ్మా ఎటువంటిది పెట్టుకున్నా అందంగా ఉంటాయి

ఇదిగోనండీ పంచదార

అందుకొని వెళ్ళిపోయింది

తనకు తెలిసిన వాళ్ళంతా యించుమించు అందరూ రోల్డుగోల్డు అన్నవాళ్ళే

ఈ మాటలకు తనకే అనుమానమొచ్చింది నిజంగా బంగారానివా, రోల్డుగోల్డువా – భర్తను నిలదీసి అడగాలనుకుంది

మనసులో ఉంచుకోలేక ఆ రాత్రి అడిగేసింది కూడా

చూడు శ్రీమతి మనలాంటివాళ్ళు నిజంగా బంగారం వస్తువులు పెట్టుకున్నా అందరికీ అనుమానమే అదే డబ్బున్న వాళ్ళు రోల్డుగోల్డు వస్తువులు వేసుకున్నా బంగారంలా అనిపిస్తుంది వీళ్ళకి

అదేమిటో బంగారం కూడా మనలాంటి వారి వంటిమీద కాంతిహీనమై పేలవంగా కనిపిస్తుంది

నిజంగా యిది బంగారమే నా మాట నమ్ము –

ఛ ఛ అది కాదండీ – మీ మాట నమ్మలేక కాదు – చూచినవాళ్ళంతా ఏక కంఠంతో రోల్డు గోల్డు దుద్దులా అంటూంటే మనసులో దాచుకోలేక అడిగేసాను నన్ను క్షమించండి

ఆనాటి సంఘటన యిప్పుడు జ్ఞాపకమొచ్చింది కొండలరావుకి అంతవరకు ప్రాణప్రదంగా చూచుకొంటున్న గొలుసుని యిప్పుడెలా వదిలించుకోవాలో తెలియటం లేదు

చుట్టూ జనం ఎవరి మట్టుకు వారు బయట ప్రపంచంతో సంబంధం లేనట్టు ఎంతో బిజీగా ఉన్నట్టు పోతున్నారు ఇల్లు దగ్గరయ్యేకొలది గుండెలో బారం అధికమవుతుంది సందు చివరకొచ్చేసరికి ఆరుతూ వెలుగుతూన్న ట్యూబులైటు అలసిపోయి నట్టు ఆరిపోయింది

చీకటిలో నడుస్తూ వెనక్కి చూచాడు ఎవరో ఇద్దరు తనను వెంటాడు తున్నట్టున్నారు జేబులో చాలా డబ్బుంది నెమ్మదిగా నడుస్తూ సందు చివరనున్న నూతి దగ్గరగా వెళ్ళి చుట్టూరా చూచి జేబులోని గొలుసున్న మూటను నూతిలో పారవేశాడు

అంతే వెనక్కి చూడకుండా తొందరగా పరుగు పెడుతున్నట్టు నడుస్తూ ఆయాసంతో రొప్పుతూ ఇంట్లో అడుగుపెట్టి అమ్మయ్య, పీడ వదిలింది అని నిట్టూర్చాడు కొండలరావు అప్పుడర్థమయింది దొంగ వస్తువు దగ్గరుంటే దానిని వదిలించుకోడానికి మనిషి పడే యమయాతన

ఇంట్లో అడుగుపెట్టి పి యఫ్ డబ్బున్న పేకెట్‌ని పైకి తీసాడు

ఆశ్చర్యం – అందులో తనకు దొరికిన రోల్డు గోల్డు గొలుసు మెరుస్తూ తనని వెక్కిరిస్తున్నట్టుంది అంతే! అమ్మో! కొంప మునిగింది తొందరలో ఆ చీకటిలో కంగారుతో డబ్బున్న పేకెట్‌ని నూతిలో పారవేశానా –

నో! నో! అలా జరగడానికి వీల్లేదు అంటూ బోరున తల బాదుకుంటున్నాడు పి యఫ్ లోను డబ్బు–

– నా డబ్బు – నా డబ్బు – అంటూ పెద్దగా కేకలు పెడుతూ ఏడుస్తున్నాడు

నిద్రలోనున్న శ్రీమతి వెంటనే లేచి ఏమిటండీ? ఏమిటండీ! అంటూ మంచంమీద నిద్రలో కేకలు పెడుతున్న భర్తని తట్టి లేపింది. చెమటతో పూర్తిగా తడిసిపోయి ఉన్నాడు కొండలరావు.

ఏమిటీ! – ఏమయింది – నా డబ్బేది అంటూ జేబులు తడుముకున్నాడు – డబ్బు పోయిందా–


ఏమిటండీ ఈ కలవరింతలు డబ్బేమిటి పోవడమేమిటి – ఏం డబ్బు – అర్థం కావడంలేదు

అంటే నా పి యఫ్ లోను డబ్బు పోలేదా నేను పెళ్ళి నుంచి రావటంలేదా?

బాగుంది మీ వరస, మతి పోయినట్టుందే మీకు రేపుగా పి యఫ్ లోను యిస్తారు రేపే కదండీ మీరు పెళ్ళికి వెళ్ళవలసింది గొప్ప మనిషే. కేకలతో హడలెక్కించారు

పడుకోండి – పడుకోండి – రాత్రి రెండయింది – అంటూ భర్తపైదుప్పటిని కప్పింది శ్రీమతి. □

ఈ వేమన పద్యాలు



పేటువందు మునుగ క్షితిగాకి తెలుపౌనె
కాశికేగ గద్ద గరుడు డగునె
బదరి కరుగ ముసలి బాలుండు కెడయా
విశ్వదాభిరామ వినుర వేమ.

బి. ఎల్ – రాజమండ్రి

★ ఈనాడు చాలా మంది తల్లులు బిడ్డలకు పాలిస్తే శరీరం శుష్కించి పోతుందని ఆరోగ్యం పాడవు తుందని పాలివ్వడం లేదు అది మాతృత్వం అవుతుందా? అలా పెరిగిన పిల్లలు తల్లిపై ప్రేమ చూపించకలరా?

● పాలివ్వడం యివ్వక పోవడం – వ్యక్తిగత విషయం ఇక శరీరం శుష్కించడం అంటారా? అది వయసుతో పాటు ప్రకృతి చేసే పని దాచినా దాగని సత్యంలాగే యవ్వనం కూడా అన్ని తెలియని అమాయకత్వం ఆనమ్మకం అంతే ఇక మాతృప్రేమ ఇది పిల్లలు పెరిగాక తేలేది ఏమీ ఎదురు చూడకుండా తల్లి పిల్లలకి సేవలు చేస్తుంది కాని పిల్లలు చేస్తారని ఎదురు చూడడం ఆమె అమాయకత్వం అనుకోవాలి పిల్లల విషయంలో తల్లులు ఎప్పటి కప్పుడు మోస పోతూనే వుంటారు అయినా మమకారం చంపుకోలేరు ఇదీ – మాతృత్వానికి పరాకాష్ఠ

★ పచ్చగడ్డి వేస్తే భగ్గు మనడం అంటే–

● ఇద్దరి మధ్య అంత స్నేహం తగలడిందన్న మాట!

సి హెచ్ ఎన్ ఆర్ – సత్తెనపల్లి

★ సమాజంచే అనేక విధాల వంచింప బడిన స్త్రీ వాస్తవ కథను వ్రాస్తే కల్పిత కథలను చదివే పాఠకులు అలాంటి కథలు ఆదరిస్తారా?

● మరిప్పుడొస్తున్న వన్నీ – పరిశోధ నాత్మక పరిశీల నాత్మక – వాస్తవ గాథలని కదా పత్రికలు ఘోషిస్తున్నాయి మీరు రాసేవే- కల్పితం అంటారప్పుడు – జాగ్రత్త!

టి. పి ఆర్ – కొప్పనూరు

★ ఇంట్లో కూడా యిలాగే పెంకెగా సమాధానాలు యిస్తావా ఏంటి? పాపం మా అమాయక చక్రవర్తి గారు గెడ్డం కూడా పెంచారు, ఇక సన్యాసం పుచ్చు కోవడమే తరువాయి అన్నట్టు

● గెడ్డానికీ సన్యాసానికీ సంబంధం ఏమిటి రెడ్డిగారూ? అత్యాధునికులు గెడ్డాలు పెంచడం తమ ముఖాన కదలాడే భావాలు ఎదుటి వారు –



గ్రహించకుండా వుండడానికే పెంచుకుంటూ వుంటారని – నేననుకుంటుంటాను

ఎం జె – భువనగిరి

★ అంధుడికి దేవుడికి తేడా ఏమిటి?

● ఒక్కటే – కళ్ళుండీ చూడలేని అంధులకంటే అసలు సిసలైన గుడ్డి వాడు మెరుగు ఇలా గుడ్డిగానైనా చూసే వాని కంటే – దేవుడు- మెరుగు- ఎందుకంటే – చూడడానికి కళ్ళే అక్కర లేదు దేవుడికి

★ అభ్యుదయం అంటే కుల మతాలను పాటించక పోవడమేనా?

● కాదు ఆటంకాలను లక్ష్య పెట్టక ముందుకు సాగి పోవడం

ఎం ఎ కె ఆర్ – హైదరాబాదు

★ ఆత్మశాంతి ఎలా సాధించాలి కె రా?

● సింపుల్! ఆత్మశాంతిని – చెడుని నిరాకరించేనా, కొనుక్కోవచ్చు కొనేసి అయినా సాధించుకోవచ్చు లొంగి పోయి కొనుక్కోడం, కాదని- గెలుచుకోడం – ఎవరికి వారు నిర్ణయించుకోవలసిన పద్ధతులు

పి ఆర్. కె కోటబొమ్మాళి

★ మీరు నిజానికి ఓల్డు ఏజెడ్ అయినా పత్రిక ఫొటో లో మాత్రం కుమారిలాగా కన్పిస్తారు ఇప్పటి ఏజ్ ఫొటో తీసుకోలేదా?

● ఓల్డ్ ఏజ్? మీ?! ఏభై అయిదేళ్ళకే ఓల్డు ఏమిటయ్యా? నాకున్న సరదాల్లో సగం మీతో చాలా మందికి వుండవు" జుట్టుకి రంగేసుకోనంత మాత్రాన అలా అనేస్తావా బ్రదర్! హు అయినా ప్రశ్నావళి నెత్తిన ఉన్నది నా బొమ్మ కాదని ఎన్నోసార్లు చెప్పాను! అది చిత్రకారుని ఊహాసుందరి!

★ మీరు జీవితంలో చేసే ఘనకార్యం ఏమిటి?

● ఏం లేదు బ్రతకాలి కదా అని కాస్త కాలక్షేపపు పనులు చేస్తూంటాను

★ మీ గురువుగారు ఎవరు?

● నాకు తెలుగు మాట్లాడ్డం సరిగా రానప్పుడు నన్నో రచయిత్రిగా రూపుదిద్దిన ఒక్క గోరాశాస్త్రినే నేను గురువు అనకలను ఇంగ్లీషులో ఆలోచించి తెలుగులో రాస్తావని తిట్టిపోసేవాడు అంతేకాదు రచన పేజీలు నింపడం కాదనీ, మన వ్యక్తిత్వాన్ని కొలిచే సాధనంగా దాన్ని చూస్తారనీ పదే పదే హెచ్చరించేవాడు అందుకే ఈనాటి రచయితల రచనల్లో ఆశ్చర్యార్థకాలు, ప్రశ్నార్థకాలు చుక్కలు యివన్నీ చూస్తూంటే నేను గోరాశాస్త్రినే తలుచుకు నవ్వుకుంటా! అవి ఎక్కడ కనిపించినా నల్లిని నలిపినట్టు నలిపి పారేయి అనేవాడు- కథలు ఎడిట్ చేస్తున్నప్పుడు కూర్చోడం, తినడం, లేవడం, చూడడం ఆశ్చర్యం ఏమిటి నా ముఖం అనే వాడాయన!

ఎం పి ఆర్. ఆర్ కైకలూరు


★ రామలక్ష్మి గారూ నేను ఎం ఏ చదువుకున్నాను ప్రభుత్వోద్యోగం చేస్తూ మంచి జీతం తెచ్చుకుంటున్నాను నా భార్యమటుకు పరాయి సంసారాలు చూసి ముచ్చట పడుతుంది వాళ్ళంతా తనకంటే ఉన్నత స్థితిలో వున్నట్టు భావించుకుంటుంది ఎంతసేపూ వారి గొప్పలు చెప్తుంది నా తల కొట్టేసినట్టుంటూంది నేను చాలా వ్యథ చెందుతున్నాను

● సారీ తమ్ముడూ నీ భార్యకి- మంచి భర్త వున్నాడన్న చిన్న సత్యం మరిచి పోతూన్నట్టుంది! ఆడవారి లక్షణం- యిరుగు పొరుగులతో పోల్చుకోవడం పోటీపడడం అది ఎంత సిల్లీ అన్నది తెలుసుకుందుకు మానసికంగా ఎదగాలి ఆమెకి ఒక లెక్క ప్రకారం యింటి కర్చుకి డబ్బిచ్చి- ఇల్లు గడిపి- నువ్వు ఎంత మిగుల్చుకుంటే అంతా నీ యిష్టం వచ్చినట్టు చేసుకో అని ఓ చాలెంజి పారేయండి ఈ గడ్డు రోజులలో యింటి కర్చులే- గడపడానికి అవస్తపడే ఉద్యోగి బాధ బాగా అర్థమవుతుందామెకి మీరు, ఓర్పుగా చెప్పండి- ఇరుగు పొరుగు ఆడవారితో నిన్ను నువ్వు పోల్చుకో నీ యిష్టం కాని నన్ను ఆ మగవారితో పోల్చకు' అని ఆడది తన చేతో కర్చు పెట్టడం మొదలెడితేగాని- డబ్బు విలువ తెలియదు!

ఎమ్ వి. ఆర్ సికింద్రాబాదు

★ భార్యలు గయ్యాళులు ఎందుకవుతారు?

● కొంపలో ఆమె మాట ఎవరూ సరిగా వినక! ఆమెను పట్టించుకోక? ఏ భార్యైనా కాస్త తెలివైనదైతే- తనే పట్టించుకోవడం మానేసి- అందర్నీ తన చుట్టూ తిరిగేలాగ చేసుకుంటుంది! ఆ తెలివిలేక గయ్యాళి అనిపించుకుంటుంది! □





జీవం ఉట్టిపడేలా చేసే లిరిల్ తాజాదనం.

లిరిల్. ఇప్పుడు హాయిని గొల్పే,
విలిచి విరిసే కొత్త పరిమళంతో, చురుకుదనంతో,
పులకరింపచేస్తూ, మరింత ఉత్సాహాన్నిస్తూ....
రండి, లిరిల్ తాజాదనపు ప్రత్యేక అనుభూతిని అందుకోండి.

లిరిల్. నిమ్మకాయల తాజాదనపు ఉత్సాహంతో.



లిరిల్
తాజాదనపు సబ్బు

సీరియల్

ప్రత్యూష పవనాలు

డా. భవానీ కృష్ణమూర్తి

(గత సంచిక తరువాయి)

తండ్రి ఆజ్ఞానుసారం మాలతీ ఆటో మొబైల్స్ నిర్వహణ బాధ్యత చేపట్టాడు వేణు.

మాలతి ఎక్కువ సమయం తండ్రి దగ్గరే గడుపుతోంది. అది ప్రయివేటు ఆసుపత్రి కావడంతో పేషెంటు ఒకళ్ళిద్దరు బంధువులు ఉండడానికి ఏమీ అభ్యంతరంలేదు. వేణు తన పని ముగించుకొని ఆస్పత్రికి వెళ్ళి ఏకంగా మాలతిని వెంటబెట్టుకుని ఇంటికి తీసుకొస్తాడు.

నైట్ డ్యూటీలో ఉన్న నర్సులకి తండ్రి గురించి పదే పదే హెచ్చరించి మరీ ఇంటికి వస్తుంది మాలతి.

అన్నట్టుగానే పదిహేను రోజుల తర్వాత గుంటూరు నుంచి మళ్ళీ వచ్చారు మారుతీరావుగారు.

ఇంటికి వస్తూనే ఆస్పత్రికి వెళ్ళి ప్రకాశరావు గారిని చూసి వచ్చారు. ఆఫీసుకి వెళ్ళి వేణు ఆఫీసు వ్యవహారాలు ఎలా చక్కబెడుతున్నాడో పరికించారు.

నారాయణగూడాలో ఒక డాబా యిల్లు అమ్మకానికి ఉన్నట్టు తెలిసి దానిని బేరం చేసి మాలతి పేర కొన్నారు.

తన పేరున రిజిస్టరు చేయించడానికి మాలతి ముందు ఇష్టపడలేదు.

"అభిమానానికైనా హద్దుండాలి మావయ్యా. ఆటో మొబైల్స్ చెప్పకుండా నా పేరున ఓపెన్ చేశారు. ఇప్పుడు మళ్ళీ ఇదేమిటి మావయ్యా". అభ్యంతరం తెలిపింది మాలతి.

"అమ్మాయ్! మొన్న ఇక్కడి నుంచి వెళ్ళగానే నేను చేసిన పనేమిటో తెలుసా? నా ఆస్తిలో సగం అబ్బాయికి, మిగిలిన సగం ఆడపిల్లలు ముగ్గురికీ చెందేటట్టు విల్లు రాసేశాను. అబ్బాయి స్వభావం నాకు పూర్తిగా తెలుసు కనుక వాడి వాటా ఆస్తి అంతా నీ పేర రాసేసి తదనంతరం మీ పిల్లలకి చెందేలా ఏర్పాటు చేశాను. వాడికిగానీ, నీకుగానీ దాన్ని అనుభవించడమే గానీ అమ్ముకునే హక్కు లేదన్నమాట."

మాలతికి కళ్ళ నుంచి జలజలా నీళ్ళు రాలాయి.

"ఇప్పుడేం తొందరొచ్చింది మావయ్యా?" అంది గద్గద స్వరంతో.

"తొందరేనమ్మా. పది పదిహేను రోజుల క్రితంవరకూ రాయిలా ఉండే మీ నాన్న పరిస్థితి ఇప్పుడెలా ఉందో చూడు. దానిని బట్టి తెలియడంలేదూ ఏ క్షణంలో ఏ ఉపద్రవం ముంచుకు రాబోతోందో తెలియదని. జరిగిపోయిన తరువాత బాధపడి ప్రయోజనం లేదు అనిపించి నేను చెయ్యాలనుకున్నది వెంటనే చేసేసాను. ఏరా వేణూ! నీకు నేనేదో ద్రోహం చేస్తున్నానని ఇప్పుడు అనిపిస్తే అనిపించవచ్చు. అవునా?" వేణుని అడిగారు మారుతీరావుగారు.

"లేదు నాన్నా. మీరు చాలా మంచి పని చేశారు. మాలతి పేరున ఉన్నా, నా పేరున ఉన్నా ఒకటే. నాకేమీ అభ్యంతరంలేదు" అన్నాడు వేణు మనస్ఫూర్తిగా.

"వేణూ! మాలతి మన వంశాన్ని ఉద్ధరించడానికి మన కోరిక మీద మన ఇంటికి వచ్చిన దేవత. నాలుగు డబ్బులు నీ చేతిలో ఉంటే నీ మనసు కోతిలా గంతులేస్తుంది. అవన్నీ అయిపోయేవరకూ నీకు నిద్ర పట్టదు. వేణూ! ఖర్చు పెట్టటం చాలా తేలికరా. నేను పైసా పైసా కూడబెట్టాను ఎన్నో శ్రమలు పడి. నా ఈ కష్టార్జితం అంతా సద్వినియోగం అయితే నేను బ్రతికి ఉన్నా, చనిపోయినా నా మనసుకి తృప్తిగా ఉంటుంది. మీరిద్దరూ అన్యోన్యంగా చిలుకా గోరింకల్లా కాపురం చేస్తూ పిల్లా పాపలతో హాయిగా ఉంటే నేనెక్కడున్నా సంతోషిస్తాను".

"నాన్నా! చిన్నతనంలో ఏదో తెలియక ఇష్టం వచ్చినట్టు ప్రవర్తించి మీ మనసును నొప్పించాను. అమ్మ ప్రోత్సాహం ఉండడంతో మీరు చెప్పినా అర్థం చేసుకోలేకపోయాను. నేనిప్పుడు పూర్తిగా మారిపోయాను నాన్నా. నా గురించి మీరు నిశ్చింతగా ఉండవచ్చును". నమ్మకంగా అన్నాడు వేణు.

అనురాగం నిండిన కళ్ళతో తృప్తిగా భర్తని చూసింది మాలతి.

ఆస్తి తన పేర రాశానని మావగారు చెప్పిన మాటలకంటే భర్త మాటలు వీనులకి విందుగా అనిపించాయి.

కొత్త యింట్లో మకాం మార్చేశారు.

గృహప్రవేశానికి అత్తగారిని, ఆడపడుచుల్ని రమ్మని రాయమంది మాలతి.

"వద్దమ్మా. మీ అత్త సంగతి తెలిసీ ఎందుకు ఆ మాట అంటావు?, దానికి ఇప్పుడిప్పుడే బుద్ధిరాదు. రేప్పొద్దున నేను పోయాక, చూసే దిక్కులేక అఘోరిస్తుంది. ఆడపిల్లల ఇంట్లో ఉండడం భావ్యంకాదు. కనుక అప్పుడు తీసుకొచ్చి దగ్గర పెట్టుకుని, పిడికెడు ముద్ద పెట్టు. అది నీపట్ల ఎలా ప్రవర్తిస్తుందో నాకు పూర్తిగా తెలుసు. అయినా, నీ భర్తని కన్న తల్లి కాబట్టి నువ్వు ఆమాత్రం జాలి తలచక తప్పదు".

"నేనేదో అంటే ఈ అప్పగింతలేమిటి మావయ్యా!" బాధపడింది మాలతి.

"నువ్వన్నావని కాదమ్మా. నాకీ మధ్య జీవితం మీద విరక్తి రాను రాను ఎక్కువైపోతోంది. సుగుణకి కూడా పెళ్ళి చేసే ఏర్పాట్లు చేసేస్తున్నాను. తొందరలో నే సుశీలకి కూడా చేసేసి అలా కొన్నాళ్ళు తీర్థయాత్రలు చేసి రావాలని ఉంది. ఈలోగా ఆ మిల్లు వ్యవహారాలు మీకు ఇబ్బంది లేని విధంగా సెటిల్ చేసేస్తాను".

అయన నోటి నుంచి వెలువడే విరక్తి మాటలు వింటూంటే మాలతికి

జరిగిన కథ– 12 : మారుతీరావు కోరిక మీద ఆయన కొడుకు వేణుగోపాల్‌కు, ప్రకాశరావు కూతురు మాలతికి పెళ్ళి జరుగుతుంది. మాలతి అత్త, ఆడబిడ్డల కోపాన్ని, వ్యతిరేకతను ఎదుర్కొంటుంది. మాలతికి వ్యతిరేకంగా వేణుగోపాల్‌కు పురెక్కించి అత్త మాలతిని కొట్టిస్తుంది. తాగిన మైకం దిగిపోయి పరిస్థితి అర్థమయ్యాక వేణుగోపాల్ తల్లి మీద తిరగబడతాడు. భార్యను కష్ట పెట్టినందుకు పశ్చాత్తాప పడతాడు. ప్రకాశరావుకు పెరాలిసిస్ వస్తుంది. నీరసంగా ఉన్న మాలతి విషయం విని తట్టుకోలేక పోతుంది.

బయంతో వెన్ను జలదరించింది భార్య ప్రవర్తన పూర్తిగా అసంతృప్తి కలిగించడం చేతనే ఆయనకి అలాంటి విరక్తి కలుగుతోందని గ్రహించి,

మావయ్యా! ఇప్పటినుంచీ తీర్థయాత్రలు అంటూ జీవితంమీద విరక్తిని పెంచుకోడానికి అప్పుడే ఏమంత వయసు మించిపోయిందని అక్కడ మీ అలనాపాలనా చూసేవాళ్ళు లేరనుకుంటే ఇక్కడికి వచ్చేసెయ్యండి ఇక్కడే ఏదో వ్యాపకం పెట్టుకుంటే అందరం కలిసి ఉండొచ్చు. ఇంకా కొన్నాళ్ళు పోయాక అత్తయ్యగారు, మీరు వెళ్ళి నాలుగూళ్ళు తిరిగి గుళ్ళు గోపురాలు చూసి రావచ్చు అంది మాలతి

వయసుతో నిమిత్తం లేదమ్మా, మీ నాన్నలాగే నాకూ నలభై దాటి రెండో మూడో ఏళ్ళు నిండాయి ఇప్పుడు వేణుకి చేసినట్లుగానే నాకూ మా నాన్న ఇరవై ఏళ్ళకే పెళ్ళి చేసేశారు! వెంట వెంటనే నలుగురు పిల్లలు పుట్టుకొచ్చారు ఈ ఇరవై రెండేళ్ళలో మీ అత్తగారి వల్ల నేనేనాడూ సుఖపడలేదు ఏదో పిల్లల అదృష్టం బాగుండి నాలుగు రాళ్ళు సంపాదించగలిగాను అయినా ఇప్పుడే నేను అన్ని బంధాలు తెంపుకుని పోవడంలేదు చెప్పానుగా ఇంకా పిల్లలిద్దరి పెళ్ళిళ్ళు కావాలిగా అప్పటి మాట చూద్దాం అన్నారు

తండ్రి మాటల దోరణి చూస్తే వేణుకి కూడా బయం వేసింది తల్లి వల్ల తమందరివల్ల ఎంతగా విసిగిపోయారో అర్థమై తనలో తనే బాధపడ్డాడు

తన తండ్రిని తనకంటే అమితంగా అబిమానిస్తూ, ఆయన మనస్సుని మళ్ళించడానికి తాపత్రయపడుతున్న బార్య పట్ల అనురాగం కాస్త అధికమైందతనికి

తండ్రికిగానీ, బార్యకిగానీ ఏ విధమైన కష్టం కలిగేలా ప్రవర్తించకూడదని మరోసారి నిర్ణయించుకున్నాడు వేణు

* * * * * * * * *

ఇంటి ముందు సుమారు ఐదారు వందల గజాల విస్తీర్ణంలో పెద్ద తోట గేట్లో నుంచి పోర్టికోలోకి కారు పోవడానికి అనువుగా సిమెంటు బాట బాటకి ఇరు వైపులా అందంగా పెరిగిన క్రోటన్సు ఒక వైపున రకరకాల పూల మొక్కలు మరో ప్రక్క ఆకు పచ్చని తివాచీ పరిచినట్లున్న లాన్ ప్రహరీ గోడకి అనుకుని సాయుధులైన సిపాయిల్లా ఎదుగుతున్న అశోక వృక్షాలు

పోర్టికోలో నుంచి మెట్లెక్కి గ్రిల్స్ అమర్చిన వరండా దాటి లోపలికి వెడితే పెద్ద హాలు ఆ హాలుకి ఇరువైపులా రెండేసి ఎటాచ్‌డ్ బాత్‌రూమ్స్ ఉన్న గదులు హాలులో నుంచి కిచెన్‌లోకి, ఒకపక్క పూజ గదిగా సెపరేట్ చేయబడిన డైనింగ్ రూములోకి వేరు వేరు ద్వారాలున్నాయి ఆ రెండు రూముల్లో నుంచి బైట పెరట్లోకి దారులున్నాయి ముందున్న వరండాలో నుంచి డాబా మీదకి మెట్లున్నాయి

విదేశాలకు వెడుతున్నఒక మార్వాడీ కుటుంబం అమ్మేస్తుంటే డబ్బు రూపంగా కొడుక్కి ఇవ్వడం కంటే ఆ విధంగా కొడుక్కి ముట్ట చెప్తే బాగుంటుందని బావించి, అలస్యం చేస్తే ఆ అవకాశంఎక్కడ చేజారి పోతుందోననికొని, కోడలి పేర రిజిస్టరు చేయించేశారు మారుతీరావు గారు

హాలుకి ప్రక్కనున్న గదులు వేణుకి తనకి బెడ్‌రూమ్‌లుగా కేటాయించి మరో ప్రక్క ఉన్న గదులు రెండింటిలో బాగా గాలి వెలుతురు వచ్చే గదిలో తండ్రి పడక ఏర్పాటు చేసింది మాలతి

ఇద్దరికీ వేరు వేరు గదులా? దీనంగా చూశాడు వేణు

దగ్గరకు వచ్చి అతని చొక్కా పట్టి ముందుకి వంచి,

న్యాయంగా ఒకటే గది ఉండాలి మరి కానీ, తమరు ధూమపాన, మధుపానాసక్తులైనప్పుడు మాత్రం వేరు వేరు గదుల నాశ్రయించక తప్పదు అప్పుడు ప్రత్యేకంగా పడకలు పరుచుకుని అందరికీ అనుమానం కలిగే విదంగా ప్రవర్తించడం కంటే ముందు నుంచీ అలా ఉంటే ఎవరికీ అనుమానం రాకుండా ఉంటుంది అంది

కొన్ని అలవాట్లు పూర్తిగా మానలేక అప్పుడప్పుడు కక్కుర్తి పడుతున్న సంగతి ఆమె గ్రహించ లేదనుకోవడంలో తను పూర్తిగా పొరపాటు పడినట్లు గ్రహించాడు వేణు

తప్పు చేసినట్లు తలదించుకున్నాడు

మీరు చాటుమాటున కక్కుర్తిపడేలా నిర్బంధించడం నా అబిమతంకాదు మీరంటే నాకు చాలా ఛాలా ప్రేమ ఉంది అలా అని మీ అలవాట్లతో రాజీ పడడం ఎంత మాత్రం నావల్లకాదు ప్లీజ్! దయ చేసి నన్ను అపార్థం చేసుకోవద్దు"


నీ ఇష్టం మాలతీ! అనేసి ఏదో పని ఉన్నట్లు బయటికి వెళ్ళిపోయాడు వేణు


ప్రకాశరావుగారిని ఇంటికి తీసుకొచ్చేశారు

తండ్రికి సపర్యలు చేస్తూ తనకి పై పన్లలో సహాయం చెయ్యడానికి ఒక మనిషిని ఏర్పాటు చేసుకుంది


మారుతీరావుగారు గుంటూరు తిరిగి వెడుతూ-

అమ్మా మాలతీ! వాడు అప్పుడే పూర్తిగా మారిపోయాడని అనుకోడానికి లేదు డబ్బు పుష్కలంగా చేతిలో ఆడుతోంది వాడినో కంట కనిపెట్టి ఉండు మనమీద నమ్మకంతో మన పార్టనర్ ఈ విషయాలు అట్టే పట్టించుకోడు రోజూ కాసేపు వెళ్ళి అక్కడ కూర్చుని కాస్త చూస్తుండమ్మా అని మాలతిని హెచ్చరించారు వేణు లేని సమయంలో




మంగళ సౌభాగ్య చిహ్నం
ఐటెక్స్
DELUXE KUMKUM
EYETEX
SHAKE WELL
EYETEX
ఐటెక్స్
48 సంవత్సరములుగ మీ
నమ్మకానికి పాత్రమైన
ఉన్నతమైన చిహ్నం
అరవింద్ లాబరేటరీస్ మద్రాసు 600 033
Imageads 2371 TEL

గడుసులోకం — బాబు



ప్రత్యూష పవనాలు

అలాగే మావయ్యా! అందుకే నేను లేని సమయంలో నాన్నకి ఇబ్బంది లేకుండా ఉండటం కోసమే మనిషిని కుదుర్చుకున్నాను రుచి మరిగిన జిహ్వ కదా! ఒక్కసారిగా ఎలా మానుకోగలరు? మెల్లగా ఆయనే మారతారులెండి నవ్వేసింది

అన్నట్టుగానే రోజా వెళ్ళి కొన్నాళ్ళ ఆఫీసులో కూర్చుని సేల్సు, సర్వీసింగు వ్యవహారాల తీరుతెన్నులు, అక్కౌంట్సు చూడడం చేస్తోంది

భార్య ఎక్కువ సమయం తన కూడానే ఉండడంతో వేణు తన అలవాట్లకి స్వస్తి చెప్పి ఆమెకి మరింత సన్నిహితుడయ్యాడు

నెల రోజుల్లోనే ప్రకాశరావు గారిలో చెప్పుకో తగినంత మార్పులు వచ్చాయి

పిచ్చిచూపులు చూడడం పోయి ఒంటి కంటి చూపుని ఎదుటి మనిషి మీద స్థిరంగా నిలుపగలుగుతున్నారు తనంతట తాను లేచి కూర్చోవటం చెప్పడానికి నోరు తిరగకపోయినా, తన మనసులో మాటని కాగితమ్మీద రాసి చూపించటం చేస్తున్నారు ఎడమ చేతి రాత కావడంవల్ల అక్షరాలు స్పష్టంగా అర్థం కాకపోయినా ఆయన మనోభావం అర్థమై ఆ విధంగా ఆచరించడం చేస్తున్నారు వేణు, మాలతి

ఆ మరుసటి నెలలోనే సుగుణకి పెళ్ళి అని ప్రకాశరావు గారిని కూడా తీసుకుని కార్లో రమ్మని ఉత్తరం రాశారు మారుతీరావుగారు

మావగారు అలా రాసినా అత్తగారి స్వభావం పూర్తిగా తెలిసిన మాలతి తండ్రిని తీసికెళ్ళడానికి ససేమిరా ఇష్టపడలేదు

పెళ్ళి పనులలో మావగారికి సహాయంగా ఉండేందుకుగాను వేణుని వారం రోజులు ముందుగానే గుంటూరు పంపించింది తండ్రికి ఏ విధమైన లోటు జరగకుండా అన్ని ఏర్పాట్లు చేసి ముందు రోజు వెళ్ళింది

ఏమ్మా మహారాణీ! ఇంటి కోడలివనుకుంటున్నావా? ఇండియా ప్రెసిడెంటు ననుకుంటున్నావా? వెటకారం చేస్తూ ఎదురొచ్చింది దుర్గమ్మ

ఇండియా ప్రెసిడెంటునై ఉంటే గుమ్మంలో అడుగు పెట్టగానే మీరిలా మాట్లాడగలిగేవారా అత్తయ్యా? నవ్వుతూనే అంది మాలతి

సావిత్రి, సుగుణ, సుశీల ఒకసారి బయటికి వచ్చి మాలతిని చూచి ముఖం చిట్లించుకుని మళ్ళీ లోపలికి వెళ్ళిపోయారు మాలతి మనస్సు చివుక్కుమంది

ఎదురొచ్చి ఎవరూ ఆహ్వానించకపోయినా తనే చొరవగా లోపలికి వెళ్ళింది

లోపల వంట గదిలో మరునాటి వంటకాల గురించి వంటవాళ్ళతో మాట్లాడుతున్న మారుతీరావుగారు మాలతి ఆగమన వార్త విని గబగబా బయటికి వచ్చారు

అమ్మాయ్! నాన్నని కూడా తీసుకుని రావాల్సిందమ్మా ఒక్కదానివీ ప్రయాణంలో ఇబ్బంది పడలేదు కదా? అభిమానంగా పలకరించారు

ముందే రిజర్వేషను చేయించుకున్నానుగా ఇబ్బందేం పడలేదు మావయ్యా ప్రయాణపు అలసటని నాన్న తట్టుకోలేరని తీసుకురాలేదు మావయ్యా

సరేలే నువ్వు స్నానం అదీ చెయ్యమ్మా అబ్బాయి పనిమీద అలా బయటికి వెళ్ళాడు కాస్సేపట్లో వచ్చేస్తాడు బయటి నుంచి ఎవరో పిలవడంతో హడావిడిగా బయటికి వెడుతూ అమ్మా! ఎవరైనా ఏమైనా అన్నా పట్టించుకుని బాధపడకు వినీ విననట్టూరుకుని అక్కడి నుంచి దూరంగా వెళ్ళిపో అన్నారు

అలాగే మావయ్యా నేను అన్నింటికీ సిద్ధపడే వచ్చాను నేనొచ్చింది మీకోసం మీరేమైనా అంటే నేను బాధపడాలికానీ, ఎవరో ఏదో అంటే నేనెందుకు బాధపడతాను? అంది నవ్వుతూ

వెరీ గుడ్! అలా అన్నావు బాగుంది లేకపోతే ఏ పనిలో ఉన్నా నిన్నెవరేం అంటున్నారో నువ్వు ఏడుస్తూ కూర్చున్నావేమోనని నేను ఆరాటపడవలసి వచ్చేది

అదేంలేదు కొత్త పెళ్ళికూతుర్ని కనుక అప్పుడేదో సిల్లీగా బిహేవ్ చేశాను ఇప్పుడు పరవాలేదులెండి మీ పనులు కొన్ని నాకు కూడా అప్పగిస్తే సంతోషిస్తాను

అలాగేనమ్మా అవసరం అయితే అలాగే చెప్తాను ముందు నువ్వెళ్ళి స్నానం చేసి రా ప్రయాణపు బడలిక తగ్గుతుంది తరువాత మాట్లాడుకుందాము అంటూ వెళ్ళిపోయారు మారుతీరావుగారు

మాలతి స్నానం ముగించి, డ్రెసింగ్ చేసుకుంటూంటే హడావిడిగా లోపలికొచ్చి ఆమెని చుట్టేశాడు వేణు

ఊ! వదలండి ఇంటి నిండా బంధువులున్నారు ఎవరైనా చూస్తే బాగుండదు అసలే అందరికీ నామీద పీకల దాకా కోపం ఉంది సున్నితంగా విడిపించుకుంది

ఉండదూ మరి! విల్లు సంగతి అమ్మకి, చెల్లాయిలకీ తెలిసిపోయింది నువ్వేదో నాన్నని మభ్యపెట్టి మాయచేసి ఆస్తంతా రాయించేసుకున్నావేమోనని వాళ్ళ బెంగ

అన్నయ్యా! అమ్మ పిలుస్తోంది అంటూ వచ్చిన సుశీలను చూసి గబగబా మాలతిని వదలి దూరం జరిగి మాలతి ముఖంలోకి ఒకసారి చూసి అక్కడి నుండి వెళ్ళిపోయాడు వేణు

సుశీల కూడా వెళ్ళిపోబోతూంటే సుశీ! ఇలా రామ్మా పిలిచింది మాలతి


కలువబాల

జూన్ 1-15 సంచిక వెలువడింది!




కథలు :

శాంతి పథం
అంతా కర్మ
బొమ్మ సాహసం
విలువలు
నాకు బిస్కట్లు వద్దు



వ్యాసాలు :

★ ఐస్‌క్రీమ్‌కు పరిమళాన్నిచ్చే వెనిల్లా కథ



★ మహిళా మండలులు ఎందుకు
★ నేనే మా ఆయన జాగాలో ఉంటే
★ ముద్రలు-వేలి ముద్రలు
★ పుట్టగొడుగులోయ్! పుట్టగొడుగులోయ్!!



సీరియల్స్ :

సంధ్య జీవితం
వెలుగూ-నీడా
మనిషికో చరిత్ర
(సీరియల్ ప్రారంభం)

శీర్షికలు :

మీకు తెలుసా-10, అమ్మాయిలు శలవుల్లో ఏం చేస్తారు-24, తలలో పేలు పోవాలంటే-28, చరిత్రలో ఘోరాతి ఘోరాలు-32, షిలిరతార ఛాయ-34, కార్మిక రంగంలో మహిళలు-40, నాకిష్ట మైన క్రికెట్ ప్లేయర్ ఎవరు?-46, రాశి ఫలం-52, ఆధునిక కవన రంగంలో మన మహిళలు-55, ప్రయాణాల్లో ప్రథమ చికిత్స-58, పాక శాస్త్రం-59, మహిళా వికాసం-61, టి.వి. కబుర్లు-66.

ఆంధ్రపత్రిక వారి మహిళా పక్షపత్రిక

ప్రత్యూష పవనాలు

ఏమ్మా! నీక్కూడా నామీద కోపమేనా? అడిగింది మృదువుగా

ఏమో! నాకేం తెలియదు అమ్మ నీతో మాట్లాడొద్దంది అంది, తల దించుకుని.

పోన్లే! నీ కోసం గాజులు బట్టలు తెచ్చాను ఇవ్వనా? గడ్డం కింద చెయ్యేసి తలని పైకెత్తింది

అమ్మ తిడుతుందేమో? భయంగా చూసింది సుశీల

సరే, ఓ పని చెయ్యి ఇదిగో ఈ పట్టు చీర అమ్మకి ఈ కాశ్మీరు సిల్కు చీరలు మూడు నీకు అక్కలిద్దరికీను ఇవిగో! ఈ రాళ్ళ గాజులు నీకు, అక్కలిద్దరికోసం తెచ్చాను ఇవి నచ్చితే, ఇష్టమయితే తీసుకోమను వద్దంటే తీసుకొచ్చి నాకు ఇచ్చేయ్ అని చెప్పి చీరల పాకెట్టు, గాజుల పాకెట్టు సుశీల చేతుల్లో ఉంచింది

మారుతీరావుగారు హడావిడిగా లోపలికి వచ్చి తాళం చెవుల గుత్తి మాలతికిచ్చి అమ్మా! ఆ బీరువా తెరిచి లోపల లాకర్‌లో ఒక డబ్బాలో డబ్బుంటుంది చూడమ్మా దాంట్లోవి రెండు వందలు తీసి మళ్ళీ జాగ్రత్తగా తాళం వేసి అలా వీదిలోకి పట్రా అనేసి వచ్చినంత వేగంగాను వెళ్ళిపోయారు

డబ్బు తీసుకెళ్ళి ఇచ్చి మళ్ళీ లోపలికి వచ్చేసరికి సుశీల అక్కడ నిలబడి ఉంది

ఏమ్మా! అమ్మ, అక్కలు ఏమన్నారు?

ఏమీ అనలేదు అమ్మ అవన్నీ తీసుకెళ్ళి బీరువాలో పెట్టి తాళం వేసేసింది అంది బిక్క మొహంతో

పోనీలేమ్మా ఈ ఏడాది టెన్తు క్లాసులోకి వచ్చినట్టున్నావు బాగా చదువుతున్నావా?

బాగానే చదువుతున్నానన్నట్టు తల ఊపింది, సుశీల

పరీక్షలయి పోయాక హైదరాబాద్ రా అక్కడ కాలేజీలో చేరి చదువుకుందువుగాని అంది

అమ్మ తిడుతుందేమో వదినా! భయం భయంగా అంది

సరే నీ యిష్టం

వస్తానొదినా ఇంతసేపేం చేస్తున్నావని అమ్మ తిడుతుంది అంటూ వెళ్ళిపోయింది

పెళ్ళికి వచ్చిన ఒక్కదాన్నీ ఇలా మూల కూర్చోవడం ఏమిటి అనుకుని తనే చొరవ చేసి అత్తగారు, ఆడపడుచులు ఉన్న గదిలోకి వెళ్ళింది మాలతి

ఏ దెయ్యాన్నో-భూతాన్నో చూసినట్టు కబుర్లు ఆపేస ఎక్కడి వాళ్ళక్కడ బొమ్మల్లా నిలబడిపోయారు మరుక్షణంలోనే తేరుకుని ఏవో అర్జంటు పనులున్నట్టు అక్కడి నుంచి అందరూ తలో వైపూ హడావిడిగా వెళ్ళిపోయారు

మాలతి మనస్సు చివుక్కుమంది

అసలు ఈ ఊరెందుకొచ్చానా అని బాధపడింది ఒక్క క్షణం అప్రయత్నంగానే వెనుతిరిగింది ఎందుకో భార్యని పిలుస్తూ లోపలికి రాబోయిన సావిత్రి భర్త రామకృష్ణకి అడుగు ముందుకు పడలేదు

నమస్కారం అన్నయ్యగారూ! బాగున్నారా? మర్యాదగా పలకరించింది

ఆ! బాగానే ఉన్నాం అనేసి వెనక్కి వెళ్ళిపోయాడు

దీర్ఘంగా నిట్టూర్పు విడిచింది మాలతి

మరునాడు పెళ్ళి అయ్యేంతవరకూ ముళ్ళమీద ఉన్నట్టు కాలక్షేపం చేసింది

భర్త మామగారు తప్ప పన్నెత్తి పలకరించినవారు లేరు కూర్చుని చెప్పి మాట్లాడేవారు లేరు

పనుల హడావిడిలో తిరిగే వాళ్ళిద్దరూ ఎప్పుడో గానీ కనిపించనే కనిపించరు పెళ్ళయిపోయింది

ఆ రోజంతా ఎలాగో గడిపేసి, మరునాడే - ఇంకా పెళ్ళివారు ఉండగానే ప్రయాణం అయింది మాలతి

మారుతీరావుగారికి మాలతిని ఇంకో రెండు రోజులు ఉంచుకోవాలనిపించినా అడుగడుగునా ఆమెని అవమానించేవారు, సూటీపోటీ మాటలతో చిత్రహింసలకి గురి చేసేవారే తప్ప ప్రేమగా ఆమెతో ఒక్క మాటైనా

మాట్లాడేవారు లేకపోవటం గ్రహించి మౌనం వహించారు

ఆమెను ఒంటరిగా పంపడం ఇష్టం లేక వేణుని కూడా బలవంతంగా ప్రయాణం చేయించారు

ఆ వాతావరణంలో నుంచి బయటపడ్డాక గానీ మాలతి మనసు కుదటపడలేదు

పాపం! మావయ్యగారెలా ఉంటున్నారో ఆ యింట్లో అనుకొని మావగారి మీద జాలిపడింది

****

వేణుకి మహా సంతోషంగా ఉంది

ఆ రోజే ఆస్పత్రిలో మాలతి కొడుకుని కంది

ఆ దంపతుల ఆనందానికి హద్దులు లేవు

ఆ శుభవార్త తెలియజేస్తూ తండ్రికి టెలిగ్రామ్ ఇచ్చాడు వేణు

అదే సమయంలో సుశీల పెళ్ళి కావడంతో మారుతీరావు గారు వెంటనే రాలేకపోయారు

సుగుణ పెళ్ళిలో తనకి జరిగిన మర్యాద జ్ఞాపకం ఉండడం చేతను, నిండు చూలాలు కావడం చేతనూ మాలతి ఆ పెళ్ళికి వెళ్ళలేదు నిండు చూలాలైన భార్యను ఒంటరిగా వదలి వెళ్ళడం మంచిది కాదనిపించి వేణు కూడా పెళ్ళికి వెళ్ళలేదు

సుశీలని అత్తవారింటికి పంపించి, అందరు బంధువులు ఎక్కడివాళ్ళు అక్కడికి వెళ్ళిపోయాక పురిటి స్నానం నాటికి వచ్చారు మారుతీరావుగారు ఈసారి ఆయనతో పాటు దుర్గమ్మ కూడా రావడం అందరినీ ఆశ్చర్యంలో ముంచింది

జరిగినవన్నీ మరచిపోయి తన యింట తొలిసారిగా అడుగుపెట్టిన అత్తగారిని ఆదరంగా ఆహ్వానించింది మాలతి

పదకొండవ రోజు బారసాల ఆ రోజే మాలతి వేణుల తొలి వివాహ వార్షికోత్సవం కూడా కావడం మరొక విశేషం

పిల్లవాడికి మాలతి కోరిక మీద ప్రహ్లాద్ అని పేరు పెట్టాడు వేణు

ప్రకాశరావుగారు కూతురికీ అల్లుడికీ పట్టు బట్టలతో పాటు పిల్లవాడికి మురుగులు కట్నాలుగా చదివిస్తే మారుతీరావుగారు, బట్టలతో పాటు పిల్లవాడికి పులిగోరు గొలుసు బహూకరించారు

ప్రకాశరావుగారు చేతికర్ర సహాయంతో కుంటుకుంటూనే కాస్త ఇంట్లోనే అటు ఇటూ తిరుగగలుగుతున్నారు ముద్ద ముద్దగా అయినా కొద్ది కొద్దిగా మాట్లాడగలుగుతున్నారు

నాలుగు రోజుల నుండి ప్రయాణం అవుతున్న అత్తగార్ని, మావగార్ని మరో నాలుగు రోజులు ఆపేసింది మాలతి

మావయ్యా! మీరసలు ఇంక గుంటూరు వెళ్ళడం ఎందుకు? ఇద్దరూ బిక్కు బిక్కుమని అక్కడేం ఉండగలరు? హాయిగా అందరం ఇక్కడే ఉందొచ్చుగా అంది

అమ్మా! ఇంకా మా ఒంట్లో ఓపిక ఉంది కదమ్మా ఇదిగో ఈ చంటాడిని చూడాలని గుబులు పుట్టినప్పుడల్లా మీరు రమ్మనకపోయినా వచ్చేస్తాం అక్కడ అన్ని పన్లు ఎదురు చూస్తుంటే ఇక్కడ గోళ్ళు గిల్లుకుంటూ కూర్చుంటే ఎలాగమ్మా? అన్నట్లు ఈ నెలాఖరులో లోడ్ చేసిన బియ్యం లారీ ఈ ఊరు వస్తుంది రెండు బస్తాలు ఇంటి దగ్గర పడెయ్యమని చెప్పాను లోపల వేయించుకోండి వెడుతూ చెప్పారు

అత్తగారికి, మావగారికి ఖరీదైన బట్టలు పెట్టి సాగనంపింది

ప్రకాశరావు గారికి పిల్లవాడితోనే ఇరవై నాలుగు గంటలు కాలక్షేపం చేస్తున్నారు

మాలతీ ఆటో మొబైలు కంపెనీ అనతి కాలంలోనే నగరంలోని వివిధ ముఖ్య కూడలి స్థలాలలో మరొక మూడు ఉపకేంద్రాలుగా వెలిసింది

ముద్దులు మూటగట్టే చిన్నారి బాబుతో, పరిపూర్ణ ప్రేమానురాగాలను పంచి ఇచ్చే భర్త సాన్నిధ్యంలో రోజులు క్షణాల్లా గడిచిపోతున్నాయి మాలతికి

'అడిగి కోరుకొనే వరాలు రెండే రెండు చల్లని సంసారం - చక్కని సంతానం అనే పాటని తరచు జ్ఞాపకం చేసుకుంటూ తృప్తిగా ఫీలవుతూంటుంది

(ఇంకా ఉంది)



డాక్టర్ సలహాలు

డాక్టర్ కె. వెంకటేశ్వరరావు

డి ఏ ఆర్, కురిచేడు

కరెంట్ షాక్ కొట్టి పడిపోయిన వ్యక్తికి ప్రథమ చికిత్స ఏమి చెయ్యాలి?

కరెంట్ ఆపుచేసి ఆ వ్యక్తిని కరెంట్ తీగల నుండి విడదీసి బాగా గాలి ఆడే ప్రదేశంలో పడుకోబెట్టి, శరీరంలోని దుస్తుల బిగుతును సడలించాలి ఊపిరి ఆడకపోవటం జరిగితే ఆర్టిఫీషియల్ (కృత్రిమంగా) శ్వాస ఆడటానికి ప్రయత్నాలు చెయ్యాలి

నోటిలో నోరు ఉంచి (కర్చీఫ్‌తో రోగి నోరు మూసి) మన బుగ్గ నిండా గాలి తీసుకొని రోగి నోటిలో ఊదటం అనే చర్య నిముషానికి కనీసం 15 సార్లు చెయ్యవలసి వుంటుంది ఇలా ప్రథమ చికిత్స మొదలుపెట్టి వైద్యులకి కబురు పెట్టవలసి వుంటుంది

ఎమ్ పి ఆర్ – గుంటూరు

నా వయస్సు 20 సంవత్సరములు నేను చాలా సన్నగా వుంటాను నాకు లావెక్కాలని వున్నది లావెక్కటానికి ఏఏ ఆహార పదార్థములు ఎక్కువగా తీసుకోవాలి? లావెక్కక పోవటానికి కారణాలేమిటి?

శరీరం లావెక్కటం అనేది తినే ఆహారం మీద, మానసిక పరిస్థితుల మీద, హార్మోనుల పనితనం మీద, శరీరంలో వున్న ఇతర రోగాల మీద ఆధార పడి వుంటుంది

పౌష్టికాహారం ఎంత ఎక్కువ తీసుకున్నా లావెక్కని వారు చాలామంది ఉంటారు ప్రోటీన్లు క్రొవ్వు అధికంగా ఉండే ఆహార పదార్థాలను తీసుకుంటే లావయ్యే అవకాశం వున్నది కానీ ఇది అందరికీ వర్తించదు

లావు అనేది వంశ పారం పర్యంగా వస్తూ వుంటుంది లావుగా వున్నంత మాత్రాన ఆరోగ్యవంతులని, సన్నగా వున్నంత మాత్రాన రోగిష్టివారని అర్థం కాదు

టి ఏ ఆర్ – కావూరివారిపాలెం

నాకు 18 సంవత్సరములు నాకు 4 సంవత్సరముల వయసప్పుడు ఎడమకాలికి గడ్డలు లేచినపట ఎడమ కాలు తొడ వెనుక భాగంలో ఆపరేషన్ చేసారుట 5, 6 నెలల నుండి ఎడమకాలు కుడికాలు కంటె సన్నముగా వున్నట్లు అనిపిస్తుంది పాదములో కూడా తేడా కనిపిస్తున్నది నేను రోజూ రెండు మైళ్ళు నడుస్తాను నడిచేటప్పుడు ఎడమకాలు కుడికాలు కంటె సత్తువ తక్కువగా వున్నది కుడికాలు అడుగు పడేంత ముందుగా ఎడమకాలు అడుగుపడదు ఎడమకాలులోపలి నరము కొంచము నెప్పిగను మంటగా వుంటుంది రోజులు గడిచే కొలది ఎడమకాలు సత్తువ తక్కువగా వుండి సన్నగా వుంటోంది

మీరు ఆర్థోపేడిక్ డాక్టర్లని కలిసి వారి పరీక్షానంతరం ఫిజియో తెరపిస్టుల దగ్గర వ్యాయామ విధానాలను నేర్చుకొని వాటిని క్రమబద్ధంగా అమలు జరుపవలసి వుంటుంది □

పితృదేవోభవ

వీరపల్లె వీణావాణి

ఉదయం ఎనిమిదిన్నర దాటుతూ వుంది అంత వుదయం పూటే ఆకాశంలో సూర్యగోళం నిప్పులు చెరుగుతూ సాధించే కోడలి మీద విరుచుకుపడే అత్తయ్యలా మండిపడుతూ వుంది కాన్వెంటు చదువుల కోసం పిల్లల్ని మోసుకు వెళుతున్న రిక్షాలు నెలలు నిండిన గర్భవతుల్లా ఆ వీధిలో మందగమనంతో ముందుకు సాగిపోతున్నాయి

క్లాస్ రూముల్లో పాఠాలను వినడానికి కాకుండా, కాబోయే భర్తల ముందు పెళ్లి చూపుల కోసం కూర్చోవడానికి వెళుతున్న వాళ్లలా ముమ్మరంగా అలంకరించుకున్న కొందరు అమ్మాయిలు ఆ వీదిలో కాలేజీకి కదిలిపోతున్నారు గయ్యాళి అత్తయ్య ముందు ఏమాత్రం పెదవి విప్పని కోడలి పిల్లలా గాలి మౌనం పాటించింది

అదే వీధిలో సరిగ్గాఆ సమయంలో నే

పైన కప్పిన పెంకులన్నీ అమాంతం ఎగిరిపోయేలా ఓ పెంకుటింట్లోంచి గట్టి గట్టిగా కేకలు వినపడుతున్నాయి ఆ పెంకుటింటికి ఎదురుగా వున్న యిళ్లలోని ఆడవాళ్లు గబగబా వాకిళ్ల దగ్గరకు వచ్చి నిలబడ్డారు వీధిలో వెళుతున్న వాళ్లు కూడా చటుక్కున ఆగిపోయారు అందరూ అదే పనిగా ఆ పెంకుటింటి వేపు చూడసాగారు

ఈ ఇంట్లో నేను యింకో క్షణం కూడా వుండలేను ఇలాంటి యింట్లో ప్రాణాలతో వుండటం కంటే ఇంత విషం తాగి చావడం మేలు ఛీ ఛీ యిలాంటి బతుకు పగవాళ్లకి కూడా వద్దు ఇది ఇల్లు కాదు యిదో నరకం యిది సంసారం కాదు యమకూపం – ఏడుపు రాకపోయినా పైటతో కళ్లు తుడుచుకుంటూ గట్టిగా అంది అరుంధతి

ఉన్నమాటే చెప్పావు తల్లీ! నువ్వన్నట్టుగా నిజంగా యిది యిల్లు కాదు నరకమే నరకంలో కూడా యిలా ఎవరూ భయంకరమయిన చిత్రవధకు గురికారనుకుంటాను – అన్నాడు రామస్వామి

అంటే ఏమిటి మీ ఉద్దేశ్యం? ఈ యింట్లో మిమ్మల్ని నేనేదో చిత్రహింస పెడుతున్నాననేగా అప్పటికి మీరేదో సాధ్వీమణులైపోయినట్టు నేనొక బ్రహ్మ రాక్షసినై పోయినట్టు – గయ్యిమంది అరుంధతి

ఎవరు ఎలాంటివారనే సంగతి వాళ్ల అంతరాత్మలకే తెలుసు యిప్పుడు ప్రత్యేకంగా చెప్పుకోడం ఎందుకు? ఒకర్ని అనడమెందుకు? యింతకూ నా రాత బాగలేదు – రామస్వామి అన్నాడు

ఆ మాట నేననుకోవాలి నా రాతే సరిగ్గా వున్నట్టయితే యిలాంటి కొంపకు కోడలిగా ఎందుకొస్తాను? అర్థమైన వాళ్లందరిచేత యిలా మాట లెందుకు పడతాను? – గట్టిగా అరిచింది అరుంధతి

ఈ అర్థమైన వాడు లేకుండా వున్నట్టయితే ఆనాడు నువ్వీ యింట్లో కోడలిగా అడుగు పెట్టి వుండేదానివి కావు

అదే జరిగివుంటే ఎంతో బాగుండేది అప్పుడు నాకు ఈ పీడ వుండేది కాదు – అరుంధతి అంది

ఇది ఒకనాడు దేవాలయం లాంటి సంసారం యిప్పుడు ఎవరివల్ల ఈ సంసారానికి పీడ చుట్టుకుందో ఈ సంసారాన్ని ఎవరు యిలా వల్లకాడుగా మార్చారో నీకు తెలియందేమీ కాదు ఒకప్పుడు యిదే యింట్లో మనుషు ల మధ్య గాఢమైన అనుబంధాలూ, ఆత్మీయతలూ వుండేవి కానీ అవన్నీ అవన్నీ చెప్పడం ఆపి కోడలి వేపు చూశాడు రామస్వామి

అవన్నీ పిల్లలు యిసుక తిన్నెల మీద కట్టుకునే పిచ్చుక గూళ్లలాగా ఎవరి రాకతో విచ్ఛిన్నమై పోయాయో నిప్పుల మీద పడ్డ నీటి బిందువుల్లా ఆ అనుబంధాలు ఎవరి కారణంగా స్వరూపం లేకుండా ఆవిరై పోయాయో నాకు బాగా తెలుసు తల్లీ! తండ్రీ కొడుకుల మధ్యగల అనుబంధాన్ని తెంప ప్రయత్నించే నువ్వు ఓ విషయం గుర్తుంచుకో కోడలి స్థాయి దాకే నీ జీవితం స్తంభించి పోదు రేపు నువ్వు మరో కోడలికి అత్తయ్య అవుతావు

అమ్మో అమ్మో చూశారా చూశారా మీ నాన్న ఎన్నేసి మాట లంటున్నాడో! ఏమండీ పలకరు? మీ నోరు మూగబోయిందా? అసలు మీరిచ్చిన అలుసువల్లే గదా ఆయన యిన్నేసి మాట లంటున్నాడు ఒక మామయ్య కోడలిని యింత చులకనగా మాట్లాడుతున్నాడంటే తప్పు ఆయనది కాదండీ! కట్టుకున్న వాడి చేతగానితనానిది

గట్టిగా అరుస్తూ రెండు చేతులతోనూ ఎదను బాదుకుంటూ రఘుపతి ముందుకొచ్చింది అరుందతి

నేనీ వెదవ సంసారం చెయ్యలేను ఈ కొంపలో యిక బతకడం నా వల్లా కాదు నేను ఏ నుయ్యో గొయ్యో చూసుకుంటాను చేతగాని మగాడికి భార్యగా పడివుండడం కంటే బాయిలో పడి చావడమే నయం అసలు తండ్రుల ముందు చవటలుగా పడివుండే కొడుకులకు పెళ్లిళ్లూ పెళ్లాలూ ఎందుకు? అంటూ గొంతు చించుకుని అరవసాగింది అరుంధతి

నువ్వు చాలా సమర్థురాలివి తల్లీ! నిప్పుకంటే చాలా శక్తివంతమైన మాటలతో తండ్రీ బిడ్డల వాత్సల్యాన్ని తగలబెట్ట గలవు కత్తి కంటే పదునైన మాటలతో ఓ కొడుకులోని తండ్రిపై గల మమకారాన్ని ముక్కలు ముక్కలుగా ఒకే దెబ్బతో నరికి పారెయ్య గలవు'– అన్నాడు రామస్వామి

ఆయన ఆ మాట అనగానే

అరుంధతి నిప్పు తొక్కిన కోతిలా అటు యిటు ఎగురుతూ, మున్సిపాలిటీ సైరన్‌ను అధిగమించే స్థాయిలో మామయ్య అయిన రామస్వామి మీద కేకలు వెయ్యడం మొదలెట్టింది రామస్వామి కూడా మధ్య మధ్య కోడలితో పాటు కాస్త మెల్లగా శృతి కలప సాగాడు

ఈ తతంగం అంతా ఆ పెంకుటింటి వరండాలో నే జరుగుతూ వుంది ఆ యింటికి ముందు కాంపౌండ్ వాల్ లేదు అందువల్ల ఆ యింటి వరండాలో ఏం జరిగినా అది ఎదురిళ్ల వారికీ ఆ వీధిలో వెళుతున్న వారికీ ఏ అడ్డంకూ లేకుండా స్పష్టంగా అగుపిస్తుంది

అరుందతి గొంతుతో పరిచయం లేనివాళ్లు ఆ వీదిలో ఎవరూ వుండరనడం అతిశయోక్తి కాదు

అరుందతి కంటే ఆవిడ గొంతుకే ఆ వీధిలో చాలా మంది భయపడతారు గయ్యాళితనం అనేది ఆవిడకు శ్రీరామరక్ష అరుంధతికి బాగా తెలిసిన విద్య ఒకటే అది పోట్లాడడం అందులో ఆవిడ అందె వేసిన చేయి వాళ్ల పక్కవాటాలో అద్దెకు దిగిన వాళ్లెవ్వరూ మూడు నెలలు దాటి ఒక్క రోజు కూడా వుండలేదు అర్జునుడికి గాండీవం లాంటిది అరుంధతికి తన నోరు

ఆ యింటి వరండాలో అప్పటివరకు ఓ పాత కుర్చీలో కూలబడి అవాళ్టి వార్తా పత్రికను తన ముఖానికి అడ్డంగా పెట్టుకుని అందులోని హెడ్ లైన్సు చదువుకుంటున్న పాతిక సంవత్సరాల రఘుపతి అక్కడ జరుగుతున్న ఆ రభసను యిక భరించలేక చేతుల్లోని ఆ న్యూస్ పేపర్‌ను అక్కడే విసురుగా పడేసి కుర్చీ లోంచి కొద్దిగా తలెత్తి చూశాడు

ఎదురిళ్ల వాకిళ్ల దగ్గర నిలబడి తన యింటి వరండా వేపు అదేపనిగా చూస్తున్న అమ్మలక్కలు వీధిలో గుంపులు గుంపులుగా నిలబడి యిటువేపే తలలు తిప్పి చూస్తున్న వాళ్లు వీళ్లందరూ అగుపించడంతో రఘుపతికి నిజంగా తలకొట్టేసినంత పనైంది

ఆ యింట్లో తన తండ్రికీ భార్యకూ మధ్య ఆ రకమయిన కీచులాట ఎప్పుడూ వుండేదే రఘుపతికి యివాళ అది కొత్త గాదు కానీ యివాళ ఆ కీచులాట శృతిమించి రాగాన పడింది పైగా చుట్టు పక్కల అందరూ చూస్తున్నారు రఘుపతికి అమితంగా కోపం పుట్టుకొచ్చింది

తన తండ్రిపట్ల రఘుపతికి మొదట్లో ఎంతో గౌరవం అభిమానాలుండేవి అయితే భార్య ప్రబోధాల ప్రభావంతో ఆ గౌరవం, అభిమానాలూ క్రమంగా మధ్యాహ్నపు ఎండలోని మంచుగడ్డల్లా కరిగి పోయాయి పైగా రఘుపతికి తన తండ్రి పట్ల ఒక నిరసన భావం కూడా ఏర్పడి పోయింది

తమ సుఖమయ జీవితానికి ముసలివాడైన రామస్వామి ఆ యింట్లో ఓ పెద్ద అడ్డంకులా

భావించారు రఘుపతి,అరుంధతి ఆ రకమైన భావన రఘుపతి మనస్సులో ఎప్పుడైతే పడిందో అప్పటి నుండి తండ్రి మీద రఘుపతికి ద్వేషభావం కూడా ఏర్పడి పోయింది

పైగా రామస్వామి వల్ల ఆ కుటుంబానికి ఖర్చు తప్ప, పైసా రాబడి లేదు ఈ నాగరిక సమాజంలో ని మానవ సంబంధాలు చాలావరకు కేవలం ఆర్థిక సంబంధాల పునాదులపై నిర్మించు కున్నవే చివరికి తండ్రీ బిడ్డల మధ్య వుండే అనుబంధం కూడా వ్యాపారపు రంగును పులుముకొంది

పైసా సంపాదించడం చేతకాదు కానీ కుంబకర్ణుడిలా మెక్కడం మాత్రం చేతనవుతుంది – అరుంధతి మాటల్లో ఆర్థికపు వాసన

ఛీ నువ్వు ఆడదానివి కావు నీకంటే మృగం నయం అదైనా

రామస్వామి నోట్లోంచి ఆ మాట పూర్తిగా బయటకు రాకముందే, నాన్నా! అంటూ పులిలా గాండ్రిస్తూ కుర్చీలోంచి పైకి లేచాడు రఘుపతి అతని కేక విని అతని రెండేళ్ల కొడుకు జడుసుకుని బావురుమంటూ ఏడ్వసాగాడు రఘుపతి కళ్లల్లో తన తండ్రిమీద ఆకాశమంత అసహ్యం . అతని గుండెల నిండా సముద్రమంత నిరసన భావం

నీ వల్ల నాకు యీ యింట్లో ఒక్క క్షణం కూడా సుఖశాంతులు లేకుండా పోతున్నాయి. నీ మూలాన నరకయాతన రోజూ నేను అనుభవిస్తున్నాను యింకా ఎన్నాళ్ళు నాకీ శిక్ష? నువ్వుబ్రతికి వుండడం వల్ల నేను రోజూ చస్తున్నాను నువ్వు చచ్చిన రోజున గానీ నాకు సుఖం లభించదు – కొడుకు మాటలు విని కొయ్యబారి పోయాడు రామస్వామి

బ్రతకడానికి ఎక్కువ మార్గాలు లేకపోయినా ఈ దేశంలో చావడానికి మాత్రం బోలెడన్ని మార్గాలున్నాయి అందులో నువ్వూ ఏదో ఓ మార్గం అనుసరించి చావరాదూ? నువ్వు చచ్చిన రోజున అమితంగా ఏనాడూ సంతోషించనంత ఎక్కువగా సంతోషిస్తాను నా ఈ ఏడుపు, ఈ బాధ కేవలం నువ్వు బతికున్నందుకే – అన్నాడు రఘుపతి



పితృదేవో భవ

రామస్వామి తన కొడుకు కళ్లలో నీళ్ళు తిరగడం చూసి శిలాప్రతిమై పోయాడు ఏ కొడుకైనా తన తండ్రి పరమపదిస్తే ఆ పితృ వియోగ బాధను భరించలేక కన్నీళ్ళు పెట్టుకుంటాడు కానీ తన కొడుకు మాత్రం పితృవియోగం సంభవించనందుకు కన్నీళ్ళు పెట్టుకుంటున్నాడు ఇది మానవజీవిత చరిత్రలో అపూర్వమైన అంశం

ఇది విశ్వాసం ఏ కోశానాలేని ఒక ఔరసపుత్రుడు జీవన కావ్యంలో లిఖిస్తున్న సరికొత్త ఆశ్వాసం

యిన్నాళ్ళూ ఎలాగో భరించాను. యిక నావల్ల కాదు నువ్వు నా యింట్లోంచి వెళ్ళిపో 'నావి' అని నువ్వనుకొన్న వస్తువులు ఈ యింట్లో ఏవైతే వున్నాయో వాటన్నింటినీ పట్టుకెళ్ళిపో నేను సుఖంగా బతకాలనుకుంటే కన్నీళ్ళు పెట్టుకోకూడదనుకుంటే నాన్నా' మళ్ళీ ఎప్పుడూ ఈ యింటి ఛాయలకు రాకు – అనేసి రఘుపతి యింట్లోకి వెళ్ళిపోయాడు

అశనిపాతంలాంటి ఆ మాటలు తన పితృ హృదయంపై పచ్చుల పిడిబాకుల్లా గుచ్చుకోగా రామస్వామి వెంటనే తేరుకోలేకపోయాడు తన రక్తంలోని రక్తం తన ప్రాణం తన ఊపిరిలో ఊపిరి యివాళ తనను యింట్లోంచి గెంటేస్తూ వుంది భర్త భార్య గర్భంలో పుత్రుడిగా పుడతాడనే మాట సత్యమేనా? రామస్వామి మనసులో యిదో శేష ప్రశ్న

వరండాలోంచి మెల్లగా యింట్లోకి నడిచాడు రామస్వామి ఆ యింట్లో చెక్కమీద పడివున్న పాత గొడుగును చేతికి తీసుకుని, దుమ్ము దులిపాడతడు ఈ ప్రపంచంలో కొంతమంది కొన్ని జడపదార్థాలతో కూడా ఒక అవినాభావ సంబంధం ఏర్పరుచుకుని ఉంటారు రామస్వామికీ ఆ గొడుగుకూ మధ్య అలాంటి సంబంధమే వుంది

రఘూ! కేవలం నేను బతికి వుండడంవల్లే నీకు ఈ బాధ, ఈ కన్నీళ్ళని అంటున్నావు నీ పిచ్చిగానీ నాకింకా జీవమెక్కడ వుందిరా? మీ అమ్మ ఏనాడైతే వల్లకాటికి వెళ్ళిపోయిందో ఆనాడే నేను మానసికంగా చచ్చిపోయాను మీ అమ్మతో పాటే నా జీవమూ వెళ్ళిపోయింది ఇన్నాళ్ళూ ఈ యింట్లో మీ మధ్య వున్నది కేవలం కదులుతున్న ఒక శవం అంతే అంతేరా- కొడుకు వేపు చూసి అన్నాడు రామస్వామి

రఘుపతి బదులు పలకలేదు

ఒరేయ్ 'నావి' అని నేను అనుకున్న వాటినన్నింటినీ ఈ యింట్లోంచి పట్టుకెళ్ళిపొమ్మని చెప్పావు అయితే నాతో పాటు నువ్వూ బయలుదేరు – రామస్వామి అలా అనగానే రఘుపతి తలెత్తి ప్రశ్నార్థకంగా తండ్రివేపు చూశాడు

'ఈ ప్రపంచంలోకి నువ్వు ఎవరికి సంబంధించిన వాడివిగా వచ్చావో చెప్పు 'నావి' అని అనుకునే వాటిలో తండ్రికి సంబంధించిన బిడ్డ వుండడని నువ్వు భావించే పక్షంలో అదిగో ఆ పసివాడు నీకు సంబంధించిన వాడు కాదు వాడిని నేను తీసుకెళ్ళిపోనా మరి – అంటూ తన మనమడి వేపు చేయి చూపెట్టాడు రామస్వామి

రఘుపతి పెదవి విప్పలేదు

'సరే నేను వెళ్ళిపోతున్నాను ఇదిగో ఈ యింట్లోంచి ఈ పాత గొడుగును మాత్రం పట్టుకు పోతున్నాను. ఎందుకో తెలుసా? యిది కాస్త నీడ యిస్తుంది కనుక – అన్నాడు రామస్వామి

ఒక్క క్షణం యిద్దరి నడుమ నిశ్శబ్దం

ఒరేయ్ నీకు గుర్తుండక పోవచ్చు నీ పసితనంలో నువ్వు ఆరో తరగతి చదివే రోజుల్లో 'జనకుని పూజలం గడు ప్రసన్నునిఁ జేయు నతండు పుత్రుడు' అని ఏనుగు లక్ష్మణ కవి అనువదించిన పద్యం నీ నోటికి రాకుండా వుంటే దాన్ని కంఠస్థం చేసుకుని వచ్చేంత వరకు యింట్లోకి రావద్దని నిన్ను యింట్లోంచి గెంటేశాను

రఘుపతికి ఆ సంఘటన గుర్తుకు రాలేదు

తర్వాత ఆ పద్యం నీ నోటికి వచ్చింది నీకు పద్యమైతే వచ్చింది గాని ఆ పద్యంలోని భావం మాత్రం నీ జీవితంలో ఆచరణకి రాలేదు ఆచరణకి వచ్చి వుంటే యిప్పుడు నన్ను యింట్లోంచి గెంటేసేవాడివి కాదు సరే నేను వెళ్ళిపోతున్నాను వెళ్ళే ముందు నీ మంచి కోసం ఒక్క మాట నీ కొడుకు పెరిగి పెద్దవాడయ్యాక వాడు భార్యాలోలుడు కాకుండా చూడు ఈ ఇంటి కోడలి చరిత్ర పునరావృతం కాకుండా జాగ్రత్తపడు

ఆ మాట అనేసి చరచరా యింట్లోంచి వీధిలో కొచ్చి మెల్లగా నడవసాగాడు రామస్వామి ఆ వీధిలోని ఆడవాళ్ళంతా వెళ్ళిపోతున్న రామస్వామి వేపు సానుభూతి నిండిన కళ్ళతో చూడసాగారు మరికొంతమంది అరుంధతి యొక్క గయ్యాళితనం గురించి తండ్రిని యింట్లోంచి వెళ్ళగొట్టిన రఘుపతి నిర్దయ గురించి గుసగుసలాడుకోసాగారు

ఎండ దాటికి తట్టుకోలేక గొడుగును విప్పి, పైకెత్తి పట్టుకున్నాడు రామస్వామి ఆయనకు స్వాభిమానం ఎక్కువ జీవితంలో ఏనాడూ ఆయన తన స్వాభిమానాన్ని చంపుకోలేదు పాతికేళ్ళ క్రితం ఓ ప్రయివేట్ స్కూల్లో రామస్వామి పంతులుగా పనిచేశేవాడు

ఆ స్కూల్ మేనేజ్‌మెంట్‌కూ రామస్వామికీ మధ్య ఏవో గొడవలు వచ్చాయి మేనేజ్‌మెంట్‌కు భయపడుతూ బానిసలా జీవించడం రామస్వామికి యిష్టంలేదు అందుకే స్వాభిమానాన్ని చంపుకోలేక

'వద్దు వద్దు' అంటూ ఎంతో మంది వారించినా వినకుండా పాతికేళ్ళ క్రితమే తను చేస్తున్న ఉద్యోగానికి రాజీనామా యిచ్చేశాడు రామస్వామి

తర్వాత ఏనాడూ ఆయన మళ్ళీ ఉద్యోగ ప్రయత్నం చెయ్యలేదు అప్పటికే వివాహితుడైన రామస్వామి కుటుంబ పోషణ కోసం ప్రయివేట్లు చెప్పడం మొదలుపెట్టాడు ఆ ప్రయివేట్ల ద్వారా ఆయన బాగా సంపాదించాడు ఓ పెంకుటిల్లు కట్టాడు కొడుకు రఘుపతిని చదివించాడు

నాలుగేళ్ళ క్రితం రఘుపతికి ఉద్యోగం రావడంతోటే పెళ్ళి కూడా చేశాడు అరుంధతి కోడలిగా ఆ యింట్లోకి అడుగు పెట్టిన మూడు నెలలు తిరగక ముందే రామస్వామి భార్య కన్నుమూసింది భార్య వియోగంతో ఆయనకు తన రెండు చేతులూ పడిపోయినట్లయింది

అప్పటినుండి రామస్వామి మానసికంగా ఎంతో కృంగిపోయాడు పైగా వృద్ధాప్యం మీద పడుతూ వుంది మూడేళ్ళ క్రితమే ప్రయివేట్లు చెప్పడం కూడా మానేశాడు ఆ కారణంగా ఆ యింటికి ఆదాయం కొంత తగ్గింది ఆ విషయం మనసులో వుంచుకుని కోడలు సాదించడం మొదలు పెట్టింది కొడుకు కూడా తనను విసుక్కోవడం, మందలించడం ప్రారంభించాడు

మెల్లగా నడుస్తున్నాడు రామస్వామి

'అపుత్రస్య గతిర్నాస్తి' అన్నారు అలా అన్నదెవరో కానీ తన కొడుకుల్లాంటి కొడుకులు కూడా ప్రపంచంలో వుంటారని తెలిస్తే బహుశా అలా చెప్పి వుండేవారు కాదేమో పుత్రులు లేనివారికి గతులుంటాయో వుండవో కానీ రఘుపతిలాంటి కొడుకులున్న తనలాంటి తండ్రులకు మాత్రం ఏ గతులూ వుండవు ఈ సత్యానికి తను సజీవ సాక్షి

చచ్చిన తరువాత ఎదురయ్యే 'పున్నామ నరకం' మాట ఎలావున్నా ఆ నరకాన్ని తన పుత్రుడు మాత్రం తనకు ఈ భూతలం మీదే చూపించ గలిగాడు గుణహీనుడైన కొడుకును కన్న తండ్రి కంటే దురదృష్టవంతుడు ఈ లోకంలో మరొకడుండడు అలాంటి కొడుకును కన్న తల్లికంటే గొడ్రాలు కూడా ఈ ప్రపంచంలో మరొకరుండరేమో

రామస్వామి మెల్లగా నడుచుకుంటూ ఆ టౌనుకు పడమటి వేపునున్న బాలాజీ కాలనీ దగ్గర వున్న సెంటర్ దగ్గరకు చేరుకున్నాడు అటూ యిటూ వెళుతున్న వాహనాలతోనూ జనంతోనూ ఆ రోడ్డు చాలా రద్దీగా వుంది ఓ టీ కొట్టు ముందు నిలబడ్డాడు రామస్వామి

దేహము విజ్ఞానము బ్రహ్మోపదేశమిచ్చి
ఇహపరాలు సాదించే హితమిచ్చిన తండ్రిని
కనుగానని కామమున యిలు వెడల నడిపితి
కనిపిస్తే కన్నీళ్ళతో కాళ్ళు కడుగుతా నాన్నా నాన్నా!

అంతులేని పశ్చాత్తాపము అనంతమైన ఆవేదన ఈ రెండింటినీ మేళవించి, మూసపోసినట్లే గొంతులో ధ్వనింపజేస్తున్న ఘంటసాల పాత పాట ఆ టీ కొట్టోని టేప్ రికార్డర్‌లోంచి గట్టిగా విన్పిస్తూ వుంది

తను ఎపుడో పాతికేళ్ళ క్రితం చూసిన పాత సినిమాలోని పాట ఆ పాట వింటూ వుంటే రామస్వామి పెదవుల మీద చిరు దరహాసం పుట్టింది జీవితాలు వేరు, సినిమాలు వేరు

ఇప్పుడు తను దారం తెగిన గాలిపటం ఇప్పుడు

తను జీవితపు చీకటి రహదారిలో ఆత్మీయతాభిమానాల నేత్రాలను పోగొట్టుకున్న అంధుడు ఒంటరి పాంథుడు యింట్లోంచి వచ్చేసిన తను యిప్పుడు ఎక్కడికని వెళ్లాలి? తన గమ్యం ఏదో తనకే తెలియదు

ఆలోచించుకుంటూ ఫుట్‌పాత్‌పై పడమటి వేపుకు నడవసాగాడు రామస్వామి ఆయనకు కుడిచేతి వేపు అయిదడుగుల ఎత్తుగల ఒక పొడవాటి గోడ వుంది ఆ గోడ నిండా రకరకాల నినాదాలు కాలేజీ ఎన్నికల సమయంలో ఓట్ల కోసం రాయబడిన రకరకాల రాతలు

ఉన్నట్టుండి గాలి ఉధృతంగా వీచింది రామస్వామి చేతిలోని గొడుగు ఆ గాలికి హఠాత్తుగా జారి గాలిపటంలా గాల్లోకి ఎగిరిపోయింది రామస్వామి తల పైకెత్తి ఎగిరిపోతున్న గొడుగువేపే కన్నార్పకుండా చూడసాగాడు తారు రోడ్డు పక్కనగల అయిదడుగుల ఎత్తున్న గోడకు అటువేపు వెళ్లి పడిపోయిందా గొడుగు

ఏమాత్రం చెడిపోలేదు అది బాగానే వుంది

అక్కడే నిలబడి చుట్టూ కలయచూశాడు రామస్వామి

అక్కడంతా నిర్మానుష్యంగా వుంది నిశ్శబ్దం ఆ శ్మశాన సామ్రాజ్యాన్ని ఏకఛత్రాధిపత్యంగా ఏలుతూ వుంది అక్కడక్కడా ఎముకలూ, పుర్రెలు అజ్ఞాతలోకానికి వెళ్ళిపోయిన మానవుల అవశేషాలవి

అదిగో అక్కడే సుభద్రను తగులబెట్టింది! తనను ఒంటరివాడిని చేసి అక్కడే కదా సుభద్ర బూడిదగా మారిపోయింది! తన జీవిత భాగస్వామి దేహాన్ని మాయం చేసిన స్థలం అదే గదూ!

కన్నార్పకుండా అటు వేపే చూస్తున్న రామస్వామి వున్నట్టుండి వులిక్కిపడ్డాడు తగ్గు స్వరంతో ఎవరో శోకిస్తున్న చప్పుడు తన చెవుల్ని రిక్కించి జాగ్రత్తగా ఆలకించాడు రామస్వామి

తనది భ్రమకాదు వాస్తవమే యిక్కడ ఈ ప్రదేశంలో ఈ సమయంలో శోకించేదెవరు? అక్కడి నుండి మెల్లగా కొంత ముందుకు నడిచి చటుక్కున

'నమస్కారం మాస్టారూ' అన్నాడు గొంతు పెగల్చుకుంటూ


యివాళ మీ పరీక్షాఫలితాలు వచ్చాయి కదూ? - రామస్వామి అలా అడగ్గానే అవునన్నట్టు తల ఆడించాడా యువకుడు


ఫెయిలైతే మాత్రం యిలా ఏడ్వడమెందుకు బాబూ?

నేను ఫెయిల్ కాలేదు మాస్టారూ! యూనివర్సిటీ ఫస్ట్ వచ్చాను చూడండి - అంటూ ఆ యువకుడు పేపర్ అందుకుని తన నెంబర్ని చూపించడంతో రామస్వామి ఆశ్చర్యపోయాడు

అయితే నువ్వు ఏడుస్తున్నది ?

ఆరేళ్ల క్రితం చనిపోయిన మా నాన్న గుర్తొచ్చాడు నన్ను బాగా చదివించాలని ఆయన ఆశయం నాకు ట్యూషన్స్ పెట్టించేవాడు ఎనిమిదేళ్ల క్రితం నేను మీ దగ్గర ట్యూషన్ చెప్పించుకున్నాను బహుశా మీకు నేను గుర్తుండకపోవచ్చు ఆరేళ్ల క్రితం మరణించిన మా నాన్నను యిదిగో యిక్కడే దహనం చేశారు -





రామస్వామి వెంటనే పరుగులాంటి నడకతో కాస్త ముందుకు నడిచి ఆ గోడ చుట్టూ తిరిగి తన గొడుగు కోసం లోపలికి గబగబా ప్రవేశించాడు వ్యాపార దృక్పథాన్ని జీర్ణింపజేసుకున్న కోలాహల ప్రపంచానికి అతీతంగా వున్న ప్రశాంత ప్రపంచం అది జీవతైలం ఎండిపోయిన దేహాలను తనలో గర్భీకరించుకున్న శ్మశానవాటికది

ఇక్కడ బయటి ప్రపంచంలో లాగా ఏ హడావుడి వుండదు పెలుపల వున్నన్ని పరస్పర విరుద్ధ సిద్ధాంతాలు యిక్కడ వుండవు ఎలాంటి కీచులాటలూ, కుట్రలూ, కుతంత్రాలూ, నిమ్నోన్నతాలూ మచ్చుకయినా యిక్కడ అగుపించవు యిది పక్షపాతం ఎరుగని పవిత్ర భూమి

వల్లకాడు మృతకళేబరాలకు గొప్ప తోడు

శాశ్వత విశ్రాంతి మందిరాల గూడు

దూరంగా ముళ్లపొద దగ్గర పడివున్న గొడుగును చేతిలోకి తీసుకొని గాలికి ఎగిరి వచ్చి పడడంవల్ల అది చెడిపోయిందేమోనని దాని వేపు ఆతృతగా చూశాడు రామస్వామి తన అదృష్టం ఆ గొడుగు

ఆగిపోయాడు రామస్వామి

అక్కడ ఓ ముళ్ల పొదకు అటు వేపు రెండు కాళ్ల మధ్య తలను పెట్టుకుని ఏడుస్తున్న ఓ యువకుడు కన్పించాడాయనకు ఆ యువకుడికి యిరవై ఏళ్ళుంటాయి అతని ముందు ఆవాల్టి న్యూస్ పేపరు వుంది 'బి. యస్సి ఫైనలియర్ వాళ్ల పరీక్షా ఫలితాలు' అని హెడ్ లైనూ ఆ లైన్ క్రింద పాస్ అయినవాళ్ల నంబర్లు వున్నాయి

ఆ అబ్బాయిపై జాలేసింది రామస్వామికి

తనకు తెలుసు సున్నితమయిన మనసుగల విద్యార్థి పరీక్షల్లో ఫెయిలైపోతే తీవ్రమైన తాత్కాలిక వైరాగ్యానికి గురి అవుతాడు బాధని కన్నీళ్ల రూపంలో కుక్కుకుంటాడు ఏడ్వడానికి కూడా స్వేచ్ఛ లేక యిలా ఎవరికీ అగుపించని ప్రదేశంలో ఒంటరిగా కూర్చుని రహస్యంగా ఏడుస్తాడు రామస్వామి తన ముందుకొచ్చి నిలబడినట్టు ఆ యువకుడు గ్రహించలేదు

"బాబూ రామస్వామి అలా అనగానే . ఆ యువకుడు చటుక్కున తలెత్తి చూసి చేతి గుడ్డతో కళ్ళు తుడుచుకుంటూ పైకి లేచి నిలబడి

చేత్తో చూపెట్టాడా యువకుడు

మా అమ్మ నా చిన్నతనంలోనే పోయింది తల్లి లేని లోటు రాకుండా పెంచాడు నాన్న నాకు తెలిసిన ఒకే ఒక దేవుడు మా నాన్న యివాళ నేను యూనివర్సిటీ ప్రథముడిగా పాసయ్యాను కానీ ఈ సంతోషకరమైన వార్తను వినిపించడానికి మా నాన్న లేడు యివాళ నాకు లక్షలకొద్దీ ఆస్తి వుంది కానీ తల్లిదండ్రులను లేని వాడికంటే ఈ ప్రపంచంలో నిర్భాగ్యుడు ఎవరుంటారు చెప్పండి?

రామస్వామి అలాగే తదేకంగా ఆ యువకుడి వేపే చూడసాగాడు ఎప్పుడో చనిపోయిన తన తండ్రి కోసం ఆ తండ్రి బ్రతికి వుంటే బాగుండునని ఏడుస్తున్నాడీ యువకుడు బ్రతికివున్న తండ్రి చావనందుకు, ఆ తండ్రి బ్రతికి వున్నందుకు ఏడుస్తున్నాడు తన కొడుకైన రఘుపతి వీళ్లిద్దరూ ఒకే తరానికి, ఒకే కాలానికి, ఒకే సమాజానికి సంబంధించిన విభిన్నమయిన వ్యక్తులు యిద్దరికీ ఎంత తేడా! పితృ దేవో భవ అని అనుకోగలిగిన ఈ బిడ్డను కన్న తండ్రి ఎంతో అదృష్టవంతుడు అని మనసులో అనుకున్నాడు రామస్వామి □

పాఠకుల శీర్షిక

గర్భస్థ శిశువు చెప్పిన కథలు

కనువిప్పు

భర్త ఆఫీస్‌కి వెళ్లాక, త్వరగా స్నానం చేసి హాస్పిటల్‌కి వెళ్లడానికి ముస్తాబవుతోంది శారద ఇంటికి తాళం వేయబోతూండగా వాకిట్లో రిక్షా ఆగిన చప్పుడయింది అటు తిరిగి చూసింది శారద రిక్షాలోంచి తన ఫ్రెండ్ తనూజ దిగుతోంది వెంటనే వెళ్లి హల్లో తనూజా అంటూ కౌగలించుకుంది వచ్చే ముందు కాస్త ఉత్తరం ముక్క వ్రాసి ఉండకూడదటే, నేను కొంచెం ముందు వెళ్లిపోయినా, నీవు రావడం కొద్ది లేటయినా ఇంట్లో ఉండేదాన్ని కాదు అంది శారద ఆఁ అది సరే ఎక్కడికి వెళ్లబోతున్నావ్ అడిగింది తనూజ చెకప్ చేయించుకోడానికి హాస్పిటల్‌కి వెడుతున్నా అరే ఇక్కడే నుంచోని మాట్లాడుకుంటున్నాం ఇంట్లోకి వెళ్లి తీరిగ్గా ముచ్చటించుకుందాం పద అంటూ శారద ఇంట్లోకి నడిచింది శారదను అనుసరించింది తనూజ కొద్ది సేపటికి కాఫీ కలుపుకొని తనూజకు అందిస్తూ మీ పిల్లల్ని తీసుకు రాలేకపోయావా అనడిగింది శారద కాఫీ కప్పందుకుంటూ పిల్లలిద్దరికీ సెలవులు కదా, మా అమ్మగారింటికెళ్లారు నిన్ను చూసి కూడా చాలా రోజులయింది కదా అందుకే చూసి వెడదామని వచ్చాను అంది తనూజ తనూజ ఎదురుగా కుర్చీలో కూర్చుంది శారద నీకు బాబు కావాలనుకుంటున్నావా లేక పాప కావాలనుకుంటున్నావా అనడిగింది తనూజ నాకు మాత్రం బాబంటే ఇష్టం మావారేమో ఎవరయినా ఫరవా లేదన్నారు అందుకే హాస్పిటల్‌కి వెళ్లి చెకప్ చేయించుకుని పాపయితే అబార్షన్ చేయించుకుందామను కుంటున్నా అంది శారద ఆ మాటలు విన్న తనూజ మనసు గతుక్కుమంది ఏమిటే శారదా నీకేమయినా మతిపోయిందా అసలు నువ్వు ఆలోచించే ఈ నిర్ణయం తీసుకున్నావా ఆవేశంగా అంది తనూజ అవును తనూజా ఈ రోజుల్లో ఏ పేపరులో చూసినా, ఏ పుస్తకం తిరగేసినా, స్త్రీలమీద అత్యాచారాలు హత్యలు, దోపిడీలు దొంగతనాలు ఇవే ఎక్కువగా కనిపిస్తున్నాయ్ పాపయితే ఈ ప్రపంచంలో బ్రతగ్గలుగుతుందా బొంగురు పోయిన కంఠంతో అంది శారద నువ్వు ఇంత పిరికిదానివని అనుకోలేదు శారదా మనం కాలేజీ చదివే రోజుల్లో స్టేజీ ఎక్కి ఆడది అబలకాదు సబల అని ఈనాడు స్త్రీలు అన్ని రంగాలలోనూ ముందంజ వేస్తున్నారు అని సుదీర్ఘ ప్రసంగం ఇచ్చేదానివి ఆ ధైర్యం, ఆ మాటలు ఇప్పుడేమయ్యాయి నాకు మాత్రం ఇద్దరాడ పిల్లలు పుట్టలేదా అయినా నేనేమయినా బాధపడ్డానా ఈ రోజుల్లో కూడా ఆడా మగా తేడా ఏమిటి? స్త్రీలు పురుషులతో పాటే అన్ని రంగాల్లోనూ ముందంజ వేస్తున్నారు అందులోనూ నీకు పెళ్లయిన పదేళ్లకు గర్భం రావడం ఆ గర్భాన్ని నువ్వు చంపుకుంటావా అంటూ తన ధోరణిలో మాట్లాడింది తనూజ ఆలోచించవే శారదా నా మాటల్లో ఏమాత్రం నిజం ఉన్నా ఆడ-మగ అనే తేడా చూడకు అని చెప్పింది తనూజ తనూజ అన్న మాటలు పదే పదే గుర్తుకొచ్చాయి శారదకు అవును తనూజ అన్న మాటల్లో నిజం లేకపోలేదు పాపయినా బాబయినా ఒకటే ఒకవేళ పాపయితే గర్భం తీయించేసుకుంటే, మళ్లీ బాబు పుడతాడని కాని, గర్భం వస్తుందని కానీ నమ్మకమేముంది అందుకే ఎవరయినా ఒకటే అనుకుంది శారద తనూజా నా కళ్లు తెరిపించావు, చదువుకుని ఉండి కూడా ఆడ - మగ ఒకటే అని తెలుసుకోలేని నాకు కనువిప్పు కలిగించావు నీ మేలు మర్చిపోలేను తనూజా కృతజ్ఞతాపూర్వకంగా అంది శారద లేదు శారదా నీవన్న మాటలే నీకు గుర్తు చేశాను అంతే అని చెప్పి శారదలో వచ్చిన మార్పుకు మనసులో ఎంతో ఆనందించింది తనూజ సాయంత్రం మావారు రాగానేనాకూ పాపయినా బాబయినా ఒకటేనని చెప్పేస్తా అంది శారద నిజంగా అంతటి మార్పు శారదలో కలిగినందుకు ఎవరయినా సంతోషించకుండా ఉందరు కదా


- రావెళ్ళ శ్రీనివాసరావు,
బలిజేపల్లి (గుంటూరు)

* * *

అమ్మా నాకు ప్రాణం పోయమ్మా

మంజుల చదువుకొన్నది పట్టణంలో కాపురం ఉంటున్నది అయినా ఆమె మనస్సు మటుకు మూర్ఖముగా ఆలోచిస్తుంది ఏమండి నేను ఈ రోజు డాక్టరు దగ్గరకెళ్లి యస్ డి టి చేయించుకున్నానండి ఆడపిల్ల అని చెప్పేరు అంటూ భర్తతో చెప్పింది మంజుల అయితే మనకి పాపాయి పుట్టబోతుందన్న మాట అని అంటున్న భర్తతో ఏమండి నేను అబార్షను చేయించుకుంటాను నాకు ఆడపిల్ల ఇష్టం లేదండి అని చెప్పి భర్త పిలుస్తున్నా వినిపించుకోకుండా అక్కడ నుండి వెళ్లిపోయింది


ఆ రోజు ఇద్దరు భోజనం చేయకుండా ఎవరి మటుకు వాళ్లు పడుకున్నారు అర్ధ రాత్రి అయిన తరువాత ఎవరో పిలిచినట్టు అయితే త్రుళ్లిపడి లేచింది మంజుల పిలిచింది ఎవరా అని చుట్టూ చూసి ఎవరు కనిపించకపోతే మరల పడుకున్నది అమ్మా అని మరల వినిపించటంతో ఎవరు అంటూ మళ్లీ లేచి మంచంపై కూర్చుంది అమ్మా నేనమ్మా నీ గర్భంలో ఉన్న పాపని అంటూ దీనంగా ఏడుస్తుంది అప్పుడు మంజుల హృదయం మాతృత్వంతో కరిగిపోయింది ఎందుకు పాపా ఏడుస్తున్నావు అని అడిగింది అమ్మా నన్ను చంపకమ్మ నాకు ప్రాణం పోయమ్మ నేను మీకు బరువు కాకుండా బుద్ధిగా చదువుకొని డాక్టరుని అవుతాను మిమ్మల్ని పువ్వుల్లో పెట్టుకొని చూసుకుంటాను అని





ఏడుస్తూ చెప్పుతున్న పాప మాటలకి మంజుల మనస్సు మంచులా కరిగిపోయింది తాను కూడా వెక్కి వెక్కి ఏడుస్తూ తన ప్రక్కనే పడుకున్న భర్తని లేపి పాప చెప్పిన మాటలన్ని భర్తతో చెప్పింది భార్యలో వచ్చిన మార్పుకి కృష్ణ ఆశ్చర్యముతో ఆమెని అక్కున చేర్చుకొని హాయిగా నిద్రపోయాడు భార్య మనస్సు మారినందుకు కృష్ణ ఎంతగానో సంతోషించేడు.

ఆ అమ్మాయే డాక్టరు ఉమాదేవి అయి పేద ప్రజలకి సేవ చేస్తుంటే చూసిన ఆ దంపతుల ఆనందానికి అవధులే లేవు మంజుల తన తప్పుకి



బాధపడుతూ భర్తని క్షమించమంటుంది

-అడపా శ్రీనివాసరావు,
అక్కయ్యపాలెం, విశాఖపట్నం

* * *

కొడుకుల కేమాత్రం తీసి పోను

"అమ్మా అమ్మా అన్న పిలుపుకు నిద్రమత్తులో వున్న స్వాతికి మెలుకూ వచ్చి, కళ్ళు తెరచి గదంతా చూసింది అవతలిమంచం మీద పడుకున్న రవీంద్ర, గాఢనిద్రలో వున్నట్టు గుర్తుగా వుండుండి సన్నగా గురక విన్పిస్తుంది. కూజాలో నీళ్ళు గ్లాసులోకి వంచుకు తాగొచ్చి, మంచం వెనక పక్కగా రెండు దిండ్లు నిలవేసి వాటిని ఆనుకుని ఆలోచిస్తూ కూర్చున్నది 'అమ్మా, నేనమ్మా, నీ కడుపులో పెరుగుతున్న పసి కందును స్వాతి పులిక్కిపడి, పొట్టను తన రెండు చేతులతో మృదువుగా సవరించుకుంటూ, నువ్వాతల్లీ ఇప్పుడు మాట్లాడిన చిలక పలుకులు నీవేనాతల్లీ' అన్నది ఆ, నేనేనమ్మా మాట్లాడేది అది సరేగానీ, నాన్న రేపో, మాపో నిన్ను హాస్పటల్‌కు తీసుకెళ్ళి అబార్షన్ చేయిస్తాను ఆడపిల్ల పుట్టటం నాకిష్టం లేదు' అనటం నువ్వేమో, నాన్న రెండు చేతులూ పట్టుకుని, కన్నీళ్ళు కారుస్తూ, ఆపని మాత్రం చేయవద్దండీ అంటూ ప్రాధేయ పడటం, అంతా నేను వింటూనే వున్నానమ్మా ఆడవాళ్ళు ఎందులో తీసిపోయారని, పుట్టుక నుంచీ గూడా వాళ్ళపై ఇంత చులకన భావం కొడుకులున్న తల్లి, దండ్రులను, కోడళ్ళూ, కొడుకులూ పెట్టే బాధలెన్నో ఈనాడు చూట్టంలేదా? అసలు ఎక్కడిదాకానో ఎందుకు, నాన్న, బాబాయి, వీళ్ళిద్దరూ నానమ్మను, తాతను యే మాత్రం బాగా చూస్తున్నారు 'యేనాడన్నా వాళ్ళ దగ్గరి కెళ్ళి మంచి చెడ్డలు తెల్సుకుంటున్నారా, ఇద్దర్నీ వూళ్ళో వున్న అత్తయ్య కంటికి రెప్పల్లా చూసుకోవటం నీకు తెల్సుగదా? కొడుకులు పుట్టి రేపు నాన్నకు ఇదే గతి పట్టిన్నాడు తెలుస్తుంది అమ్మా! నువ్వు మటుకు ఈ విషయంలో గుండె నిబ్బరంగా వుండి నాకు జన్మనివ్వమని చేతులెత్తి నమస్కరిస్తున్నాను



నన్ను జాగ్రత్తగా యీ నాలుగు నెల్లు కాపాడి, నువ్వు భూమ్మీదకి తీసుకొస్తే నిన్నూ, నాన్ననూ కొడుకులకేమాత్రం తీసిపోకుండా మిమ్మల్ని చూసుకుంటాన్నేను అన్నది పాప దృఢనిశ్చయాని కొచ్చిన స్వాతి బుగ్గలపై జారుతున్న కన్నీళ్ళు చీర కొంగుతో అద్దు కొంటూ అలాగే నమ్మా నాచిట్టితల్లికి, యే అపధా రానివ్వను అనుకుంటూ పక్క మీద వొరిగిన కొద్ది సేపటికి నిద్రపట్టేసింది స్వాతికి-

–గంగరాజు సుబ్బలక్ష్మి,
ఒంగోలు □

ఈ శీర్షికని ఇంతటితో ఆపి వేస్తున్నాము –సం



చేరువ

కె.వి.యస్.వర్మ

పరుగు పరుగున ఇంటికొచ్చాడు కుమార్ పుస్తకాల సంచీ గూట్లో పెట్టి,

అమ్మా, అన్నం పెట్టు అన్నాడు

శాంతమ్మ వంటింట్లోంచి ముందు గదిలోకొచ్చి, దుమ్ము పట్టిన మనవడి కాళ్ల వంక చూస్తూ

ముందు కాళ్లు కడుక్కునిరా ఈలోగా అన్నం వడ్డిస్తాను అంది

బేగా పెట్టమ్మా అని కుమార్ పెరట్లోకెళ్లాడు

చెంబుతో నీళ్లు తీసుకుని కాళ్లు, చేతులూ కడుక్కున్నాడు

ఇంతలో శాంతమ్మ అన్నం వడ్డించింది కుమార్, కంచం ముందు కూర్చుని అన్నంలో కూర కలుపుకుంటూ,

అమ్మా, ఇవేళ మా బడిలో 'లవకుశ' సినిమా చూపించారు బలే బాగుంది అన్నాడు

ముందు అన్నం తినరా తర్వాత కబుర్లు చెబుదువుగాని అంది శాంతమ్మ

అన్నం ముద్ద నోట్లో పెట్టుకొని తింటూ, సినిమా, సినిమా కథ ఎంత వేగిరం చెప్పేద్దామా అన్న ఆత్రుతలో వున్నాడు కుమార్

గబగబా ఎవరో తరుముతున్నట్టు అన్నం తింటున్న కుమార్‌ను చూస్తూ

వీడెంత చురుకో, ఆడేటప్పుడు ఆడుకుంటాడు చదివేటప్పుడు చదువుకుంటాడు అనుకుంది శాంతమ్మ అభిమానంగా, ప్రేమగా

చిన్నప్పుడు రాజారావు వీడంత చురుకుగా వుండేవాడు కాదు చాలా నెమ్మది ఆటలు పెద్దగా ఆడేవాడు కాదు ఎప్పుడూ పుస్తకాలు చదువుకుంటూనే వుండేవాడు చదివిన చదువు వృథాగా పోలేదు మంచి ఉద్యోగమే వచ్చింది

'అమ్మా కుశలవులు నా అంతే వున్నారు అయితేనేం! రాముడితో ఎంత బాగా యుద్ధం చేశారో తెలుసా? పాటలు కూడా బలేగా పాడారు"

కుమార్ మాటలకు ఆలోచన్ల నుంచి బయట పడింది శాంతమ్మ

ఆ కథ నాకూ తెలుసులేరా చిరునవ్వుతో అంది

ఆ సినిమా నువ్వెప్పుడు చూశావు?'

సినిమా చూడలేదు అయినా నాకా కథ తెలుసు '

కథ చెప్పడానికి కుదరక పోవటంతో కుమార్ నీరసపడిపోయాడు అన్నం తిని లేచాడు

ఒరే ఇవేళ 'మీ నాన్న పట్నం నుంచి వస్తున్నాడురా అంది శాంతమ్మ

వాడి మొహంమీద అకస్మాత్తుగా అనుకోని ఓ నీడ పడింది 'అలాగా' అన్నట్టు చూసి, ఆడుకోడానికి బయటకు పరుగెత్తాడు

కంచం కడుగుతూ రుక్మిణీ ఎక్కడ పెత్తనాలు చేస్తోందో, తను కూడా వచ్చేస్తే ఇద్దరం భోం చేయవచ్చును అనుకుంది శాంతమ్మ

అంతలోనే రుక్మిణి వచ్చింది

ఎక్కడికి పోయావే, అన్నం వడ్డించనా అంది శాంతమ్మ కంచం దులుపుతూ

ఇంకా వద్దమ్మా అన్నయ్య వచ్చాక ఇద్దరం తింటాం నువ్వు తినేసెయ్

మీ అన్నయ్య ఏ రాత్రికొస్తాడో? అప్పటిదాకా ఎందుకు కూచోడం నువ్వు కూడా తినేసెయ్ అని శాంతమ్మ ఇద్దరికీ అన్నం వడ్డించింది

కొంత సేపటికి కుమార్ ఇంట్లోకి వచ్చాడు భోజనం చేస్తున్న రుక్మిణి ముందు కూర్చుని,

అత్తా ఇవాళ మా బడిలో సినిమా చూశానోచ్ అన్నాడు

ఏం సిన్మారా

లవకుశ

ఆ సిన్మా నేనెప్పుడో చూశానోచ్ అంది రుక్మిణి

అన్నీ అబద్ధాలు మనూర్లో సినిమాహాలు లేదుగా

'మనూర్లో లేకపోతే పట్నంలో వుందిగా మీ నాన్నా, అమ్మా, నేనూ ఆ సిన్మా చూశాం నువ్వప్పటికి పుట్టనే లేదు

అమ్మా, 'లవకుశ' సినిమా చూడలేదన్నావేం

అబ్బబ్బ నీతో అంతా గొడవేరా 'అమ్మ' అంటే పట్నంలో వున్న మీ అమ్మ అన్న మాట నువ్వేమో అమ్మనూ అమ్మే అంటావు నాన్నమ్మనూ అమ్మే అంటావు అంది రుక్మిణి కల్పించుకుంటూ

నిన్ను చూసే వాడలా పిలుస్తున్నాడు అంది శాంతమ్మ ఎడం చేత్తో కుమార్ తల నిమురుతూ

నిద్రొస్తోంది రామ్మా పడుకుందాం' అన్నాడు కుమార్ ఆమె చెయ్యి పట్టి లాగుతూ

నువ్వు పడుకో నాన్న వచ్చాక నేను పడుకుంటాను అని కుమార్‌ను మంచంమీద పడుకోబెట్టి, దుప్పటి కప్పింది

కుమార్ కబుర్లు చెబుతూ నిద్రపోయాడు ఓ అర గంటకు రాజారావు వచ్చాడు

కాళ్లూ చేతులూ కడుక్కుని కంచం ముందు కూర్చుంటూ,

'అమ్మా ఒంట్లో బావుంటుందా" అడిగాడు రాజారావు

ఏం బాగులేరా? రుక్మిణి పెళ్లయ్యే వరకూ మనసు స్థిమితపడదు. కోడలు పద్మ కులాసాగా వుందా"

"కులాసాగానే వుంది" అని, "కుమార్ ఏడీ' అన్నాడు రాజారావు

ఇప్పుడే పడుకున్నాడు లేపనా

వద్దులే నిద్రపోనీ అని చెల్లెలితోనూ, తల్లితోనూ కబుర్లు చెబుతూ భోజనం చేశాడు

పెరట్లోకి వెళ్లి చెయ్యి కడుక్కుని, తువాలుతో తుడుచుకుంటూ,

అమ్మా, రేపు కుమార్‌ను పట్నం తీసుకుపోతాను పద్మ కూడా వాణ్ణి చూడాలంటోంది ఈ వేసవుల్లో ఇంకెలానూ వాణ్ణి అక్కడి స్కూల్లో వేయాలి కదా, కాస్త అలవాటు అవుతుంది కూడాను అన్నాడు రాజారావు

అలాగేలేరా వుత్తరం రాశావు కదా వాడి బట్టలన్నీ పెట్టెలో సర్ది వుంచాను అంది శాంతమ్మ

తర్వాత, ఆమె కుమార్‌ను పక్కకు జరిపి, తనూ పడుకుంది రేపు కుమార్ పట్నం వెళ్లిపోతాడంటే ఆమెకేదో దిగులుగా వుంది కుమార్‌ను దగ్గరకు తీసుకుని, నుదుటి మీద ముద్దు పెట్టుకుంది

మూడేళ్ల వయస్సప్పుడు కుమార్‌ను తన దగ్గరుంచారు వాడికిప్పుడు తొమ్మిదేళ్లు నిండుతున్నాయి

కుమార్ పట్నం వెళ్లిపోతే తనకేమి తోచదు వాడి అల్లరితో, కబుర్లతో ఇన్నాళ్లూ ఇల్లు కళకళలాడుతూ వుంది రేపట్నుంచి బోసిపోతుంది

నిజానికి కొడుకు రాజారావు కంటే కుమార్‌నే తను ఎంతో జాగ్రత్తగా పెంచింది కుమార్‌కు కాస్త ఒళ్లు వెచ్చబడితే చాలు తనెంతో కంగారు పడి పోయేది

రెండేళ్ల క్రితం ఓ రోజున కుమార్ పొద్దుపోయినా ఇంటికి రాలేదు తనెంతో కంగారు పడిపోయింది అన్ని ఇళ్లూ వెదికింది కనిపించలేదు తనకు ఏడుపొచ్చేసింది అమ్మా కుమార్ ఏడీ అని రాజారావు అడిగితే తనేం సమాధానం చెప్పాలి? అనుకుంటూ వెక్కి వెక్కి ఏడ్చింది

ఆ రాత్రి ఏడున్నర గంటలకు కుమార్ ఇంటికొచ్చాడు వాణ్ణి చూడగానే మొదట ఎంతో ఆనందం కలిగింది తర్వాత కోపం వచ్చేసింది ఇంతసేపూ ఎక్కడున్నావని అడిగింది వెంకు బాబాయితో పొలం వెళ్లానని చెప్పాడు. 'చెప్పా పెట్టకుండా అలా వెళ్లొచ్చా' అంటూ వాడి తల మీద రెండు మొట్టికాయ లేసింది కుమార్ ఇంటి పెంకులెగిరిపోయేలా ఏడుపు మొదలెట్టాడు మళ్లీ వాణ్ణి బుజ్జగించేటప్పటికి తల ప్రాణం తోకకు వచ్చింది

శాంతమ్మ పక్కకు ఒత్తిగిల్లి, కుమార్ తల నిమిరింది కుర్ర వెధవ ఎన్ని కబుర్లు చెబుతాడో?

మాటకు మాట ఎంతబేగా అనేస్తాడో!

మొన్న ఎండలో ఆటలాడుతూంటే ఆటలు చాల్లే ఇక లోపలికి రా ఎండలో అలా ఆటలాడితే కాకిలా నల్లబడిపోతావ్ అంది తను అంతే వెంటనే కావ్ కావ్ కావ్ అంటూ అరుస్తూ! గెంతుతూ ఇంట్లోకొచ్చి తనను చుట్టేసుకున్నాడు వాడి చేష్టలకు వచ్చే నవ్వును ఆపుకోవడం కష్టమయ్యింది

కుమార్ లేకుండా తనీ ఇంట్లో మసలగలదా? వాడు మాత్రం తనను విడిచి వుండగలడా? కొన్ని రోజులు బెంగపెట్టుకున్నా తల్లి ప్రేమలో తనను మరచిపోతాడు ఇలా అనుకోగానే ఆమె గుండెల్లో ఏదో గుచ్చుకున్నట్లనిపించింది

ఓ నిట్టూర్పు విడిచి, కళ్ళు మూసుకుంది

* * * * * * *

ఉదయం ఏడు గంటలు ఇంకా చలి తగ్గలేదు

రాజారావు కాఫీ తాగుతూ, అటుగా పోతున్న కుమార్‌ను ఇలా రా అని ప్రేమగా పిలిచాడు

కుమార్ తండ్రి వంక ఓసారి చూసి వంట గదిలోకి పారిపోయాడు

రాజారావు మనసు చివుక్కుమంది

కాఫీ గ్లాసు వంట గదిలో పెడుతూ,

కుమార్ సాయంత్రం బస్సులో పట్నం వెళ్దాం వస్తావా అన్నాడు రాజారావు కొడుకుతో

రాను అన్నట్టు తల అడ్డంగా వూపాడు కుమార్

వెళ్ళమ్మా మీ అమ్మకు నిన్ను చూడాలని వుందట అంది శాంతమ్మ కుమార్ గెడ్డం పట్టుకుని

వాడు మాట్లాడలేదు

ఆ పగలంతా కుమార్ తండ్రిని తప్పుకుని తిరిగాడు రోజా రుక్మిణి కూడా కూడా తిరిగేవాడల్లా ఆమె రాజారావుతో కబుర్లు చెబుతూ వుండడంతో ఆ ఛాయలకే పోలేదు

మధ్యాహ్నం రెండు గంటలయింది ఎండ వెచ్చ



విచ్చుగా వుంది చెల్లెలితో కబుర్లు చెబుతున్న రాజారావు తన ముందు నుంచి వెళ్తున్న కుమార్‌ను చూసి, బలవంతంగా పట్టుకుని ముద్దు పెట్టుకున్నాడు

కుమార్ ఏడుపు మొహం పెట్టి, తండ్రి చేతుల్ని వదిలించుకోబోయాడు

రాజారావు గట్టిగా పట్టుకుని,

మనం వూరెళ్లాక అక్కడ నీకు మంచి సినిమాలు చూపిస్తాను జూకి తీసుకెళ్తాను అన్నాడు

నేను నీతో రాను అన్నాడు కుమార్

రాజారావుకు కోపం వచ్చింది

బతిమాలుతుంటే మరీ గీర చేస్తున్నావేమిటి' అని ఓ డిప్పకాయ వేశాడు

కుమార్ బేర్‌మంటూ లాగు తడిపేసుకున్నాడు

లేదు లేరా' అంటూ శాంతమ్మ మనవణ్ణి దగ్గరకు తీసుకుని అలా బయపెట్టేయకు అని కొడుకును మందలించింది

రాజారావు మొహం గంటు పెట్టుకుని వెళ్లి మధ్య గదిలో మంచంమీద పడుకున్నాడు చిన్న కునుకు తీసి లేచేసరికి నాలుగు గంటలయింది

శీతగాలి మెల్లిగా మొదలవుతోంది

"అమ్మా కుమార్‌ను పిలు బస్ వచ్చే వేళయింది అన్నాడు రాజారావు

శాంతమ్మ వీధిలోకెళ్లింది కొందరు పిల్లలు 'కబడ్డీ ఆడుతున్నారు వాళ్లలో కుమార్ లేడు దాంతో శాంతమ్మ ఇంటికి తిరిగొచ్చి,

రుక్మిణీ' బాబాయి గారింట్లో వున్నాడేమో వెళ్లి చూడు అంది

రుక్మిణి అద్దం దగ్గరకెళ్లి, ముంగురులు సవరించుకుని దువ్వెనతో తల చెక్కుకుని బయల్దేరింది

ప్రయాణానికి అంతా తయారై కుమార్ కోసం ఎదురు చూస్తున్నాడు రాజారావు

పది నిముషాలయినా రుక్మిణి తిరిగిరాలేదు

ఇంతలో బస్సు వచ్చేసింది రాజారావుకేమీ పాలుపోలేదు కుమార్ కోసం వీధి అరుగు మీద నిలబడి చూశాడు రుక్మిణి గబగబా నడిచి వస్తోంది పక్కన కుమార్ లేడు

ఇంటిముందుకొచ్చిన బస్సు ఆపుజేసి,

చేరువ

అమ్మా, వెళ్లొస్తాను ఇవేళ కూడా వుండడానికి నాకు సెలవు లేదు నువ్వు మరీ గారం పెట్టినట్టున్నావ్ కుమార్ భయం, భక్తి లేకుండా తయారయ్యాడు అని విసుగ్గా అనేసి రాజారావు బస్సెక్కేసాడు

బస్సు కదిలింది

పద్మను అడిగినట్టు చెప్పు అని అరిచింది శాంతమ్మ

ఎదురుగా నడిచి వస్తున్న రుక్మిణికి టాటా చెప్పాడు రాజారావు, దుమ్ము రేపుకుంటూ బస్సు వూరు దాటింది

రాజారావు సీటుకు జేరబడి కళ్లు మూసుకున్నాడు.

పద్మ ఆదిలోనే చెప్పింది – కుమార్‌ను తన తల్లి దగ్గర వుంచొద్దని 'వాడిని చూడకపోతే నేనుండలేను పోనీ నేను వుద్యోగం మానేస్తాను లేదా ఆయాను పెడదాం కుమార్‌ను చూడడానికి" అంది పద్మ

పోనీ అమ్మనూ, చెల్లినీ పట్నం తీసుకొచ్చేస్తే "

పద్మా, తనూ లెక్క వేశారు ఖర్చు రెట్టింపయ్యేలా వుంది కానీ, పద్మా, తనూ ఆఫీసులకు వెళ్లిపోతే కుమార్‌ను చూసే వాళ్లుండరు ఆమె ఉద్యోగం మానేస్తే ఇంటి కోసం చేసిన అప్పు తీర్చడం కష్టమే కాదు, అసాధ్యం కూడా ఇలా ఆలోచించి కుమార్‌ను తనే తల్లి దగ్గరకు తీసుకొచ్చి వుంచేడు

కేవలం కుటుంబం గడవడానికే అయితే తనొక్కడూ ఉద్యోగం చేస్తే చాలును చెల్లెలి పెళ్లి చెయ్యాల్సిన బాధ్యత తనపై వుంది

ఇప్పుడైతే కుమార్ పెద్దాడయ్యాడు కాబట్టి స్కూల్లో దిగబెట్టి ఆఫీసు నుంచి వచ్చేటప్పుడు తనే తీసుకు రావచ్చు

కుమార్ అయిదో తరగతి పరీక్షలు రాస్తాడు ఆ వూళ్లో హైస్కూలు లేదు ఈ వేసవుల్లో పట్నం తీసుకొచ్చి హైస్కూల్లో చేర్చక ఎలానూ తప్పదు అందుకు అలవాటు చేద్దామని ప్రయత్నం చేస్తే, వాడేమో తనను పరాయివాణ్ణి చూస్తున్నట్టు చూస్తున్నాడు

ఇప్పుడేం చేయాలి?

కుమార్‌ను తల్లి దగ్గరుంచి తప్పు చేసేనేమో? కొడుకు నుంచి పొందాల్సిన ఆనందం తాము కొంత కోల్పోయినట్టే తల్లిదండ్రుల క్రమశిక్షణను వాడూ కొంత పోగొట్టుకున్నాడు ఇలా కొంత నష్టపోయినా రుక్మిణి పెళ్లికి కావలసిన డబ్బును తను సమకూర్చగలిగాడు సంబంధాలు చూస్తున్నారు మంచి సంబంధం దొరికితే ఆమె పెళ్లి జరిగిపోతుంది

ఓ సమస్య తీరబోతోంటే కుమార్ మరో సమస్యగా తయారయ్యాడు కుమార్‌ను తమతో వుంచుకోవాలంటే ఇంక ఒక్కటే మార్గం పద్మ చేత ఓ నెల రోజులు శెలవు పెట్టించి తమ వూరు పంపాలి పద్మతో చనువు పెరిగితే తప్ప కుమార్ అక్కడ నుంచి కదలడు–

ఇలా అనుకున్నాక రాజారావు మనసు శాంతించింది

* * * * * * *

చీకట్లు చుట్టుముట్టాయి

శాంతమ్మ వీధి అరుగు మీద కూర్చుని కుమార్ కోసం ఎదురు చూస్తోంది రుక్మిణి కుమార్‌ను వెదకడానికి మళ్లీ వెళ్లి ఇంకా తిరిగి రాలేదు

శాంతమ్మ దీపం వెలిగిద్దామనుకుంది లేవ బుద్ధి కాలేదు ఇంతలో తన చీర కుచ్చిళ్లు ఎవరో లాగుతున్నట్టనిపించి, తల వంచి మెట్ల మీదకి చూసింది

కుమార్ మోకాళ్ల మీద ఒంగుని వున్నవాడల్లా, బొయ్' అన్నాడు నాన్నమ్మను హడలించుతూ


వెధవ పిల్లోడా ఇంతసేపూ ఎక్కడికి పోయావురా? మీ నాన్న నీ కోసం చూసి చూసి పట్నం వెళ్లిపోయాడు అంది శాంతమ్మ కోపంగా


పీడా పోయింది నేను నీ దగ్గరే వుంటానుగా ఇంచక్కా అన్నాడు కుమార్ అరుగు మీదకొచ్చి నాన్నమ్మ ఒళ్లో తల పెట్టుకుంటూ

ఇన్నాళ్లూ మనసులో దొలుస్తున్న ఓ సమస్య శాంతమ్మకు తొలగిపోయింది

రుక్మిణి పెళ్లి అయిపోతే, తన బవిష్యత్ ఏమిటా అని శాంతమ్మ అప్పుడప్పుడూ బెంగపడేది ఈ వరసను కుమార్ కోసమైనా కొడుకు తనను పట్నం తీసుకుపోక తప్పదు అనుకుంది శాంతమ్మ మనవడి తల నిమురుతూ నిశ్చింతగా □







Ours is a land of visions.



Only, some of us can't see it.

India. The land of diverse cultures Rich, varied traditions But there are 11 million people who can't see the beauty and wonder of this land. They suffer from cataract. They live in a world that grows darker day by day. And 2 million are added to this number every year.

We, at LKS, take care of over 45,000 people's eyes every year. People of all communities, people from different walks of life. During 1986 alone, we have operated upon 1600 cataract patients and have been able to make 25 villages cataract-free. But still a lot needs to be done.

And you can help...

As little as Rs. 100 from you can enable us to perform a cataract operation and clear the darkness from someone's life.

Help us, to help them.

Lok Kalyan Samiti

A voluntary, non-political, non-profit, health and family welfare organisation.

Set your sights on the nearly blind. Give.

To
The General Secretary
Lok Kalyan Samiti,
Sucheta Bhavan,
11-A, Vishnu Digambar Marg,
New Delhi-110 002.

For Rs. 100 per cataract operation, I would like to sponsor:

- 1 operation
- 2 operations
- 4 operations
- 6 operations
- 12 operations

Payable
- yearly
- half yearly
- quarterly
- bi-monthly
- monthly

I am enclosing herein a crossed cheque/demand draft in favour of "Lok Kalyan Samiti" for Rs. ______

Please send me details with photograph/s of the person/s I am sponsoring

Name ______ Age ______

Address ______

Tel ______ Profession : ______

Date of birth Day ______ Month ______ Year ______

Marital Status

If married, date of marriage Day ______ Month ______ Year ______

Income tax exemption under Section 80G of the Income Tax Act.

LINTAS/D/LKS 4254



దూరదర్శనం

లత

స్వరరాగ సుధ

ధారావాహికం అంటారు ఎనౌన్సర్లు అది సీరియల్ నాటిక కాదు అంతగా అనాలంటే స్వరరాగ సుధ ఆరోరాగం ఎంటారు అనవచ్చును.

కానడ. ఖరహర ప్రియజన్యం– మురళీ కంఠ స్వరంలో అది మనోహర పాంచజన్యం– అందులో పురందరదాసు కీర్తన– ఆయన తెలుగన్నదలో వ్రాశారు అందుకే మురళీగారి పాడటం తీరులో మనకి అర్థం బోధపడుతున్నది పోతనలో నాగయ్యగారు పాడిన పావన గుణరామా

శివశంకరీ అనే గొప్ప పాట కానడరాగం– అది భక్తి గీతాలకి పెట్టింది పేరు– ఈ కార్యక్రమం వారం వారం కొత్తరాగాల్నీ అనురాగాల్నీ రుచి చూపిస్తున్నది

ఆడపిల్ల– అద్దె కొంప

నాటిక– రచన లక్ష్మీ శ్రీనివాస్

అద్దె గదికోసం బ్రహ్మచారినని ఒకరితో నూ పిల్లల తండ్రినని ఒకరితోనూ చెప్పిన బ్రహ్మచారి గదికి మరదలు వనజ వస్తుంది ఇది హాస్యనాటికల్లో ఉంది

మంచి సినిమాలు ఢిల్లీ మనకెందుకు ఇవ్వటంలేదు? ఈ విషయంలో ఏ మేధావీ, ఏ పార్లమెంటు మెంబరూ అవమానం అనుకోవటంలేదా? పంజాబు సమస్య మీద మాట్లాడిన అన్నగారు ఆరుకోట్ల ఆంధ్రులూ మంచి సినిమాలు చూస్తే గతంలో తన నటనని కాదంటారని భయపడుతున్నారా? స్వయంవరం ఇవ్వాళ సినిమా బాగుంటుంది. అసలు మండీ హవుస్ ఉద్దేశ్య మేమిటి? ఏమిటి? అసలు సంగతేమిటి?

వెన్నెల వేట

నాటిక– నిర్మాత కందనాతి చెన్నారెడ్డి రచన యర్రంశెట్టి శాయి రచనా డైలాగులూ బాగానే ఉన్నాయి గాని మేధావులైన పత్రికా సంపాదకులూ ఉపసంపాదకులూ వెన్నెల వేటలో పడినా కొంచం గుట్టుగా ఉంటారేమో ? అలాగే సన్మానం పోనీ స్వంత డబ్బుతో చేయించుకొంటున్న లోటి సబ్ ఎడిటర్ని టేప్ రికార్డర్ ద్వారా బ్లాక్ మెయిల్ చేసే ఎడిటర్లు – ప్రియురాలి ఎడ్రసు చెపితే ఏడాది పాటు కవితల్ని ఊరికే వేసే సబ్ ఎడిటర్లు – బావమరిదికి లోను ఇప్పిస్తాడు కనక బాంకాయన భార్య కవితలు నెలల తరబడి ప్రచురించే సంపాదకులూ ఉన్నారా? పత్రికా రంగం చెడిపోయిందా? విమర్శిస్తే శాయి బాధ పడతాడు – విమర్శించకుండా ఉండలేని నాటికలు వ్రాస్తాడు – అయినా ఇది ఏదో పత్రికలో సీరియల్‌గా వచ్చినట్లు గుర్తు – అమ్మాయి – ఓ అమ్మాయి అన్న పేరేనా? భవానీ అనే పత్రికా రచయిత ఆ నవలలో ఉన్నట్లు గుర్తు ఏమైనా పత్రికల వాళ్ళు పనికి మాలిన వాళ్ళని వ్రాస్తే అది అతని ఇష్టం టైటల్‌గా బాగుంది – పత్రికల వాళ్ళు రచయితలకి వర్గ శత్రువులు లాగా ఉన్నారు పాపం క్షమించుగాక. సోదరుడు శాయి నాకు శత్రువు కాదు ఆ విషయం అతనికీ తెలుసు విమర్శ వలన రచన పదును తేలుతుంది కథలు చెప్పి బాధ పడరాదు శాయి సోదరా

'వెన్నెలవేట'లో అడబాల, సాయిచంద్, రూప



వార్తలు

చాలా రోజులకి చెన్నారెడ్డిగారు వార్తల్లో వినవచ్చారు క్రిష్ణాజలాన్ని రాజధానీ నగరానికి ఇచ్చేకన్నా గోదావరీ జలాలు భద్రాద్రి దగ్గర నుంచి తేలిగ్గా తీసుకోవచ్చును అలాగే పంజాబులో రాష్ట్రపతిపాలన ఉచితమని శ్రీ చెన్నారెడ్డి అన్నారు అన్నమాచార్య ఉత్సవాల్లో శోభారాజు పాట నిన్న ఏన్నాము వార్తల్లో ఒక బిట్ చూపించారు శోభారాజు పాట బాగుంది కాని కళ్ళు మూసుకొని మొగం చిట్లించుకొంటూ పాడుతుంది ఎందుకో? అది మంచి అలవాటు కాదు గాయకులకు అది అలవాటేగాని భక్తి పారవశ్యం కాదనుకుంటాను

జవాబులు

మీ కార్యక్రమాలు బోరుకొడుతున్నాయి అని ఒక ఉత్తరం వస్తే శ్రీ పార్వతీశం అది అంత సమంజసంకాదు మీరు చెప్పిన విషయం కొన్ని కార్యక్రమాలకే పరిమితంకాని అన్ని కార్యక్రమాలకూ కాదు అన్నారు తన మామూలు ధోరణితో ఈ వారం జోక్ టి. వి. జోక్ ఇది–

రథ చక్ర

–సీరియల్ నాటిక– రచయిత లివర్తని చూశాను చదవలేనంత వేగంతో టైటిల్స్ తిప్పేశారు తల్లికి చదివించాలని ఉంటుంది కొడుకు విదిలించాడు. అతనికి ఎవరినయినా ఆశ్రయించాలంటే నామోషీ మధ్యలో డ్రామా పద్యాలూ– ఏదో వ్రతం– తీర్థానికి తీర్థం ప్రసాదానికి ప్రసాదం– సాంతం చూడాలి అప్పుడుగాని చెప్పలేం

రామాయణ్

సీతారామలక్ష్మణులు నార చీరలు కట్టుకొని వనవాసానికి బయలుదేరటం దశరథుడు దుఃఖ పడి కైకని నిందించి కౌసల్య భవనానికి వెళ్ళటం జరిగింది ఇక్కడ రాముడిని ప్రజలు వెంబడించి ఎంత చెప్పినా వినరు సంధ్య కాలం అయింది ఈ తమసా నది ఒడ్డున ఈ రాత్రి గడుపుదాం అంటాడు రాముడు వాల్మీకంలోనూ ఇంతే గాని సరయూ నది ఒడ్డున నిద్ర బుచ్చి ప్రజలకు తెలియకుండా కొంత దూరం నది ఒడ్డునే రథం నడిపి నది దాటుతాడు – తమసా నది వాల్మీకి మహర్షి ఆశ్రమ ప్రాంతంలో నది అయోధ్య సరయూ నదీ తీరంలో ఉంది ఇలాటి చిన్న పొరపాట్లకేం గాని – నేను రామాయణం మీద తెగ చదివిన రామ పాదారవింద భక్తురాల్ని అందరూ అంతే. రామాయణం చాలా బాగుంది □

హైదరాబాద్ నోట్‌బుక్

కోటీశ్వరుడు శ్రీ పి. ఎస్. శర్మ

పూర్వకాలంలో కోటి రూపాయలు సంపాదించిన వాడు మేము కోటీశ్వరులము సుమా అని ప్రజలకు తెలియడానికి తను మేడమీద ఒక ఝుండా నాటే వారట దానిని బట్టి కోటికి పడగ లెత్తినవాడు అనే నానుడి ఏర్పడింది ఇప్పుడు కోటిరూపాయలే కాదు అందులో ఏదో వంతు వున్నా ఆదాయ పన్ను మొదలైన వాటి బాధలవల్ల తాము శ్రీ మంతులమని చెప్పుకోడమే కష్టం అలాంటప్పుడు ఇండ్లపైన పడగలు – ఝండాలు – నాటే ప్రసక్తి ఏముంది? కాని కోటీశ్వరుడైన శ్రీ పి ఎస్ శర్మకు – పరిగి సత్యనారాయణ శర్మకు అలాటి భయమేమి లేదు ఆయన పది మందితోను చెప్పుకుంటున్నారు, రాబడిపన్ను భయమూ లేదు ఎందుకంటే, ఈ కోటి రూపాయలు –తాను సంపాదించిన కోటిరూపాయలు, తనవికావు గనుక గీతా చార్యుడు



శ్రీ పరిగి సత్యనారాయణశర్మ

భగవద్గీతలో "యోగ క్షేమం వహామ్యహం" అని ఉద్ఘోషించి, ప్రజల యోగక్షేమాలు చూస్తున్నట్టు, ప్రజలదీర్ఘాయుష్షు, ఆరోగ్య సౌభాగ్యాలు నిరంతరం చింతిస్తూ, యోగక్షేమంవహామ్యహం – అనే ఆదర్శం పెట్టుకొన్న జీవిత భీమా కార్పొరేషన్ వారివి ఆ కోటి రూపాయలు వారు కూడ ఈ డబ్బుకు ధర్మకర్తలే ఇంతకూ సంగతేమిటంటే శ్రీ శర్మ జీవిత భీమా సంస్థ ఏజంటు మొన్నటి మార్చి 31వ తేదీకి కోటిరూపాయలకు పైగా ప్రజలతో భీమాడబ్బు కట్టించారు కోటి ఐదు లక్షల వ్యాపారం చేశారు. ఆవిధంగా కోటీశ్వరులయ్యారు శ్రీ శర్మ 1930 మార్చి 31న హిందూపురం తాలూకా పరిగిలో జన్మించారు. సుప్రసిద్ధ స్వాతంత్ర్య యోధులు శ్రీ పరిగి రామసుబ్బయ్యగారు శ్రీ శర్మ తండ్రి జీవిత భీమా కంపెనీ ఏజంటుగా చేరారు. శ్రద్ధగా పనిచేసి ప్రజలతో కోటి ఐదులక్షల రూపాయల భీమా చేయించారు. జీవిత భీమా సంస్థ కడప డివిజనులో ఈయన నాల్గవ కోటీశ్వరుడు, హిందూపురం శాఖలో తొలి కోటీశ్వరుడు ఇలాటి ఘనకార్యం సాధించినందుకు జీవితభీమా సంస్థ ఉన్నతాధికారులు శ్రీ శర్మను హిందూపురం శాఖ అధికారులను, కడపడివిజను అధికారులను ప్రశంసించారు ఇటీవల శ్రీ శర్మ గాంధీ ఆస్పత్రిలో పనిచేసే అనుజుడు డాక్టర్ సంపత్కుమార్‌ను చూడడానికి వచ్చినప్పుడు మరొక కోటి సంపాదించడానికి ప్రయత్నిస్తారా?– అని ప్రశ్నించాను భగవదనుగ్రహం ఉంటే, ఏమన్నా కావచ్చు– అని సమాధానం చెప్పారు అనువంశికంగా అబ్బిన దేశభక్తి, సంస్కారం గల శ్రీ శర్మ తమ వృత్తిలో ఇంకా ఉన్నతులను సాధించాలని కోరుకుంటున్నాను

ఆంధ్రప్రదేశ్ దర్శిని :–

విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ వారు ఆంధ్రరాష్ట్రం అవతరించిన ఎనిమిది నెలలకే 1954 ఏప్రిల్‌లో రాష్ట్రానికి సంబంధించిన సమాచారంతో ఆంధ్ర దర్శినిని ప్రచురించింది. తర్వాత ఆంధ్రప్రదేశ్ అవతరించిన మీదట 1959 ఫిబ్రవరిలో ఆ ఆంధ్రదర్శినిని మార్పులు చేర్పులతో ప్రచురించింది. తర్వాత దేశంలోనూ, రాష్ట్రంలోను ఎన్నో మార్పులు జరిగాయి వాటినన్నిటినీ సాకల్యంగా పరిశీలించి, ఆంధ్రప్రదేశ్ విజ్ఞాన సర్వస్వం అనదగినట్లు ఇప్పుడు 1/4 డెమ్మీ 1700 పుటలకు పైగా ప్రచురించింది 76 మంది రచయితలు 12 శీర్షికల కింద 138 వ్యాసాలు వ్రాశారు. ఈ ఆంధ్ర ప్రదేశ్ దర్శిని ఆవిష్కరణో త్సవం మే 19వ తేదీన బ్యాంక్ స్ట్రీటులోని విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ కార్యాలయం సభాస్థలిలో జరిగింది. సుప్రసిద్ధ రచయిత్రి జవాహర్లాల్ భవన్ డైరెక్టర్ కుమారి వాసిరెడ్డి సీతాదేవి అధ్యక్షత వహించారు ప్రారంభంలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హౌస్ మేనేజర్ శ్రీ పి రాజేశ్వరరావు స్వాగతం చెబుతూ, ఈ బృహద్దర్శిని సంకలనం కోసం జరిగిన కృషిని వివరించారు పిదప విశాలాంధ్ర విజ్ఞాన సమితి అధ్యక్షులు, ఆంధ్రప్రదేశ్ దర్శిని సంపాదకులలో ఒకరు అయిన శ్రీ వై వి కృష్ణరావు (మరొక సంపాదకులు శ్రీ ఏటుకూరి బలరామమూర్తి) తాము సంకలనం చేసిన తీరును, పథకాన్ని వివరించి, ఇంత కృషి చేసినా లోపాలు ఉండడం సహజం గనుక వాటిని సూచించాలని కోరారు హైదరాబాద్ విశ్వ విద్యాలయం వైస్ ఛాన్సలర్ డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి, ఆంధ్రప్రదేశ్ దర్శినిని ఆవిష్కరిస్తూ, ఇది గొప్ప కృషి అని, ఇది ఒకచోట పెట్టుకొని చదువ దగిన పుస్తకమే గాని, పట్టుకొని చదువ దగింది కాదని చమత్కరించారు ఇదొక చిన్న సైజు విజ్ఞాన సర్వస్వం 14 వందల పుటలలో రివిజన్ అవసరం లేని విషయం వుంది నైసర్గిక స్థితి, చరిత్ర మొదలైనది అంకెల విశ్లేషణ, పరిణామ దృష్టితో వివిధ విషయాల విశ్లేషణ చాల బాగుంది మన గ్రామాలలో విద్యాస్థాయి జాతీయ స్థాయి కన్నా చాల తక్కువ వుండడం చూస్తే విచారం కలుగుతుంది కాని, సాంస్కృతిక రంగంలో జరిగిన కృషి వివరాలు లేవు భాషా సాహిత్యాల మీద రాష్ట్రంలో ఎంతో కృషి జరిగింది దాని వివరాలు లేవు వృత్తిపదకోశం వంటి గొప్ప గ్రంథం వచ్చింది దాని విషయం లేదు మాండలి కాలసంగతి లేదు వృత్తి కోశాలలో 35 వేల అపూర్వ పదాలున్నాయి వృత్తి పదకోశ నిర్మాణకృషి ప్రపంచ భాషలలో ఎక్కడా జరుగలేదు తెలుగులోనే జరిగింది విశ్వవిద్యాలయాలు ఎంతో కృషి చేశాయి ఆ వివరాలు లేవు తెలుగు ప్రముఖులను తెలిపిన తెలుగు వెలుగులు శీర్షికలో, చాలా రంగాల ప్రముఖుల పేర్లు లేవు వయో పొందిక వయోరేటు వంటి విచిత్ర సమాసాలు ఉన్నాయి వీటిని మేలి ముద్రణలో సవరించుకోవాలని సూచిస్తున్నాను–

"ఆంధ్రప్రదేశ్ దర్శిని" మొదటి కాపీని రాష్ట్ర ముఖ్యమంత్రి శ్రీ యన్. టి రామారావుగారికి సంపాదకుడు శ్రీ వై వి కృష్ణారావు బహూకరిస్తున్న దృశ్యం



అన్నారు ఆంధ్ర భూమి సంపాదకులు శ్రీ గజ్జల మల్లారెడ్డి ఆంధ్రప్రదేశ్ దర్శినిని సమీక్షిస్తూ, పరిమితమైన వనరులతో గొప్ప పని జరిగిందని, చిన్న చిన్న లోపాలు పరిగణింపదగినవి కావని అన్నారు అధ్యక్షత వహించిన కుమారి వాసిరెడ్డి సీతాదేవి తమ ప్రసంగంలో విశాలాంధ్ర పబ్లిషింగ్ హవుస్ వారి కృషిని ప్రశంసిస్తూ, ప్రస్తుతం అపూర్వమైన కథలు తెలుగులో వస్తున్నాయని, ఆరు నెలలకొక మంచి కథల సంపుటిని ప్రచురించి రచయితలను ప్రోత్సహించాలని కోరారు శ్రీ వై వి కృష్ణారావు సమాధానం చెబుతూ, అత్యధికులకు ఆమోదయోగ్యమైన వారిని తెలుగు వెలుగులలో చేర్చామని, కొన్ని లోపాలు జరిగాయని, మలి ముద్రణలో సవరించుకుంటామని తెలిపారు తర్వాత డాక్టర్ భద్రిరాజు కృష్ణమూర్తి ఆంధ్రప్రదేశ్ దర్శినిలో వ్యాసాలు వ్రాసిన రచయితలకు, ప్రకటనకర్తలకు దర్శిని ప్రతిని బహూకరించారు శ్రీ రాజేశ్వరరావు ధన్యవాదాలతో ఆవిష్కరణోత్సవం సమాప్తమైంది

హైదరాబాద్ నోట్ బుక్

ఉపశ్రుతి :-

దూరదర్శినిలో రామాయణం చూస్తున్నారు అందరూ భరతుడు రాముని పాదుకలు తీసుకొని వెళ్తున్నాడు నా మనమడు ఉదయునికి సందేహం కలిగింది "ఇదేం అన్యాయం తాతా! కైకేయి ఏమో రాజ్యం లాక్కుంది ఆమె కొడుకు భరతుడేమో చెప్పులు కూడ లాక్కుపోతున్నాడే! రాముడు చెప్పులు లేకుండా అడవుల్లో ఎట్లా నడుస్తాడు?" అని విచారంతో ప్రశ్నించాడు. సింపిల్ కామన్‌సెన్స్ ప్రశ్న. ఏమి సమాధానం చెప్పను?

—తిరుమల రామచంద్ర



హైదరాబాదు వాస్తవ్యులు, జాయింట్ డ్రగ్స్ కంట్రోలర్ శ్రీ గోళ్ళమూడి రామారావు జ్యేష్ఠ పుత్రిక చి. సౌ. పద్మజకు, బాంక్ ఆఫ్ ఇండియా రిటైర్డ్ డెవలప్‌మెంట్ మేనేజర్ శ్రీ కూచిమంచి కృష్ణమూర్తి తృతీయ పుత్రుడు డాక్టర్ సత్యనారాయణకి మే 10వ తేదీ ఉదయం 9 26 గం లకు హైదరాబాద్‌లోని గౌడ హాస్టల్‌లో వివాహం జరిగింది

శీర్షికలు

ధర్మపథం, గర్భస్థ శిశువు చెప్పిన కథలు, చిన్నారి బాలల దీనగాథలు చదువుతుంటే ఎంతో ఆనందంగా వున్నది రచయితలకు నా అభివందనములు - యార్లగడ్డ సత్యవతి, మండపేట

ఉత్తరాలు

(4 వ పేజీ తరువాయి)

ధర్మపథం

నటి మాధవి ముఖచిత్రంతో వెలువడిన సంచికలో బులుసు వేంకట రమణయ్యగారు ధర్మపథంలో కళాకారుల గూర్చి కళా పోషణ గూర్చి చాలా బాగా చెప్పారు

కుమారి ఎం త్రివేణి, రీటా, హైదరాబాద్

వ్యాసాలు

'మాధవి' ముఖచిత్రం అంత బావుండలేదు 'గండికోట' పెన్నేరు తీరాన సుందర దృశ్యాల వ్యాసం చక్కగా వుంది ముఖ్యంగా ఇలాంటి శీర్షికలు పత్రికలలో అందరినీ ఆకట్టుకుంటున్నాయి


- చోడవరపు నాగేశ్వరరావు, రమాదేవి, హైదరాబాదు

★ ★ ★

నటి మాధవి ముఖచిత్రం పత్రికలో "పెన్నేరు తీరాన రమణీయ దుర్గం గండికోట వ్యాసం, ఫోటోలతో ప్రచురించడం - మాకు తెలియని, దర్శించని ప్రాంతాలను వ్యాస శీర్షికతో తెలియజేస్తూ - చూపిస్తున్నందున హర్షించదగిన విషయం -

-కీర్తి కిష్టయ్య, లక్ష్మీదేవిపల్లి □

① ఇటీవల నవరంగ్ చిత్రకళా నికేతన్,
వెల్లటూరు వారు నిర్వహించిన 17వ అఖిలభారత బాలల చిత్రకళా ప్రదర్శనలో
అత్యుత్తమ చిత్రంగా ఎన్నికై "బాలరంజని" స్వర్ణ పతకం పొందిన చిత్రం
'కాళిదాస్ స్మారక మందిర్" చిత్రకారిణి కుమారి కమల్ ఎస్ దేశ్‌ముఖ్ (16), నాగపూర్.
② 14వ అఖిలభారత యువ చిత్రకళా ప్రదర్శనలో
ఉత్తమ చిత్రంగా ఎన్నికై శ్రీ సి. వి. యన్. ధన్ స్వర్ణ పతకం పొందిన
"మాస్టర్ -సుప్రీమ్ మాస్టర్" తైలవర్ణ చిత్రం. శ్రీ ఎ. వేలు (34), గుంటూరు.





అవీ – ఇవీ – అన్నీ

జోతిర్మయి స్మారక అవార్డు

1987వ సంవత్సరానికి జోతిర్మయి స్మారక అవార్డు భవానీదేవి నవల "అరుణ నేత్రం"కు లభించింది మే 17, జ్యోతిర్మయి జన్మదినం రోజున రచయిత్రి భవానీదేవి జ్యోతిర్మయి స్మారక అవార్డు కన్వీనర్ కొంపెల్ల విశ్వం చేతిమీదుగా అందుకున్నారు □

Printed and Published for Nageswara Rao Estates Private Ltd., by S. Nageswara Rao, at the Andhra Patrika Press. Gandhinagar, Vijayawada - 520 003 Acting Editor: M. Madhava Rao, Chief Editor: S. Radhakrishna.
Phones : Business: 61247, 61248, 75569 Editorial: 75667